Pydah Venkatachelapati Telugu Manuscript Print Fund Series No. 1.

శ్రీరస్తు.

సాంబోపాఖ్యానము.

రామరాజు రంగప్పరాజకవిప్రణీతము.



కాకినాడ:

కాకినాడముద్రాక్షరశాలలో ముద్రింపఁబడి

శ్రీమదాంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ

ప్రకటింపఁబడినది.

వెల రు. 1—0—0.

ఆంగీరసనామసంవత్సరము.

1932.

విషయసూచిక.

			పుటలు.
1	పీఠికాదులు (వంశవృక్షముతో)	...	i-xxiv
	ప్రథమాశ్వాసము.		
2	కృతిప్రారంభము ...	...	1
3	కవివంశావళి ...	...	2
4	షష్ఠ్యంతములు ...	...	8
5	కథాప్రారంభము ...	...	9
6	రామకృష్ణులమధురాపురగమనము	...	16
7	ద్వారకాపురవర్ణనము ...	...	19
8	శ్రీకృష్ణరుక్మిణీవిహారము ...	...	26
9	ప్రద్యుమ్నజననము ...	...	29
	ద్వితీయాశ్వాసము.		
10	సత్రాజిత్తుచరిత్రము ...	...	32
11	సత్రాజిత్తునకు సూర్యుఁడు ప్రత్యక్షమై స్యమంతకమిచ్చుట		33
12	శ్రీకృష్ణుఁ డుద్ధవుని సత్రాజిత్తుకడకుఁ బంపుట	...	42
13	గ్రీష్మర్తువర్ణనము ...	...	45
14	ప్రసేనుఁడు రైవతకపర్వతమునకు వెడలుట.	...	47
15	రైవతకపర్వతవర్ణనము ...	...	48
16	ప్రసేనునికడకుఁ జెంచులు వచ్చుట	...	55
	తృతీయాశ్వాసము.		
17	ప్రసేనుఁడు వేటకుఁ గడఁగుట	...	59
18	ప్రసేనునకు సింహమునకు యుద్ధము	...	61
19	శ్రీకృష్ణుఁడు పాతాళమున కేగుట	...	64
20	శ్రీకృష్ణజాంబవంతుల యుద్ధము	...	67
21	జాంబవతీకన్యావర్ణనము ...	...	70
22	శ్రీకృష్ణజాంబవతుల కల్యాణము	...	72
23	జాంబవంతుఁడు కృష్ణునికిచ్చిన హరణసామగ్రి ...		77
24	జాంబవంతుఁడు పుత్త్రికి బుద్ధులుగఱపుట	...	78
25	కృష్ణుఁడు జాంబవతితో నిజపురమునకు వచ్చుట...		80
26	కృష్ణుఁడు సంతానమునకై కైలాసమున కేగుట	...	82
27	కైలాసవిశేషములు ...	...	83
28	కైలాసవాసులగు మునులు కృష్ణు దర్శించుట	...	84

చతుర్థాశ్వాసము.

29 శ్రీకృష్ణుఁడు తపముచేయునపుడీశ్వరసాక్షాత్కారము 87

30 కృష్ణునికడకు నారదముని వచ్చుట ... 94

31 కృష్ణుఁడు ద్వారకకు మరలి వచ్చుట ... 95

32 జాంబవతి గర్భోత్పత్తి 96

33 సాంబకుమారుని బాల్యము 98

34 లక్షణాకన్యావర్ణనము 101

35 సాంబుఁడు లక్షణసౌందర్యము విని విరాళిఁబడుట. 103

36 సిద్ధాంతదర్పణగురుప్రస్తావన 105

37 లక్షణాకన్య సిద్ధాంతదర్పణు దర్శనముచేయుట ... 107

38 వనితల వనవిహారవర్ణనము 113

పంచమాశ్వాసము.

39 వారికేళీవిహారము 117

40 లక్షణాకన్యకు శిశిరోపచారము ... 120

41 సాంబునకు సిద్ధాంతదర్పణుఁడు రాజనీతిఁ జెప్పుట. 123

42 సాంబుఁడు హస్తినాపురమునకుం జనిన బలభద్రాదులయలజడి. 125

43 సాంబుఁడు లక్షణాకన్యను హరించుట ... 128

44 సాంబుని దుర్యోధనాదు లెదిరించుట ... 130

45 కర్ణునకు సాంబునకు యుద్ధము ... 134

46 కర్ణుఁడు పాఱిపోయిన నశ్వత్థామ సాంబు నెదుర్చుట. 137

47 బలరాముఁడు సాంబునికడకు వచ్చుట ... 140

48 బలరాముఁడు సాంబుని గలసికొనుట ... 143

49 బలరాముఁడు నాఁగలితో హస్తినాపురము గ్రొచ్చుట. 144

50 లక్షణకు సాంబునకుఁ గల్యాణము ... 146

51 పెండ్లిలోని మేలములు, భోజనములు ... 150

52 బలరాముఁడు సభార్యుఁడగు సాంబునితో ద్వారకకు వచ్చుట. 153

53 గృహప్రవేశవిశేషములు 154

54 వైతాళికులు సాంబునిలేపుట 158

55 శ్రీకృష్ణుఁడు ద్వారకకువచ్చుట ... 162

సాంబోపాఖ్యానము.

పీఠిక.

ఆంధ్రభాషాభివృద్ధియే పరమప్రాప్యంబుగ నవతరించిన యాంధ్రసాహిత్యపరిషత్తు పుట్టిననాఁటనుండియు శక్తివంచనము లేకుండ భాషాసేవ చేయుచుండుట యాంధ్రలోకమున కవిదితము గాదు. పరిషత్తువంటి సంఘము లనేకము లితరములు గూడ భాషాభివృద్ధికై పనిచేయుచున్నవి కలవు. పరిషత్తునకును నితరములకును గమ్య మొక్కటియే యైనను మార్గములు భిన్నములై వెలయుచున్నవి. ప్రాచీను లేర్పఱిచిన భాషాసౌష్ఠవముల విడనాడక నవీనములగు విజ్ఞానముల నెల్ల భాషయం దమర్చుట పరిషదుద్దేశ్యము. తనయభిమత మీఁడేర్చుకొనుపొంటె నింతవఱకు వివిధంబు లగు గ్రంథరాజములు పత్రికాముఖంబునను స్వతంత్రముగను పరిషత్తు ప్రకటించి యున్నది. ఏకైకమాతృకములై యనన్యజ్ఞాతపూర్వములై (కొన్ని శిథిలాతిశిథిలము లై) బహుప్రయత్నలబ్ధములైన విప్రనారాయణచరిత్రము, జైమినిభారతము, చంపూరామాయణము, శివరాత్రిమాహాత్మ్యము, చంద్రభానుచరిత్రము, నారసింహపురాణము, కాళిందీకన్యాపరిణయము మొదలగు మహాగ్రంథములు పరిషత్తుచేఁ బ్రకటింపఁబడి యాంగ్లవాఙ్మయమున నతిలోక తేజంబున విలసిల్లుచున్నయవి.

పరిషత్తు తనకార్యములు నిర్విఘ్నముగను సత్వరముగను నిర్వహించుటకు ధన మత్యధికముగ నుండవలయునుగదా! ఆంధ్రమహాజనులు చూపవలసినంతగ నాదరాభిమానములు పరిషత్తునెడఁ జూపమిచేఁ బరిషత్తునకు ద్రవ్యలోపము సంభవించి తనకార్యములను బరిషత్తు చుఱుకుగ నిర్వర్తింపలేకయున్నది. అయినను బరిషత్సంకల్పితకార్యములం దతిముఖ్యమును బహుప్రయత్నసాధ్యము నగు నిఘంటు నిర్మాణమునకు శ్రీ శ్రీ శ్రీ పిఠాపురము మహారాజులుంగారు పూనుకొని మిగుల శ్రద్ధతోఁ బనిచేయించుచున్నారు. పరిషత్ప్రకటిత మగు జైమినిభారతముద్రణమునకైన ద్రవ్యమునంతను మధురజిల్లా వడగరై దొడ్డప్పనాయక్కనూరు జమీందారులు శ్రీ వి. రామభద్రనాయఁకుఁడుగారొసంగిరి. శివతత్త్వసారమును బ్రకటించుటకుఁగాను శ్రీ దేవిడి జమీందారులు శ్రీ ఇజ్జతాసార్ కందుకూరి బాలసూర్యప్రసాదరావుగారొసంగిరి. ఇప్పుడు నూతనముగాఁ బ్రకటింపఁబడు సాంబోపాఖ్యానాదులకై రావుబహద్దరు శ్రీ శ్రీ

పైండా వేంకటాచలపతిగారు ధనమొసంగుచు నాంధ్రభాషకు మహోపకృతిం గావించియున్నారు. పైమహోదారులయెడ నాంధ్రలోక మెల్లను గృతజ్ఞమై యుండును. ఇట్లే శ్రీమంతులు మహోదారులు జమీందారులును దమయాంధ్రాభిమానములఁ బ్రకటించి పరిషత్తును జిరస్థాయినిగాఁ జేసి తాము శాశ్వతఖ్యాతి నొందెదరుగాక యని సవినయముగ మనవి చేయుచున్నాఁడను.

— కవి కాలనిర్ణయము —

సాంబోపాఖ్యానమును రచించిన కవి రామరాజు రంగప్పరాజు. ఈతఁడార్వీటి బుక్కరాయలవంశమున జనియించినవాఁ డగుటచే రాజకవియు నుత్తమ కవితాగౌరవమునఁ గవిరాజును నగుచున్నాఁడు. ఇక్కవి యాశ్వాసాంతగద్యములందుఁ దన్నుఁగూర్చి "శ్రీమత్తిరుమల శ్రీనివాసాచార్య కరుణాపారంపర్యప్రాప్తాత్రేయస గోత్రాపస్తంబసూత్ర సకలకళాభోజ రామరాజ రంగప్పరాజ" అని వ్రాసికొని యున్నాఁడు. ఆర్వీటి బుక్కరాజు గొడుకు రామరాజు వలన నీకవికి రామరాజువారను నుపనామము కలిగినది. కవి తనకులగోత్రాది విషయమున విపులముగ వంశావతారమును జెప్పికొనినాఁడు, కాని, నివాసస్థలముగాని తనరాజ్యవిషయము గాని యేమియుం దెలిపి యుండలేదు. అయినను గవితండ్రి కృష్ణదేవరాయల పాలనమున నాతనికి సామంతుఁడై కొండవీటిపాలకుఁడుగా నుండుటచే నీతఁ డా కొండవీటిప్రాంతముననో లేక విజయనగరప్రాంతముననో యుండె నని యూహింపవచ్చును. ఈతని కగ్రజులు మువ్వు రుండుటచేతను, నందును జ్యేష్ఠుఁ డగు కోనేటి తిమ్మరాజు రాజ్యపాలనాది సమర్థుఁడై యుండుటచేతను నీతనికిఁ గవితాపరిశ్రమమునకు వలయునంత యవకాశము లభించియుండును. కవి తనపెద్దన్న యగు కోనేటి తిమ్మరాజును వర్ణించిన వర్ణనమును జూడ నీకృతిరచనాకాలమున నాతఁడు గూడ నేదో యొకమండలమునకుఁ బాలకుఁడుగా నుండె ననియే తోఁచుచున్నది ఆమండలము కొండవీడో లేక మఱియొకటియో నిర్ణయింప నాధారము లేదు.

ఈకవి తనవంశావళి నీక్రింది విధమున వర్ణించుకొని యున్నాఁడు. చంద్రవంశమునం దాత్రేయసగోత్రులగు క్షత్త్రియులలో, ఆర్వీటి బుక్కరాజు జనియించెను. ఆతనికి రామయ్య యనుపుత్త్రుఁ డుదయించెను. ఆరామయ్యకు నల్గురు భార్యలు. అందుఁ బెద్దభార్యయగు ఓబళక్కయందు రాయనరాజు గోపరాజు ననునిరువురు సుతులును రెండవభార్య లక్కమ్మయందు తిమ్మరాజు, కొండ్రాజు, శ్రీరంగరాజు, ననుమువ్వురు పుత్త్రులును మూఁడవసహధర్మిణి రంగ

ప్పయందు మూర్తిరాజు, రంగరాజు ననునిద్దఱు తనయులును నాలవయిల్లాలు
అమలప్పయందు జగ్గరాజు, చిననరసింగరాజు నను నిరువురు కుమారులును గలి
గిరి. వీరిలో లక్ష్మప్పపుత్రులలో నగ్రజుం డగు తిమ్మరాజునకుఁ గూడ నలుగురు
భార్య లుండిరి. అల తిమ్మరాజునకుఁ బ్రథమభార్యయందు, పినకొండ్రాజు, తిమ్మ
రాజు, అప్పలరాజు రామరాజు, నను నలుగురు సూనులును, రెండవపత్నియగు
లక్ష్మమ్మయందు, పినతిరుమలయ్య, పెద్దతిరుమలయ్య యను నిద్దఱు సుతులును,
మూఁడవభార్యయగు గోపమాంబయందు నల్లతిరుమలరాజు, విఠలరాజు, చిన్న
తిమ్మరాజు, పాపతిమ్మరాజు నను నలుగురు కుమారులును నాల్గవ భార్యయగు
తిరుమలమ్మయందు తిమ్మప్ప, కోనప్ప, సింగరాజు నను మువ్వు రాత్మజులును
నుద్భవించిరి. తిమ్మరాజు ననుజుఁ డగుపెద్దకొండ్రాజునకు, కొండమాంబ యను
భార్యయందు కోనేటిరాజు, పెద్దతిమ్మరాజు, చిన్నతిమ్మరాజు, రామనృపతి
యనునలువురు కొడుకులును శ్రీరంగమ్మ యనుభార్యయందు ఓబళరాజు,
వేంకటేశుఁడు నను నిరువురు సూనులును జనించిరి. మూఁడవవాఁ డగు శ్రీరం
గరాజునకు తిమ్మమాంబయందు కోనవిభుఁడు, తిమ్మభూపతి, రామనృపుఁడు,
ఎఱ్ఱతిరుమలయ్య, వేంకటాద్రి యను నేవురు తనయులు జనించిరి. వీరిలో
ఎఱ్ఱతిరుమలరాజునకు రంగరాజు వేంకటాద్రిరాజు నను నిరువురు సూను లుద్భ
వించిరి. బుక్కరాజు రామయ్య కుమారుఁడు తిమ్మరాజునకు జ్యేష్ఠపుత్రుఁ డగు
పినకొండ్రాజునకు కోనమాంబయందు కోనేటి తిమ్మరాజు, చినతిమ్మరాజు, అప్పల
రాజు, రంగప్పరాజు నను నలుగురు తనూజు లుద్భవించిరి. వీరిలోఁ గడపటి
వాఁ డగురంగప్పరాజే యీ సాంబోపాఖ్యానమును రచించినకవి.

ఈ వంశమునందు బుక్కరాజు రామయ్య కొడుకు తిమ్మరాజునకు గోప
మాంబవలన జనించిన తనయులు నలువురిలో నగ్రజుఁ డగు తిరుమలరాజునకు
నల్లగా నుండుటచే నల్లతిరుమలరా జనియుఁ జిన్నతిమ్మరా జనియు నామాంతర
ములు గలవు. దోనూరి కోనేరుకవివలన *బాలభాగవతచంపువును గృతి నం
దిన దీతఁడే. (చూ. సా. 1 అ. 23 వ. 4-5 పుటలు) బుక్కరాజు రామయ్యకొ
డుకు శ్రీరంగరాజు మూఁడవకుమారుఁడు రామరాజే శ్రీకృష్ణదేవరాయల య
ల్లుఁడై "అళియ"†రామరా జను ప్రఖ్యాతి నొందినవాఁడు. ఆతఁడు నల్లరాజు

* ఈబాలభాగవతము ద్విపద, కొంత ముద్రితము. ద్విపదకూడ చంపువుగా వాడుకలో
నుండెనేమో. † అళియ=అల్లుఁడు. కన్నడము.

చినతిమ్మరాజును సంహరించినవాఁ డనియుఁ కర్ణాట కైశ్వర్యనిర్వహణాచార్య భుజాధ్వజాయుధుఁడు ననియుఁ జేర్కొనఁబడియెను. అళియరామరాజు తమ్ముఁ డగు తిరుమలయ్య గుత్తెతిమ్మరా జని వర్ణింపఁబడెను. ఈతనికిఁ బూర్వుఁ డొక్కఁడు తిమ్మరాజు నల్లగా నుండుటచే నాతఁడు నల్లతిమ్మరా జనియు నీతఁ డెఱ్ఱని తనుచ్ఛాయ గలవాఁ డగుట నెఱ్ఱతిమ్మరా జనియు వ్యవహరింపఁబడిరి. ఈయెఱ్ఱతిమ్మరాజే వసుచరిత్రము కృతి నొందినవాఁడు. ఈవంశావళిని బట్టి యీకవి కాలనిర్ణయము గావింపవలసియున్నది. ఈకవి అళియరామరాజునకును, తిరుమలరాజునకును బాలభాగవతకృతిపతి యగునల్లతిరుమలరాజునకును సమకాలికుఁ డగుటంజేసి క్రీ. శ. 1550 ప్రాంతమం దుండెనని నిర్బాధముగాఁ జెప్పవచ్చును.

ఆంధ్రకవులచరిత్ర మీతనివిషయమున "అళియరామరాజు పెద్దతండ్రి కొడుకగు కోనేటి తిమ్మరాజున కాశ్రితుఁ డై యుండినవాఁడు" అని పేర్కొన్నది. ఆవ్రాఁత ప్రమాదపతితము. కోనేటి తిమ్మరాజు అళియరామరాజునకుఁ బెద్ద తండ్రి కుమారుఁ డగు పినకొండ్రాజునకుఁ గొడు కని యీగ్రంథమునందును, తెనాలి అన్నయచే రచియింపఁబడిన సుదక్షిణాపరిణయమునను విస్పష్టముగఁ గలదు. మఱియు నీకవి కోనేటితిమ్మరాజున కనుజుఁ డై యుండఁగా నాశ్రితుఁడై యున్నవాఁ డనుట ప్రమాదమే. ఈకవి తన పెద్ద యన్న యగు కోనేటి తిమ్మరాజును విశేషించి వర్ణించి తరువాత నతనితమ్ము లగు చినతిమ్మరాజు నప్పలరాజును జేర్కొని "తదనుసంభవుండ"నని వ్రాసికొని యున్నవాఁడు. (చూ. సాం. పు. 7.) మఱియు నేకారణముననో- తనతండ్రియగు పినకొండ్రాజు సంతానమును వర్ణించుచు—

క. కోనేటి తిమ్మరాజును, శ్రీనిధి చినతిమ్మరాజుసింహంబును ల
క్ష్మీనిత్యుఁ డప్పలేంద్రుఁడు, దీనావనకల్పతరులు ధృతి మని రవనిన్.

అని తన యన్నలను మువ్వురను మాత్రమే పేర్కొని తనపేరు విడిచియున్నాఁడు. దానంజేసియే కవులచరిత్రము భ్రమనొంద నవసరము కలిగినది. అయినను 1 ఆ. 46 పద్యమున "తదనుసంభవుండ" నని ప్రతిపదోక్తముగా వ్రాసికొనుటచే నీతఁడు కోనేటి తిమ్మరాజున కనుజుఁ డనియే నిశ్చయింపవలెను. తెనాలి అన్నయ్య సుదక్షిణాపరిణయమున నీతఁడు పినకొండ్రాజున కాత్మజుఁ డనియే వర్ణింపఁబడినది:—

చ. "కులనిధి యానృపాలకుఁడు కోనమదేవి వరించి కాంచెఁ జే
కొలఁది నరాతులం దునుము కోనేటి తిమ్మనరేంద్రు, భూమిభృ
త్తిలకము చిన్నతిమ్మ వసుధీరసుధానిధి నప్పరాజు ని
ర్దళితవిరోధిభూవరకురంగుని రంగనృపావతంసమున్."


ఈ గ్రంథము రంగప్పరాజు పెద్దయన్న యగు కోనేటి తిమ్మరాజు కొడుకు రామరాజునకు మంత్రి యగు పులిజాల సోమామాత్యున కంకితము గావింపఁబడినది. కావున నీతఁడు కోనేటి తిమ్మరాజునకుఁ దమ్ముఁడే కాని యాశ్రితుఁడు కాఁడని తెలియఁగునది. ఇంతియ కాక, కవి, తన సాంబోపాఖ్యానమునఁ దనతండ్రిని వర్ణించుసందర్భమున "ఇట్లాత్రేయ గోత్రపవిత్రుండు నాపస్తంబసూత్రుండు నై రాజిల్లు రాజాధిరాజ రాజపరమేశ్వరాష్టదిగ్రాజమనోభయంకర సమరాంగణ సాహిత్యసార్వభౌమ బిరుద సరస నరసవిభు కృష్ణరాయ రాజ్యలక్ష్మీనిరీక్షణ దక్షుంబగు కొండవీ డక్షిణకొత్తియా......యగుపినకొండ్రాజును" అని వర్ణించియున్నాఁడు. ఈవచనమున గ్రంథపాతము విశేషముగఁ గలదు. దానిచే నన్వయము కుదుర లేదు. అయినను నీ పినకొండ్రాజు శ్రీకృష్ణదేవరాయల రాజ్యకాలమున నాతనికి సహాయుఁడై కొండవీటికిఁ బాలకుఁడుగా నుండి యాతనికి సామంతరాజుగా నుండె నని యూహించుట సమంజస మని తోఁచుచున్నది. మఱియుఁ దిరుమలదేవరాయలు గుత్తిఅతిమ్మరా జని వర్ణింపఁబడుటఁ జూడఁ దిరుమలదేవరాయలు కూడ శ్రీకృష్ణదేవరాయలకాలమునను నాతని యనంతర మళియరామరాజు కాలమునను గూడ గుత్తికిఁ బాలకుఁడుగా నుండిన సామంతరాజుగా నుండె నని నమ్మవచ్చును. ఈకవికాలమునాఁటికి, లేదా, యీకృతిరచనాకాలమునాఁటికి, నళియరామరాజు మృతినొందలే దనియు విజయనగర రాజ్యలక్ష్మి తురుష్కులకు వశపడ లేదనియుఁ దలంపవచ్చును. తాళికోట యుద్ధానంతరము రాజ్యము తురుష్కులవశము కాఁగాఁ దిరుమలదేవరాయలు తురుష్కుల జయించి జీర్ణకర్ణాటకరాజ్యోద్ధారకుఁ డని ప్రఖ్యాతినందె ననుట చరిత్రప్రసిద్ధ విషయము గదా! ఈ గ్రంథమందు, "కర్ణాటకైశ్వర్య నిర్వాహణాచార్య భుజధ్వజాయుధ పరీవారుండు రామప్పరున్" అని, యళియరామరాజే కర్ణాట రాజ్యమును నిర్వహించుచున్నట్లు వర్ణింపఁబడినది. కావున నీకవి శ్రీకృష్ణదేవరాయల కాలమునఁ జిన్నవాఁడుగా నుండినవాఁ డనియుఁ దరువాత నించుమించుగ నెనుబదిసంవత్సరములు జీవించి యున్నవాఁ డనియు నూహించుట కవకాశము కలదు. ఈకవికి మంత్రోపదేష్ట యగు శ్రీతిరుమల శ్రీని

వాసాచార్యులే కళాపూర్ణోదయ కృతిపతి యగు నంద్యాల కృష్ణరాజునకును గురువై యుండె నని కళాపూర్ణోదయమందలి—

క. విశ్రుత తిరుమల తాతా,ర్యశ్రేష్ఠాన్వయసుదర్శనాచార్యతనూ
జశ్రీనివాసగురుచర, ణాశ్రయణప్రమార్జితాఖిలాభ్యుదయునకున్.

అను పద్యమువలనఁ దేలుచున్నది. ఈకవికిని నంద్యాల కృష్ణరాజునకును మూలపురుషుఁ డగు నార్వీటి బుక్కరాజునుండి లెక్కింప నీకవి బుక్కరాజునకు నాలవతరమువాఁ డనియుఁ గళాపూర్ణోదయభర్త యైదవ తరమువాఁ డనియుఁ దేలుచున్నది.

ఆర్వీటి బుక్కరాజు.



కృష్ణరాజు (కళాపూర్ణోదయకృతిపతి)

పై వంశవృక్షమువలన నీరంగప్పరాజు కళాపూర్ణోదయకృతిపతికంటె నించుక పెద్దవయసువాఁ డనియు నీతఁడు శ్రీకృష్ణదేవరాయల కాలమునకుఁ జిన్నవయసున నున్నవాఁ డనియు నూహింపవచ్చును. కాఁబట్టి యీరాజకవి క్రీ. శ. 16 వ శతాబ్ద ప్రథమభాగమున జనియించి యించుమించుగ 80 సంవత్సరములు జీవించినవాఁ డని నమ్మవచ్చును.

—॥ కృతిరచనాకాలము ॥—

ఇఁక నీసాంబోపాఖ్యాన మేకాలమున రచియింపఁబడినదో విచారించి చూతము. ఈగ్రంథమందు, అళియరామరాజు "కర్ణాటకైశ్వర్యనిర్వహణా వార్యభుజుం"డని వర్ణింపఁబడియెను. అతనితమ్ముఁ డగు నెఱతిరుమలయ్య గుత్తికిఁ బాలకుఁడుగా నున్నట్లు "గుత్తిలెఱ తిమ్మరా" జను పద్యమునఁ జెప్పఁబడియెను. తాళికోటయుద్ధమున రామరాజు మృతి నొందిన పిదప నెఱతిమ్మరాజు

తురుష్కహస్తంగతమగు జీర్ణకర్ణాటకరాజ్యలక్ష్మి నుద్ధరించి తిరుమలదేవరాయలను పేర రాజ్యమును బాలించెను. మఱియుఁ దాళికోట యుద్ధానంతరము రాజధానిని బెనుగొండకు మార్చెను. పిదపఁ బెనుగొండలో నున్నప్పుడు సైతము మహమ్మదీయులతో యుద్ధము గావించి రాజధానిని జంద్రగిరికి మార్చెను. తాళికోటయుద్ధము క్రీ. శ. 1565 సంవత్సరమునను, బెనుగొండయుద్ధము క్రీ. శ. 1577 సంవత్సరమునను జరిగెను. ఈ రెండుయుద్ధములఁ గూడ నీగ్రంథమునఁ జేర్కొనఁబడకుండుటచే నీయుద్ధములకు ముందే యీకృతి రచియింపఁబడియుండు ననునూహ జనియించుచున్నది. రామరాజభూషణుఁడు రచించిన కావ్యాలంకారసంగ్రహమునఁ గూడ నిట్టి తిరుమలదేవరాయలు, "ఎఱతిమ్మధరాజాని"యని సామాన్యుఁడుగానే వర్ణింపఁబడియెను. వసుచరిత్ర రచనాకాలమునకు నళియరామరాజు మృతి నొందుటయుఁ దిరుమలదేవరాయలు కర్ణాటకరాజ్యమును దురుష్కులనుండి స్వాధీనము గావించుకొని తాను సింహాసన మెక్కి రాజధానిని బెనుగొండకు మార్చుటయుఁ బెనుగొండయుద్ధానంతరమునఁ జంద్రగిరికి మార్చుటయు జరిగియుండుటచే వసుచరిత్రమున నావిషయము లెల్ల వర్ణింపఁబడియున్నవి. మఱియుఁ గావ్యాలంకారసంగ్రహమున నెఱతిమ్మధరాజాని యని పేర్కొనఁబడినయాతఁడు వసుచరిత్రమున రాజ్యాధిపత్యద్యోతక మగు దేవరాయపదముతో వర్ణింపఁబడినవాఁడు, కావుననే, అళియరామరాజు జీవించియుండఁగనే తళ్ళికోటయుద్ధమునకు ముందుగనే కావ్యాలంకారచూడామణి రచింపఁబడిన దనియుఁ దళ్ళికోట పెనుగొండయుద్ధములకుఁ బిదప వసుచరిత్రము రచింపఁబడిన దనియు సుప్రసిద్ధవిమర్శకు లంగీకరించియున్నారు. ఈసాంబోపాఖ్యానముగూడ ననేకకారణములచే నళియరామరాజు జీవించియుండఁగనే రచింపఁబడిన దని మనము నమ్మవచ్చును.

ఈగ్రంథకర్తకూడ రాజవంశమువాఁ డగుటచేఁ దనజ్ఞాతులను విశేషించి వర్ణించుటకుఁ గాని తమకు నపజయాపాదకములైన తళ్ళికోటపెనుగొండ యుద్ధములను దెలుపుటకుఁ గాని యిష్టపడ లే దేమో యని యొకసంశయ ముదయింపవచ్చును. కాని పైయూహ సరికానేరదు. వసుచరిత్రమునందు, తళ్ళికోట పెనుగొండయుద్ధములు సూచింపఁబడినవి. విజయనగరరాజ్యపతనము సంభవించినను గవి యాయపజయముల వర్ణింపక కృతిపతి క్షాత్త్రమునే వర్ణించి యున్నాఁడు. ఈకవికూడ నట్టే కావించి యుండును. అళియరామరాజును- "కర్ణాటకైశ్వర్యనిర్వహణావార్యభుజద్వజాయుధపరీవారుండు" అని

వర్ణించినయతఁడు జీర్ణకర్ణాటకరాజ్యస్థాపనాచార్యుఁ డని మహాప్రఖ్యాతిగాంచిన తిరుమలదేవరాయని పరాక్రమాదిక మించుకయు వర్ణింపక సామాన్యునిగా "ఎఱతిమ్మరా" జని వర్ణించియుండునా ? ఇంతియకాక తన కీతిరుమలరాయనితో నెంతచుట్టఱికము కలదో యంతచుట్టఱికమే కల నలతిమ్మరాజు బాలభాగవతచంపువును దోనురి కోనేటికవీంద్రునివలనఁ గృతినొందె నని గొప్పగా వర్ణించినకవి బాలభాగవతముకంటె నత్యధికరసవంతమును నుత్తమము నగు వసుచరిత్రమును రామరాజభూషణునివలన నెఱతిమ్మరాజు కృతి నొందె నని వర్ణింప మానుటకుఁ గారణ మేమియు నగపడదు. మఱియు సాంబోపాఖ్యాన రచనాకాలమునఁ దిరుమలదేవరాయలు విజయనగరరాజులకు సామంతుఁడుగా, గుత్తికి పాలకుఁడుగా నుండె నని "గుత్తెఱతిమ్మరాజు" అను పద్యమువలనఁ గంఠోక్తిగాఁ జెప్పియే యున్నాఁడు. పైవిషయము లన్నియుఁ బర్యాలోచింపఁగా సాంబోపాఖ్యానము కృష్ణరాయల మరణానంతరము, అళియరామరాజు రాజై యున్నకాలముననే రచింపఁబడిన దనియు వసుచరిత్రరచనముకంటెఁ బూర్వమే రచింపఁబడిన దనియు నిస్సంశయముగా నమ్మవచ్చును. వసుచరిత్రము, కళాపూర్ణోదయ ప్రభావతీప్రద్యుమ్నములు, చంద్రభానుచరిత్రము మొదలగు ప్రబంధములెల్ల దీనికిఁ దరువాత రచింపఁ బడినవే యని తెలియనగును.

—। కథాసంవిధానము ।—

సామాన్యముగాఁ బ్రబంధము లన్నిటియందును గథ యొక్కముఖ్యపాత్రమునకు సంబంధించియే యుండుట సంప్రదాయము. శృంగారప్రబంధము లగునెడ నాయికానాయకులయొక్కయు వీరరసప్రధానప్రబంధము లగుచో నాయకప్రతినాయకులయొక్కయుఁ జరిత్రములను బ్రధానముగాఁ గైకొని నడుమనడుమ నంగిరసపోషణమునకై యితరంబు లగురసంబులఁ బోషించుచుఁ గథాంశముల నారంభోపసంహారంబులం దేకపాత్రానుబద్ధములుగా వర్ణించుట యాలంకారికసమయము. ఈసమయము నుల్లంఘించి రచియింపఁబడిన ప్రబంధము లనేకములు గలవు. కాళిదాసుని రఘువంశము దిలీపునితో నారంభింపఁబడి యగ్నివర్ణునితో నుపసంహరింపఁబడినది. నడుమ నెన్నికథలో వర్ణింపఁబడినవి. అయినను నాకావ్యము రఘువంశజాతు లగురాజుల చరిత్రములను దెలుపుటయే పరమప్రయోజనముగాఁ గలది యగుట దాని కంతదోషము లేదు, కాని మనుచరిత్రమును దిలకింపుఁడు. ఆరంభము బ్రాహ్మణప్రవరుఁడు

వరూథినిని దిరస్కరించుటతో రెండాశ్వాసములు పూర్తి యైనవి. తరువాత మాయాప్రవరునితో నొకయాశ్వాసము. తరువాత స్వరోచితో 4-5 ఆశ్వాసములు. పిదప నాఱవయాశ్వాసము మాత్రము స్వారోచిష మనువునకుఁ బంచఁబడెను. జరిగినకథ జరిగినదే కాని దాని కుత్తరకథతో సంబంధము లేనే లేదు. అట్టి కథైక్యము లేకుండుట ప్రబంధములకు దోషమే యనకతీఱదు. పురాణములం దున్న కథను మాతృకగాఁ గొని రచించిన ప్రబంధములం దీదోషము విశేషముగా సంభవించుచుండును. వసుచరిత్రాదికల్పిత ప్రబంధములం దుమాత్ర మీదోషమునకుఁ దావుండదు. ఈ సాంబోపాఖ్యానమునందుఁగూడ నీదోష మత్యధికముగాఁ గనఁబడుచున్నది.

ఇందలి కథ మొదటి యాశ్వాసము 59 వ పద్యము మొదలు 132 వ పద్యమువఱకును శ్రీకృష్ణుని బాల్యక్రీడలును బరాక్రమమును వర్ణింపఁబడినవి. తరువాత ద్వారకాపురవర్ణనము, రుక్మిణీకృష్ణులశృంగారక్రీడలుఁ, బ్రద్యుమ్న జననమును 210 వ పద్యమువఱకు (ఆశ్వాసాంతము) ను వర్ణింపఁ బడినవి. పిదప సత్రాజిత్తు సూర్యునిగూర్చి తపం బొనరించుటయు నాతనికి సూర్యుఁడు స్యమంతకరత్న మిచ్చుటయు నారత్నప్రభావంబున నాతని కాతపోవనంబునందె యతిలోకభోగంబులు సంభవించుటయు ననంతర మారాజు గంధకరి నెక్కి ద్వారకానగరంబున కరుగుదెంచి యారత్నమును బ్రసేనకుమారున కిచ్చుటయును నారతనంబుప్రభావం బెఱింగిన శ్రీకృష్ణుఁడు తనకు దాని నిమ్మని యుద్ధవునిచే నడిగించుటయు దానికి సత్రాజిత్తుం డంగీకరింపకుండుటయును, 92 పద్యములతో వర్ణింపఁబడినది. అనంతరము గ్రీష్మర్తువర్ణనము, ప్రసేనుఁడు రైవతకాద్రికి విహారార్థ మరుగుట, రైవతకవర్ణనము, ప్రసేనుఁడు స్త్రీలతో విహరించుట, ప్రసేనునికడకుఁ జెంచులు వచ్చుట, మృగయాప్రోత్సాహము నాశ్వాసాంతమువఱకు 120 పద్యములతో వర్ణింపఁబడినది. మూఁడవయాశ్వాసమున 204 పద్యములతోఁ బ్రసేనుని మృగయావిహారము నాతని సింహము వధించి మణిం గొనిపోవుట, యాసింహమును జాంబవంతుఁడు వధించుట, సత్రాజిత్తు కృష్ణుఁడే మాయచే నతనితమ్ముని వధించి మణి నపహరించె నని నిందించుట, యపవాదనిరాసబద్ధదీక్షుం డగు నరవిందాక్షుండు మణిప్రత్యానయనమునకై పాతాళంబున కరిగి జాంబవంతునితోఁ బోరుట, జాంబవంతుఁడు జాంబవతిని కృష్ణున కొసంగి వివాహము గావించుట, జాంబవతి తనయుని వాంఛించుట,

సుతోత్పత్తికై కృష్ణుఁడు కైలాసమున కేగి శివునిగూర్చి తపంబు గావించుటయు వర్ణింపఁబడినది. నాలవయాశ్వాసమునఁ గృష్ణుని తపశ్చర్యయు శివుఁడు ప్రత్యక్ష మగుటయు వరంబొసంగుటయుఁ గృష్ణుఁడు ద్వారకకు మరలివచ్చి సాల్వుని జయించుటయు, 68 పద్యములందు వర్ణింపఁబడినది. పిమ్మట జాంబవతికి సాంబుఁ డుదయించి ప్రవర్ధమానుండై దుర్యోధనసుతయగు లక్షణయం దనురక్తుఁడై యేరికిం దెలుపకుండ నేకాకియై హస్తిపురమునకేగి లక్షణను రథారూఢం గావించుకొని వచ్చునెడఁ గౌరవులతోడి యుద్ధమును బలరాముఁడు కరిపురమును గంగలోఁ ద్రోయనుంకించుటయు నాతనికిఁ గౌరవులు ప్రణతులై యనునయించి సాంబునకు లక్షణ నిచ్చి పరిణయము గావించుట, లక్షణాసాంబుల గృహప్రవేశము మొదలగు సంశములు నాలవయాశ్వాసమందలి 162 పద్యములందును బంచమాశ్వాసము 366 పద్యములందును వర్ణింపఁబడినది.

ఇందలికథ శ్రీకృష్ణునకుఁ బ్రద్యుమ్నుఁడు జనించువఱకు నొకభాగముగాను, పిదప సత్రాజిత్తు తపము నొనరించినది మొదలు ప్రసేనుని మరణము వఱకు రెండవభాగముగను, జాంబవతీకళ్యాణ మాదిగ సాంబజననమువఱకు నొకభాగముగాను, మిగిలినకథ నొకభాగముగాను, నాలుగుభాగములుగా విభజింపవచ్చును. ఇందలి నాల్గవకథాభాగమువలననే యీప్రబంధమునకు సాంబోపాఖ్యాన మనుపేరు కవిచేఁ గల్పింపఁబడినది. సాంబుఁడు ప్రధాననాయకుఁడుగా నిర్దేశింపఁబడిన యీప్రబంధమున జాంబవతీకళ్యాణము గాని సత్రాజిత్తు తపశ్చర్య గాని ప్రద్యుమ్నజననము గాని శ్రీకృష్ణుని కైలాసవిహారములు గాని కథాప్రసారమున కుపకారకములుగావు. అయా భాగములు గొన్నికొన్ని పద్యములతో లఘువుగా వర్ణించి యుండిన నెంతమనోహరముగానో కథ నిర్వహింపఁబడి యుండెడిది. అట్టితఱిఁ గవి యీకథల నెందుల కింత దీర్ఘముగా సంధానించెనో విచారింపవలసి యున్నది.

—। కథామూలము ।—

కవి యీప్రబంధకథను స్వకపోలసాధితముగా సంధానింపలేదు. ఏదో యొక్కపురాణమునందలి కథను మూలముగాఁ గైకొనియైన నుండలేదు. భిన్న భిన్న గ్రంథములు రెంటిమూఁటినుండి కథలను గ్రహించి యన్నిటిని గూర్చి యొక్క ప్రబంధముగా రచించియున్నవాఁడు. ఈ ప్రబంధరచనమునందుఁ గవికి

ముఖ్యోద్దేశము రసప్రకటనమే గాని కథాసంవిధానము గాదు. అందును శృంగారరసమును యావచ్ఛక్తిని వర్ణించుట కవి కభిమత మై యుండెను. దానం జేసియే కథాసంవిధాన మంతగాఁ బాటింపఁ డయ్యెను. మొదటిభాగ మగు రుక్మిణీశ్రీకృష్ణవిహారములును శ్రీకృష్ణబాల్యచరితములును భాగవతాదిపురాణ ప్రసిద్ధములు. తరువాత సత్రాజిత్తపశ్చర్యాదిగ జాంబవతీకళ్యాణాంతము గల గాథ భాగవతమున దిఙ్మాత్రముగ నున్నది. అది యిం దధికముగాఁ బెంచి శృంగార వీరభూయిష్ఠముగా వర్ణింపఁబడినది. జాంబవతీసుత స్వర్గనమాదిగ సాల్వవరాజ యనువఱకుఁ గల కథ నాచనసోముని ఉత్తరహరివంశకథ నాదర్శముగాఁ గొని పెంచి వ్రాయఁబడినది చివరి లక్షణాసాంబుల పరిణయము మొదలగు వంశములు గలకథ భాగవతము నాలంబముగాఁ గొని విస్తరించి రచింపఁబడినది. ఇట్లు పెంచి వ్రాయుటకును భిన్నభిన్నకథల నేకత్ర సంధానించుటకును గవికిఁ గలతాత్పర్య మేమో యని విచారింప మహాకావ్యలక్షణములగు నష్టాదశవర్ణనములును సకలరసములు నయ్యైతావులఁ బ్రకటించుట యని తోఁచుచున్నది.

—। అష్టాదశవర్ణనములు ।—

పురవర్ణనము—ద్వారకాపురవర్ణనము ౧ వ ఆశ్వాసము. ప. ౧౩౩ మొదలు ౧౭౫ వఱకు.

సింధువర్ణనము—౧ ఆ. ప. ౧౯౨ మొదలు ౨౧౧ వఱకు.

నగవర్ణనము—రైవతకము. ఆ. ౨ ప. ౧౧౫ మొ. ౧౩౪ వఱకు.

ఋతువర్ణనము—గ్రీష్మర్తువు. ఆ. ౨ ప. ౭౨ మొ. ౧౦౮ వఱకు.

సూర్యోదయవర్ణనము—ఆ. ౫ ప. ౩౪౩ మొదలు ౩౫౧ వఱకు.

చంద్రవర్ణనము—ఆ. ౫ ప. ౪౫—౪౮ వఱకు.

సరోవర్ణనము—ఆ. ౫ ప. ౫—౧౫ వఱకు.

వనవిహారము—ఆ. ౪ ప. ౨౧౦—౨౨౭ వఱకు.

మధుపానము—ఆ. ౨ ప. ౧౪౭—౧౬౧ వఱకు.

రతివర్ణనము—స్వైస్తుతావుల.

పరిణయము—జాంబవతీకృష్ణులకళ్యాణము. ఆ. ౩ ప. ౧౧౩ మొదలు ౧౪౫ వఱకు.

తనయోదయము—ప్రద్యుమ్నజననము. ఆ. ౧. ప. ౨౦౨.

సాంబజననము. ఆ. ౪ ప. ౯౧—౯౫.

నీతి — ఆ. ౧ వ. ౧౧ — ౨౮ వఱకు.

యాత్ర — ప్రసేనుని రైవతకయాత్ర. శ్రీకృష్ణుని పాతాళ కైలాసయాత్రలు. సిద్ధాంతదర్పణుని హస్తినాపురయాత్ర. కౌరవ్యులు సాంబుని పైకెత్తివచ్చుట మున్నగునవి.

యుద్ధము — ప్రసేనునకు సింహమునకును -- కృష్ణునకు జాంబవంతునికి -- సాల్వునకు యాదవులకు - సాంబునకుఁ గౌరవులకు జరగినది.

దౌత్యము — సత్రాజిత్తుకడ కుద్ధవుఁడు స్యమంతక మణుగఁ జనుట.

నాయకవర్ణనము — సాంబవర్ణనము, శ్రీకృష్ణవర్ణనము, సత్రాజిద్వర్ణనము, ప్రసేనవర్ణనము, మొదలగునవి సాంగోపాంగముగ - సమగ్రముగ - వర్ణింపబడినవి.

ఇందు రసము లన్నియు నాయాయవసరముల ననుసరించి చక్కఁగఁ బరిపోషింపఁబడినవి. వీరభయానకాద్భుతాదిరసము లంగములుగను శృంగారమంగిగను వర్ణింపఁబడినది. అందును శృంగారము పరాకాష్ఠ నొందింపఁబడినది - శ్రీకృష్ణరుక్మిణీవిహారంబునను, జాంబవతీకళ్యాణావసరంబునను, శ్రీకృష్ణునకుఁ గైలాసంబున రుద్రకన్యలు పరిచర్య చేయుపట్టునను, లక్షణాసాంబుల పరిణయాదులయందును, ప్రసేనునిరైవతక విహారమునందును శృంగారమువిశేషించి కలదు. వీరము, ప్రసేనునకు సింహమునకు, జాంబవంతునకుఁ గృష్ణునకును, సాల్వునకు యాదవులకును, సాంబునకుఁ గౌరవులకును బ్రవర్తించిన యుద్ధాదులఁ బ్రకటింపఁబడినది. భక్తి తత్త్వవిచారము మొదలగునవి కూడ నాయాసందర్భములందుఁ జక్కగ వర్ణింపఁబడినవి. పైని జెప్పఁబడిన యీవిషయముల నెల్ల సమగ్రముగ వర్ణింపఁ దలఁచియే కవి గ్రంథమునఁ గథాప్రాశస్త్యముం జొప్పించెను.

— అనుకరణములు —

ఇంక నేకథ నెంతవఱ కేగ్రంథమునుండి సంగ్రహించెనో మూలమునకును దీనికిని భేద మేమి కలదో విమర్శింతము. భాగవతాదిగ్రంథములనుండి కొన్నిభాగములును, నుత్తరహరివంశమునుండి కొంతభాగమును గ్రహించెనని యిదివఱకుఁ దెలిపి యుంటిని. అందు గ్రంథవిస్తర భీతిచే నొక్క యుత్తరహరివంశకథకును దీనికిని గలసంబంధమును మాత్ర మిట వివరింతును. ఉత్తరహరివంశకథ ననుసరించి శ్రీకృష్ణునకుఁ, బ్రద్యుమ్ననకుఁబూర్వము సంతానము లే కుండెను. ఒకనాఁడు కృష్ణుని రుక్మిణి తన కొక్క తనయుని దయచేయుమని ప్రార్థించెను. కృష్ణుఁడు వల్లెయని తపంబునఁగాని తనయుం డుద్భవింపఁడని

నిశ్చయించి కైలాసంబున కేఁగి శివు నుద్దేశించి పండ్రెండేఁడులు ఘోరతపంబు గావించెను. పరమేశ్వరుండు ప్రీతుండై తొల్లి తనకంటి మంటచే భస్మీభూతుండైన మన్మథుని ప్రద్యుమ్ననామంబున జనియింప వరం బొసంగెను. ఈ గ్రంథము ననుసరించి కృష్ణున కదివఱకే ప్రద్యుమ్నుఁడు జనియించియుండఁగా జాంబవతి తనకు సంతానము లే దనుకారణమున విచారించి కృష్ణుని దనయునిం బ్రసాదింపు మని కోరెను. కృష్ణుఁడు తపంబువలనఁ గాని సంతానము దుర్లభ మని యెంచి కైలాసమున కేఁగి తపం బొనరింప శివుండు ప్రీతుండై తనపేర సాంబుఁ డను తనయుఁ డుదయించు నని వర మొసఁగెను. చంద్రభానుచరిత్రమునఁ గూడ, తరిగొప్పుల మల్లన యీ ప్రబంధము నించుక యనుసరించెను, గాని, యాఁ దాతఁడు సందర్భము పూర్తిగా మార్చివేసినాఁడు. రుక్మిణి కొడుకును గన్న దన్నయీసున సత్యభామ కృష్ణుని దనయప్రాప్తికై ప్రార్థించుటయుఁ గృష్ణుం డాయమకుఁ గుమారు ననుగ్రహించుటయుఁ జంద్రావదాతశరీరుఁ డగు నాకుమారునకుఁ జంద్రభానుం డనునామము గావించుటయు, నందుఁ గలవు. ఆపట్టున సాంబోపాఖ్యానమును మల్లన యనుకరించె నని తెలుపుటకుఁ జాలినన్ని యుదాహరణములు గలవు. గ్రంథవిస్తరభీతిచే విరమించితిని. ఈ సగరహరివంశమున :—

గీ. అఖిలలోకైకనాథ నీయట్టిరూప, విక్రమౌదార్యశౌర్యవివేకనిలయు
నొకకుమారుని దయచేసి యుర్విలోనఁ, గడుపుచల్లనికాంతలఁ గలుపునన్ను.

క. మును రుక్మిణి తన్నడిగిన, దనుజాంతకుఁ డేవరంబుఁ దప్పక యిచ్చెం
దనయుని నడిగిన నీఁడని, జనులాడఁగఁ జెవులు నేఁడు సంకటపడవే.

క. కాచికొని కొడుకు నడిగిన, నేచనవున నాలు మగఁడ కే వర మిచ్చెం
జూచెద మనుసవతులచే, నీచులకఁదనంబు చేరనీకుము కృష్ణా!

అని రుక్మిణి ప్రార్థింపఁ గృష్ణుఁడు—

క. తననలచు కాంత యేపని, మనమునఁ దలఁచినను జేయుమగవానికి న
వ్వనిత బిగియారుకౌఁగిలి, దినదినమును మదనకామధేనువు గాదే.

క. పుత్త్రులకలిమియె శుద్ధక, ళత్త్రమునకు లక్షణంబు లక్షణవతులై
పుత్త్రవిహీనతఁ బొరసినఁ, బాత్రము లే సతులు పతులు పాటించుటకున్.

క. మానిని వినవే "పున్నా, మ్నోనరకా త్త్రాయతే" యనుట పుత్త్రార్థం
బై నది నీకోరిక నా, మానస మలరించె వేదమార్గోచితమై.

అని ప్రత్యుత్తర మిచ్చి మఱునాఁడు కొలువున మంత్రిసామంతాదులతో నెల్ల పురరక్షణమునకు వలయు నుపాయములు తెల్పి తాను కైలాసమునకుఁ దప శ్చర్య కేగినట్లున్నది.

ఈగ్రంథమందు జాంబవతి తన యాభిజాత్యము నెల్ల నుగ్గడించి తన యలోప మింతిం తన రాని దనియుఁ గావున సంతానము ప్రసాదింపు మనియుఁ బ్రార్థించినది. జాంబవతీప్రార్థనమున నామెకు సంతానము సమకూర్పఁ దపం బున కరిగె ననియున్నది. పుత్రజననవిశేషమును శ్రీకృష్ణుఁడు వర్ణించిన ట్లుత్త రహరివంశమున నుండ దీనియందు జాంబవతియే వర్ణించినట్లున్నది. అయినను జాంబవతి వర్ణించిన పుత్రవర్ణనము పరమస్వాభావికమై యుత్తరహరివంశము కంటె నత్యధిక రమణీయత నొందినది. చూ. సాం. ఆ. ౩. ప ౧౭౭-౧౮౩. ఉత్తరహరివంశమునఁ గృష్ణుఁడు కైలాసమున కేగుచు ముందుగా, బదరికా వనమున కేగి యందలి మునులను సంభావించినట్లును ఘంటాకర్ణుఁ డనుపిశా చమునకు నాతనియనుజునకు వరము లొసఁగినట్లును వర్ణింపఁబడినది. సాంబో పాఖ్యానమున నీకథ విడువంబడినది, గాని, కైలాసమునందే ఋషులు ముందు గా శ్రీకృష్ణుని దర్శించినట్లు వర్ణింపఁబడి యా నుత్తరహరివంశమునందలి పద్య ము లనుకరింపఁబడినవి.

సీ. ఆకాశగంగ నీయడుగునఁ బొడమె నీకిట్లు గర్ఘ్యపాద్యంబు లిచ్చు టెంత
నిఖిలంబు రక్షింప నీరజోగుణమూర్తి వని నీకుఁ గుశలసంప్రశ్న మెంత
కమలంబు నీనాభిగన్నది నీకిట్లు పుష్పాంతరంబులపూజ యెంత
అమృతంబు నీచేత నమరులు గుడిచిరి నీకువన్యాహారనియతి యెంత
యెంచ మాభక్తియెంత మా యెఱుక యెంత, మాతపోబల మెంతమా మనికి యెంత
యింతసంతోష మెసఁగ నీవిచటనునికి, కంటిమిది మాకు భాగ్యఁబు కలిమిగాదె.

ఉత్తరహరి-ఆ. ౨. ప. ౧౧౫.

సీ. కలశాంబునిధిలోలవలమానకల్లోలయతకేలి కేసిటియర్ఘ్యమీఁగి
సనకాదికస్వాంతజలజమధ్యనిశాంతవిహారణకృతికి నేవిరులపూజ
యఖిలవేదవిదీశయజ్ఞపురోడాశహారికి నేఫలాహారరచన
పద్మసంభవముఖ్యభజనలీలాసౌఖ్యశాలికి నేయుపచారకౢప్తి
నంతతోల్లాసి నిగమనిశ్వాసభాసి, నట్టిసూక్తులచే నుతియించువార
మాదిమధ్యాంతరహిత మాకతిథివైతి, వనుచుఁ బూజించి రచ్యుతు నాదిమునులు.

సాంబోపాఖ్యానము ఆ. ౩. ప. ౧౯౯

క. నీవారము నీవిచ్చితి, నీవారము మాకు భోగనియతసుఖంబుల్
గావింపుము మా ప్రియములు, గావింపుము నీవు భక్తగమ్యా మురారీ.

ఉత్తరహరి-ఆ. ౧. ప. ౧౧౬.

ఉత్తరహరివంశమున గల యీపద్యము మునులచేఁ గృష్ణునుద్దేశించి పలుకఁబడిన యుపచారవాక్యముగా నుండ సాంబోపాఖ్యానమునఁ గృష్ణుడు మునులసంభావించునవసరమున ననుకరింపఁబడినది.

శా. నీవారం బని యాదితత్త్వము మది న్నిత్యంబు భావించుచు
స్నీవారంబులు సీరము ల్ఫలదళాసీకంబు లీకంబులున్
దైవాఱం గొని మీరు సేయు తపము ల్తత్తత్ఫలప్రాపులుం
బ్రా వారంబులు సేయఁగాఁ దగునె యీకైలాసవాసంబునన్.

సాంబోపా. ఆ. ౩. ప. ౨౦౧.

ఉత్తరహరివంశమునఁ గృష్ణుండు తపం బాచరించునట్టున —

గీ. పువ్వములు గోయుఁ జక్రంబు భుజగవైరి
నటఱు సిద్ధము ల్గుశములు నందకంబు
తెచ్చుఁ బాంచజన్యము గాచు దెసలు శార్ఙ్గి
యెదుర నిలుచుండ గదసేయు నెల్లపనులు.

ఉత్తరహరి. ఆ. ౨. ప. ౧౬౫.

అని కృష్ణుని వాహనంబులు నాయుధంబులే యాతనికి వలయు నుపచారములు చేయుచున్నట్లు వర్ణింపఁబడిన యీపద్యము ననుకరించి మనోహరముగా నచ్చటి తరులతాదులు కృష్ణునకు సేవలు గావించినట్లు మార్పుగావించినాఁడు.

సీ. అభిషేకసమయమం దాటరసి తీవలనుండి జోరునఁ బూఁదేనెసోనగురిసెఁ
గాషాయములు గట్టుకందువ పరికించి ప్రాఁకె సానుస్థలి రత్నరుచులు
భూతిఁ బూయఁగఁ బూనుపూనిక యారసి యలమె నేడారుపొన్నలరజంబు
మానసబంధంబు మదిలోపల నెఱింగి సారంగచర్మమై జలదమమరె
సకలలోకేశునకు గిరిస్థావరములు, జంగమంబులుఁ దగుసేవనలు పఁదొడఁగె
హరుఁ గృతార్థుని జేయఁబుత్రార్థి లావ, దంభమున శార్ఙ్గి మునివృత్తి దాల్చినపుడు.

సాంబోపా. ఆ. ౪. ప. ౩.

ఉత్తరహరివంశమునఁ గృష్ణుఁడు పంద్రెండేం డ్లుగ్రతపం బొనరింప నింద్రాదిసురలు జాలియు భయము నొంది "అయ్యయో! కైలాసవాసు లగు

మునులు తపస్స్థైర్యము చూచుచున్నారా లేదా! వారు శివున కీసంగతి యేల తెలుపరైరి, మనము చెప్పుదము రండు" అని కూడఁబలుకుకొని విమానారూఢులై కృష్ణుఁడు తపంబుసేయుకడకు వచ్చినట్లు వర్ణింపఁబడినది. శివునకుఁ గృష్ణతపశ్చరణ మెఱింగింపఁ దలఁచినవారు శివుని కడ కరుగక కృష్ణుని కడకు వచ్చుట యేపనికో! సాంబోపాఖ్యానమున నీయసందర్భము చక్కఁగాఁ బరిహరింపఁ బడినది. కృష్ణుని నియమోగ్రతకు భూతంబుల గతులు తప్పినవి. అంత నాతనితపంబు నివారింపఁ బ్రసన్నుండై శివుఁడు సన్నిధి యయ్యెను. శివునితోఁ గూడ నఖిలదేవతలు, మునులు, కృష్ణునకు సాక్షాత్కారము గావించిరి. అని సాంబోపాఖ్యానమునఁ గూర్పఁబడినది. ఉత్తరహరివంశమున హరిహరు లేకత్ర సమావిష్టులై యున్నతఱి వారిరువురను మునులు నుతించుసందర్భమునను న్న—

సీ. "అభ్రంకషం బైన యాలపోతు నితండు త్రుంచినాఁ డితండు పెంచినాఁడు
సాధుసమ్మతముగా సామజంబు నితండు గాచినాఁ డితండు త్రోచినాఁడు
బర్హిర్ముఖార్థమై పర్వతేశు నితండు తాల్చినాఁ డితండు వ్రాల్చినాఁడు
ఫణిపరంపరతోడి పన్నగేంద్రు నితండు మెట్టినాఁ డితండు చుట్టినాఁడు"—

అను పద్య మిందుఁ జమత్కారముగా సంస్కృతమయముగా ననుకరింపఁ బడినయది.

సీ. వారణవల్లభావనసముత్సాహాయ వారణదైత్యనివారణాయ
గోరాజభంజనోదారప్రతాపాయ గోరాజవినుతిసుగుణాగణాయ
భోగేంద్రశోషణాద్భుతపదన్యాసాయ భోగీంద్రమణిమయభూషణాయ
పర్వతోద్ధరణనిర్భరబలోత్తంసాయ పర్వతావాసవైభవపరాయ
యాదవేంద్రాయ పారిషదాధిపాయ, బర్హభూషాయ తారకాపతిధరాయ
నమయటంచునచంచలప్రమదగరిమఁ, బొగడి రజముఖు లద్వయుగముఁ జేరి.

సాంబోపా. ఆ. ౪. ౧౨.

ఇట్టి యనుకరణము లీపట్టున ననేకములు గలవు. జిజ్ఞాసువు లీగ్రంథముల రెంటిని బరిశీలింపఁ దగును. గ్రంథవిస్తరభీతిచే నీవిషయము విరమించి యింక నితరగ్రంథముల యనుకరణములు దిఙ్మాత్రముగఁ జూపెదను. భాగవతమునందలి పోలికలయుదాహరణము లిచ్చుటచే మిక్కిలి గ్రంథము పెరుఁగును. కావునఁ బాఠకులు వానిని దెలిసికొనఁ బ్రార్థించెదను.

"అస్తినాస్తి విచికిత్సాహేతుశాతోదరిఁ." శృంగార. నైష. ఆ. ౨. ప. ౨౩.

"సదసత్సంశయగోచరోదరి"—శృంగారనైష. ఆ. ౨. ప. ౨౦.

"అస్తిస్వాదము మాన్పు నసదు నెన్నడుమును"—సాంబో. ఆ. ౪. ప. ౧౧౪.

శృంగారనైషధమున భీమనృపతి యల్లునకు, కత్తి, మాణిక్యములదండ, కటారి, కామగమన మగురథము, తెల్లనిగుఱ్ఱము, వస్త్రము, వీటికాపేటి, విషాపహార మగు గారుత్మతపాత్రమును వరుసగా వరదక్షిణగా నొసంగెను. చూ. శృంగారనైష- ఆ. ౬. ప- ౯౨-౯౯ వఱకు.

సాంబోపాఖ్యానమున జాంబవంతుఁడు కృష్ణునకు, వరుసగా- ఖడ్గము, హారము, గరుడోత్సంగితపాత్రము, ముత్తెపుటద్దము, చిలుక, గుఱ్ఱము, భద్రేభము, దివ్యరథము, కవచము మొదలగునవి యొసంగెను. చూ. సాంబోపా. ఆ. ౩. ప. ౧౪౩-౧౫౭ వఱకు.

శృంగారనైషధమున భీమరాజు దమయంతి నత్తవారింటి కనుపుచు బుద్ధులు చెప్పుటయు, సాంబోపాఖ్యానమున జాంబవంతుఁడు జాంబవతికిఁ గఱపిన హితవచనములును జూడందగును. చూ. శృంగారనై. ఆ. ౭-ప. ౭-౧౦. సాంబో. ఆ-౩. ప. ౧౫౭-౧౬౧.

శృంగారనైషధమునఁ బెండ్లిమేలములును భోజనములును సాంబోపాఖ్యానమునందలి మేలములును భోజనములు నొకదాని కొకటి తీసిపోక యున్నయవి. చూ. శృంగార నై. ఆ-౬. ప. ౧౦౭-౧౪౦. సాంబోపాఖ్యా. ఆ. ౫. ప. ౨౫౭-౩౦౪.

శృంగారనైషధమున నలుని వైతాళికులు మేల్కొలుపుటను సాంబోపాఖ్యానమున సాంబుని మేల్కొలుపుట యనుకరించుచున్నది. చూ. శృంగారనై. ఆ. ౮. ప ౧-౨౩. సాంబోపా- ఆ. ౫. ప. ౩౪౦-౩౫౩.

ఇంకను పైని గల గ్రంథ మంతయు నొకదాని నొకటి పోలియే యున్నది. పాఠకు లారయుదురుగాక.

ఇంతియకాక కవి యందందుఁ గల కొన్ని సంస్కృతశ్లోకముల నాంధ్రీకరించి సాంబోపాఖ్యానమునం గూర్చినాఁడు, చిత్తగింపుఁడు.

శ్లో. తదాననం మృత్సురభి క్షితీశ్వరో రహస్యుపాఘ్రాయ నతృప్తి మాయయౌ
కరీవ సిక్తం పృషతైః పయోముచాం శుచివ్యపాయే వనరాజిపల్వలమ్.

కాళిదాసుని రఘువంశము.

శా. ఏకాంతం బగువేళవచ్చి సతిమో మీక్షించి మృత్స్నాసుగం
ధాకీర్ణంబగు మోవి యాని మురదైత్యారాతి మోదించు న

మ్మాకందద్రుమపల్లవంబు కడుఁ బ్రేమం జంచునం జేర్చి యు
ల్లోకానందముఁ బొందు కోకిలము వల్గుప్రక్రియం జూపుచున్.
సాంబోపా. ఆ ర. ప. ౧౦.

పైశ్లోకము పూర్వార్థమును సరిగ నాంధ్రీకరించినాఁడు. ఉత్తరార్ధము విడిచి తాఁ గ్రొత్తగాఁ గల్పించినదానిని గూర్చినాఁడు. ఆంధ్రీకరణమున నుత్తరార్థమున నుపమాచిత్యము చెడినది. మూలమున నౌచిత్య మెంతేని గలదు.

శ్లో. ఉర్వ్యాం కోపి మహీధరో లఘుతరో దోర్భ్యాం ధృతో లీలయా
తేన త్వం దివి భూతలేచ సతతం గోవర్ధనో గీయసే
త్వాం త్రైలోక్యధరం వహామి కుచయో రగ్రే న త ద్గణ్యతే
కింవా కేశవ భాషణేన బహునా పుణ్యై ర్యశో లభ్యతే.
శ్రీకృష్ణలీలామృతతరఙ్గిణీ.

మ. అలగోవర్ధన మెత్తినాఁడ నని గర్వాటోపముం జెందఁగా
వల దీకొండొక కొండ లెత్త నిను సత్త్వస్ఫూర్తిమున్మీఱగాఁ
బలుమాఱు న్నుతియింతు నంచు నొకశంపాగాత్రి వక్షోరుహాం
చలము ల్రాయఁగఁ గౌఁగిలించె హరివక్షఃపీఠి సావేశతన్.
సాంబోపా. ఆ. ర. ప. ర౩.

పైశ్లోకమునందలిభావము నించుక యనుకరించియు నాంధ్రీకరణమును స్వతంత్రకల్పితముగా నొనరించుట బాగుగా నున్నది.

శ్లో. కూపోదకం వటచ్ఛాయా తామ్బూలం తరుణీస్తనమ్
శీతకాలే భవే దుష్ణ ముష్ణకాలేతు శీతలమ్.

గీ. వటవిటపినీడనొకకొంత వామదృశల,కుచలికుచములనొకకొంత కూపవారి
యందునొకకొంతనిలిచెగ్రీష్మావశేష,మేమిసేయునొ యెఱుఁగరాదిఁ దెమిరాఁద.
సాంబోపా. ఆ. ౨. ప. ౧౦౭.

పైశ్లోకమునందలి "శీతకాలే భవే దుష్ణ" మ్మనువాక్యమును మాత్రము ప్రకృతానుసారి యై విడిచినాఁడు. గ్రీష్మావశేష మన గ్రీష్మరాహిత్య మని యూహింపనగును.

మఱియు నిక్కవి పెద్దన మనుచరిత్రమునందలి పద్యముల ననుకరించియు న్నవాఁడు. భట్టుమూర్తికవి కావ్యాలంకారసంగ్రహమునందునను, తరిగొప్పుల మల్లనకవి చంద్రభానుచరిత్రమునందు నీసాంబోపాఖ్యానమునందలి పద్యముల ననుకరించినారు. మల్లన యీతని ననుకరించుటయే కాదు తనగ్రంథమునందలి

వర్ణనములు మొదలగు వానినెల్ల నీసాంబోపాఖ్యానమును జూచియే రచించె నని చెప్పవచ్చును. ఈవిషయ మింక విడిచి స్థలాంతరము ప్రవేశింతము.

—: విశేషపద ప్రయోగము :—

ఈరంగప్పరాజకవి యీగ్రంథమున నపూర్వములగు కొన్ని పదములను ప్రయోగించియున్నాఁడు. పాఠకులకు వాని పరిచయ మించుక కలిగించెదను. "నన్నువలె"-ఆ-౧-౭౩. నేనువలె, నావలె, ననుటకు నన్నువలె నని ప్రయోగించెను. వ్యవహారమందుమాత్ర మిట్టి ప్రయోగము లగపడుచున్నవి. "దండోపదండములు" ఆ. ౨-౬౨. తండోపతండము లనుపద మత్యధిక మనునర్థమున సంస్కృతమునఁ గలదు. ఈకవి యాయర్థమున నే దండోపదండము లని ప్రయోగించినాఁడు. "కేడాలు" ఆ. ౨. ౧౧౦. కేడెము- లనుటకు, కేడాలు. "విదాహాహావ్యవహము" ఆ. ౨. ౧౪౫. విదాహ మను పదమునకు వ్యావహారికముగ నధికపిపాస యని యర్థము. ఈయర్థము గ్రంథములయం దెందును గానరాదు. ఇక్కడఁ గవి "విరహాహావ్యవహ" మని ప్రయోగించెనేమొ. ప్రత్యంతరము లేమింజేసి నిర్ణయింప ననువు గాకున్నది. "ముకుందు నిట్లని పలికెఁ" ఆ. ౩. ౧౭౮. ముకుందున కిట్లని యని యుండవలయును. వచ్యర్థముల కర్మంబునకు షష్ఠియే గాని ద్వితీయ లాక్షణికము గాదు. "అచ్ఛభల్లుకస్వామి" ఆ. ౩. ౧౭౮. అచ్ఛభల్ల, భల్లుక, భల్లూక, భాలూకశబ్దములు పర్యాయపదములు, వీనికి నెలుఁగుగొడ్డని యర్థము. ఇక్కడఁ గవి యచ్ఛభల్లుకపదము నుపయోగించినవాఁడు. "సిద్ధినొందెడ మనుచు నాశీర్వదించి"ఆ.౪.౧౫౬. ఆశీరర్థమునందు, ఎడువర్ణకము లాక్షణిక సమ్మతము. ఇందు, "ఎడము" అని యకారాంతముగా నున్నది. ప్రాచీనశిలాశాసనాదులందును దాళపత్రగ్రంథములందును "ఎడ" యని యకారాంతప్రత్యయమే యగపడుచున్న దనియు నిటీవలి లక్షణగ్రంథకర్తలమతము ననుసరించి యాపాఠము దిద్దివేయఁబడిన దనియు వినియున్నాఁడను. ఈయెడము ప్రాచీన రూపమై యుండ నోపును. సాధారణముగా నధునాతను లెల్లరు నవధారణార్థంబున, "ఎ, ఏ" వర్ణంబులను క్వాచిత్కముగ "అ" వర్ణంబును ప్రయోగింతురు. ప్రాచీనగ్రంథములందు "అ" వర్ణము బహుళముగ నగపడుచున్నది. ఈకవి యవధారణార్థమున నపూర్వముగ రెండువర్ణంబుల నొకదాని పిదప నొకదానిని గూర్చి యడాగమము చేర్చి ప్రయోగించి యున్నవాఁడు. "పద్మినులయ" ఆ. ౧. ౧౬౮. "పుణ్యుల

కయ" ఆ. ౪. ౨౦౨. "కొంటినయ" "చూచితినయ" ఆ. ౪. ౨౦౫. "ఒక్కఁడయ" ఆ. ౫. ౮౩ ఇవిగాక ఏకాకారముతో 'కృష్ణుఁడ' 'నీవ' అనుమాదిరి ప్రయోగములు కూడఁ గావించియున్నాఁడు. ఈయుకారద్వయ ప్రయోగసాధుత్వాసాధుత్వములు పండితులు నిర్ణయింపఁదగును. ఆకాలమునాఁటి కిట్టిప్రయోగము లుండెడి వేమో యని సాశయము జనించుచున్నయది. ఇంక నిట్టి విశేషము లందందుఁ గనఁబడినఁ బాఠకు లరసికొందురుగాక.

శృంగారరసము వర్ణించుపట్టున మొదట నాయిక యొక్క యనురాగమును వర్ణించి పిదప నాయకుని యనురాగమును వర్ణింప దగు నని సంస్కృతాలంకారికులమతము. "ఆదౌ వాచ్యః స్త్రియా రాగః పుంసః పశ్చాత్తదింగితైః" సాహిత్యదర్పణము. సంస్కృతకావ్యనాటకాదులు నీనియమము బాగుగఁ బాటింపఁబడి యున్నది. ఆంధ్రప్రబంధంబులందుఁ గూడఁ గొన్నిఁట నీనియమమే యవలంబింపఁబడినది. కాని యీగ్రంథమునందు నింక నితరప్రబంధము లనేకములందును దొలుత నాయకానురాగమే వర్ణింపఁబడినది. దానికిఁ గారణమేమో తెలియదు. ఇట్లు వర్ణించుట వలన నాయకుని కాముకలోలతనము ప్రకటితము కాక తీరదు. తొలుతఁ బురుషానురాగమే సంభవించినను దానిని దొలుత వర్ణించుట కంటె వనితానురాగమే మొదట వర్ణించుట విశేషరసపోషక మగు నని యాలంకారికులమతము.

—: కవిప్రశంస :—

పీఠిక ముగించుసందర్భమున నీకవిప్రతిభాతిశయమును గూర్చి కొంచెము నివేదింపక విడువఁ జాలను. ఈరాజకవి యఖండ మగు విద్యాపరిశ్రమము గావించి కవితావైభవమును సాధ్యాత్మికగ్రంథపరిజ్ఞానమును గూడ బాగుగ నార్జించినవాఁడు. సిద్ధాంతదర్పణగురుప్రస్తావనమునఁ గావించిన వర్ణన మీతని విశిష్టాద్వైతమతజ్ఞానమును వేనోళ్ళఁ జాటుచున్నది. ద్వితీయాశ్వాసమునందలి నూటమూఁడవపద్య మీతనికిఁ గల సాముద్రికీయశాస్త్రసంబంధజ్ఞానమును ప్రకటించుచున్నది. సిద్ధాంతదర్పణునిచేఁ జెప్పించిన నీతి యానాఁటిరాజుల బలపౌరుషాద్యుల రీతిని వెల్లడించుచున్నది. అనర్గళకవితాధారయు నద్భుతభావప్రకటనమును ననల్పకల్పనావైచిత్రియు నలంకారప్రయోగనైపుణియు నీరాజకవికిఁ గవిరాజపట్టాభిషేకము గావించుచున్నవి.

విద్యానగరాపరనామము గల విజయనగరము తొలుతటి నుండి యు విద్యల కాకరంబై యలరారెడిది. వేదవ్యాఖ్యానంబు లందే యుద్భవించినవి.

సర్వజ్ఞబిరుదాంచితుఁ డయిన నాచనసోముఁడు విజయనగరరాజాస్థానమునఁ బ్రబలినవాఁడే. శ్రీనాథకవి కనకాభిషేకమును గాంచినది విజయనగరముననే. అష్టదిగ్గజములు మహోత్తమాంధ్రప్రబంధములరచించుట విజయనగరముననే. సాహితీసమరాంగణసార్వభౌముఁడై యాంధ్రనాయకున కాముక్తమాల్యద నర్పించిన కృష్ణదేవరాయ లేయాంధ్రునకు మఱపు వచ్చును! జీర్ణకర్ణాటక రాజ్యలక్ష్మీపునస్థాపనాచార్యుఁడై వసుచరిత్రమును గృతి నొందిన తిరుమలదేవరాయలు విజయనగరసింహాసనాసీనుఁడైన పిదపనే గీతగోవింద వ్యాఖ్యానము రచియించె నని ప్రతీతి కలదు. తిరుమలదేవరాయని పెద్దతండ్రికొడు కగు నల్లతిరుమలరాజు బాలభాగవతమును గృతినొందెను. చంద్రభానుచరిత్రము, కళాపూర్ణోదయ ప్రభావతీప్రద్యుమ్నములును విద్యానగరప్రాంతమున విజయనగరరాజుల యాదరాభిమానములచేతనే వెలసినవి. అట్టివిద్యానగరరాజన్యులకు బంధువును సామంతుఁడు నగు నీకవిరా జుత్తమప్రబంధ నిర్మాణము గావించుటలో వింత యేమున్నది. పద్మరాగముల గనిలో రత్నము లుదయించు టాశ్చర్యకారణ మగునా? అందును నీకవి విశిష్టాద్వైతమతమునను బరమతసహిష్ణుత్వమందును గవిత్వవైభవమునను శ్రీకృష్ణదేవరాయలఁ బోలి వెలుంగుచున్నవాఁడు. ఇట్టిమహాకవి గ్రంథరాజము దురదృష్టమున నేకైకమాతృకతో మూఁడుశతాబ్దములు అజ్ఞాతవాసము గావించుచుండ ననేకవ్యయప్రయాసముల ననుభవించి దానిని లోకమునఁ బ్రకటించిన యాంధ్రసాహిత్యపరిషత్తునకు నేతద్గ్రంథాది ప్రకటనమునకై యధికౌదార్యముఁ జూపిన శ్రీ పైడా వేంకటాచలపతిగారికిని శాశ్వతకీర్తి లభించు ననుట నిక్కము. ఆంధ్రలోక మీయుభయుల యెడ మిగులఁ గృతజ్ఞమై యుండఁగలదు.

ఇచ్ఛాపురము.
24-10-32.

ఇట్లు బుధవిధేయుఁడు,
కట్టు సాంబమూర్తిశాస్త్రి.

సాంబోపాఖ్యానము.

ఈసాంబోపాఖ్యానము ప్రతి తంజావూరు సరస్వతీమహాలు పుస్తకాలయములో 241 సంఖ్యగా నున్నది. దానికి బ్ర॥ మానవల్లి రామకృష్ణకవి, ఎం. ఏ. గారు ప్రతి వ్రాయించి తెచ్చిరి. దానిని వారు మాకు దయచేసిరి. మేము వారి ప్రతినిబట్టి యింకొక్కప్రతిని వ్రాసితిమి. మాతృకలో వ్రాఁతతప్పులు, బహువిధములుగా నున్నవి. సవరించుటకుఁ గష్టమనిపించినది. చెన్నపురి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున నొక్కకాగితపుఁ బ్రతి యున్నదని యక్కడికి మాపుస్తకమును బెట్టి కొత్తపల్లి సూర్యారావుగారిని బంపితిమి. ఆపుస్తకమును బ్ర॥ రామకృష్ణకవిగారి ప్రతినిబట్టి వ్రాయఁబడినదియే నఁట. విశేషించి దానిలేఖకులు మాకీగ్రంథమునకుఁ బీఠిక వ్రాసియిచ్చిన విద్వాన్ కట్టి సాంబమూర్తిశాస్త్రిగారే. కాని వా రక్షరలోపములు, పదలోపములు, పద్యలోపములు, పత్రములలోపములును సవరించుటకుఁ గడఁగలేదు. సంపూర్ణగ్రంథము గల తంజావూరుమహాలు పుస్తకాలయమునకు సూర్యారావుగారినే పంపితిమి. ఎక్కడెక్కడ సందర్భహీనత, గ్రంథపాతములు, వ్రాఁతతప్పులు, గలవో యట్టితావుల నిచ్చటనే గుర్తులు పెట్టుకొని చని సంప్రతింపఁబోఁగాఁ దంజావూరునందలి తాళపత్రగ్రంథములోని మొదటి 141 పత్రములు లేవఁట. అవి యెట్లు మాయమైనవో తెలియదు. అందున్నభాగమునుండి యే సాధ్యమైనంతవఱకు సంప్రతించి తప్పులు సవరించుకొని లేనిభాగములు వ్రాసికొని యెట్లో కష్టపడి వచ్చిరి. కొన్నిసందేహములు మాతృకలోను నట్లేయున్నవి. తీఱలేదు. అందును వ్రాఁతపొరపాట్లు విశేషించి కలవు. మైసూరుదొరతనమువారి పుస్తకాలయములో నొకప్రతి యున్నట్లు తెలిసి సూర్యారావుగారు మైసూరున కేగి విచారింపఁగా నది పుస్తకాలయమునకు సంబంధించినది కా దనియు, నెవ్వరి యొద్దనుండియొ వచ్చినదనియు ఆంధ్రగ్రంథమగుట ననవసరమని దానిని మరల వారికిం బంపివైచి రనియు నక్కడివారివలనఁ దెలిసినది. తుద కది, యిటీవల, బెంగుళూరుతాలూకా ముళువాగిలులో నొకపుస్తకాలయమువారి దని, యొక ఝాంగడ, మైసూరుదొరతనమువారి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారపండితులలో నొకరగు బ్ర॥శ్రీ జి. నరసింహశాస్త్రిగారు తెల్పిరి. దానికై ముళువాగిలు వ్రాసితిమి, కాని ప్రత్యుత్తరము వ్రాయరైరి. అభావముచే విరక్తినొంది యది

యీసాంబోపాఖ్యాన మగునో, కాదో, దానిం జెప్పినవారు కవిపేరు తెల్ప లేదని కాలవిలంబమునకు సహింపక యున్నదానితోనే ముద్రణము ప్రారంభించి యెట్టకేల కీరూపమున నాంధ్రలోకమున కున్నంతవఱకు సమర్పింపఁగలిగితిమి. మేము పడుటయేగాక మాకంటి కగపడిన పండితుల నెల్ల నీగ్రంథ విషయములోఁ బాధపడఁజేసితిమి. ఆబాధ వర్ణనాతీత మైనది. ఏపాఠ మెట్లు, తాళపత్రప్రతిలోను, దానిపుత్రికలోను, నర్థము తెలియక వ్రాసిన వారి వలన తాఱుమాఱై యెంతెంత బాధ కలిగించినదో మనవి చేయఁజాలము. మానవల్లి రామకృష్ణకవిగారిప్రతిని బట్టి పరిషత్తులో వ్రాయించిన ప్రతియును దానిలోనే చెన్నపురిప్రతితోను, దంజావూరుప్రతితోను సంప్రతించిన పాఠభేదములు సూచింపఁబడియున్నవి. వ్రాయసకాండ్రవలన ముద్రణసమయమున, మేము పడినశ్రమకు రెండుదాహరణములు:—

1 ఆ. 156 పద్యమును జిత్తగింపుఁడు. "చంద్రుతేరుసూతువిశమ*" అని యున్నది. ఈవిశమశబ్దవిచారమునకై చాలమంది పండితులు శ్రమపడిరి. "సూతువశమ" అని దిద్దఁజెప్పిరి.

కాని యిటీవల నింతకంటె "సూతు వినమ" యని సూతుని వినము గదా యనియుండిన బాగుగ నుండునేమో యని తోఁచినది. "వికస్వరస్వరతుసీ వహవ్రజరుచిచ్ఛలఁబునర్" అను తప్పును బండితు లెంతశ్రమపడిన సరియైన యర్థము తేఁజాలిరో పద్య మంతయుఁ జదివి వేత్తలు తెలిసికొనఁగలరు.

5 ఆశ్వాసము - 281 పద్యములో - రెండవభాగమున—

"జుట్టివచ్చు విధఁబున సుదతిఁగూడి, ప్రదక్షిణంబొనరించెను బావకు నకు" నాల్గవపాదము మొదటను బ్రదక్షిణంబొనరించె ననుచో గణదోషము కుదురక 'క్షి'లఘువుగాఁ గవి ప్రయోగించినాఁడని లేనిపోని యనుమానములకుఁ బండితులు లోనైరి. తుదకు వ్రాఁతకాఁడు ప్రలు రెండుండుట యనవసరమని యొక్కదానినొత్తివేసి చరణము కుదుర్చుటకై కొన్ని యక్షరములు గురులఘువులు మార్చినట్లు తెలిసికొనఁగలిగిరి.

మేము ప్రతి వ్రాయించుటలోఁ బడిన శ్రమను పాఠకులకు విశదపఱుచుటకై యామాతృకలోని యొక్కపుటను ఛాయాపటము దీయించి చూపనెంచితిమి, గాని, కాలవిలంబమునకు సైఁపఁజాలక యప్పని విరమించితిమి.

---

* సవర్గము శవర్గముం బోలునట్లు వ్రాయుటచేఁ గల్గినకష్టము.

మేము సవరించిన సవరణలు, పాఠభేదములు మొదలైనవి గ్రంథము చదువువారికిఁ దెలియుటకై యందందు సూచించియున్నారము. కొన్ని పద్యములు దొరకలేదు. కొన్ని పద్యములలోని పదములు దొరకలేదు. కొన్నిపదములలోని యక్షరములు తెలియలేదు. ఆయాస్థలముల......నిట్టిరీతిగా విడిచియున్నారము. దీనిప్రతి యెవ్వరియొద్దనైన నున్నచోఁ బంపుదురేని ద్వితీయముద్రణమున నింతకంటె నిర్దుష్టముగఁ బ్రకటింప యత్నించెదము.

ఇట్టి యద్భుతగ్రంథ మింతవఱకు ముద్రింపఁబడకుండుట శోచ్యము. ముందే, బ్ర రామకృష్ణకవిగారిద్దానికిఁ బ్రతి వ్రాయింపకుండిరేని సగము గ్రంథమాంధ్రలోకము పోఁగొట్టుకొన్నదై యుండును. వసుచరిత్ర కళాపూర్ణోదయములకంటెఁ బూర్వమే రచియింపఁబడినను బ్రకటింపఁబడకుండుట మనపరిషత్తునకుఁ బ్రశస్తిఁ దెచ్చుటకే యని నమ్ముచున్నారము. దీనికిఁ గారణము రామకృష్ణకవిగారే యనక తప్పదు.

రావుబహద్దరు శ్రీపైడా వేంకటాచలపతిగారు తమషష్టిపూర్తి మహోత్సవసందర్భమున నాంధ్రగ్రంథప్రకటనమునకై, ఆంధ్రసాహిత్యపరిషత్తున కొసంగిన ధనములోనుండి యిది ప్రథమగ్రంథముగాఁ బ్రకటింపఁబడినది. వారు పరిషత్తునందు, నాంధ్రభాషయందు గలయభిమానముచేఁ జూపిన యౌదార్యమునకు వారికి మాకృతజ్ఞతావందనముల నొసంగుచున్నారము. పరమేశ్వరుఁడు వారికి దీర్ఘాయువు నితోధికైశ్వర్యము నొసంగుఁగాక. ముం దిట్టియుత్కృష్టగ్రంథములే దీని కనుబంధముగాఁ బ్రకటింపఁబడుచుండును. ఆంధ్రలోకము దీనిం జదివి యానందించుటయే పరిషత్తు పరిశ్రమకు ఫలము కాఁగలదు.

ఈగ్రంథమును సాంతముగాఁ జదివి చక్కని పీఠిక యచిరకాలములో వ్రాసియిచ్చిన బ్ర॥ శ్రీ విద్వాన్ కట్టి సాంబమూర్తిశాస్త్రిగారికి మేమెంతయుఁ గృతజ్ఞులము.


ఆంధ్రసాహిత్యపరిషత్కార్యదర్శులు.

శ్రీరస్తు.

సాంబోపాఖ్యానము.

ప్రథమాశ్వాసము.

—కృతిప్రారంభము—


రంగంబున శేషతల్పముపయిం జెన్నొంది శుభ్రాబ్జినీ
ధీరాజద్భ్రమరంబులీల సుమనోదృక్పర్వముం జేయు శృం
గారాధీశ్వరు విశ్వతోముఖతపఃకళ్యాణరూపంబుఁ గా
వేరీమధ్యతటీమరాళముఁ ద్రయీవేద్యుం బ్రశంసించెదన్. ౧

సీ. నీలాలమహ యేలీలాపతికిఁ బక్షిరథభుజాశాఖాంతరాళసరణి
చరణలాక్షారసస్ఫురణ మేయింటికి వేల్పుటింతులకొప్పువిరుల తేనె
భాజనంబులు భక్తభవనంబు లేభామకరుణాకటాక్షవీక్షణములకును
నోలగం బుండు సేయువిధ సంఫుల్లనీరజతల్లజాటవీరాజవీథి
మనుచు చేటిక లేదేవికని నిధాన, దేవతాకోటి యాజగత్త్రితయజనని
రంగమందిరపదకాగ్రరత్నకలిక, దుగ్ధసాగరతనయఁ బ్రస్తుతులఁ జెలుతు. ౨

ఉ. శాంతు నుదాత్తవైభవనిశాంతు ధరాధరణానుభావదు
ర్దాంతు సుధీవిధేయగుణదాంతు ఫణామణిరుగ్వినూతభా
స్వంతు ననంతుఁ గాంతిధనవంతు నుతింతు లతాంతసాయక
ప్రాంతచరిష్ణుగంధవహబాంధురగంధవచోమచర్చికన్. 3

సీ. సురతాంతతాంతసాగరశయానునకును గొడమచట్టువలు పైగోవసురటు
లచలభీమము లైనహస్తికచ్ఛపముల కొనసబిలము మహాసనాగ్ర్య
మంబకు లైనదాస్యగ్లాని యుడిపింప సౌషధం బార్తబాహావలేప
మఖలద్విజాధీశతావృత్తి ముత్తాలతరనిజప్రాభవస్థైర్యచర్య
గాఁగఁ గలుబంతదంతిముఖప్రఘాణ, తరుణసిందూరభక్తివిధానకారి
భూరితనురోహణప్రభాహారి యైన, గరుడియొనరించు మాకు నుత్కటశుభంబు.

మ. అవితాశేషసుదర్శనాయుధజయాహంభావసంభారు సూ
త్రవతీపత్రలతాలతాంతనిజహారస్థూలముక్తామణి
చ్ఛవిఁ గాత్రస్వరవేత్రవల్లి నమితస్వారాజముఖ్యామర
ప్రవరప్రాంశుకిరీటకూటతటు విష్వక్సేనుఁ గీర్తించెదన్. ౫

ఉ. వెన్నునిబొడ్డుతెల్లవిరి వెల్వడువేళల మేన నంటునో
ప్రన్ననిపువ్వుదూళి యనఁ బాటిలవిద్రుమకందళప్రకాం
తి న్నలువొందు నల్వ వినుతింతు వచోరచనాచమత్కృతియా
సన్నహనాభిముఖ్యశుభసంపదవాప్తికలాభిలాషినై. ౭

సీ. నిజశిరస్సింధునీరజరాజగంధసంభారంబుఁ దలపించుపరిమళంబు
నిజశేఖరసుధాంశునిస్సరద్ధారాళసుధఁ బిసాళించుమెచ్చులరసంబు
నిజశరీరార్ధమానితమానినీతనూబంధబంధురపదబంధరచన
నిజపాణికటకాహినేత్రస్ఫుటోక్తుల శాసించుశబ్దానుశాసనంబుఁ
గలుగ హరిభక్తిఘనమైనఘనులకవిత,తనుఁదలంచినయంతమాత్రనఘటింపఁ
జేయు శ్రీవైష్ణవాన్వయశేఖరంబు,శివుఁడుసత్కృతిఁగొనసాఁగఁజేయుఁగాత.

క. లలితాధరవిద్రుమదే, హాళులును దంతంపుఁదలుపు లమరిన పతిమో
ములు చుట్టుంగొల్లారపు,టిలుగా వర్తించువాణి నేఁ బ్రణుతింతుఁ. ౯

చ. కలుషవిదూరుఁ డాసుకవి కావ్యము (భవ్య) లోనర్చుచోట నం
దలిగుణవైభవంబు చెవిదార్చి విను న్మది మెచ్చుఁ గాని త
ప్పులు పరికింపఁ డించుకయుఁ బూర్ణసుధాకరసాంద్రచంద్రికా
గుళికలు గ్రోలుఁగా కలచకోరము తత్తనుచిహ్న మెన్ననే. ౧౦

క. నూతనకావ్యరసోదయ, చూతారామంబు సుకవి నెచ్చియుఁ జెవి క
ప్రీతిగఁ బలుకుఁ గపోతక, పోతము చేతోజగీతములు వాడుక్రియఁ.౧౧

వ. అని ప్రధానదేవతావందనంబును దదుచితేతరామరాభినందనంబును సుకవి
పురస్కృతి యుఁ గుకవితిరస్కృతి యుం గావించి మదీయసూక్తిప్రపంచకాంచ
నకమలమాలికం గమలాకళత్రుం గావేరీమధ్యక్షేత్రగృహమేధి వేధస్తపోధ
నంబు రంగపతిం బూజింప నభిలపించితి, మదీయవంశక్రమం బెట్టిదనిన.

—కవివంశావళి—

సీ. కలశపాథోరాశి వెలసె నెవ్వాఁ డతిస్వచ్ఛముక్తాఫలస్ఫటికలీల
నవతంసమాణిక్య మయ్యె నెవ్వాఁ డష్టమూర్తికి నాకాశమూర్ధజునకు
వైశ్వానరాదిదేవతలకు నెవ్వాఁడు పొసఁగించు నమృతాన్నభోజనంబు
బలుకరంబుల హాళాహాళి సేయు నెవ్వాఁడు కాళ్యోన్నగాఢాంధకారధారఁ
గట్టె నెవ్వాఁడు రోహిణీకామినికినిఁ
దాళి గళకంబువున మహోత్సవము మెఱసి

యట్టి హిమధాముపంశంబునందుఁ గొనలు
సాఁగె నాత్రేయగోత్రసత్క్షత్రియాళి. ౧౩

గీ. వెలసెఁ దద్వంశమున నారవీటిబుక్క, రాజురామయ్య రాజాధిరాజపూజి
తాంఘ్రిజలజాతనఖరప్రభాంకురాగ్ర, జనితనతవైరిఫాలచందనుఁడు ఘనుఁడు.

ఉ. పోరుల నారవీటిపురబుక్కయరామనృపాలుఁ డాగ్రహో
దారత వాలు పూనిన సదాగతికంపితజీర్ణపర్ణలీ
లారభటి న్విరోధిమహిళాంగవిభూషణరాజి రాలు నై
వాఱుఁ బ్రతాపపల్లవశుభప్రభ వర్ధిలుఁ గీర్తిపుష్పముల్. ౧౪

సీ. శ్రీబుద్ధిధృతిమతిప్రాబల్యములయిక్క శాంబసారంగాక్షి యోబళక్క
యక్కమలాదేవి నిక్క మీసతి యనఁ బొక్క మైనసుశీల లక్కమ యును
గంగాతరంగసారంగభృన్నిభకీర్తిశృంగారితదిగంత రంగమాంబ
పతిదేవతాముఖ్యబంధురనయసౌఖ్య హరిసేవనావ్యాఖ్య యమలమాఖ్య
యనఁగ నలువురు దేవులు నారవీటి, బుక్కనరపాలురామభూభుజునిసతులు
వెలసి రాచంద్రతారార్కవిభవశుభవ, శంవదోద్ధారికలు ధర్మసరణి ధరణి.

సీ. ఓబలాంబకుఁ బుత్రులుడురాజనిభులు రాయనరాజు గోపరాజాహ్వయుండు
లక్కమసుతులు లీలావసంతులు తిమ్మరాజుఁ గొండ్రాజు శ్రీరంగరాజు
రంగాంబతనయులు సంగరోగ్రులు మూర్తిరాజును సింగరిరాజవరుఁడు
అమలక్కనందను లమలకీర్తులు జగ్గరాజు చినసిరంగరాజమణియు
ననఁగ నెగడిరి రాజసింహావతారు, లానతారాతికోటీరహారిహారోప
లాంశుసాంద్రాంసుచంచరీకాంచితప్ర, మోదకృత్పాదపద్మప్రసాదు లగుచు.

ఉత్సాహ. బుక్కవిభునిరామరాజుపొలఁతి యైనలక్కమా
ధిక్కరీంద్రయానసుతుఁడు తిమ్మరాజు వెలయు భూ
భృక్కిరీటతటవిటంకపుష్యరాగమాలికా
రుక్కలాపనవపరాగరుచిరచరణజలజుఁ డై. ౧౭

సీ. సత్యవాక్యముల హరిశ్చంద్రుఁ డొక్కఁడె కాఁడు కుంతీమహాదేవికొడుకుఁగుఱ్ఱ
యాహవోద్ధతి రావణారి యొక్కఁడె కాఁడు వేగేలురాగొంగవీరవరుఁడు
హరిభక్తియుక్తిఁ బ్రహ్లాదుఁ డొక్కరుఁడె కాఁ డంచబాబావేల్పననుఁగుఁబట్టి
వితరణంబున విత్తవిభుఁ డొక్కఁడే కాఁడు హైడింబుగెడపినయట్టిజెట్టి

యీడుజోడైన ప్రతి యగునితనికనఁగఁ, బరఁగె హారగాంగ ఫేనప్రభా ప్రభావ
విభవభారసభాస్తారవిశదకీర్తి,మండలుఁడు రామరాజుతిమ్మప్రభుండు. ౧౮

ఉ. చేరిక వీరబాహుని భజించుటచే గజబొంకు బొంకుటల్
సారము దూఱె మున్నని త్రిశంకుతనూజుఁడు ధర్మపుత్త్రుఁడుం
గారణజన్ములై కలియుగంబునఁ బుట్టిరొ యేకమూర్తి నా
ధీరుఁడు రామరాజమణి తిమ్మనృపాగ్రణి సత్య మారయన్. ౧౯

వ. ఇట్లాత్రేయగోత్రపవిత్రుండును నాపస్తంబసూత్రుండును నై రాజిల్లు రాజాధిరాజరాజపరమేశ్వరాష్టదిగ్రాజమనోభయంకర సమరాంగణసాహిత్యసార్వభౌమబిరుద సరస నరసవిభుకృష్ణరాయరాజ్యలక్ష్మీనిరీక్షణాపక్ష్మం బగుకొండవీడక్షిణకాక్షేయా...గు పినకొండ్రాజును గప్పగెత్తె స్మరలఁ బ్రస్మరించు...తిమ్మరాజును గప్పురంపులప్పలం గుప్పళించు కీర్తులం బ్రశస్తించు నప్పలరాజును నుద్దామాభిరామశ్రీమంతుం డగు రామరాజవరుండునుం బ్రభవించి విభవప్రభావప్రియంభావుకులై తేజ మించిరి మఱియు నాలక్ష్మణాగ్రజనిభప్రభావు ద్వితీయభార్య యగు లక్ష్మమ్మకు ఘనతరప్రకాశశయ్య యగు పినతిరుమలయ్యయు శరధితూణీరోపమప్రతాపధామ్య యగు పెదతిరుమలయ్యయు నుదయించి రాపంచాస్యపరాక్రము తృతీయదేవి యై యూవనతి యగుగోపమాంబకు నలతిరుమల పిట్టల చినతిమ్మ పాపతిమ్మాహ్వయులై యంహస్తిమిరగభస్తిమాలిశాలు లగు నలువు రుదయించి రాకాంచనాచలధీరు నాలవమగువ యగు తిరుమలమ్మకుఁ దిమ్మప్ప కోనప్ప సింగరాజు లనుపుత్త్రపుంగవు లంగీకృతప్రతాపపతంగసన్నిభులై యున్నికాలావనీతలంబు నేకాతపవారణంబుగా నేలుచుండు రె ట్లనిన. ౨౦

ఉ. సుప్రతిభాచతుర్ముఖులు సూరిజనావనకామధేనువుల్
దీప్రతరప్రతాపు లవధిక్షితిభృత్తటసంచరిష్ణుదృ
ప్తప్రతిపక్షలక్షయవిభావిభవాఢ్యులు రామరాజుతి
మ్మప్రభుపుత్త్రు లెల్లరును మానసమోదను [illegible]నుల్. ౨౧

క. నలతిమ్మరాజు నీలో,త్పలరుచి యగుఖడ్గపుత్త్రి పాండుయశశ్శ్రీ
గలిగించు. ప్రాజ్ఞిపీతా, [illegible] ళి వెకలించు క్రియన్. ౨౨

చ. సరసము బాలభాగవతచంపువు దోనురి కోనస్వామీ
శ్వరరచితంబు రామనృపచంద్రునితిమ్మయచిన్నతిమ్మభూ

వరుఁ డఖిలావనీజనశివంకరముం గయికొంట యొప్పు శం
కరుఁడు శశాంకరేఖయును కౌస్తుభ మంబుజనాభుఁడుం బలెన్. ౨౩
చ. స్థిరమతి రామరాజుకును తిమ్మయవిఠ్ఠలరాజపుంగవుం
డరివధ మాచరించుతఱి నాజుల వాజుల నెక్కి యాడఁ ద
త్ఖురరజ మంబుదంబుల నిగుడ్చు వరింపఁగ నిర్జరాంగనా
కరధృతపుష్పమాల్యకలికాగళదచ్ఛపరాగరాగ మై. ౨౪
క. ఆవిఠ్ఠలేశ్వరానుజుఁ, డై వెలసినచిన్నతిమ్మయనృపతి వెలయున్
దేవేంద్రానుజుఁ డై మను,గోవిందుఁడు పోలె భువనకుశలప్రదుఁ డై. ౨౫
గీ. పాపతిమ్మరాజు భాసిల్లు నిత్య,ప్ర,సన్న వేంకటేశ చరణజలజ
చంచరీక మగుచుఁ జంద్రాతపాటోప, విభ్రమాభిరామవిశదకీర్తి. ౨౬
ఉత్సాహ. రామరాజుతిమ్మరాజరత్నమునకు ననుజుఁ డై
రామవిభుని పెద్దకొండరాజు ప్రసవమహత్త్వ సు
స్థామయునతిసహిత మమత దాల్చు కొండమాంబకున్
శ్రీమనోజ్ఞ గౌనసుతవ రేణ్యు లమరి రుర్వరన్. ౨౭
వ. వారెవ్వ రంటేని. ౨౮
సీ. ధాటీముఖాటోపపాటితారాతిహృత్పాటిత(గ)ముఁడు కోనేటిరాజు
కీర్తిపూరముచేతఁ గేరెఁ గెలిపించు రిపుసేన గ్రక్కించుదార పెద్దతిమ్మరాజు
అని మునుఁ బగఱఁ గవ్వించి పెంపెక్కెను బోలెఁ జనుచిన్నతిమ్మరాజన్యవరుఁడు
భీమాహితశ్రీమసామజేంద్రనిగ్రాసమౌసామజాహితమూర్తి రామనృపతి
నాల్గుపుపెపూర్వములీల సలుపనాల్గు, వదనములభాతి నిర్జరేశ్వరగజంబు
నాల్గుకొమ్ముల క్రియఁ బద్మనాభునాల్గు,భుజములవిధానఁ బొల్చిరవ్యాప్తవిభూతి.
క. పెదకొండవిభుని రెండవ,సుదతికి శ్రీరంగమునను సుతు లిరుపురు పెం
పొదవిరి యూబళరాజును, హృదయంగమమూర్తి వేంకటేశుఁడుఁ బరఁగన్.
గీ. రామరాజుతిమ్మరాజునందనుఁడు శ్రీ,రంగరాజు దేవి రాజవదన
తిమ్మమాంబ వెలయు దేవేంద్రునిప్రోలిఁ, బోలి నిత్యలక్ష్మి నేలి వాలి. ౩౦
గీ. కోనవిభుని తిమ్మభూనాథుఁడును రామ,నృపుఁడుఁ దిరుమలయ్య విపులకీర్తి
ఘనుఁడు వేంకటాద్రియునుమించిరవని శ్రీ,రంగరాజుసుతులురంగహితులు.
మ. దివిజేంద్రాభుఁడు కృష్ణరాయధరణీదేవేంద్రజామాత శ్రీ
ధనపాదాంబుజబంభరం బనఁగ మేధావేధ రామప్ప శా

త్రపకంఠాంతరరక్తశీకరసరిద్ధారోర్మినిర్ఘాతఖ
డ్గవనీకీర్తిలతాంతగంధిలహరిత్కాంతాకచాభోగుఁ డై. ౩౩

మ. మహి నెవ్వా రెన సల్పరాజు చినతిమ్మక్ష్మాపకంఠారుణాం
బుహవిశ్చర్వణతర్పితాసిశిఖికిం బుష్పాయుధస్నిగ్ధవి
గ్రహసౌభాగ్యపరంపరాపరిధికిం గర్ణాటకైశ్వర్యని
ర్వహణాహార్యభుజాధ్వజాయుధపరీవారుండు రామప్పకున్. ౩౪

క. శ్రీరంగరాజురామ, క్ష్మారమణునికీర్తి జలధిజాలము దాఁట
న్నేరిచియును నేరదు రిపు, నారీనయనాస్రపూరనదిఁ దరియింపన్. ౩౫

సీ. ముసలిమా నని కాని ముదిరాశ్వభూజంబు వాతర ట్టని కాని వారిదంబు
వీచివా టని కాని వేలామనోభర్త రాకొట్టు నని కాని నాకమణియుఁ
బశుబుద్ధి యనికాని పర్జన్యధేనువు వరదాత యనికాని యచలధన్వ
పాదదా తని కాని పాండురాంశుండును బ్రతి వేఁడు ననికాని భానుసూతి
మహిమ శ్రీరంగరాజురామక్షితీశుఁ, బోల్పఁగాఁ దగువితరణంబుననటంచు
నారభటిఁ బ్రస్తుతింపుదు రంగవంగ, చోళమాళవనేపాళసుకవివరులు. ౩౬

ఉ. గుత్తిఱతిమ్మరాజు పరఁగున్ హారగాంగసితాబ్జకాంతులన్
గుత్త లొనర్చుకీర్తులఁ జకోరదృగాశయపుష్పధన్వుఁ డై
యత్తొగవిందువంగడము నందలిభర్తకు సంభవించి రా
మెత్తున కెత్తు వచ్చు సిరియింపుల శౌర్యధనంబు సొంపులన్. ౩౭

ఉత్సాహ. రంగరాజు వేంకటాద్రిరాజు వెలయుఁ గావ్యసా
రంగరాజు రంగరాజు రాజితప్రతిజ్ఞ సా
రంగరాజు ప్రజ్ఞ హరితురంగరాజు పేఁక సా
రంగరాజు రంగరాజు రాజభానుకార్చనన్. ౩౮

వ. ఇట్లు నానావర్ణమండలీకరగండండు ను జాళుక్యనారాయణుండు ను బిరుద
మన్నియవిభాళుండు ను ముత్తెంబరగండండు ను నురిగోలసురత్రాణి యు
నైన రామరాజుతిమ్మవిభునివంశంబు శశిబింబసోభరిసంతానసరణిం దామ
రతంపరిబై పెంపు మెఱసె నతనితనయవతంసం బగు పినకొండ్రాజుఖండల
పుండరీకాక్షకుండలిమండలేశ్వరఖండపరశుచండకిరణనిభప్రభావుం డై శ్రీ
వహించె నాపంచశరమూర్తికిఁ గీర్తితచరిత్రపవిత్ర యగుకోనమాంబకుం
గుమారరత్నంబులు. ౩౯

క. కోనేటితిప్పరాజును, శ్రీనిధి చినతిప్పరాజసింహంబును ల
క్ష్మీనిత్యుఁ డప్పలేంద్రుఁడు, దీనావనకల్పతరులు ధృతి మని రవనిన్. ౪౦

సీ. ధారాసమన్వితోద్ధతిఁ జాలి మెఱుఁగెక్కి యభిమన్యువశవృత్తి ననుసరించి
భానుమండలసదాపరిచయంబునఁబొల్చి సకలాస్యగురుభావజయముగాంచి
స్వామికరగ్రహాసౌశీల్యము వహించి భీమవిక్రమమునఁ బెంపు మెఱసి
కువలయచ్ఛాయానుకూలశైత్యము నొంది బహుముఖవిలసనప్రౌఢి నలరి
చెనకు మందోదరిని రోహిణిని హిడింబ, దేవసేననుఁ గృపిఁ దిగ్గదీప్తితరుణి
నుత్తరఁ దటిత్తుఁదనమహోదాత్తహేతి, యెనయఁగోనేటితిప్పరాజేంద్రుఁడలరు.*

సీ. గురుభక్తికాంతిస్ఫూర్తిదీప్తిబలముల రామచంద్రామిత్రరచనవాఁడు
శరశౌర్యజవమహోజ్జ్వల్యపావనతల నరసింహవిగ్రహానటనవాఁడు
జయగానమతిభూతిసఫలకోపంబుల గురురాజగురుభవస్ఫురణవాఁడు
దర్పభోగక్షాంతిదానోన్నతస్ఫూర్తి నృపభేంద్రభూధారివిధమువాఁడు
రాజమాత్రుండె శ్రీరామరాజుతిప్ప, రాజపినకొండనృపసుధారాశివిధుఁడు
పరమవైష్ణవసిద్ధాంతపారదృశ్వ, దీప్తిదినరాజు కోనేటితిప్పరాజు. ౪౨

సీ. సేవించు శ్రీకాంచికావాసు వరదరాజుల వపాగంధగంధిలముఖాబ్జు
నగ్రహారము లిచ్చు నవనిదేవతలకుఁ గూర్చు రామానుజకూటకోటి
ఘట్టించు నుద్దండతరవిపక్షాఖండమండలాధీశులమదభరంబు
విక్రమార్కునిలీల వెలసి పెఱుఁగఁడు సత్యసంధమాకొను హరిశ్చంద్రకరణిఁ
జటులనాసీరతుర్యారసంప్రసార, కటుశఫాంచలవిదళితక్ష్మాతలోద్ధ
ధూళిచుంబితసప్తపాథోధిరాజు, తెలివి నుసురాజు కోనేటితిప్పరాజు. ౪౩

మ. కులపాథోనిధి పూర్ణచంద్రుఁ డగునాకోనేటితిప్పక్షమా
తలనాథుం డొనరించునీవుల యశోధన్యాత్ములై మాన్యులై
బలవిభ్రాజితులై కళాభరితులై భాసిల్లు శ్రీవైష్ణవేం
ద్రులు వర్తింతురు దివ్యభోగనిధులై దుర్వారనిర్వైఖరిన్. ౪౪

గీ. అతనితమ్ములు చిన్నతిమ్మాధిపతియు, నప్పలక్ష్మాతలేంద్రుండు నమరి రవని
హరిహరులలీల మాద్రేయులట్ల విష్ణు, శంఖచక్రయుగం బన జగముపొగడ.

గీ. తదనుసంభవుండ ధర్మార్థమర్మవి, చారచతురమతిఁ బ్రసన్నకీర్తి
చంద్రికావిధూతచరమాద్రికందరాం, తరఘనాంధకారతతిని గృతిని. ౪౬

* ఇందు క్రమము విలోమముగానున్నది.

క. రంగప్పరాజ వైష్ణవ, పుంగవపూజావిధానపూతాత్ముండ శ్రీ
రంగపతికి నొనరించెద, మాంగలికతరప్రచారమణిహారంబుల్. ౨౭

— షష్ఠ్యంతములు. —

క. శ్రీపతికిఁ జరణశరణగ, గోపతికిఁ ద్రయీవతంసకువలయమునకున్
క్ష్మాపతికిఁ బూర్ణిమాశశి, రూపతిరస్కరణనిపుణరుచిరాస్యునకున్. ౨౮

క. ఇక్ష్వాకువరదునకును ద, రక్షోవనరిపుప్రతాభిరామునకును బిం
ద్రేక్షిప్రసన్నగురునకు, భిక్షువంతఃకరణసరణిచింతితునకున్. ౨౯

క. శ్రీమంతునకును గావే, రీమధ్యద్వీపగృహికి ధృతగతమహిమన్
భీమోద్ధామనిజాంశు, ప్రోమస్తబకాస్తసకలసురపేటునకున్. ౩౦

క. కలికలుషవిషమషీహర, కలితలలితనిజగుణప్రకరపీనునకున్
ఖలరూపావిలకోపా, తులనీలహిప్రతాపధూమాంగునకున్. ౩౧

క. సాత్యవతేయస్తుతునకు, సత్యవచఃప్రత్యయప్రసన్నాత్మునకున్
నిత్యానిత్యవివేక, స్ఫాత్యాయతపస్విసిద్ధిక శమసేవధికిన్. ౩౨

క. ఆముక్తమాల్యదాకబ, రాముక్తప్రసవమాలికార్చితునకు స
త్యామానసవల్లభునకు, మామావాఙ్మయవనీమానాహృతికిన్. ౩౩

క. యజ్ఞేశ్వరునకు నిఖిల, ప్రజ్ఞేశ్వరునకును నిగమపాటచ్చరదో
రాజ్ఞావజ్ఞాకరునకు, సుజ్ఞానిమనస్సరోరుహపుట్టనకున్. ౩౪

క. చరణనతిశమితబాధా, తరుణీపరిణాహహాలోమతరణికి వినమ
న్నరతాపహరణచరణా, బురహాద్భుతస్ఫురునకు సమితిబుధగోత్రునకున్. ౩౫

క. శ్రీరంగరాజునకు ధృత, సారంగధినాథనాథనయనరుచికిన్
గారణకారణమునకును, నీరధిగేహునకు నీలనిభదేహునకున్. ౩౬

సీ. అభివందనసహస్ర మమరించి నన్నయభట్టమార్గము కొంత పరిఢవిల్లఁ
దిక్కనమఖిసూక్తిభక్తిక యొకకొంత పెనుపొంద నెఱనప్రెగడపదణితి
యొకకొంత తిలకింప నొకకొంత నాచనసోమునిర్వాదభవ బుధాగసుమిమాటం
ద్రిపురాంతకునివచఃక్షేమంబు నొకకొంత కొంతల శ్రీనాథోక్తి కొంతరసగుడ
మఱియుఁ దక్కినసుకవుల మధురవచన, రచనలును గొంతరానియుఁ దినిబంధ
బంధురముగాఁగ నేనిచ్చుభవ్యకావ్య, హీరమునకుఁ గథాస్త్రమం బెట్టిదనిన.

వ. అని సాంబోపాఖ్యానచంపూకావ్యంబు శ్రీరంగపతికి సంకితంబు గావించితిఁ దత్కథానిగమవిధానంబునకు నోంకారంబుగాఁ బరీక్షిన్నరేంద్రుండు శుక యోగీంద్రున కిట్లనియె. ౩౭

—కథాప్రారంభము—

గీ. సాధునతబుద్ధి హరికథాశ్రవణసిద్ధిఁ, దనివినొందక యున్నాఁడ ననిన మఱియుఁ
బ్రేమ మలరంగ నాపరీక్షిత్తుఁ గాంచి, యూహ గొనసాఁగి యాశుకయోగివలికె.

శా. శ్రీలక్ష్మీకుచశాతకుంభకలశీశృంగారహారంబు ధా
త్రీలావణ్యసరోమరాళము స్తుతిశ్రేణీరహస్యంబు గో
పాలత్వంబు వహించె శిష్టజనులం బాలింప దుష్టాసుర
వ్యాళశ్రేణిగణతార్క్ష్యమూర్తి యగుచు న్బృందారుమందార మై. ౬౦

సీ. దేవకీవసుదేవపావనప్రోద్యత్సుకృతౌఘపుష్పలావికనరుండు
లోటనాకంపమూలంబున సంపూర్తి ప్రబలఁజేయుటయును బాహువిటప
శాఖిత్వము యుగళచ్ఛవిపల్లవశ్రీలఁ దగుపాంచజన్యసౌందర్యలక్ష్మి
వరిచి నాభీసరోవనజాతగుచ్ఛమై శ్రీవత్సమత్సరస్థితిఁ దనర్చి
చరణసింధునుగంధనిష్యందధార, గాఢఁ గౌస్తుభఫలితమై కానఁదగిన
కృష్ణసంతాన మాభీరకిసలయోష్ఠ, పాల మను నందమందిరావాలపరిధి. ౬౧

క. పూతనఁ గృతనిజలాస్యక, శాతన మాయాభ్రపిహితశత్రుమహాప్ర
ద్యోతనఁ గింపికదివిష, చ్ఛాతనఁ గృష్ణుం డపూర్వచేతనఁ జేసెన్. ౬౨

క. శకటము నాసురసంస్థ, ప్రకటము నిజఘోరఘోషభగ్నాభముజా
నికటమునఁ గంసప్రియమూర్తి, వికటము వికటమునుగ విఱిచె నిను సతఁ డలుకన్.

గీ. గాలి బయిటనుబుబ్బున, గాలిం బట్టువిటపాలిఁ గంపితసగనా
గాలి సశ్యామలిలయ, కాలి న్వనమాలి తూలి కాంగతిఁ దూల్చెన్. ౬౪

క. అన్యకుఁ గనిన్నుతసిజ, దర్యకు గుణాధుర్య కవని ప్రమథైర్య కురు
సైన్యకు సంసారభోగ్యా, నర్యకు జగ మతఁడు వదనవనధిం జూపెన్. ౬౫

సీ. ఈవిస్తృవిపదాని బింబాననకోటీరసింధకోరకమైన యేటిఁ గనియె
నీపసిబాలకుఁ డీసుమంతనునుబొజ్జ ముజ్జగంబుల నొక్కమూల దాఁచె
నీడింభకుని నాభి నింతకుఁ దాతయౌ ధాత నీనిన తెల్లదమ్మి పుట్టె
నీపాపనికిఁ గన్ను లై పెంపుగనసిన రవిచంద్రు లుత్తమగ్రహము లైరి
యని యదుపురోహితుం డైన ఘనుఁడు గర్గుఁ
డెఱిఁగించియాగ మందరు నెఱుకపఱచె
నందనందనుఁ డైనగోవిందుఁ డఖిల
వేదములు గానలేని నిజోదయంబు. ౬౬

క. సీరికి నాశ్రితభయహరి, హారికి హారికిఁ బదానతారికి వినమ
త్సూరికి నందవ్రజసం,చారికి నత్యుజ్జ్వల[illegible]చారికిఁ ద్వారికిన్. ౬౨

క. హరివంశుఁ డయ్యెఁ గావున, హరి తెలిఁగున నఖిలజనులు నాసతు [illegible]రా
హరిసీరులకును నోర్వని, హరిహయరిపులింక్ష [illegible] హరి[illegible]ంబుల్.

మ. పెరుఁగు న్వెన్నలుఁ బాలు నేతులును దృష్టిం బొందఁగాఁ [illegible]
ట్టరుగు న్వేఱు గృహాంతరంబులకుఁ జంద్రాస్య[illegible] దూలిసఁ
బెరుఁగుం గల్లకు నోర్వనట్టికరణిం బెం[illegible] దప్పించి వే
తిరుగున్ దుర్గమమైనమార్గమున నిందీభ[illegible] ధూ[illegible].

సీ. కష్టఁగెవ్వోవికి గమకించు గమకించి కినిసి జంకించు [illegible]
నురుకుచాస్త్రల నంట నూహించు నూహించి [illegible]
ముద్దుఁజెక్కులు[illegible] ఖ[illegible]ంచు ఖ[illegible]ంచి [illegible]
జఘనంబుఁ బైకొన సమకట్టు సమకట్టి చేయూఁగ [illegible]
దలఁపుగలిగియుఁగులశీలములకులోఁగి,[illegible]
జేరి హరి చిట్టకంబులుసేయునపుడు,[illegible].

క. హారములు తాన దొంగిలి, హా[illegible] గంటి [illegible]
వారిజవదనలకడ నిడి, వారికి వారికిని [illegible].

క. భామలకొప్పుల మైనపుఁ,[illegible]
[illegible]జేమియు లేదని [illegible].

క. జలకంబులాడుచెలువల, వలువలుహరియించి [illegible]
కలకంఠులార యని హరి, [illegible].

చ. జలదళవాయుభక్షు లయి [illegible]
న్నిలిచి భజించు[illegible]
న్నిలువక [illegible]
ఖలమునఁ గట్టఁగాఁ బడియెఁ గల్గిన [illegible].

చ. పరమజ్ఞానిహృదంతరాళమణిదీపంబుల్ నమన్నాకి
స్మరనక్తంచరనాకనాయకశిరోనాళీకరాగ[illegible]భాం
కురనీరాజితము ల్నిజాంఘ్రితలము ల్గోపాలబాలుండు ని
ల్పె రటద్గోఖురధూళిధోరణుల నాబృందావనక్షోణులన్. ౭౧

క. మత్సముఁ గన ననుదాసవ, వత్సము జగదంతర ప్రవర్ధితహింసా
కుత్సముఁ గఠినోపలదృష, వత్సము శ్రీవత్సధరుఁడు ప్రాల్చెం బెల్చన్. ౭౬

గీ. అసురమస్తకతాడితుండగుచుఁ గృష్ణు, ముష్టికిని జీవధనమిచ్చి మోహియయ్యె
నహహ స్త్రీలింగమాత్రమే యంత చేసెఁ, గేవల స్త్రీమహిమ వితర్కింప నేల.

గీ. చంచువిదళితభువనప్రపంచమైన, క్రౌంచముఁ బయోదవర్ణుం డు చించి రొప్పె
నహివిభూషణనారాయణాస్త్రధార, త్రిపురసౌధతలమ్ము భేదించినట్లు. ౭౮

సీ. మానసౌకములీల మలయు యోగీశ్వరమానసమానసమందిరంబు
కీరంబు క్రైవడిఁ గరలు వేదాంతసంకేతపంజరవస్త్రీరభర్త
పికముచందంబునఁ బ్రేలు నిర్జరవరానీకపల్లవితామ్రకోకిలంబు
ముకరి తేఁటియుఁ బోలె మొరయు దుగ్ధాంభోధికన్యకాననపంకజమదాళి
ప్రేమ బలరాముఁడను పూర్ణసోము రాకఁ, గూరిమివహించు గోపచకోరకంబు
ద్విజవినోదంబు చూపుట తేజమతని, కాచరితసర్వజ్ఞానందుఁ డగుటకతన.

మ. సహజజ్ఞానవిధానసాధుజనయజ్ఞశ్రేణులందు న్హవి
ర్గ్రహణంబుం బొనరించు కృష్ణునకు సౌఖ్యం బిచ్చు రాధాముఖా
గ్రహలుద్గారితభావరాగరసముత్సారప్రస్ఫారితేక్షణ
స్పృహ చల్లు ల్బుజియించుచో రుచులు దేర్చెం గాన నన్నానలో. ౮౦

క. ద్విజ గరము సంతసిల్లఁగ, నజగరము నశేషలోకహారణగుణోద్య
న్నిజగరము నిర్గళించె, న్భుజగారిధ్వజుఁడు విబుధబుధసన్నుతుఁడై. ౮౧

క. కాళియఫణిఫణఫలకో, త్తాలమణిస్థగితరంగతలసర్తనలీ
లాలసితమున యశోదా, బాలకుఁడు వినమ్రలోకపాలకుఁ డమరెన్. ౮౨

గీ. కాళియాహిస్ఫుటోపలఘట్టవీథిఁ, బంచతాళప్రబంధప్రపంచమొప్పు
గాని మెనోజ్ఞ శిరీషాగ్రకోమలంబు, లడుగుఁ దమ్ములు దనకు నందార్భకుండు.

క. కలిగి తిన శౌరి తాళీ, ఫలసహితం బహితగర్దభదనుజదాయా
దులతల లిలపయి రాలిచె, బలయుతులకుఁ జేయరాని పనియుం గలదే.

సీ. కల మయ్యు మేటియేకల మయ్యు విలయాబ్ధిఁ గ్రీడింప నేర్చినజాడవాని
ధన మయ్యు మోక్షసాధన మయ్యు నిజభక్తజనములఁ బోషింపఁ జాలువాని
నవ మయ్యు విధులతానవ మయ్యు యాయజూకాచారఫలదాతయైనవాని
ఘనమయ్యు సూక్ష్మపఘనమయ్యు నలరు నయ్యదియాహమహిమతానయైనవాని

వాసుదేవుఁ బదానతవారిదేవు, ననదుగాఁ జూచి వత్సాపహారణ మొనరించు చేసియూరకతనుదానమోసపోయెఁ, దలఁచి వెఱపింపఁగాఁబోయి వెఱచినట్లు.

మ. నలముం బోలెఁ జరాచరాకృతులఁ బూనం బ్రాపడం జేసెఁ గా
నల మున్నిట్టిది గానఁ బోల దని మంద గ్రోందలింపక [illegible] దవా
నలముం గ్రోలె నఘాసురాంతకుఁడు లోనం [illegible]విశ్వంబు నై
నలము న్నాక య దట్టు* లేల యగు ధ[illegible]నవ్వు [illegible]మాల్. ౧౬.

పృథ్వి. చలంబు ప్రబలంబుగాఁ జటులవిక్రమాలంబునిం
బ్రలంబు హలపాణి పాల్పడ నొనర్చె నానాయసం
త్కులంబు విరిసోన నైఁ గురియఁ దున్కరందాంబుసం
కిలం బగునిజాకృతిం గృతకబాలుఁ డొప్పం గడుః. ౧౭

చ. వల్లవవల్లభుండు చెలువల్ జలమాడఁగ దక్కటీతటీ
పల్లవముల్ హరించి తనుఁ బ్రార్థనచేసిన నీక నవ్వు, నా
పల్లతికాలవిత్ర మయి పాండవపత్నికి నెట్టు లిచ్చెనో
చుల్లరవెట్టు ప్రల్లదపుజూదరి సిగ్గువడం బటాంచలముల్. ౧౮

సీ. శమనసహోదరీసలిలకేళికఁ దేలి కలశాబ్ధిసీమఁబవ్వళించు మఱచఁ
దోడిబాలుర నెక్కియాడువేడుకఁ గూడి గరుడారూఢోత్సాహమ్ము మఱచ
నలుచుట్టు నాలమందలుగ్రమ్ముకొనియున్కి జగము లోనున్నపోలగము మఱచ
రాధాపరీరంభరసపరవశుఁ డౌట మదుఁగన్నతల్లి నమ్మమత మఱచ
మఱచుఁగా కేమి దొరలకు మఱపు లేదె
మఱవఁ డొకటియ యామేటిమాయలాఁడు
కాందిశీకాత్రితానేకగాఢశోక
పరిహరణపౌరుషారంభపాటవంబు. ౧౯

గీ. మంద గోందల మందఁ బురందరుండు, [illegible]ల బలువాన గురియఁ గరాళలీల
నడరిగోవర్ధననగంబుగిడుగు చేసె, మదుఁగుచూలాలియడుగుబెన్నాయనడుగు.

సీ. పసిగాపుఁబూఁబోండ్లపాలిండ్లపంచలు మరగెఁబో వేదాంతమందిరుండు
మఱుఁగంగఁగ్రాఁగినతఱపియావులపాలఁ దనిసెఁబో హావిరన్నతర్పితుండు
మ్రేలు లీలనొనర్చు వేణునాదములకు మోహించెఁబో జగన్మోహనుండు
ధేనుసాంగత్యవిధేయుఁడై దినములు గడపెఁబో ముక్తసంగస్పృహుండు

---

* నలముంగానకదట్టు- మూ.

విప్రభార్యల నార్యల వేఁడి కనిన, భోజ్యముల నారగించెఁ బో పుణ్యకాముఁ
డొగి రుఁ జగురాకు సెజ్జల నొత్తిగిల్లి, ప్రోదివహియించెఁ బో యాదిభోగిశాయి.

మ. స్థిరసంశోభన మైన సుహావిధివరి మై చేపట్టఁగా యోగ్య మై
పరితఃపర్వసమగ్ర మై నిజముఖప్రావిర్భవప్రాగ మై
పరమాప్తుండను బోని వంశలత సంభావించె ఘోషాంగనా
స్మరదానామధి [illegible] నిజాధరముచేఁ జక్రాయుధుం డక్రియన్. [illegible]

న. చిత్తజగురుం డాభీరసుందరీకామినుల చిత్తంబులు నిజాయత్తంబు లగుట యెఱింగి యామోహంగుఁ బోఁడుల [illegible] గళంబును సఫలంబు చేయం గడంగి యెడంగు మెఱసి సరసచతుర్విధశృంగారాంగీకారమనోహరాకారుం డై తోరంపుసజ్జకంపుఁబూవునీటి యేటి [illegible] యూటల చలువఁ జెలువంబులగు పరువంపు మరువంపుఁ బొదలఁ బొదలు ప్రాచీసంబుల గోచరితలోచనోత్సవం బై సమర్పితదర్పసారగంధధురంధరంబులును... నైనయతిసౌరభకుంజపుంజంబుల నుదంచితం బై పంచమస్వరప్రపంచనంచిత వియచ్చరచమరవాలకచానిచయ గేయంబులగు కోకిలనికాయంబులకు నావాసంబు లై మాసరంబు లైన కురవకతరుసకులకులంబుల దలం బై శంబరవిమతవిజయతోరణమాలికాడంబరవశంవదంబు లగు నసమశరతురగపరికరంబు కోలాహలంబుల నాచరితవిరహిణీహృదయహాలాహలంబు లైన నిస్తులగోస్తనీకాయమానంబులఁ బ్రస్తుతం బై పుష్పమయేయునుం బోలె నతిశీతలచంద్రకాంతంబును నక్షత్రవీథియునుం బోలె నదూష్యపుష్యరాగంబును బలవిరోధిశిరస్థలంబునుం బోలె నుజ్జృంభితవజ్రంబును వసంతసమయంబునుం బోలె నుదీర్ణప్రవాళజాలంబును, రఘుపతిసైన్యంబునుం బోలె నుత్తాలనీలప్రకాశప్రకంపితంబును మేరుకుధరంబునుం బోలె భూరివిభవభాసమానంబును నైన యొక్క కృతకకుధరకందరామందిరప్రఘాణంబున సుఖావహం బగు పచ్చలం గట్టిన కుట్టిమస్థలంబున ననల్పకల్పతరుచ్ఛాయామండలమధ్యంబున నభంగురత్రిభంగిసౌభాగ్యం బొనగూడఁ బ్రోడతనంబు మెఱసి పరస్పరపల్లవితపురాణస్థాణువగు వేణువుఁ బూరించుటయు నాచల్లగా డప్పునం గ్రోల్లి దాఁటి పాళికి హాళికిం బడి మాళవికి ప్రేళ విరిసి లలితకుఁ గళితనీవిక లై రామక్రియకుఁ బ్రేమక్రియ నెఱపి బహుళికిం దహతమా గిరపి వరాళి విరాళిగొని మహాయోగినీజనంబునుం బోలెఁ బరిత్యక్తేతరవిషయవ్యాపారంబుగ ఘో

షడ్యోపిత్సమూహంబు సమూహంబుగాఁ బలుసేంచి యుదంచితంబు లగు నఖరరత్నకిరణ కిసలయంబులు చరణాంబుజ హాసక సంపుట గుచ్చిన వ్యంబులపగిదిఁ జిగురుకొనఁ గనకకస్తూరికా కేసర పిసంగం బగు ...లుంగు టొల్లియ యుత్ఫుల్లనాభినళినగళితపరాగపటలంబు బట్టుపుసఁ గలిగొనసంఘటిల్ల నుల్లక్షిత శ్రీవత్సమేఘంబును నుదారకౌస్తుభగర్భస్థహారాళియు నగు నురస్స్థలవక్షఃస్థలంబున నతిస్థూలవిపులముక్తాఫలంబులు ... మాదాకినీసౌందర్యంబు నొందింప దరహాససుధాసారసలలము బగు వనవనలయంబునం గోపురంబున్న శైరవగృహామేఘములంబోలె విపులనీలాలకలోచనంబు లనుగ్రహాతిశయంబున భక్తజననిగ్రహంబును బరిహరింప నలరారు బలిగృహామహీతలంబులు మొదల గలిచి పిదప సురపురంబుగాఁ జేసి తలవింట నంటించి తెగనిండఁ దిగిచిన కలువపువ్వ మాలికయునుం బోలె నవభ విభ్రమ విరాజిత భ్రూయుగమధ్య సంధానిత మాన్యమదోత్సవపుండ్రంబు ...పఁ గరంచి పోసిన సునాసీరశరాసనంబు ...శిరోభాగంబున ఘనీభవించు మించునం బింబంబు ...చెంబుగాని ...లుస ...మోదంబున భాసిల్ల స్తుతిజనకంబగు నాసాముకుళంబునుం బొడమిన ...కుసుమంబునుం బోలె ముక్తాముక్తియం బక్తి... నవలావణ్యసుధాజలధిఁ దేలుమాపు మకరశిశువులపసిమిగల చిలుక... మెత్తన దెలుపు కిరీటపుచ్ఛలపొంగళ్లు చెక్కిళ్లఁ జెలంగఁ గంకణక్రేంకారభ్రమరఝంకారసందులంబును దరుణాధరారుణ్యప్రవాళ లావణ్యలలితంబు ను సలగరాగపరాగపరభారశోభితంబును బుజభుజావిటపపటుతరంబు నైన దివ్యవిగ్రహంబు భావికాలంబున నవనికి నవతరింపఁగల పారిజాతంబురీతి సత్యభామాప్రియ యనిరం... చెన్నసంగ నున్నయవ్వెన్నునిం గదిసి వివిధవిలాసంబులు పచరించి రప్పుడు. ౭౩

క. జలనిధిశయనుం డొకసతి, యలకావళిఁ బడమురల్చి యధరము గ్రోలన్
వలరాచయాఁకమామిడి, సెలగొట్టను బంటు గ్రోలు చిలుకయ పోలెన్.

క. లలితకుచకుట్మలోదయ, కలిత నొకపురంధ్రి సతంబు గాఁగటఁ జేర్చెన్
వలిదమ్మిపువ్వుమొగ్గలు, గలనలినిం బొదువు నసితకలహంస మనన్. ౭౪

క. సరసీసరోజరేఖా, త్కరములచేఁ గప్పఁబడిన కలభము వోలెన్
హరి యొకసతిచనుమిట్టల, నెరసిన గందవొడి తనదునెమ్మి నంటన్. ౭౫

గీ. అపరపక్షంబు చంద్రునియందు నంత, కంతకును గాళిమము దెచ్చునట్లపోలెఁ
గృష్ణుఁడొకయింతిచెక్కులఁ గీలుకొలిపెఁ, జిత్రతరనూత్నమృగమదపత్రలతలు.

గీ. శ్యామలాంగి నొక్క కామినిఁ గృష్ణుండు, ప్రిదిలిననక పట్టి పెనఁగు టొప్పె
జంభవిమతనీలశకలమ్ము దూర్వాద,ళమ్ముఁ గమిచి విడనిలాగు వోడను. ౧౧౦

క. భృంగము లతికామముతు ప్రన, సంగము దశియుంగఁ జేయుననుప్రన నొక కో
మాంగనమైచెమయనఁ దోఁ, గెం గుహూనాయనుజమూర్తి కేళిపరుఁ డై.

క. నవనఖపదముకుళము లొక, ధవళేక్షణమేన నునిచెఁ దామరసాక్షుం
డు విపినలక్ష్మికి మాధవుఁ, డవిరళగతిఁ గింశుకములు హత్తించు క్రియన్.

క. వెన్నునినఖరేఖం దగు, వెన్నున నొకనీలనీలవేణిక దనరెన్
మిన్నున డాసినసురచాపోన్నతి నుతినయు నవ్వయో యిది యనఁగన్.

సీ. పడఁతులఁ గుదియించి పైచేలఁ దాఁ దివ్య నలయికఁ బొందెన వస్త్రాపహారి
కలయిక నలయు నింతులయూర్పువడఁ గసుగందు వాత్యా దైత్యఘాతుకుండు
పొలఁతులు దక్షింపఁ బొడముని యోగాగ్నిఁ గ్రాఁగె దావానలగ్రాసకాంక్షి
మోహిస్తనచక్రములకు లొన్నె దిక్కై విఘటితానశ్చక్రవిక్రముండు
ననిత లధరామృతము సరసస్వ మునఁగు, వెచ్చి కొనిపోననగు మునివెన్నమ్రుచ్చు
భోగమునఁ గొని యమునకఁ బోవ నహహ, ధరణిసురలంచరించు చేతలఘలంబు.

మ. భనమూర్తిభవాదిభాగవతులు న్భావింపఁగారాని పై
భవ మాభీరకురంగలోచనలతో భాషించుచు న్నత్త్వచుం
గనయుం గోరుచు మోహితేసియల కాకాంక్షించుచు న్నీచనో
త్సవము ల్సేయుచుఁ దుంగఁ దత్సుకృతము ల్సాధింపఁగా శక్యమే. ౧౧౩

శా. శ్రీబృందావనసీమ శౌరివిహారణం బ్రొవాంఛి కాంనాదనం
బొబంగను పి యకాంక్ష్యసిద్ధ్వానా మాంహాం నస్కృదాంఘలనం
బొందిబాంబ్ప్రకవతీసతీస్కృతరనే శ్రీకృష్ణ సూనాన్వనం
బాభాగోన్యదిశిదద్య లీశ్వగున కాంహకు నెంత యిష్టంబు శ్రీ! ౧౧౪

వ. ఇట్లు శరత్సమయసముచితం బగుపుష్పమసమసము గేయి వెన్నుఁ డీవు వివిధరూపం
బులం జూపట్టి రాసక్రీడావిశేషంబున నశేషభువనమోహనుం డై బృందా
వనంబు నిజచరణారవిందవిన్యాసపావనంబుగాఁ జేయుచుండి వెండియు న
విభుండు. ౧౧౫

క. పాపమతి నంద్రఁ బొడిచిన, యాపెనుఁ బాముమ నఘారి యటు సేయఁడయే
నాపగఁ దీర్పఁగఁ దలఁచె, నాపగ గలయతఁడు నొప్పునా మతి యవలన్.

శా. ఆవిద్యాధరశాపమోచకుఁడు బృందారణ్యమార్గంబునం
బూవుంబోఁడుల నాహరించి చను నల్పు న్గుహ్యకుం గిట్టి త
జ్జీవగ్రాహపురస్సరంబుగ హరించె న్శ్లాఘిమాణిక్య మే
త్రోవన్ దుష్టవిమర్దియైనవారిఁ జెందన్ [illegible]. ౧౧౭

సీ. మీనమై వివిధాపదానమై మనుమిం[illegible] వేదములఁ [illegible] దోఁచి [illegible]
కూర్మమై పాలితధర్మమై యమృతంబుఁ బుట్టించి వేల్పులఁ [illegible]
కోలమై యుద్వేలలీలమై విలయాబ్ధి యవనుఁ [illegible]
సింహమై రోషాగ్రరంహమై [illegible]
వామనంబును నతసుధా[illegible] [illegible]
యల[illegible] దివ్యతర తేజ మామహంబు, [illegible].

సీ. శేషపుస్తకముఁ [illegible] లీలమై [illegible]
గరలి [illegible] [illegible]
వెస [illegible] వేసి కల్యాణ[illegible]
దోఁక యల్లార్చి [illegible]
జూపు లడరించి కాలాగ్నికోపు [illegible]
[illegible].

క. అల[illegible] [illegible]
దల[illegible] [illegible]. ౧౧౯

—రామకృష్ణుల మధురాపురగమనము.—

క. అక్రూరుం [illegible], [illegible]
చక్రి కటఁ గలుగు [illegible]. ౧౨౦

క. మధురాపట్టణమునకు, [illegible]
మధురాకృతులై చనుటయు, [illegible].

వ. సమస్తజనంబులు మనంబున [illegible]
స్కంధప్రమాణంబులు [illegible]
కార్గాసులును గంగాకాళిందీతరంగంబులును [illegible]
బులుం గా నాగోపార్భకులం దలంచిరంత, మఱియును. ౧౨౨

సీ. పరివాదినీలత ల్పలికించి పలికించి * చిలుకకుఁ బద్యంబుఁ జెప్పి చెప్పి
వలరాచరేఖలు వ్రాయించి వ్రాయించి గోస్తనీస్తబకముల్ [illegible]

* పలికించి పలికించి-మూ.

విరులదండలు గట్టఁ బరికించి పరికించి గందావఁ గస్తూరి కలిపి కలిపి
లీలఁ జిత్తరువులు లిఖయించి లిఖయించి యలపావలకు నీరార్చి యార్చి
మదనశాస్త్రరహస్యము చ్చదివి చదివి
యనుఁగుగమిఁ గూడి యేకాంత మాడి యాడి
విడిచి వచ్చిరి బలకృష్ణవీక్షణాధి
కాంక్ష మధురాపురములోనికాంత లెల్ల. ౧౧౪

గీ. జలదపదవినుండి ఝంఝూనిలాహతి, వ్రాలుచంద్రరేఖవోలె నొక్క
కప్పువేల్పుఁ జూడ దెప్పరంబునఁ బోవ, మూల వీడి రాలె మొగలిరేకు.

గీ. సామిఘటితహారదామంబు తనయంఘ్రి, యుంగటమునఁ జేర నొక్క జరిగె
మదనపట్టదంతి మదమెత్తి బలువెండి, సరిపెణిని బెకల్చి చనువిధమున. ౧౧౫

శా. శ్రీదత్తోత్తమొగంబున న్మొనలిప్పెఁ జెల్వారఁ గస్తూరికా
శాదారోపము కేలుగం టురిలి పశ్చాద్భాగముం గప్పికోఁ
గా దంతావళియాన యుక్తిఁ వహరిం గన్గొఁ జనుం జంద్రమః
పాదగ్రాసలసద్విధుంతుదసభఃపద్యాసముద్యోతమై. ౧౧౬

చ. అనుపమభక్తితోఁ జిగురుటాకులఁ గప్పి లతాంతమంజరుల్
గొనకకచారశాటికను గానుక యీఁ జనుదెంచుతీల నొ
క్క నలిననేత్ర వచ్చె వలిగబ్బిచనుంగవఁ గేలనూఁది య
ల్లనఁ దను మీఱి పోవు నబలాజనముం బలుమాఱు దూఱుచున్. ౧౧౭

సీ. అలిబాలు నెఱి వేశికటిపాంపఁ గొప్పుకు పదలుగుప్పలు వోలె విరులు రాల
నమృతాగ్రశశిమీఁదనడరుచిహ్నముకీలిఁ జెమటమోమునఁ బత్త్రకములు నెరయ
ముఖపద్మదళమున మొకరిలేఁటి నటించుసూటి వాలెలఁ బలుసోఁకు దనరఁ
గ్రొక్కారునిల నింద్రగోపంబు లెలసినగతి మేన నవనఖాంకములు వొడమఁ
గోరికకుమున్న మనసు దాకొనఁగ మనసు
కంటెఁ దహతహ పెన్నాటకముగ నొక్క
దర్పకరణాంతతాంత మూతనువు నలియ
వేడుక నఘాసురారాతిఁ జూడవచ్చె. ౧౧౮

సీ. పురుటింటిలోఁ గ్రోలెఁ బూతనాస్తన్యంబు ప్రతిపాకముగఁ బ్రాణపంచకంబు
శైశవోచితమైన చరణాభినయమున నెఱిచూపి బలుబండి విఱుగఁ దన్నెఁ
గైనికరం బడలి ప్రేంకన రాఁగ మెడనొక్కి యసువులు ద్రొక్కించె ననిలధనుజుఁ

గటిభాగవలదులూఖలసామజముఁ గూల్చి యమళ[illegible]
గేళిఁ గాళింది వెడలించెఁ గాళియాహి, గోపికామానస[illegible]
నిష్ఠురదవాగ్ని పారణానైష్ఠికునకు, నీ[illegible] ౧౧౧

క. అస్మద్భాగ్యోన్నతిఁ గలి, ఘస్మరుఁ [illegible]
త్స్మరశరతాడిత లై, విస్మితమతు లైరి [illegible]. ౧౧౨

సీ. సప్రాణముగ రాచచాకిచేఁ [illegible] గాఁగ
వాయకదత్తభూషాయోజితేంద్ర[illegible] గాఁగ
నాసుదాముని పువ్వులందలిపుష్పాళి [illegible] గాఁగఁ
గుబ్జాసమర్పితకుంకుమామోద[illegible] గాఁగ
నలిక బృందావనంబుననుండి వచ్చి, రామకేశవనాముని[illegible]
కంసమానసముద్విగ్నగతిఁ గలంగఁ, [illegible].

మత్తకోకిల. యాగభోక్తయు [illegible]
యాగధర్మవిభంజనం బది యద్భుత[illegible] నా
నాగతుల్లివినుండి వ[illegible]
ర్యాగముం దెరలించె వంచకు లైన [illegible]. ౧౧౩

సీ. ఇవి పాదములు గావు భువి నా[illegible] గాఁక
యిది వాలవల్లి గా దిల మోవలేని [illegible] గాక
యివి దంతములు గా వహితఖాదన[illegible] గాక
యివి కుంభములు గావు వివిధ[illegible] గాక
బృంహితమ్ములు గా వివి వృ[illegible]
గురువరులుగానియన నెదుర్కొని [illegible].

క. ఆకరిదంతము మూఁపున, [illegible] కృష్ణుఁ [illegible]
తూకొన్న శ్వేతధనువుం, జేకొన్నన భంబు కరణిఁ [illegible]. ౧౧౪

మ. ప్రకటక్రోధవిధేయబుద్ధు లగుచు న్నా[illegible] కృష్ణ[illegible]
ష్టికచాణూరుల గీటడంచి దివివచ్చి [illegible]
చుకముం బూన్చిరి ద్వాపరంబు గలిఁ* [illegible]
ర్మకలాపంబుఁ బొదల్చు బోధమతుల న్[illegible]. ౧౧౫

చ. మణిమయ మున్నతంబు నగు మంచక మెక్కి వెలుంగుభోజరా
ణ్ణాణిఁ గబళించె యాదవకుమారకుభూరిభుజంబు తన్మహో

* గతి- మూ.

మణిఁ గని మ్రింగు రాహువుక్రమంబున నాగ్రహణంబువేళ వాః
కణములఁ దీర్చనూడె రిపుకాంతలకన్నులనంజనస్థితిన్. ౧౨౭

క. తనుఁ దలఁచినవారలకుం, ధనముల విడఁజేయుచక్రి తలిదండ్రులకుం
ధనములఁ దలఁగుట చిత్రమె, జనులకుఁ బుత్త్రోదయంబు సౌఖ్యదము గదే.

చ. నడుఁకక కంసుకారణమునం దనుఁబొందినశోకవహ్నితుం
దుడుకవు మగ్నిసేనుఁ డవఘాతము చేసె మృగేంద్రపీఠికిం
దొడవయి రత్నకుంభభృతతోయముచే నభిషేకమాడి ప్రాఁ
గొడుసులు మాన కేలుడుగుఁ దోయజనాభునికూర్చువారికిన్. ౧౨౯

మ. చెలఁగెన్ గోపముతో నెదిర్చినజరాసంధప్రసృష్టధ్వజి
న్యటవిం బ్రోగదవాగ్నిచే నడఁచెఁ గంసారాతి తత్సామము
న్నటలన్ బై యుక్తుఁ బర్వెడిం జలదసంఘం బై తదంగారక
చ్ఛటలై గోపాలు తళుక్కులు తాముకుళముల్ జాంబూనదస్నిగ్ధముల్. ౧౩౦

సీ. వైకుంఠగృహమేధి వలెనె గన్గొని కృష్ణుం గృష్ణాయతమానవకత
నిగమనిశ్వాసుండు సేరిచె సాందీపునొద్ద సుతుని ప్రాణోద్ధారంబు
లన్వగతజగత్త్రయుపునర్వినిర్గత జరగినగురుపుత్త్రు మరలఁ దెచ్చెఁ
గాలస్వాహాపురిఁ గమనించు జంఘాలుఁ డలయవనుండు వెన్నాడఁ బఱచెఁ
గుంభిని జిష్ణుఁడు మేలుకొల్పు బోధ, గాలిము చికుందునొక్కని మేలుకొల్పె
నితఁడు లవణ్యుఁ దోయంగ నెంతవాఁడు, తాన తెలియునుదనచర్యదానవారి.

వ. ఇట్లు నిస్తులనిస్సీమవిస్మయ విహారలసదగణ్యయపరిబృంహితజగత్త్రయకళ్యాణుం
డగునిలనెఱలనిధనియమునకు నాటికిస్సిను వైకుంఠపురంబునుంబోలె ద్వార
కానగరం బున్నతంబు బయ్యె నెట్టి దనిన. ౧౩౨

—.ద్వారకాపురవర్ణనము. —

ఉ. ద్వారక యొప్పు నిష్ఠుతము వారక తారకవాదివల్లరీ
కోరక సౌధసౌధసిత పక్షోరక దర్పణకాంతి భర్త్సని
స్తారక తారకాంతినముదాయమునుదయరత్నకీలిత
ద్వారకవాటకుడ్యగృహవారక సిరకిఛానిధాన మై. ౧౩౩

సీ. అగ్రతోఁ దరి కార నగరి ప్రినాకంబు గచియించె నిజపక్షరక్షణంబు
నహిరాగేమునత్న ప్రేమ నాగమునఁ నుగఁతలిచే వైనస్య నలరించె శీతశిఖరి

కలశపాథోరాశి గిలకొట్టి యమృతంబు బృందారకుల కిచ్చె మందరంబు
రాజమౌళికిని విల్లై జయం బొదవించెఁ బసిమి దప్పక యుండఁ బసిఁడికొండ
కొండ నై యుండియును వృథా యుండనేల
నేలప్రోయాలిమగవారిప్రోలు చుట్టి
వాసి వహియింతు నని యున్న వలయనగము
కరణిఁ జూపట్టు ద్వారకాపురము కోట. ౧౩౪

గీ. సరసజలకేళిలాలసామరపురంధ్రి, కఠినవక్షోరుహాస్రస్తగంధసార
మిళితసురసింధుఫేనంబు లలమికొనఁగ, వలదుసున్నంబు కోటకొమ్మలకు వీట.

మ. అరవిందాక్షు నివాసమండలము తారాధీశబింబంబు ది
క్పరిపూర్ణం బగు తత్ప్రభోత్కర మదభ్రజ్యోత్స్న పర్యంతమం
దిరము ల్చుక్కలు వారిరాశి గగనోద్దేశంబుగా నప్పురిం
బరిధిశ్రీఁ బరిఖాలవాల మనుపం బ్రత్యగ్రజాగ్రత్రుచిన్. ౧౩౬

మ. సమదేభేంద్రకఠోరకుంభములతో సయ్యాటము ల్చూపు స
జ్జముఖీపీనపయోధరంబులు గలంపం దోన తద్దిష్టకుం
కుమ మవ్వీటి యగడ్తనీటికి నొసంగుం బంకిలత్వంబు ని
త్యముఁ బౌనార్ణ్వలఘుప్రచారులకు నన్యాక్షేపము ల్గావే. ౧౩౭

క. అప్పురము పుడమిపడఁతికిఁ, గప్పుర మొదవించు మేనికలపంబులకుం
గొప్ప లగు వెలఁదిసున్నపు, టుప్పరిగల నుప్పతిలుసుధోజ్జ్వలరుచులన్.

మ. తనయంశంబున నుద్భవిల్లిన యశోదానందనజ్యేష్ఠుఁ గాం
చి నిజోర్వీభర మస్మహామహు భుజాసీమం బ్రతిష్ఠించి చు
ల్కన వర్తింతు నటంచు శేషుఁ డురుభోగశ్రేణి నిక్షేపించెనో
యన నొప్పుం బురి రత్నకుంభయుతరమ్యస్నిగ్ధ హర్మ్యావళుల్. ౧౩౯

మ. తలుపు ల్గప్పుట విప్పుటల్ నయనము ల్దగ్గి వహమ్మాశాలగే
ఖలు చూడాశశిలక్ష్మిగా నవసుధాగౌరద్యుతుల్ భాతిపూఁ
తలుగాఁ దద్భవనేశ్వరావళి కృతార్థత్వంబునం బొందు లో
కుల శ్రీవైష్ణవయోగసిద్ధి పరమోపాయంబుగాఁ జేయుచున్. ౧౪౦

శా. ఇందుప్రస్తరకుట్టిమస్థలులపై నింటింటఁ జంద్రాననా
సందోహంబు చరింపఁ దచ్చరణలాక్షాచిహ్నము ల్పెట్టి కెం

పుందమ్ములనవి కేలిహంసపృథుకంబుల్ క్రేంక్రియల్సేయ నా
నందింపం బురలక్ష్మి నవ్వుఁ గలవీణాక్వాణదంభంబునన్. ౧౮౧

శా. హేమాంభోరుహకర్ణికానిభవిభాహృద్యానవద్యాకృతుల్
భామారత్నము లభ్రచుంబిశిఖరప్రాసాదకూటంబులం
దాము న్నాథులుఁ గ్రీడలాడి రతితాంతస్వాంతలంబొంద దా
కామాద్యద్విధుతాలవృంతము మెలంగం బాయుఁ ద[illegible]నముల్. ౧౮౨

మ. నయనాచ్ఛాదనపుష్పరేణుకణకీర్ణత్వంబునం బొంది తే
నియనూనె న్నెలుఁగెక్కి నూత్నకళికానిర్వ్యాజముగ్ధద్విరే
ఫచ్ఛాయ మొక్కించుక దోఁప భృంగరవభాషావిభ్రాంతి వాతస్వనం
ధయము ల్లాఁ గని మెచ్చుకొందురు సురతాంతశ్రాంతకాంతామణుల్. ౧౮౩

క. అన్నగరివాసనాథూ, పోన్నయ మంబరము వొదవ నుర్వీజనులు "నీ
లన్నభ" యని యాశిరి గా, కున్నదె మిన్నునకు మూప నొగినాఁ [illegible].

ఉ. మారునిపోరుపీకఁ బలుమాఱును ప్రేక్షిస సారసాసనా
హారమణు ల్ప్రతిబింబములు నిశాంతమున న్వెడలింప [illegible]
వారతి నచ్చువారమదవారణయానల పాదపద్మముల్
జీరుకువాఱ నవ్వమరు చేతులు నిల్పియుమఁ [illegible]పల్లవుల్. ౧౮౫

సీ. మరులుఁజూపులె చాలుమరుఁగ్రతాస్తుని జేయఁబోముపోల్చ మేహసి ప్రూనునో[illegible]
వెకలిమాటలె చాలు విటులకోర్కులుదీర్చ సన్నవ లేకెలనంబు సడుపునో[illegible]
జవ్వనంబే చాలుఁ జక్కుఁ బ్రియము నూప నెల చెయ్యలే కార్య మున్న నో[illegible]
సహజగంధమె చాలుజగముమోహింపింపఁదను గాంగియే చేతపెనుచునో[illegible]
పటిమమీఱఁగ నొక్కిటొక్కిటియె చాలు, నేసమస్తంబు మాలి విలాసేతురెల్ల
నరసిచూడంగ ననవస్థలనఁగ ద్వారి, వతిం[illegible] తిలతురు[illegible] జనసమూహములు.

సీ. కుటిలాలకములఁ [illegible]లురాల్పఁగ వచ్చునరులఁ [illegible]లచ్చిన మనవచ్చు
ముద్దుమోములఁగళ [illegible]చినుచ్చఁగ వచ్చునూ[illegible]యు [illegible]వచ్చుఁ
గమ్మోవి నమృతంబు గిలకొట్టఁగావచ్చుఁ జన్నుల నకిసలఁ బన్నవచ్చు
సరసభాషలఁ దేనెవెరలు రేఁపఁగ వచ్చు మేనియొయ్యారంబు [illegible] గన్నవచ్చు*
జఘనముల సైకతస్థలి సాఁగవచ్చు, సలిన సౌభాగ్య [illegible]గలఁ [illegible]వచ్చు
ననఁగ నప్పీట వర్తింతు రతనువహ్ని, వీజనము లగువారి నారీజనములు.

---

* గ్రమ్మింపవచ్చు-మూ. కమ్మించు=కమ్ము సాఁగఁచేయు.

శా. దూరోదంచితమేఘసంఘములఁ బోఁద్రోలు న్నభోరత్నఘో
టీరాజిం గెరలించుఁ దారలకు నుద్దీనత్వ మొందించు నా
రా రాజీవదళాక్షరక్షితపురప్రాసాదరాట్కేతువుల్
హారాహారిఁ బ్రచార మిట్లెది గదా యుద్ధంబు దౌవారికీ. ౧౪౯

సీ. త్రవ్వి పోసిరొ కాక ధనదావసథవసన్నవ్యనానానిధానంబు లెల్ల
గ్రొచ్చి తెచ్చిరొ కాక కుందనంపునగంబు న[illegible]లఁ గల్గు న[illegible]
గుప్పసేసిరొ కాక కుంభినీగర్భసంభవవసురత్నసంభార మొకట
రూఢి నాకర్షించిరో కాక సప్తార్ణవీవారాశి విశేషవిధనలక్ష్మి
[illegible]ర వారిరుహాసనుం డైన వాని, కొలఁది దెల్పిరింపఁ దా నగణితములైన గలఁడె
యనఁ బ్రకాశించుఁబురిననేకార్ణసాగ్ర్య, రూపకాం[illegible] [illegible]ములు.

శా. వేదస్వాధ్యనువిచారు లాగమశిఖావేశాంతహంసంబు లు
ద్బోధోద్యద్వ్యతిరిక్తలాశయులు సంపూర్ణానుభావు [illegible]
క్రోధు ల్సాధితసత్యసంధులు [illegible] [illegible] రత్న[illegible]
స్నేధామాధురి సాధురీతిఁ బురి భూమీదేవతాపుంగవుల్. ౧౫౦

శా. భూభృద్భావముఁ జూపు రత్నకటకంబు [illegible]
శోభిల్లన్భుజకూటకోటి చటులస్ఫూర్తిల్ [illegible] దే
జోభానూదయ[illegible]లు పయిం జూపట్టఁ [illegible]
ర్వాభక్తిప్రభ ధాతుభాతిఁ దనరెన్ [illegible]. ౧౫౧

మ. తనరున్ వైశ్యనివాసభూములు ముకుంద[illegible] [illegible]
చన పద్మానన శంఖకంఠి మకరచ్ఛాయ స్తనాభోగ [illegible]
దనిభస్వచ్ఛగదాళి నీలకచ [illegible]
దనమ్లోక వర[illegible] యగుచుం [illegible]. ౧౫౨

సీ. తారకాహారచంద్రముకురాలంకృతాగగనల[illegible]
యాశుశుక్లశిరోక్షణాక్షీణాశిరజటా[illegible]సంబు
కపిలర్షి వృషభ[illegible]
ముజ్జ్వలేతరనదీయోగానురాగా[illegible]
మింది కేశవపదాబ్జమరందధార
నలినసంభవకరకమండలుసలిలము
నైన మిన్నేటితోఁబుట్టు వైన[illegible]
జాతిమహిమంబుఁ గొనియాడఁ జనర మగునె. ౧౫౩

సీ. కర్ణచాలనలీల గలుగుట చిత్రమే దంతాగ్రసంసక్త ధరణీధరములకు
ఘణఘణధ్వనిఘంటికాగర్జలు ప్రబలవే మేఘసంపదపాదమేనిగమునఁ
దలకొక్కకున్నె యుద్ధతరజఃకాళిమ హరిచింతఁ గలలోన స్వప్నసంగతమునఁ
దగువారి నిలుచుట దనరదే నిలువెల్లఁ బస్మకకుంభవిభ్రమము గనియు
ఘోరకృత్యములు సేయుటుచితంబు భూరినాగ
శబ్దవాచ్యతకలిమి నీజాతి కనఁగ
వెలయు సర్వీట సంగ్రామవిజయఘోష
ధామమూర్తులు గంధాంధసామజములు. ౧౫౫

సీ. పడినేర్చుటకుఁ గాళ్ళఁ బహుగాడుపులవసంతోలులీల ఘనరసపుంజ మహిత
ధారాధరము తోటఁ బటుకొత్తు మేలుపులఁ దాల్పెడు నపారంగనగతు లమర

*   *   *   *   *

పటిలును వినీతములు సాహసనాహులు లఖిను
లీనములు శస్త్రపాతావలితహృదయము
లాచరితచిత్రభంజనిసూచితాః
నాటకంబులు బహువర్ణఘోటకములు. ౧౫౬

చ. రవిరథవేగ మంతయును రాక్షసకృత్యము తేను సూం
తునశము*శూలిచక్రయును సిస్తులు తప్తులు మూగు సేగా
వవి యని సర్వ సప్వారము దరిదండములు కీర్తి
నివహా†వికస్వరస్వనితనిహ్నానశస్త్రసిదిగ్బలంబులు. ౧౫౭

క. వడిగలిగి ప్రాసంపద, నడరి పదన్యాసలీల నతిచిత్రగతుల
గడలుకొని సత్పాపిత్వము, వడునృప భటకోటి పెంపు వాలుం బౌలన్. ౧౫౮

చ. శుకనిభ లక్త్రతుల్యములు సూనసమానలు నిర్భయుల్ జవా
ధికము లురుప్రతాపులు రతిప్రియముఖ్యులు శ్రీయుతు ల్పహూ
దకపరిపూరితంబులు సుధాంధసభింబులు తత్పురంబు వి
ప్రకరివధూభటాశ్వనృపపల్లవనైశ్యతతీశకినాల్పొయుముల్. ౧౫౯

గీ. ఆదిమూలసమాసక్తమయ్యె ద్విజకు, లముసిజచ్ఛాయఁదప్పవలంతియయ్యె
నుపవనావళివెలిమోచియుండుఁబురికి, మధుపసంగతిఁగలమలీమసత నొక్కు.

* తుపిళమ-మూ-† వికస్వరస్వాతుసీవహాత్కరు దిగ్బలంబులు-మూ.

సీ. మాకందములు చైత్రమాకందములు కొన్ని క్రిమ్మి పుప్పొడి దుమారమ్ము నీవ
నారంగములు వాసనారంగములు కొన్ని పూఁదేనె వాసన ల్వెసరింపఁ
గేసరంబులు దళత్కేసరంబులు కొన్ని కడిఁది విఘుమఘుమల్ గ్రమ్ము లింపఁ
పాటలంబులు సామిపాటలంబులు కొన్ని విడియు తుమ్మెదలకు విందులొసఁగ
మఱియుఁ దక్కిన తరులతామండలములు
మదనశిబిరసమావేశమహిమఁ బెనుప
నుపవనమ్ములు సంచరత్సుపవనములు
గములు గొనియుండుఁ బురబహిష్కుటకవాటి. ౧౬౦

ఉ. కేసరిమధ్యమల్ గరుడకేతనువీటిసరోవరంబులన్
వేసవిఁ గ్రీడలాడ నరవిందసమృద్ధిఁ దదాస్యచంద్రికో
ల్లాసమున న్నగిడ్చినఁ గెలంకులఁ గైరవలక్ష్మి నవ్వుఁ ద
ద్వాసరనాథకృత్యము స్వనక్త్రివిలాసకళాచ్ఛలంబునన్. ౧౬౧

వ. మఱియును. ౧౬౨

చ. వనితల మేని కస్తురియె వాఁ జెరువై హిమవాలుకాలతుల్
మునుఁగఁగఁ జేయుచు న్విరులమొగ్గలె బుగ్గలుగాఁగఁ బట్టవసిం
తనమకరందకుల్యలన తన్పువహించి ఫలించు నప్పురం
బున వివిధాభిధానభృతిభూషితశాలిశరీరవల్లికల్. ౧౬౩

సీ. కురువేరు గొనవచ్చి కుంతలస్తబకనిస్తులవిలాసశ్రీలఁ దొంత్రఁ గొనుచుఁ
గప్పుఁగల్వలఁ గొనంగావచ్చి నీలాంజనాంచితక్షణలక్ష్మి నలఁతవడుచుఁ
గుసుమకందుకములు గొనవచ్చి మొనవాఁడికుదురు చన్గుబ్బలమదటఁ గొనుచుఁ
గనకాబ్జములు గొనఁగావచ్చి నెమ్మోముఁదామరసొగపులఁ దల్లడిలుచుఁ
జిత్తములు విల్వఁదెచ్చినవిత్తములును
నుఱికపోనాడి లోనాడు చెఱకువిల్తు
తూపులకుఁ గాఁపులై చరింతురు పురమునఁ
బుష్పలావీవశంవదు ల్భోగిజనులు. ౧౬౪

చ. భ్రమిగొను తావియూరుపులు ఘాలగళన్నవఘర్మబిందుజా
లము స్వవిమర్దనిక్వణమిళత్కుచకుంభభరంబుఁ బాణిర
క్తిమయును నుప్పతిల్ల నిజదేహలతల్బడలించు గట్టివా
లు మగువపిండుఁ గాంచి మతిలోనఁ గరఁగుదు రెట్టిమాంత్రికుల్. ౧౬౫

మ. హరితాళాంకపరిష్కృతాస్యతతవంశార్హాంక్రియానద్ధరా
గరసావేశవశాంగచాలనపతాకాదిమ్య తద్ద్వారకా
పురిసేనానటి యుద్ధరంగమునఁ గోపు లుప్పొప మత్తాగు లి
త్తురు సత్కీర్తిదుకూలమానధనపంక్తుల్ జీవరత్నంబులున్. ౧౬౬.

సీ. కమలినీముకుళపాకంబులఁ బసుపార్చు సారకాసారానుషంగవేళ
విస్మేరకాశ్మీరవిభవంబు ప్రభవింపఁజేయు గంధాపణశ్రేణులందు
బాలప్రవాళసౌభాగ్యంబు గల్పించు మందిరోద్యానకుసుమాగుహములు
భద్రవిద్రుమలతాచ్ఛిన్న సముద్ర యొనర్చుఁ బరీధనద్వారపరిసరములు
సాంధ్యసవితృప్రభాధగాజ్జ్వల్య మబ్బ, లోచనాలోచనానందగోచరమును
మదవికాసంబు సమయసిరదనికాయ, చంచలాచ్ఛాయ సౌందర్యజనకనగరి.

ఉ. శ్రీకమలాక్షువక్షము విచిత్రకళాకలనాకలాపనా
శీకభవాస్యచక్ర మనశీకమహావిభవావళీమరు
ల్లోక మనాకులార్థబుధలోకమిళిందరసాలసాలశా
ఖాకటకంబుఁ దత్పురశిఖామణిఁ బ్రస్తుతిసేయశక్యమే. ౧౬౮

క. రేతెల్లఁ బూర్ణిమలు ఋతు, జాలము సర్వము వసంతసమయము నిఖిల
స్త్రీలును బద్మినుల యపాం, చాలురు సరు లెల్లవారుఁ జక్రధరుపురిన్.

సీ. వారణవారణవారణగ్రాహారి ధృతగాత్రధృతరాష్ట్రధృతిహాను జను
కువలయకువలయకువలయపి యమూర్తి సిగ్ధస్నిగ్ధసింధుహితుఁడు
బలభద్రబలభద్రబలభద్రకిరుచంబు గోపాలగోపాలగోపసంబు
హరిసూనుహరిసూనుహరిసూను హితకారి గోత్రారిగోత్రారిగోత్రశంబ
మంబునిధిశాయి శాంబరీడంబరాభి,రామయదురాజమూర్తి గారాముసేయ
ద్వారవతిసారవతియుశృంగారవతియు,పౌరవతియును నిత్యశుభములొందు.

మ. దనుజాంతఃపురతారహారలతికాదాత్రంబు గోత్రారిమ
ఖ్యనిలింపప్రమదాకపోలమకరీకల్యాణకల్యంబు భూ
వనితాభారవిదాహభేషజము నైన వర్ణిల్లు తాదృక్సుద
ర్శనముం దాల్చు సుదర్శనుండు జగదధ్యక్షుండు రక్షింపఁగన్. ౧౭౦

క. ద్వారవతి యొప్పు లక్ష్మి, గారవతిలకితము నైన కలుములకలిమిం
దారాధిపపాలితరా,కారజనియుఁ బోలె నుబ్బు కడలికిఁ దోఁపన్. ౧౭౧

శా. ఆరీతిం బ్రభవిష్ణు వైనవసుదేవాపత్య మవ్యాహత
స్వైరక్రీడ నశేషలోకపరిరక్షోదక్షుఁ డైయుండ ని

ర్భారుం డై సుఖియించు విష్ణుఁడు సుధాపాథోధికల్లోలహో
లారంగత్ఫణిపుంగవాపఘనలీలాతల్పసంసుప్తుఁ డై. ౧౭౩

మ. రణరంగాభిముఖారివీరవరశీర్షశ్రేణి వేతాళవ్రా
రణయానాకుచశైలకూటముల హారశ్రీఁ బ్రతిష్ఠింప రు
క్మిణి నస్త్రార్త్రికృపాణధార జయలక్ష్మీదత్తహస్తాంబుజా
ర్పణుఁ గృష్ణుండయ నేర్చుఁగాక నడిపింప న్శక్యమే యేరికిన్. ౧౭౪

స్రగ్ధర. కమలాక్షిం గంబుకంఠిం గరివరగమనం గచ్ఛపస్వచ్ఛపాదన్
హిమహాసన్ హీరదంతిన్ హిమకరవదనన్ హేమగౌరాంగయష్టి
న్విమల న్విద్యానిధిన్ శ్రీవినిమయసుషమ న్వీరలక్ష్మీసహాయ
న్రమియించు న్రుక్మిణి న్వారణవరదుఁడు గారాన ధీరానురక్తిన్. ౧౭౫

— శ్రీకృష్ణరుక్మిణీవిహారము —

వ. ఇట్లనన్యసామాన్యసౌజన్యలావణ్యప్రముఖ నిఖిలగుణగణాధన్య యగుభీష్మక కన్యయందు నమందరాగుండై మందరాగధరుండు తరుణాతరతరంగతురంగాగ్రోహణరేఖాచతురమరుదంకురాలంకృత హరిదవధిపుంజంబు లగు వేలావనలతాకుంజంబులయందును నంజనశ్యామలకోమలహరినీలశకలశలాకికాకిరణకిసలయ కల్పితకుహనాకువలయతల్ప యోగంబు లగు రైవతగిరికందరాగర్భభాగంబులయందును బరభాగపరిబృంహితపరాగపరంపరా విరచిత వనదేవతావసన వాసనాచూర్ణ వర్ణోద్దేశంబు లగు నుపవనప్రదేశంబులయందును గాశకుసుమసమవిమలడిండిరధారా దుకూలవేల్లితపులినమూలంబు లగుసరిత్కూలంబులయందును బ్రాలేయశైలశిలాయమానచంద్రశాలా నిరూపణసంగ్రహంబు లగుగృహంబులయందును బ్రసవశరమహోత్సవసామ్రాజ్యసౌభాగ్యంబు లనుభవించుచు గడియలు గడపి ముహూర్తంబు లుత్తరించి జాములు వోమీటి దినంబులు చనంద్రోచి పక్షంబులు విక్షేపంబులు చేసి మాసంబు లోసరించి ఋతువులు కృతపఱచి యయనంబులకుం బయనంబులు గావించి శరత్తులు ప్రవర్తించుకాలంబు నిమేషలీలంబుగాఁ గడపుచు నుండియుండి యొక్కనాఁడు. ౧౭౬

సీ. గురివెందపూఁదీఁగ గొందమ లల్లినచోటఁ గపురంపుటనఁటులు గమియుచోటఁ
దరుణరసాలము లల్లుగొట్టెడుచోట సురపొన్నపుప్పొడి గురియుచోట
ద్రాక్షపందిరులు సందడిగ్రందుకొనుచోటఁ బాటలామోదంబు ప్రబలుచోటఁ
బసిఁడిగేదఁగిపూవు పసిమి గ్రమ్మెడిచోట వకులరక్తాశోకవనికచోటఁ

దొలఁకు గొజ్జంగపూనీటికొలఁకులందుఁ
గొదమరాయంచపదువులు పాదలుచోటఁ
జిలుకజవరాలుగమి గజ్జగొలిసి మరుని
మర్మముట్టాటనము సేసి మలయుచోట. ౧౭౭

సీ. ముంగారుకుంకుమ మొఱపతానేలల నలుచుట్టుముట్టిన నలదలతల
ప్రాఁకుడు క్రిందటి పఱుపుటాకులదళ్ళ మగువంపుటాకువరి మనకతములఁ
గెళితైలము చక్కిఁ బ్రాలేయశైలాగ్రశకలకల్పిత మైన జగతిమీఁద
సాంకవమృగనాభిచందనకర్గమవిరచితప్రత్యగ్రవేదియందుఁ
జిన్ని చెంగల్వబటువులు సన్నజాజి
తలగడలుఁ దట్టిరూఁడులతలిమతలము
వెలయఁ గొలువుండె సక్షోణివిభుఁడు తత్స
మయము వేసవి యగుట హృత్ప్రియ మెలర్ప. ౧౭౮

క. కర మరవిందం బని చా, మరహంసిక యిడిన స్ఫురన్మణ్యాక్షి నమగు దం
తరచిత మగుసంకుసుదపు, బరణి యొకతె తాల్చి నిల్చెఁ బర్యాతృకడన్.

క. వెలిగుంచె దాల్చె నొకసతి, కలిభంజను నెదుట నైజగమనస్ఫూర్తి
విలమతి మీఁటినపద్మా, కలహంసముఁ బట్టుకొనిన క్రమ మేర్పడఁగన్.

క. కాళాంజి పూనె నొకసతి, నాలికదళాత్మమిత్రాల నన తేనియలన్
ఘూర్ణించుపుష్పగుచ్ఛము, దాలుచునుద్యాన దేవతయునుంబోలెన్. ౧౮౧

క. అసురగ్రాసకృతాంతక, రసనన్ దననా ధరించె రమణి యొకతె సా
రసనేత్రమిత్రాల దంభో, లిసహితవర్షాసమానలీలావహ మై. ౧౮౨

క. గందవొడిబరణి యొకతె, కందర్పునికస్త్రతం ప్రకట వహించెన్
మందారలతిక పుష్పాళీ, చిగురుగుచ్ఛంబుఁ బూనుచెలువం బెసఁగన్.

క. యావకరసఘుసృణం బగు, పావడ ధరియించె నొక్కభామిని జలధిం
బ్రావాసదిశ ప్రవాళల, తావర్గ దినాంతలక్ష్మిఁ దాలుచులీలన్. ౧౮౪

క. రజనికరకలితరాకా, రజనియునుం బోలె నొక్కరమణీమణి యం
బుజనాభుఁ గొలిచె ముకురము, నిజకరపుష్కరమునకును నెయ్యముమీఁదన్.

క. సురటి రవాంచె నప్పు డొక, కరటిప్రతిమానయాన కమలాక్షుకడన్
సరళరుచి దక్షిణాయన, తరణి ప్రకటించుదండధరదిశపోలెన్.. ౧౮౬

గీ. కనకరచిత మైన కనకాలుక వహించి, సనకజనకజనకుఁ గనకగౌరి
యొక్కతె గొలిచెఁ దేనెలొలుకుతెక్కరతోడి, నలినినలినమిత్రుఁ గొలుచుకరణి.

ఉ. కీరము నెత్తపల్లయును గిన్నరవీణెయు వీడియాపుఁ గ
ర్పూరపుఁబెట్టెయుం బాడపము న్వహియించి మిటారి గుబ్బెతల్
చేరి భజించి రాకొలుపు చెన్నసఁగెం ద్రిజగద్విహారిశృం
గారరసం బశేషమును గ్రక్కున నక్కడ నిల్చెనో యనన్. ౧౮౮

మ. మృదుకర్పూరపరాగరాజిసుమమోక్షేపంబు దూషించుచే
ల దళత్పంకజకర్ణికాగ్ర సమశీలం బైన నెమ్మైన శా
రదచంద్రప్రభ పుష్యరాగశిలఁ జేరంగ్గుబ సౌభాగ్యసం
పద గల్పింపఁగఁ గప్పుతేనిక్రియఁ బైపై హారముల్ గ్రోఁపఁగన్. ౧౮౯

క. ఒకమెఱుఁ గొకతెఱఁ గొకచెలు, వొకలా గొకబాగు నొకముఖోల్లాసశ్రీ
యొకచందం బొకయందం, బొకవినయము నొక్కనయము నుల్లము దెలుపన్.

క. తను డాసి యున్న సుక్కినిఁ, గనుఁగొని చేసన్నఁ బిలిచి గర్భోక్తుల నె
న్మనము గిలిగింత లార్పఁగఁ, బనిగొనియెం జెప్పరానిపనిఁ బ్రియుఁ డెలమిన్.

* * * *

వ. ఇవ్విధంబున నమ్మధుమథనుండు వివిధవినోదంబులం బ్రొద్దు గడపి యప్పు
డంతికి నప్పుఁగడలిఁ జూపి యిట్లనియె. ౧౯౨

ఉ. తామరసాక్షి చూడు తిమిధామము సామజనీలనీరద
స్తోమ మనారతార్ద్రిరవిసోమము గర్భవసన్మహీధర
గ్రామము రత్నసంపదభిరామము కల్పితదైత్యరాట్పుల
క్షేమము నిమ్న భావపరిసీమ మిలామణికాంచిదామమున్. ౧౯౩

మ. వనితా నీ వలనాఁడు పంచిన సుధీవర్యుండు నన్గాంచి కాం
చనపీఠంబున నిల్పి నామదికి నుత్సాహంబుగాఁ బల్కు మా
ర్గ్రిని వీచీగతి నొక్క క్రౌంచ మిదె కంటే యీతమాలప్రసూం
బునకుంబోయి సమీపహేమపులినంబు న్నెక్కి గజ్జెడున్. ౧౯౪

శా. నీకై నే నలనాఁడు మున్ను చనుచో నీతి న్విచారించి సే
నాకీర్ణంబుగ సీరపాణి నను డాయ న్వచ్చుమర్యాద శు
భ్రాకారం బగు మేఘ మొక్కటి వినీలాభ్రంబు వెన్నాడెఁ గం
టే కోకస్తని యుల్లలల్లహరికోటీయుక్తి నివ్వారిధిన్. ౧౯౫

చ. పవడపుఁ దీవ చూడు మిదె భామిని కోమలనీలపల్లవ
చ్ఛవియుత శైవలస్తబకసంగతి నింపు వహించెఁ గాళికా

భవనము నిర్గమించి పురపద్ధతి కున్ముఖ వైన నిన్ను డా
సి విపులబాహుమధ్యమునఁ జేర్చిన మామకమూర్తిఁ బోలెడున్. ౯౬

గీ. లవణజలధిలహరిఁ దవిలిన ప్రాక్తారు, మెఱుఁగుఁదీవఁ జూడు మెఱుఁగుఁబోఁడి
నీలరత్నశకలనిర్మితమత్ప్రథా,రూఢ వైననీదురూపుఁ జూపె. ౯౭

ఉ. వాలుగమీలపిల్ల లనివారణ వచ్చిన నుచ్చలించు నిం
తీలవణాబ్ధివీచికలు దృష్టిముదం బొదవింపఁ జూడు న
న్నాలములోనఁ దాఁకు మగధాధిపవీరుల వాజిరాజి ను
ద్వేలతఁ జించి ముంచిన మదీయశిలీముఖరేఖఁ బోలెడున్. ౯౮

గీ. శైవలచ్ఛన్నముఖముతోఁ జేకళించి, పవనహతిచేతన న్నాచుబయలువడిన
నీరుమానిసిఁ జూడు మన్నిశితశరవి, దూషితుండగు సైన్యనాయకుఁ దెలిపె. ౯౯

ఉ. భామిని చూడు మిజ్జలధిపై నెదనాటి నటించు నంబర
శ్యామిక ఫాలలోచనుమహోనన మాట మెఱుఁగఁ జేయుఁ ద
ద్ధూమము పోలి యొప్పె నిది ధూమము గప్పినచోటఁ గప్పుఁ బో
ధూమపతాకు నుష్ణి యనునుందుపు పార్వతిఖిన్నలంబునన్. ౧౦౦

సీ. భుజియింపఁ గల్గె వేల్పులకు నమృతాన్నంబు ధరియింపఁ గలిగె రత్నంబు హరికి
నెక్కంగఁ గల్గె మత్తేభ మింద్రునకు రుద్రునకుఁ గలిగె వాహనము కాళ్ళ
శరణంబు గోరఁ గల్గె సురవిరోధులకుఁ బ్రాణము నిల్పఁ గలిగె గంధవాహునకు
జెరువంగఁ గలిగెఁ గ్రొవ్విరి పురారాతికి నలువకు పుట్టినంబు గలిగె నిలువ
నీపయోరాశి కతమున నేర్పదమిక, నెందునొక్కండు సరస్వత్యలక్ష్మిఁ
దెలుపు మన్న విమానము మోకలువ కంటి, పొంగు నిరుపయ పుంగెనమునులు.

— ప్రద్యుమ్నజననము. —

వ. అని యన్నలిననయనుండు నయనసుధాపూర్తి యగు నుదధిప్రవృత్తి విశే
షం బాప్రియకాంతకు నెఱింగించి నిజమందిరంబుఁ బ్రవేశించి యుచితగతిఁ
గృతకృత్యుండై యుండె నప్పుండరీకనాభునలన నవ్వైదర్భియందు
ఖండపరశుపరుషతరలలాటకృపీటభవజ్వాలావలీహతతనుం డగు నతనుండు
ప్రద్యుమ్నాభిధానంబునఁ బ్రభవించి యభినవలావణ్యమహనీయకన్యాపురీ
యగునగణ్యవిలాససౌభాగ్యంబునం దేజరిల్లుచుండె వెండి యు నతండు.

సీ. చెలువల మొగముతోఁ జెలికార మొనరించు కలువ నచ్చెలి పొందు గలుగు వాఁడు
మగువల బొమ్మలతో మైత్రి సంపాదించు వెలఁదిచక్కఁదనంబు గలిగి వాఁడు

నెలఁతలయూర్పుతో నెయ్యంబువచరించు మలయానిలపుసూతుమనుచువాఁడు
తెఱవలకురులతో నెఱిచుట్టఱికమందు కొదమతుమ్మెదనారి గూర్చువాఁడు
సొగపుటింతుల ముయ్యంచుచూపుగమికి
విందు లగు తూపు లొగి గారవించువాఁడు
కాముఁ డనవధిసుషమాభిరాముఁ డొప్పు
ఘటితశంబరమథనసంగ్రామసీమ. ౧౦౩

క. కమలాంబకుండు ఖగరథ, కమనీయుఁ డనన్యజుండుఁ గ్రీయునై శ్రీ,
కమనసమానాకృతి రతి, రమణుఁడు శృంగారమునకు రాజై వెలసెన్.

సీ. సటము గానీకఁ బౌసటము వెట్టఁగ గటారి కజ్జపిచ్ఛిల మరందాన్వయమున
ఊఁగనిచ్చు నిచ్చ వాఁడిగనూఱు శరపంక్తి సారసాహిత్యబింబజాణకమున
నుసిసోఁకనీక పూను సితేక్షుచాపంబుఁ బాంథనైశసనవపంక్తిఁ
బురివివ్వనీక డాఁపు రిరంస లుడిగించి బిగితావిచవిచూపి భృంగగణము
ఫాలలోచనఫాలాక్షికీలికీలఁ, దనువు విడనాడియును యశోదాకుమార
సరళకరుణామృతంబున మరల బ్రతికి, శంబరారి జితారి యై జయము చేరి.

చ. జలధి మథింప వేలకును సర్వజనస్పృహణీయకాంతిచే
నలరి యనర్ఘరత్న ముదయంబగులీల మురారి కాదిల
క్ష్మిలసితమైన రుక్మిణికి మీనపతాకుఁడు పుట్టి కీర్తి ది
క్తిలకముగా నొనర్చె నలదే యిల దేహికి నిట్టి నట్లలన్. ౧౦౬

సీ. గోవృషభంజనకుశలవర్తనుఁ డయ్యు గోవృషరంజనగుణము గలిగి
మాతులశోషణమహిమాన్వితుం డయ్యు మాతులపోషణఖ్యాతిఁ దనరి
పంచజనాప్రియప్రారంభుఁ డయ్యును బంచజనప్రియప్రాప్తి మెఱసి
కువలయాపీడగౌరవహర్త యయ్యును గువలయాపీడవైభవము నొంది
యరివిదూరుఁ డయ్యు నరిధారియై యజ్ఞ,నాతిమిత్రుఁ డయ్యు నజ్ఞనాహి
తమ్మైనర్చుశార్ఙ్గి తముఁ బ్రోవఁ బ్రజలెల్లఁ, దల్లిమఱుఁగు ప్రజల తనుపుగనిరి.

సీ. అల షార్చుటయ కానియనిలంబునింతులసంవ్యానము చెఱఁగుజాఱు వెఱమఁ
బ్రాకమాత్రమకాని పవనసారథియును బడిమిఱి తనయిచ్చఁ బ్రబల వెఱచు
నడిగి కొంటయకాని యలబ్రహ్మకొడుకైనఁ బరధనం బణువేనిఁ బట్ట వెఱచు
మర్యాదనే కాని మారిసంకటముఖక్షుద్రబాధలు నిక్కి చూడ వెఱచు

నిగ్రహానుగ్రహక్రియానిపుణుండైన, ధర్మమర్మవినిర్మాణకర్మఠుండును
హస్తగతచక్రుండైనబలానుజుండును, ప్రాజ్యభుజశక్తిం బ్రోచు సామ్రాజ్యమునను.

— ఆశ్వాసాంతము. —

శా. తారామండలబింబమధ్యవిధుకాంతగ్రావవేదీతటీ
స్వైరక్రీడనలోలవిశ్వభువనస్వామిప్రియాకామినీ
హారాలంకృతినీలనాయకమణీ హాసోపహాస్యోర్జ్వనా
పారంపర్యవిధేయచర్య వినమద్భక్తావనగ్రస్పృదా. ౧౧౯

క. సకలసురేశ్వర హిమకర, శకలకిరీటాంగనారస్త్కాస్పద పూ
ర్ణకలముఖాంభోరుహ సా, యకలలితాకార శౌర్గ్య హరిభుజాగ్ర్య. ౧౨౦

స్రగ్విణి. అండజాధీశవాహా జగద్గేహ వే, దండరతా గుణాధ్యక్ష పాదానతా
ఖండలా గండరింఖన్మణీకుండలా, పుండరీకేక్షణా పుణ్యకృద్వీక్షణా.

గద్యము. ఇది శ్రీసుత్తిరుమల శ్రీనివాసాచార్యకరుణాపారంపర్యపాత్రాత్రేయ
గోత్రాపస్తంబసూత్ర పవిత్ర సకలకళాభోజ రామరాజరంగప్పరాజప్రణీ
తంబైన సాంబోపాఖ్యానంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

సాంబోపాఖ్యానము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమత్కౌస్తుభతరణి, వ్యామిశ్రభుజాంతరాళవనధరపథ నీ
లామానసహంసక లక్ష్మీమందిర రంగధామ మేచకధామా. ౧

వ. దేవా భావికథాక్రమంబు నీదివ్యచిత్తంబున నవధరింపుము. ౨

— సత్రాజిత్తుచరిత్రము. —

శా. గోత్రాభృన్నిభధైర్యుఁ డాగమశిఖాగుచ్ఛద్విరేఫంబు ధ
ర్మత్రాణప్రవణుం డశేషజనతామాన్యుం డనన్యాతిథి
క్షాత్రక్షాంతివితీర్ణినిర్ణయకళాగణ్యుండునై ద్వారకన్
సత్రాజిత్తుఁడు వృత్తశాలి మనుఁ గృష్ణస్పర్ధిసంపత్ప్రభన్. 3

సీ. హరుబండికంటికి హరికుడికంటికి మనువిచ్చు నేవేల్పుమండలంబు
తిమిరశృంగము నాదితేయాద్రిశృంగంబుఁ గరగతం బేవేల్పుగాఢగతికిఁ
బదిరెండురాసుల బహుళార్థరాసుల ఫలమీఁగి యేవేల్పు తెలియఁబఱచుఁ
దొంగలవాకట్టు సాధువులవాకట్టును వర్ధింప నేవేల్పు వలఁతియయ్యె
ననవెలయు హేళి పద్మినీవనితతాళి, తుహినభూధరదంభోళి మహిమశాలి
సర్వముభజించుసత్రాజిదాహ్వయుండు, పరమకళ్యాణపరిపాకబాంధవమున.

సీ. దరిఁబట్టఁజిఱుమీలఁ దమచంచువులఁబట్టియెచటఁగ్రౌంచలునించు* నేటిసీటి
కీని కన్నులు గుట్టఁ గాన మందులు దెచ్చు వ్యాఘ్రికి నెచ్చట హరిణగృహిణి
జరఠసింహమునకుఁ గరదండ మెచ్చటఁ గ్రదండసవరించుఁ గరికలభము
పోఁగగాడుపుఁబాలు పానుపు నెచ్చట నెమ్మి యపుడప్పుడవ్వనినహిశిశువులఁ
గదుపుఁ బెడఁబాయు ప్లవగపాకముల నెచటఁ
నిండుమదిఁ బ్రోచుఁ దల్లియై కొండగోఁతియ
యట్టిపుణ్యాశ్రమస్థలి నర్థిఁ గొలుచు
నాశ్రమ మొనర్చి సత్రాజిదవనిభర్త. ౪

---

* గ్రౌచ్చలనిచ్చు-మూ.

లయగ్రాహి.

సూర్యుఁ డిమిరౌఘరిపుశౌర్యుఁ డ్రిజగద్విహృతిధుర్యునమరప్రణుతచర్యునతర
త్నా,హార్యుయమవచ్చిదుపకార్యు శ్రుతిసంపదుపహార్యుసకలోపకృతికార్యుగ్ర
హారాజీ,వర్యు సుఖదాయి పరివర్యు నవిభావ్యనిజధైర్యు జయసంప దనివార్యు
నురుతేజః,స్థైర్యు నతఁడుత్తమసపర్యలభజించె గతపర్యటనమైన మన సార్యులు
నుతింపన్. ౬

ఉ. ఆనియమంబు నాయమము నాదమ మాశమ మోనిరంతర
ధ్యానవిధాన మాబహువిధాసనబంధవిదగ్ధభావ మా
మానస మెందునుం జనని మట్టును గుట్టును మాను మౌనసం
గా నతఁ డొప్పు భక్తికలికాకిలికించితబోధమాధురిన్. ౭

గీ. దేవిగాయత్రి సవ్యాహృతియునుసశిఖ,యునుఁదనరసజ్జయనునింటనోలగింపఁ
గెంపుఁగరములవేల్పుఁ బూజింపనేర్చి,ద్వారకావాసిమునులలోవాసివడసి.

శా. రాజీవాప్తుఁ డహర్నిశంబును వినిద్రస్ఫూర్తి మత్స్ఫూర్తి స
త్రాజిన్మానసమానసౌకమయి రారజ్యద్గతిం బొల్చియున్
రాజీవాసనశాసనం బగుటఁ బోరామి న్నభోమధ్యర
ధ్యాజాంఘాలికమైన త్రిస్ఫుట నలంతం బొందు డెందంబునన్. ౯

ఉ. రేసినవీఁక సద్భటవరేణ్యులు యోగవిదగ్రగణ్యులున్
గాసిగ నిచ్చఁ దూలి చనఁగాఁ జనఁగాఁ బెనుగాయమైన య
వ్వాసరనాథుపేరురము వ్రయ్యయు నొయ్యన మానవచ్చె ది
గ్భాసితవృత్తియాౘ నతనిభక్తి సుధారసవర్తి యయ్యెనో. ౧౦

ఉ. ఈగరిమం దపంబు రచియించుచు నంచితరాగుఁడైన య
య్యోగివతంసునేమమున నుల్లము వెన్నవలెం గరంగ భా
యాగజగామినీస్తనయుగార్పితగోస్తనపద్మరాగరా
గాగమకారిబింబసుషమాధికశాలికి నంశుమాలికిన్. ౧౧

—సత్రాజిత్తునకు సూర్యుఁడు ప్రత్యక్షమై స్యమంతకమిచ్చుట.—

సీ. ఇంద్రునివిలుప్రాయ మొకస్వకైముగఁజేయఁగలచాయఁ గోటీరకాంతిదనరఁ
జిలుకతెక్కలడాలుగిలుబాడఁగాఁజాలు లలినేలు మకరకుండలము లమరఁ
జలువవెన్నెలవెల్లిగోలుపుతేటఘటిల్లి.........హారవల్లులు దనర్ప
నెఱమిన్నుగమినాదు మఱపింప నెఱవాదు లగుపాదుకలరవ లార్భటింప

జెలుఁగునపరంజిలేనిగ్గుసిగ్గువఱుచు, తఱచుతనుకాంతి క్రొక్కారుమెఱుఁగులీన
శంఖచక్రధరుం డొక్కచక్కనయ్య, యవతరణమొందె సత్రాజిదగ్రవీథి. ౧౩

గీ. అర్కుఁ డుద్బుద్ధతారకుం డమృతవర్తి, ఘనవిహారంబు ధ్రువసిద్ధికిని నెలవును
నగుచు రెండవగగనంబొయనఁగఁబొలుచు, నస్సహస్రమహాటంబునధిగమింప.

క. సత్రాజిత్తు నిజోటజ, ధాత్రీసవిధమున వెలుఁగు తత్పులయనుఁగుం
బత్రరథధ్వజదక్షిణ, నేత్రము నీక్షించి వికచనిజలోచనుఁడై. ౧౪

మ. అవనిం జాఁగిలి మ్రొక్కి లేచి నిభృతుండై సూర్యనారాయణున్
భవకారాగృహబంధమోచనవిధాపాండిత్యపారాయణున్
రవి రాజీవవనీవనీపకశుభప్రాప్తిప్రియంభావుకున్
సవిత న్నాధుసఖు న్నుతించు నిగమస్ఫారోద్గమద్వాక్యతల్లజన్. ౧౫

మ. నినుఁ బద్మోద్భవుఁగా భజింతునో భవానీభర్తఁగా నెంతునో
వనజాతేక్షణుఁగాఁ దలంపుదునో దేవా! కాక యప్పుడువ్వరీ
తనువై నిల్చిరొ యంచుఁ జూతునో మదిం ద్రయ్యంతసిద్ధాంతవి
జ్జనహృత్పంజరరాజకీరమ! జగత్సాక్షీ! యెఱింగింపవే! ౧౬

చ. అలఘుఁ గళానిధిం గువలయప్రియు రాజును జూడ రోసి బ
ల్దళములతల్పు బిగ్గనిడి తామరమొగ్గలమూలయింటిలో
నలి చెలిగాఁ బరాగపటికావృతయైన సరోరుహేందిరం
గిలకిల నవ్వుచుండ గిలిగింతలు వెట్టుదుగా దినాధిపా. ౧౭

ఉ. శూలిలలాటకీలితోలుచూలునుబోలిన మండువేసవిన్
హేళి! కరాగ్రకుంభముల నెల్లరసంబులు నాహరింతువా
శీల మెఱింగితి న్నుజనసేవధి తావకమూర్తి వేదవి
ద్యాలతికాలవాలముగదా జలపూర్ణము సేయ నొప్పగున్. ౧౮

సీ. అపరపక్షక్షయాహతినఱుగుడుగొన్న యుడుభర్తకెవ్వ చంద్రోదయపటు
లక్షలావనీతలోన్ముఖవృష్టికిని గెంపుఁదూముకాలువలనఁ దోఁచు నెవ్వ
యెవ్వ గాఢాంధకారేభయూథములకు దుందుముతై మహోత్స్ఫురతనిగుడు
స్నాకాశనికషోపలాభోగమున కెవ్వ యొరసినకప్పుబంగరువునిగ్గు
లహరుదధివిద్రుమోద్రిక్తి నడరు నెవ్వ, యెవ్వ దీపార్చు లమరులయిండ్లకెల్ల
నట్టి నీభానువుల వినమ్రార్థకామ, ధేనువుల నెన్న మాతరం బౌనె తరణి.

క. విరహవ్యథితరథాంగో,త్కరములఁ గరములఁ దెమల్చి తాప ముడుపు దో
యరుణకిరణ ! ద్విజరక్షణ,పరిణతి తేజోధనులకుఁ బ్రాభవము గదా. ౨౦

సీ. నవనవోదయలీల దివసాధిపత్యంబు నేకచక్రముగాఁగ నేలు దనియు
నలపద్మినులఁ గరంబుల నంటి మోదంబు గరఁగించి రాగంబు గాంతు వనియు
హంసశబ్దమునకు నర్థంబుగా విష్ణుపదమునందు నెప్పుత్తి వడయు దనియుఁ
దనలోనఁ జొచ్చు రాజునకైన బలమిచ్చి పగలింగు మనఁజాలు ప్రభుడ వనియు
విధుని గనుపాపఁగాఁ జేసి వెలయుకతన, నఖిలజగదంబకంబవగుదువనియు
నిన్నుఁ బ్రణుతింతు సేవింతు నెమ్మిగాంతుఁ, గాంతిహృతతారకా తేజసుస్వరాజ.

సీ. పురుహూతముఖమరుత్పుష్పాంజలులఁ గూడి పక్షగతాఁకులరాలునుడుపులదర
సముసమయోత్ఫుల్లజలజప్రభలఁ గూడి యుదయరాగచ్ఛట లుప్పి వడయ
నపనోరచితలాస్యవిశేషములఁ గూడి హరిహేతిసంహాతినృత్యములుగమియ
గాఢాంధకారవికారంబుతోఁ గూడి భువనజనత్వంబు నవులఁ జనఁగ
దళితమందేహదేహాస్రములఁ గూడి, భూసురార్ఘ్యాంబుపూరంబు లేనరేఁగ
నిత్యకళ్యాణముల నిచ్చునీమరాక, రాకమైలోకదృక్చకోరములఁ దనుపు.

క. నీపాదపద్మరేణుక,లాపము మన్నిటలమున కలంకృతి యయ్యెం
బాపహర ! నాకు నన్యము,రాపము లగుకలుములిచ్చి హర్షము నొసఁగవే.

క. అనిపలికె మనస్రాజి,త్తను సాదరదృష్టిఁ జూచి తోయజమిత్రుం
డనుపమఘృణి యగు నొకమణిఁ, దనకేలం దాల్చి యత్యుదాత్తతఁ బలికెన్.

సీ. ఇది తొల్లి సృజియించె నుదితానురాగుఁడై నిఖిలలోకైకనిర్ణేత ధాత
దీనికిఁ గౌస్తుభాదికదివ్యమణులెల్ల వెలదీర్చు బోఁ గీసవెలితి చూపు
నేభూమి నిదియుండు నాభూమి సోమడాంబరసీమ నెలుఁగక సిరుల వెలుఁ
గాంక్షింతు రమరపుంగవులు దీని ధరింపఁ దారుణ్యలావణ్యదాయి గానఁ
గురియు నెనిమిది బారువుల్ కుందనంబుఁ, బ్రత్యహము నిష్టహారరత్నపల్లవకము
గలిగె నాకిది మున్నొక్క కారణమున, నిది స్యమంతకమను పేర నెసఁగు ననఘ.

ఉ. నీదుతపంబు నీజపము నీగురుభక్తియు నీసుభక్తియు
న్నీదయ నీదమంబు మదినిర్వృతి నాకొదవించె దీనిఁ గొ
మ్మాదరిఁ దారయీమణిగణోత్తమమున్ ధరియించి బ్రహ్మరు
ద్రాదులనైన గెల్చెద వనంతవిభూతివిశేషచాతురిన్. ౨౬

క. హరిసిరికి నీవు మదిలోఁ, గర మరుదందుదువు దీనికతమున నీకా
హరిసిరికిని మిక్కిలి యగు, సిరి యొదవుం గొదవలేదు చిరకీర్తినిధీ. ౨౭

క. ఆరోగ్యదానభేషజ, మారబ్ధమనోరథోదయాభిముఖము నీ
వీరత్నంబును గైకొను, మీరత్నంబునకు నెనయె యేరత్నములున్. ౨౯

వ. అని నభోరత్నం బావిద్వద్రత్నంబునకు నాస్యమంతకరత్నంబుఁ బ్రసాదించి ప్రసాదమేదురవదనవనరుహుండై నిజమండలంబు నలంకరించె నంత నక్కడ.

చ. వరమునఁ గన్న రత్నకులవల్లభము న్నిజపాణిపంకజో
దరమునఁ దాల్చి యొప్పె నలద్వారవతీగృహమేధి కల్పభూ
మిరుహము కొమ్మనుం బొలుపుమీఱు ఫలంబును బోలెఁ బూర్వది
క్పరిసరవర్తియౌ నుదయభానుని బూనిన మిన్నునుం బలెన్. ౩౦

సీ. కలధౌతసౌధమండల మయ్యె గిరులెల్లఁ గరులెల్లఁ బురుషప్రకాండు లైరి
వనజాకరము లయ్యె వాఁకలకులమెల్ల నలమెల్లఁ గాండకాండంబు లయ్యె
నప్సరఃస్త్రీ లైరి యసదుఁజెంచెత లెల్ల లత లెల్ల మణిదీపలతిక లయ్యెఁ
దేజోహయము లయ్యె దీప్తోగ్రహారులెల్ల దరులెల్ల యవనికాంతరము లయ్యె
స్యందనములయ్యె సైకతకందళంబు, లండజంబులు మాగధమండ మయ్యెఁ
గాన వీడయ్యె నారవిధ్యానకృతికి, నాస్యమంతకరత్నమాహాత్మ్యలబ్ధి. ౩౧

శా. ఆకల్యాణగుణుండు వీతనియమాత్మాకల్పుఁడై తొంటిగా
రాకుల్ దుల్లిన పల్లవస్తబకరమ్యాకార మా మావి తే
మోకంబోలి విచిత్రభూషణరుచుల్ పొంభారమై పర్వ ను
ల్లోకశ్రీకమనీయమూర్తిరుచిఁ బొల్చున్ భోగదేవేంద్రుఁడై. ౩౨

వ. అప్పుడు కప్పురంపుటుప్పరిగ ముంగిటి యింగిలీకంపురతనాల కెలని పందిటిక్రిందఁ దరుణతరణిమండల మధ్యవర్తి యగు నారాయణమూర్తియుం బోలె నారాజచక్రవర్తి కీర్తనీయుండై యుండుటయు నాఖండితారిం గదిసి ముదుక లగుధరణీత్రిదశపురంధ్రులు పద్మినులు పద్మకేసరంబులు పద్మమిత్రుపయిం జిలుకుచెలువునం బసుపునసలున నునిచిన సేసలు రత్నాలదండవాలంబులు నుదగ్రగోపిచందనపుండ్రకచిత్రకాయంబులు నగు విప్రశాస్త్రాలంబులు దీప్తాశీర్వాదనాదంబుల నంతరాయహారిణంబులం బరిహరించిరి పంచశరశరాసనప్రపంచవంచనాచుంచురంబులగు కటీవంకకనుబొమలు నిక్కించి కిలికించితోదంచితంబు లగు కెలపుం జూపుల నేపారి రూపాజీవలు సేవించి రధికారపూరుషులు వారి వారికిం జేరి తమతమ పారుపత్యంబులు ప్రత్యేకంబు వక్కాణించి రుక్కు మెఱసి కక్కసంపుభటులు కుహనాకిటి మాఱటబొందులుం

బోలెఁ బ్రబలబలపరిస్పందులై క్రందుకొనిరి తనుమంతంబు లగు నభస్వం
తంబుల యోజ రాజిల్లు నాజానేయతేజోహయంబుల నెక్కి రాహుత్తులు
మోహరించిరి సారథులు కథ్యపనాథంబు లగు రథంబులు గొని తెచ్చి రథి
కులం గలయం గని యవితథమనోరథు లైరి యెల్లయెడల వేణువీణామృదంగ
పణవాదినిక్వాణంబులు పిక్కటిల్లె మఱియు నాగరకంబు లగు బాగులన్నియు
నున్నిద్రంబు లయ్యె నయ్యెడ. 33

గీ. పద్మవాసనకర్ణికాభద్రపీఠి, నించు రాయంచవారె విడియించురీతి
మకరకేతుకటారి యానొకమిటారి, కమలహితభగ్నఁగనకపీఠమునను నిచె.

సీ. కెలచూపు రంభ నెచ్చెలి యయ్యె మూఁపున మంజటిక వ్రచియ మాటి యొ...
గాలిపటము ద్రిప్ప కంతునింతియపోలె సురటి ద్రిప్పుచు ...బగులాఁడి
యుదితేందు కళ లేఱుమదచకోరిక మీఁతఁ జెలనాకుఁ జీరిచి ...
యమృతకుంభముఁబూనునలమాయప్రోయాలిఁదలపించెభృంగారుకలిత యొ...
పూనెఁగాళాంజియొక్కకప్పురపుగంది, యొకవరాంగోహకీరబాలకముఁదాల్చె
నవిరళయశుండు సత్రాజిదాహ్వయుండు, లోనికొలువున నాస్థాన మైనవేళ.

ఉ. వేదపురాణగోష్ఠియుఁ గవిత్వరసాభినయంబు గానవి
ద్యాదరణంబు రాజనయతంత్రము మంత్రనదః ప్రకారముల్
జూదము నాది యౌ కళలు చూపిరి ... లంకలు
వేదికెలంకులం దగినవేషము భామలుఁ జర్యలింపుగన్. 34

క. పంచమము ... మాత్రము, పంచశర ప్రభుఁడు ప్రభుఁడు ప్రజగొలువుగొనం
గించిదవశిష్టముగ నే, తెంచెఁ దరణి గగనమధ్యదేశంబునకున్. 35

క. నవలాలితయౌవన లగు, నవలలు అంతఃపురంబున ... దే...
యనధారు జలకమున కిది, యనసన మనుటయు ...

ఉ. రోహణశైలశృంగ మనరోహ మొనర్చు మృగేంద్ర ... భా
సాహళహాళ్లికారుచులు చాఁగు బ... సముఖా యొ...చు ను
గ్గాహ లొనర్చుకంచుకులకంఠసనాదము విియ్యమందికోఁ
గా హరిపీఠి డిగ్గి తగుకట్టడఁ గొల్వుజనంబు సంచుచున్. 36

మ. అతివ ల్దెచ్చిన హేమపాదుకల నొయ్యారంబుగా మెట్టి పా
దతలస్పర్శసుఖంబు మెచ్చుగతిఁ దద్గర్భష్ఠము ల్గిల్కు లం

చితనాదంబుగ నుగ్గడింప నొకహంసీయానచేయూఁది యొ
ల్లెతుద లుబ్బాస్థలి జీర వచ్చెఁ బతి కేళీమందమందత్వరన్. ౪౦

గీ. అప్పు డుచితవేషహారి యై చెలువారు, వారిజాప్తభక్తిసారునకును
సంగనాజనంబు లభ్యంగసౌభాగ్య, మాచరించుపనుల కంగవించి*. ౪౧

సీ. తిలకకస్తూరిపత్త్రిబొట్టుపేటులు రాల ఫాలస్థ్సఁ గెంగేల నొత్తి
క్రొమ్ముడి సడలించి కురువేరు మొగలిరేకులుఁ జంపకదళంబు లొలిచి తిగిచి
నెత్తమ్మిఁ దొరఁగు తేనియఁ బోలఁ గెంగేల వాసితతైలప్రవాహ మొలికి†
కలువముమ్మొనవంటి ములువాఁడిగోరుల నాఁటి శిరసున కానంద మొసఁగి
పేర్చికరమూలకాంతులుపిక్కటిల్ల, గబ్బిచనుగుబ్బలొండొంటిఁగదియఁగాను
నులియనెమ్మోముచెమరింపలలనయొప్తు, పతికిఁదలయంటెఁగంకణప్రతతులులియ

క. గందాన నటక లిడియెఁ బు, రందరనిభమూర్తి కొక్కరాజానన కే
లుందొవల నతనిచికురమి, ళిందంబులు సందడింప లేనగ వింపన్. ౪౩

క. జలకం బార్చిరి నిజకుచ, కలశంబులుఁబోలు హేమకలశంబులు చే
తుల నెత్తి మత్తకాశిను, లలసత్రాజస్తునకు శుభాయస్తునకున్. ౪౪

సీ. జిలుఁగుఁజాంద్రికపావడలఁ గడుఁ దడి గుబ్బత్తి కట్టించి రుజ్జ్వలహేమకములు
భ్రమితకర్పూరధూపముల నై వాసించి రలఁదిరి జవ్వాదియసలు మేన
మణిగణక్వణితభూషణములు దొడివిరి యునిచిరి కురులఁ గ్రొన్ననలపెనలు
హారివాణముల ఘటించిరి హిమవాలుకాదీపమాలికలు తేఁదేపగాఁగ
హత్తి యపదానములు వాడి రమృతపూర, సారసర్వస్వవశగేయసౌష్ఠవమున
శరదృతువు కాశసంపదఁ బొరయుకరణి, నిడిరి వింజామరలుపతి కింతులంత.

గీ. అధిప తావకకాంతముఖాభిరమ్య, చోరుఁ బట్టితి మని చంద్రుఁ జూపుకరణిఁ
గామినులుదెచ్చితన పురోభూమి నిడిన, నిలువుటద్దములోఁ బతి నీడఁజూచె.

వ. అప్పు డయ్యాధ్యాత్మవేది మాధ్యాహ్నక్రియాకలాపంబులు విధ్యుక్తప్ర
కారంబున నాచరించి యాచారపూతశరీరుం డై యంకురితభానుభక్తిశరీరుం
డై యుండు నవసరంబున. ౪౬

క. మ్రోసె న్గడియారమున మ, హాసంకుల రవముగాఁగ యామద్వయసం
ఖ్యాసూచకఘంటాధ్వని, వాసరమద కేసరిప్రవరగర్జిత మై. ౪౭

*అంగటించి. † అలికి. మూ.

ఉ. కంజహితార్చకుండు మణికల్పితదేవగృహాంతరాళవీ
థిం జనుదెంచి కుందనపుఁ దిన్నియ నర్చితుఁ డైన సోపహా
రుం జలివిప్పువేల్పుఁ గని మ్రొక్కి త్రివార మొనర్చి హేమపు
ష్పాంజలు లంధకారపరిహారికి సిద్ధపదప్రదాయికిన్. ౪౯

చ. కడిగినముత్తికాకృతియకాఁదగు నానొక పొట్టిటెంగణా
వడు వపరంజియుద్ధరణి వజ్రపుగిన్నియలో సితీర్థ మ
ప్పుడు మనుపూర్వకంబుగ నభోమణిధన్ముని కేల నించె న
ల్లడఁ దులసీపలాశకళికామృదుగంధము లుల్లసిల్లఁగన్. ౫౦

ఉ. పాలపయోధి వెల్వడిన పద్మవిరోధియుఁ బోలెఁ జంద్రికా
జాలరసావదాత మగు సౌరనివాసము నిర్గమించి ల
క్ష్మీలలితుం డతండు మణిశిల్పపు భోజనశాలకేగ మ
ర్త్యాలి సరోరుహామృతము లానఁ గొలంకున కేగు కైవడిన్. ౫౧

వ. ఇట్లు వివిధకుడ్యనియోజిత చిత్రప్రతిమం బయ్యును నప్రతిమంబును జాం
బూనదభాజనయోజితాంథం బయ్యును నసంధంబును నానారుచిసనాథ
శాకపాకం బయ్యును నపాకంబును నై వైభవపరంపర యునుం బోలెఁ
బ్రారబ్ధ భూత భావివాసనా వశంబును సుభటసంభావిత శిలీముఖంబు నుం
బోలె విశదీకృతఫలంబు ను సజ్జనుండు నుం బోలె సంగిసంగస్నేహపాత్రం
బును నలకూబరరణరణకంబునుం బోలె నుపచితరంభాపత్రకంబును సరస
కవిహృదయంబు నుం బోలె యుక్తాయుక్తపదార్థ వివేకకలితంబు ను రాకా
రాత్రియుం బోలె నభిరామచంద్రవదనంబును నైన యాభోజనసదనంబునం
బ్రవేశించి పంచాస్త్రిం త్రై యాదయార్ద్రహృదయుం డుండుటయు. ౫౨

సీ. గమనోద్ధతికినోడి గతిహంసములు గూడితములిచ్చెనన నూపురములు మొరయఁ
గాంచి వజ్రప్రభౌఘము మెరొంత లనఁగ మువ్వలునకుచ్చల బెళ బెళ లెనంగ
జతనంబు వేఁడికిఁ జాలవు మీఁకరాబ్జము లనుక్రియఁ గంకణములునులియఁ
గూరలవాసనఁ గొనియాడుగతి వక్త్రగంధాగతాళిసర్గమ్ము గరల
సరససల్లాపరసములచవులు చెవుల, నిండఁ జేయుచు నాయశోనిస్వకి నిడిరి
సానఁదీఁడినమన్మథాస్త్రములవంటి, హరిణలోచన లమృతదివ్యాశనములు.

వ. భోజనానంతరమున నాతేజోధనుండు విహారప్రదేశంబునఁ గొంతప్రొద్దు
విశ్రమించె నఖిలసైనికు లభీష్టాన్నపానంబులం దుష్టి వహించి రంత. ౫౪

సీ. తనుమేఘమునకు డాసినబలాకలలీలఁ జెవుల వెంజామరళవ దనర్ప
దానంబుగానిపొగడ్తకుఁజొచ్చుయాచకౌఘముక్రియఁగరటభృంగములు మొ
బద్ధత్వపముచితస్రోత మృణాలవల్లులలీల వలుదకొమ్ములు దలిర్ప [రయఁ
నాకాశసంఘర్షణాసక్తి నంటిన జిలుఁగుఁజుక్కలుబోలె సిబ్బెమమరఁ
జేచిలువరాయఁ ఢూర్పుపుచ్చినవిధమునఁ
బెరుఁగుమదబృంహితోత్థితటబృంహితముల
హస్తిఁ గొనివచ్చి సత్రాజిదగ్రవీథి
న్యాక్షమావంతుఁ డునిచె దర్పోగ్రవిహృతి. ౫౫

క. ఆకరి సత్రాజిద్ధర,ణీకాంతుం డెక్కి యొప్పె నీరదమును జం
ద్రాకల్పుఁడు మున్నెక్కిన, యాకృతినై సర్వమంగళాశ్రితుఁ డగుచున్.

సీ. నాగేంద్రఘంటాఘణాత్కారబధిరితవ్యోమ ముద్దామంబు భీమతరము
ఘోటకహేషితాస్ఫోటితసభ మాత్తశుభమును విక్రమశోభితంబు
నతిరథపృథుల శౌర్యాటోపముద్రితదిశము సకృశమును విశదయశము
వివిధాపదానగానవిధేయనారదభటమును జటుల ముక్తాటరవంబు
నగుచునిరుపక్షియులయందునఖిలహరి,గహనసంకాశమగుబలౌఘంబుప్రబలి
కొలువద్వారకకేతెంచెనలఘువిభవ,మూర్తివిస్ఫూర్తిరవిఁగెల్చుపుణ్యమూర్తి.

గీ. హృదయలగ్నుఁ డైనయిందీవరారాతి, వెలికిఁ బ్రతిఫలించు చెలువునించు
నాస్యమంతకము భుజాంతరాళంబునఁ, దాల్చియు నతనిడాలు గాంచి.

సీ. తపనుండు గాఁబోలుఁ దపనుండ యగునేని మిట్టాడవచ్చునే మిన్ను విడిచి
యనలుండుగాఁబోలుననలుండయగునేనిదొలితొలిఁదలచూపుధూమ మెద్ది
తటిదాళి గాఁబోలుఁ దటిదాళి యగునేని ధళధళ మెఱచి వే తొలఁగవలదె
మణిగిరి గాఁబోలు మణిగిరి యగునేని యిలమీఁదఁ జరియింప నెఱకలెవ్వి
యేదియును గాదు సర్వలోకేశుఁ డైన,మనయశోదాకుమారు భీమప్రతాప
తరణియుదయించెననుచుగోపురములెక్కి,పురముప్రజలెల్లగుజగుజపోయిరపుడు

సీ. ఒకకొన్నిదీధితు లుదధిమేఖలమేనఁ బట్టించుఁ గాశ్మీరపంకలిప్తి
నొకకొన్నిదీప్తులు సకలహరిద్వధూసీమంతసింధూరసృష్టి యొసఁగు
నొకకొన్నికిరణంబు లుర్వీసుతులఁ జేయు గ్రహతారకాకోరకముల ముంచి
యొకకొన్నిభానువు లుడుపథస్థలంబుఁబరిపక్వఫలసముద్భాసిఁ జేయు

నడరి యొకకొన్నిరోచులూర్ధ్వాండకర్పరంబు నింగిలికపుఁగ్రోవిరంగుదాల్పఁ
జేయుసత్రాజిదాదృతశ్రీస్యమంతకమునఁదోఁతెంచి జగములుగగురుపొడువ.

వ. ఇట్లనన్యసామాన్యప్రభావయుక్తుం డగుసత్రాజిత్తుండు నిజనివాసంబుఁ బ్రవేశించి వాసరమణివిశ్రాణితమణిప్రసాదంబు లగు సంపద్విలాసంబులం బెంపు మెఱయుచుండెఁ దత్కాలంబున. ౬౧

సీ. కుష్ఠాదికవ్యాధికులము సంక్షోభించె జరచేత నైన జర్జరత సడలె
నీతిబాధలు మానె నీతిబోధలు హెచ్చె రాణించె నిత్యకళ్యాణగరిమ
పతిభక్తి వాటించి రతివ లెంతయుఁ దాల్మి నగ్గువ యయ్యె నానార్థతతులు
మొలచె ధర్మమునకు నలుగాళ్లు చనవింకఁ బాషండషండంబు పరిసిపోయె
ధనము లింటింట దండోపదండ మయ్యె
శమము దళుకొత్తెఁ గ్రోధ మాత్సర్య మయ్యె
ద్వారవతివారలకు నెల్లఁ దరణిదత్త
పద్మరాగప్రభావవైభవసమృద్ధి. ౬౨

క. ఆరత్నంబు ప్రసేనకు, మారున కవ్విభుఁ డొసంగె మక్కువ నన్నల్
కూరిచినధనము తమ్ములఁ, జేరదె సౌభ్రాత్రపాత్రశీలముఁ కలిమిన్. ౬౩

శా. సత్రాజిత్తు స్యమంతరత్నజనితస్వర్ణంబులం దెచ్చి స
త్పాత్రాయత్తతఁ గూర్ప నప్పుడి విప్రశ్రేష్ఠు లాత్మాలయ
క్షేత్రాంతస్థలి డాఁచి నించుటఁ జుమీ చేపట్టి చూపట్టెడిన్
గోత్రాదేవి వసుంధరాహ్వయము నుత్కోచప్రచారంబునన్. ౬౪

చ. జడనిధిమేఖలాఘటితసర్వమహీతలవాసులందు నా
కడిఁది ప్రదాతచే ధనము గాననివాఁడు మొగిళ్లక్రిందట
న్నడవనివాఁడు భానుకిరణంబులు సోఁకనివాఁడు వానలం
దడియనివాఁడు గాడ్పు మెయిఁ దాఁకనివాఁడును లేఁడ యెవ్వఁడున్. ౬౫

మ. ఘనుఁ డాతండు సువర్ణవృష్టి గురియంగా వందివాగ్ఘోషగ
ర్జనము ల్దత్తవధూతటిద్రుచులు హారద్యోతవర్షాశ్వసం
జననంబుల్ మణిభూషణద్యుతిమరుచ్చాపంబు దీపింప స
జ్జనతాచాతకజాతికిం గలుగుఁబో సంపూర్ణకామత్వమున్. ౬౬

ఉ. యాదవు లెల్ల నాగుణగణాఢ్యునిసంపద కోర్వలేక హృ
ఖ్ఖేదము నొందు చేయరుదు కృష్ణుఁడు సర్వజగద్విభుండు సం

పాడితయత్నుం డయ్యె వసుభారవదాన్యమణిప్రకాండలా
భాదరణంబునందు నితరాభ్యుదయంబున కోర్వ రెవ్వరున్. ౬౯

సీ. విశ్వవిశ్వంభరావిర్భవత్పురరత్న మగుద్వారవతికి నధ్యక్షుఁ డయ్యె
నిఖిలలోకాంగనానివహశిరోరత్న మగురుక్మిణీదేవి కధిపుఁ డయ్యె
రణరంగవిజయకారణహేతికులరత్న మగు సుదర్శనము చే నందికొనియె
రత్నరత్నము నప్రయత్నసిద్ధమ్మును నగు కౌస్తుభముఁ జక్కి హరి యయ్యె
దేవరత్నంబు దానయ్యె దేవకీకు, మారరత్నంబుబుద్ధి స్యమంతకంబు
నాహరించుటకూహించె నవనిపతుల, కధికధనవంతులకుఁ గాంక్షలగ్గలములు.

— శ్రీకృష్ణుఁ డుద్ధవుని సత్రాజిత్తుకడకుఁ బంపుట. —

క. అవిరళవినయోద్ధవు ను, ద్ధవు సత్రాజిత్తుకడకు దండితెరఘురఘూ
పవనుఁడుహరిపనుచుటయును,రవినిభుఁడతఁడరిగియాదొరంగదియుటయున్

చ. ఎదురుగ వచ్చి శేఖరమహేంద్రమణీస్మృణిభృంగపంక్తి త
త్పదవనజాతము లొప్పెదువ దండనమస్క్రియ లాచరించి య
ర్ఘ్యదుఁ డయి హేమపీఠమునయం దతనిం దగ నిల్పి బ్రహ్మకుం
ద్రిదశవిభుం డొనర్చుపగిది న్విధిథోచితపూజ లిచ్చుచున్. ౭౦

వ. సత్రాజిత్తుం డర్థఘటికామాత్రం బెడగలసి కొలిచి నిలిచి తదనుమతిం దదంతి
కంబున నుచితాసనాసీనుం డయ్యె నస్మహాస్థానంబు ను దానవదేశికాలంకృ
తనక్షత్రచక్రంబు ననుసరించె నప్పు డాప్రసేనపూర్వజుం డావిప్రవృషభం
బుంగూర్చి కూర్చినకరంబులతో ని ట్లనియె. ౭౧

శా. ఆడంబోయిసతీర్థరాజ మిల డాయన్వచ్చుమర్యాద నిం
ఝూడం గోరఁగ నీవ మాకడకు నోసూరీంద్ర వేంచేసి తే
జాడ న్మత్సముఁ డైన పుణ్యధనసంసక్తుండు లేఁ డంబుజ
క్రోడప్రోద్భవు నైనఁ జీరికిని గైకో నింక నివ్వంకతన్. ౭౨

సీ. నీపాదరక్తిమ నేఁడు మాయింటికిఁ బల్లవతోరణప్రౌఢి యయ్యె
నీనఖచంద్రిక నేఁడు మాయింటికి ముత్యాలముగ్గులమురిప మయ్యె
నీవదనప్రభ నేఁడు మాయింటికి దీపితనవసుధాలేప మయ్యె
నీలోచనచ్ఛాయ నేఁడు మాయింటికి నంభోజపత్త్రోపహార మయ్యె
నీకృపారసంబు నేఁడు మాయింటికిఁ, బూర్ణకుంభలక్ష్మి పొలుపు దెలిపెఁ
బరిచితాంగ మైన భాగ్యదేవత వైతి, నీవు మద్గృహమున కోవశీంద్ర. ౭౩

క. ధన మిదె తను విదె వనితా, జన మిదె నారాజ్య మిదె విచారింపఁగ నీ
మనసున కెయ్యది యిష్టం, బనఘా యేనిత్తు నదియె యన నతఁ డనియెన్.

మ. తగునా నన్ను గుఱించి యి ట్లనఁగ సత్రాజిత్త మత్తారిరా
ణ్ణగదంభోళి వినమ్రశూలి కమలానాథుండు గల్గంగ హ
స్తగతంబు లసకలార్థము (ల్గలఁవ) నీసౌభాగ్య మీక్షించు వే
డ్క గొన ల్పాఁగఁగ వచ్చినాఁడఁ ద్రిజగద్గణ్యుండు నన్పంపఁగన్. ౭౭

సీ. పొరసినాఁడో లేదొ పూతనాభూతనారీ స్తన్యజీవితారిణరుచులు
నెఱసినాఁడో లేదొ నిర్ఘాతసమపాతవాతాసురాసుచర్వణ మొనర్చి
యరసినాఁడో లేదొ యమరేంద్రకృతసాంద్రదృష్టిఁ జేష్టలుదగ్ధ వేల్లఁ జాల
మొరసినాఁడో లేదొ ముంచిమృత్యువుమించుకువలయాపీడంబుఁ గూల్చుదనుక
వేఁడిదావానలము గ్రోలినాఁడో లేదొ*
యట్టిశ్రీకృష్ణునకుఁ బ్రియంబాచరించు
త్రోవఁ జను టొప్పు నీకు నోదురితదూర. ౭౮

సీ. అంభోధిశయనున కభ్యాస మగు చెంత యరివాహినీవార్ధిఁ దఱియ నీఁద
గోత్రోద్ధరణకళామాత్రున కేదొస్త శత్రుభూభృత్కూటచాలనంబు
చక్రంబు పనిసేయువిక్రమశాలికిఁ బరిపంథిచక్రసంహరణ మరుదె
యగ్నిఁ గ్రోలెడుమేటి కబ్రమే పగతురబాహాప్రతాపాగ్ని పరిహరింప
నాత్మగురుపుత్రు నిజసోదరాలి మరలఁ దెచ్చు ... శిశిక్యామే దీప్తవైరి
బలము మరలింప సక్తిప్రాణనాథు, తోడఁ జేసి ధారఁ బొసఁగింపఁ బ్రోవ వీవ.

గీ. అనుచుఁ గొలువువారి నందఱ ననిపించి, పవనధూతపుష్పనివహ మైన
కురవకమున నలియుఁ గోకిలంబుఁ జెలంగు, తఁగిటి నుదృప్తుండు పలియుఁ దాను.

క. రాజిల్లి పలుకు నోస, త్రాజిత్తా హారికి నొసఁగఁదగదే నీయం
భోజాప్తదత్తరత్నము, భూజనమందార మతఁడు పూజ్యుఁడు గాఁడే. ౭౯

క. ఏరీతిఁ గన్న నే మగు, నీరత్నము హరికి యోగ్య మిది యె ట్లనినం
జారోపనీతమణికో, టీరము నృపునకు నెతగు నుతింపఁగ మాలిన్. ౮౦

క. మణి నొసఁగు మొసఁగి గోపక, మణిఁ గొలువు తదంఘ్రిభక్తమణులకుఁ జింతా
మణికల్పకామధేనువు, లణుపరిమాణంబు లగుట నరుగ్గఁ దెలియవే. ౮౧

గీ. ఇల జనించినరత్నరాసులకు నెల్లఁ గర్త యగును గ్రసేనభూభర్త కతఁడు
పన్ని తావకమణియు నీనున్నవాఁడు, యజ్వకును యాగఫలమిచ్చు వహ్ని వోలె.

*ఎత్తుగీతిలో నొక్క చరణము లేదు.

చ. కమలదళాక్షుమానసము గందకమున్న దినేశదత్తర
త్నము నొసఁగంగఁ బాడి, హలధారిముఖాఖిలయాదవు ల్మహో
ద్యమమున నీపయిఁ గవియఁ దార్క్ష్యానుకర్షణవృత్తి మాన్చి శాం
తముగ నొనర్చెఁ జక్రి కలదా యిలఁ దాదృశచర్య యెరికిన్. ౬౩

మ. రవివిశ్రాణితరత్న మేమిగుఱి యీరాదా మురారాతికిన్
ద్రవిణప్రాప్తియ చూచెదే వినుము రాధానాథుకారుణ్యగౌ
రవరాజన్నయనాంచలం బభిమతార్థశ్రీల నీఁజాలదే
ధ్రువముఖ్యు ల్గనుఁగొన్నవైభవముఁ జేతోవీథి నూహింపవే. ౬౪

చ. అన విని యుద్ధవుం బలుకు నర్యమభక్తిసమగ్రచిత్తుఁ డో
యనఘవిచార మీర లిటు లాడఁగ నేటికిఁ జూపి మోపి యం
జనఘననీలవర్ణుని ప్రచారము వింతయె వెన్నతోడఁ బె
ట్టినయవి సవ్యసాచిశకటీవినియంతకు నిట్టిదాష్ట్యముల్. ౬౫

మ. సడిగాకుండఁగ నుగ్రసేననృపు భిక్షావృత్తిపట్టంబునం
డిడి, కంసార్జితరత్నకోటులు మహాహేమంబు లాందోళికల్
పడఁతు ల్పర్వతసన్నిభేభములు రథాంపాసంపతద్వాహము
ల్నడిపించెం దనయింటి కీ వెఱుఁగవే నారాయణుం డుద్ధవా! ౬౬

ఉ. ప్రొద్దుగుణంబునం గనినపూసకు నాహరి యాసచేసెఁ గాఁ
దద్దయుఁ బ్రేలగింజయును దైవముకంటికిఁ బెద్ద యయ్యెనే
ముద్దుటనుంగుఁదమ్మునకు మున్నె స్యమంతక మిచ్చినాఁడ నే
వద్దన వాని నీ వడుగు వాఁడు నొసంగినఁ గొమ్ము నెమ్మదిన్. ౬౭

ఉ. సీరి సహస్రశీర్షుఁ డగుశేషుఁడు శేషునికేమి బ్రాఁతి యం
భోరుహరాగరత్నములు భోగతటంబులఁ జక్కి వక్కియై
పౌరుషకాంతు నమ్ముసలి ప్రక్కలుద ట్టిటు వచ్చెనేనియుం
బోరెద మీఱెద న్విపులపొంక మడంచెద నాక్రమించెదన్. ౬౮

క. కృతవర్మసాత్యకిప్రే,రిత మై రసదుబలము పొదివి చేసిన యేనిన్
శితధారఖడ్గధారల, శతధా భిన్నముగఁ జేసి సమయింతు నవిన్. ౬౯

క. కరవాలఫాలనయనున, కరియువతిదృగంజనంబు హాలహాలముగాఁ
బెరిఁగెద సురిఁగెదనే యిఁక, హరి గినియు నటంచుఁ గలని కార్యస్తుత్యా.

చ. అని యిటులాడ నవ్వెడఁగు నన్నయశాలి యదల్చి మూర్ఖ యీ
చెనఁటిదురుక్తు లేల యదుసింహుని కేగుఱి నీదురత్న మా

యన మును విక్రమించినఁ బరాక్రమలీలల శక్రశుక్రలో
చనవనజాతజాతులకు శక్యమె నిక్కము నీ వెఱుంగవే. ౯౧

వ. అని తదాస్థానంబు వెడలి యస్మానధనుండు మాధవునకు నవ్విధంబుఁ గొంత
కొంత యెఱింగించెఁ బద్ధనేత్రుండును సత్రాజిద్రత్నాభిలాషంబు సడలి భువ
నంబులు పోషించుచునుండె నంత. ౯౨

— గ్రీష్మర్తువర్ణనము —

శా. హారాలంకృతయౌవతస్తనము నృత్యత్తాలవృంతంబు నీ
హారానేకపకూటపాకలము యామాయామసన్ధ్య సమం
భోరత్నఃకులవిష్ణుచక్రము దలద్భూరిప్రసూనచ్ఛటా
సారభ్యాహృతభృంగధైర్య మిల గ్రీష్మం బావహిల్లెం గడున్. ౯3

శా. ఆసాయంబును గ్రీడలాడుహరిమధ్యానాభికూపంబులం
గాసారాంబువు డిందిన ట్లివిరె మార్గాంబుప్రపావారిసే
కాసారంబునఁ దర్పితాధ్వగమునై యాయాసముం బాచి మ
ల్లీసౌరభ్య మదభ్రమయ్యె మరుఁ డేలెం గాముకానీకమున్. ౯౪

చ. గగనము రుద్రమూర్తి యగుఁ గానఁ దదుజ్జ్వలఫాలలోచనం
బగుచు వెలుంగు నుష్ణకరుఁ డంగజుగర్వ మఖర్వ మయ్యె ము
జ్జగములు దైత్యరాట్త్రిపురసామ్యముఁ బొంది దపియింపఁ బొచ్చె న
ప్పొగపున ధూమ్రభావమునఁ బొందె నశేషదిగంతరాళముల్. ౯౫

సీ. నలనలఁ గ్రాఁగు నబ్జమరందమును మూతి ముట్ట దించుక యైన తొకరి తేఁటి
విహరింపఁగా నోడు గహనదేవత సూర్యకాంతభూములఁ బొగ్గుఁ గాళ్లటంచు
ననలజిహ్వాశంక నాస్వాద మొనరింప దడవి కోయిల యెండ నుడుకునిగురుఁ
దలచూపవెఱచు నంచలు పద్మవనకుటీమందిరంబుల నీఁగి మాపుదనుక
మసృణపునసలునఁ గిటిపలుమాఱుఁ బొర్లుఁ, గాసరము రోఁజు నోరు వెగ్గలము విచ్చి
తమువుఁ గుత్తుక పులుఁగు లుదగ్రధూళి, ధూసరములైన గ్రీష్మర్తువాసరముల.

చ. జలములఁ గ్రోలుచుం గిసలశయ్యలఁ దేలుచు సంగమస్పృహం
దొలఁగుచుఁ గుంజపుంజములఁ దూఱుచుఁ దాపవికార మాఁగుచుం
గలయఁగ మేనఁ గ్రొత్తవలికావులు గట్టుచు వీతరాగులుం
బలెఁ జరియించి రాతపసమాగమనంబున నెల్లభోగులున్. ౯౭

గీ. సవితప్రకటించుమందు వేసవి ధరిత్రిఁ, గాఁడి నెఱియలు వాసినఁ గానవచ్చె
భోగిలోకంబు నీరింకు పుష్కరిణులఁ, దోఁచు నెలదూఁడు మొలకలతోఁ గరుఁడెగడి.

సీ. లలనాధరాసవంబులును జక్కెరపానకంబులు నందంద కలుగఁబట్టి
మోహినీకుచహారములు నరవడుగుదువ్వలువలు నందంద కలుగఁబట్టి
రమణీభుజావేష్టనములు మల్లీమాల్యకంబులు నందంద కలుగఁబట్టి
తరుణులయూర్పులుఁ దాలవృంతానిలాఘాతంబు నందంద కలుగఁబట్టి
చందనార్ద్రంబులైనపూర్ణేందుముఖుల, వలుదపాలిండ్లపంచలు నలదలతల
గర్భగృహములు నందంద కలుగఁబట్టి, తపమునకునోర్చిరవ్వసుధాజనములు.
సీ. పెనముపై నట్టు వోసినలీలఁ జుయ్యంచుఁ బొలసె వెన్నెల తప్తభూధ్రశిఖల
నుష్ణోష్ణున ముఖానిలోద్ధతిఁ జల్లార్చి తేఁటి చెందొవపూవుఁదేనె లానె
నఖిలావదాతాంగియై చుఱుక్కున నిసు మఱుగంటఁ బ్రియునింటికరిగె జార
కబళించె నుఱక యాఁకటి కోర్వక చకోరి నిష్టప్తరోహిణీనేత్రకళలు
మల్లియలపూవుదుమ్ముముస్మరముముర్ము, రాగ్నిశిఖలంచువిరహియారాటమందెఁ
గలువవికసించియునుగసుగందిమొగము, ప్రాల్చె వైశాఖపూర్ణిమారాత్రులందు.
సీ. దవధూమమభ్రంబునవిఁ బొదలోనుండి నెమిలిపిల్లలు నిక్కినిక్కిచూచు
మరుమరీచికలు వేమఱుఁజూచి జలబుద్ధి నరుగుఁ బిపాసార్తమైమృగంబు
లవె మెట్టకెందమ్ము లని సూర్యకాంతాగ్నికీలలఁ దునుమ నుంకించు నంచ
సురగాడ్పు మెదుముప్రసూనపరాగాళిఁ గదిసి తేఁటులు తావిగనమిఁదిరుగుఁ
బాంథు లాకులురాలినపాదపములు, డగ్గఱియు నీడఁగానమి బెగ్గరిలుదు
రధికలోభాంధుసిరిభోగ్యమనిభజించి, యర్థమొదవమి వెతఁబొందునర్థులనఁగ.
మ. కలహంసీగరుదాభతల్పములపైఁ గర్పూరరంభామిళ
న్నలదాకల్పితకాయమానములక్రిందం గస్తురిగొజ్జంగమొ
గ్గలచే నల్లిన తాళవృంతములతేగాడ్పు ల్విసాళింపఁ గాం
తలగంధార్ద్రకుచప్రఘూర్ణముల నిద్రల్గాంత్రు భాగ్యాధికుల్. ౧౦౨
గీ. *చనుపకముల తావి గొనక రోజాలుండి, తేఁటిమలక మల్లెతెల్లవిరుల
చందుచూచి విరహజయకాంక్షమై దుగా,నా యొనర్చె నుత్తరాయణమున.
గీ. వెదురు వెదురురాయ నొదవినకార్చిచ్చు, గుండెదిగులొనర్చెఁ గొండలకును
వంశభేదవైరవైశ్వానరంబున, భూభృదర్దనంబు పొడమదెట్లు. ౧౦౪
గీ. ధరణి నెన్నైనఁ గలుగనీ తాపశాంతు, లాతపంబున నాతపం బడరువేళ
హారఘనసారగంధసారార్ద్రయువతి, కఠినవక్షోజములె శైత్యకారణములు.

*ఈపద్యములో మహమ్మదీయసంప్రదాయము-రోజాలు=ఉపవాసములు. మలక=మహమ్మదీయుఁడు, చందుచూచి=చంద్రదర్శనముచేసి- దుగానా=రెండుదండప్రణామములు.

చ. కలువలు వేసవిం దుఱిమి గందము తావికిఁ జిక్కఁబూసి పై
వలిపము గట్టి ముత్తెపురువాణములం దులకించు వల్లభో
రులపయి నిద్రవోయెడు సరోరుహగంధులఁ జూచి వారిచె
న్నలమియు నచ్చర ల్వగతు రతులు మాయమి నిద్రరాములన్. ౧౦౬

గీ. వటవిటపినీడ నొకకొంత వామదృశల, కుచలికుచముల నొకకొంతకూపవారి
యందు నొకకొంత నిలిచె గ్రీష్మావశేష, మేమి సేయునో యెఱుఁగ రాదింత మీఁద.

చ. నులివడి వారిదాళి నళను ల్తలఁదూర్చుట శంభుశైలదృ
క్షలిక కరంబున న్విసనకట్టి వహించుట యూర్వ మబ్ధిలో
నిలుచుట సూర్యుఁ డంబువుల నీడలు చూచుట గ్రీష్మకాలసం
వళదురుతాపమోర్వమిన వారల కావిధ మూర కేటికిన్. ౧౦౭

— ప్రసేనుఁడు రైవతకపర్వతమునకు వెడలుట. —

ఉ. ఆసమయంబునం దొకదినాగమవేళఁ బ్రసేనుఁ డభ్రగం
గాసమవర్ణ మైనతురగంబుపయి న్శరదంబుదంబుపై
వాసరభర్తచందమున వర్తిలి నెయ్యురు గొల్వ వేగ న
వ్వేసవి వేఁడి రైవతకవీరుదిలోరుహవాటి నాఁపఁగన్. ౧౦౮

సీ. తరుణరాజాపర్తదండంబు లైననేజాలు పెంజిలువలజాతిఁ దెలుప
డాలొందు కెంపుఁగేడాలు వేలాయాతకూర్మకులచ్ఛాయఁ గూడఁ దివియ
నీలంపు వజ్రాంగిజోళుల నెఱరంగు జలపాయిజలదకజ్జలముగాఁగ
హాళహాళికాలాపహాయపింఛితాటోపములు మహోర్ముల నమ్రాంతమూదలింప
బిరుదుటెక్కియములు పిలపిల్లపదువు, పొదువుపొదలంగఁ జేయ నంభోధిగన్న
మాఱుబొందియుఁ బోలెఁ గుమారుసేన, నడచె నెడయక రైవతనగముగుఱిచి.

క. వీరుఁడు ప్రసేనుఁ డటులం, జేరుచరలెనంపుఁ బ్రోష్ఠ సేవించు సితాం
భోరుహము లనఁగ వెన్నెల, గాఱు ధవళచామరములగములపుడమరెన్.

క. సత్రాజిదనుజధవళ, చ్ఛత్రము దీపించె గ్రీష్మసమయవ్యథఁ ద
న్నేత్రాంశుకుముదపుష్ప, క్షేత్రంబున నడఁపవచ్చు శీతాంశుక్రియన్.

మ. పొలఁతుల్వంశవతంసచంద్రవలయంబు ల్మట్టుచుం గర్ణకుం
డలడోలాలసనంబుతో నధరవీణానాదము ల్చూపఁగ
ల్పలతాగుంజదలీంద్రమంజురవఖేలన్నందనచ్ఛాయఁ జూ
డ్కులవిం దయ్యెఁ బ్రసేనుసేన విరిఁబోఁడుల్లేక వర్తిల్లియున్. ౧౧౩

క. పరిపరివిధములఁ దేజీ, సరళీకృతమురళి గెరలఁ జని పతి గనియెం
బరిపూరితకందరని, ర్ఝరవీణాధైవతకము రైవతకంబున్. ౧౧౪

— రైవతకపర్వతవర్ణనము —

గీ. మదకలపికస్వరామ్నాయమధురిమంబు, కొండయెలమావికొమ్మలనిండుకరణి
వేల్పుగాణలు శిక్షగావించునలయ, లంక్రియలు సిద్ధకన్యాకులంబువొదువు.

గీ. కొఱలుఁ గొండ కొప్పగూటంబు లభ్యస్త, గాఢదూర్వారుచులు గప్పికొనఁగ
వెండి బసిఁడి సేయు వేడుక సిద్ధులు, చాలఁ మందుపసరు చమిరి రనఁగ.

గీ. కొండకోలఁకులందుఁ గోకనదంబుల, నంచగుచ్ఛ లమరు నమరయువతి
హస్తలగ్నజలధరావిర్భవస్మోక్తి, కములగములచెలువుఁ గౌఁగిలించి. ౧౧౭

క. ఇలమోచుపనికిఁ దలచీ, రలుచుట్టిన పగిదిఁ గుధరరాజము శిఖరం
బులు వొల్చు మేఘరేఖా, వలయిత నిజగౌరవప్రవర్ధనలబ్ధిన్. ౧౧౮

గీ. మాసరము లైన మదమత్తకాసరములు, లీలఁ గోరాడ వెండితానేలదుమ్ము
ప్రాంతవర్తిష్ణుసత్తర్షి పరివృఢులకుఁ, బ్రతిమహాకారంబుభసితచర్చలుఘటించు.

సీ. దూర్వాదళభ్రాంతి దులకించు పచ్చఁరుచికి లోనై చిక్కు రురుకులంబు
పరిపక్వబింబికాఫలబుద్ధి విద్రుమద్రుమలతాంకురములఁ దొడుకుఁ జిలుక
పలమానకందరావజ్రాంకురచ్ఛాయ నవమృణాళ మటంచు నమలు నంచ
వనమయూరము గేరు వలభేదిమణిఘృణిఘనము ఘనాఘనౌఘుంబుసావిఁ
దళుకులొదవించువెన్నెలమొలకలంచు, మదచకోరికముత్యంపుటదరుఁగొఱుకు
బంగరువునిగ్గు చంపకప్రసవకలిక, లని శిలీముఖ మలయిక నందు నందు.

ఉ. నిచ్చఁ బసిండితామొరపనేలల రత్నము లేటి తెచ్చి నై
యచ్చరకన్యలాశిఖరి నచ్చనగండులయాట లాడి మై
నొచ్చియు సేదదేఱుదు రనోకహపల్లవలాస్యకర్త మై
వచ్చుసుగంధగంధవహవారితభూరితరాంగఖేదలై. ౧౨౧

గీ. మొదల నాగవాసములపొందు గలిగించి, సానులకును రాగసరణి దెలిపి
తెలుపు మంచికూటముల యిమ్ము తారల, కచలభర్త సరసుఁ డైనకతన.

చ. చటులచపేటఘాతముల సామజకుంభములం బగుల్చుచున్
జొటజొటఁ గాఱు క్రొమ్మెదడుఁ జుబ్బనచూఱఁగఁ గ్రోలుసింగముల్
సటలు విదుర్పఁ దోఁచునెఱసంజకు(వారక)తారకప్రభా
ఘటన దొసంగుఁ దద్గళితకమ్రవినూతనశుక్తిజావలుల్. ౧౨౩

క. పౌలస్త్యబాహుహృతహర, శైలేంద్రముఁ బోలుఁ గొండ సమధికతాళీ
పాళీప్రాచీనంబున, వాలుచు * దుర్వర్ణవర్ణవర్ణిత మగుచున్. ౧౨౮

ఉ. కిన్నరకామినుల్ వసిఁడికిన్నర లంది యథాన్నరీతుల
న్వెన్నుని నాలతింపఁ బృథివీధరరాజము సాత్త్వికోదయ
చ్ఛన్నశరీర మైనక్రియఁ జంద్రశిలాజలధారలం దటా
త్పన్ననవీనవజ్రపరభాగమున న్విలసిల్లు నెల్లెడన్. ౧౨౯

క. అలకాంతకాంతవదనలఁ, గులకాంతలఁబొదలి చన్నుఁగొండలయందు
న్వలకారు లైనదానవ, కులకారులు నింతు రందుఁ గురువులతికల్. ౧౩౦

క. నవరాల గెల్చి చీఁకటి, నవరాలుచుఁ గనుల గలుగు జవరాలికొలం
బు విరాళిగొనఁగ వేణువు,లవరాళి ఖచరవరాళి లలి నింపుగిరిన్. ౧౩౧

సీ. బుసకొట్టుపెంజిల్వనిసువులు ఘూత్కారఘోరహస్తస్వాంత్రికోమరు దెలుపఁ
బవమానగర్భ మై రవళి దెల్పుగుహాళి ప్రబలబృంహితసక్తరంధ్రములుగ
సెలయేటిచేఁ జెమ్మగిలుపాదములు మదోద్గారి పంకిలపదగరిమఁ దెలుప
సంచారిజలధరచాంచల్యము విలోలకర్ణశూర్పంబులఁ గరము సూప
భద్రదంతావళిమ్ముల పగిది నితర, శైలరాజమ్ము లురుతపోద్వేలలీల
మలయ నక్కొండ సార్వభౌమత్వమందు, దానవవనిధికర్తృతాధన్య మయ్యె.

శా. చంచచ్చంపకపుష్పసౌరభము నాస్వాదించి మూర్ఛాదశా
చాంచల్యంబునఁ దూలు భృంగముల నాశ్వాసించి కస్తూరిపు
ష్పించుస్వన్నుల సేదదేఱుతురు నెమ్మి న్నదవతాద్రిస్థలిం
జెంచుంగొమ్మలు నైజకుంతలరుచిశ్రీమిత్త్రు లంచుం బురిన్. ౧౩౩

క. గిఱికొనుదవానలమునకు, † వెఱవదు గిరి వేల్పురాచ వెలఁదుల మోము
ల్వెలవఁగ నీరగు నెలతాఁ, దలుపులు దనయందుఁ గలయఁ దలకొనుటఁ బురిన్.

గీ. అదరి యభ్రంకషంబగు నన్నగమున, నిగుడుహరిహయనీలమాణిక్యకాంతి
తమముసవివిప్పనుంకించి తమముసాఁపి, వెలిచి పటుతరు చలివెల్గు వేఁడివెల్గు.

సీ. కడవఁబుట్టినమౌనిఁ గడవనేరక క్రుంగ వింధ్యంబునుద్రేకవిభవ మెంత
విల్లయ్యె రుద్రున కిల్లయ్యె వేల్పుల కమరాద్రిప్రాధాన్య మనఁగ నెంత
బలుపాఁపమలఁకచుట్టుల బిట్టు లావఱి తిరిగ మందరగిరి ధృతియు నెంత
వడి దూలి వెసనెత్తువడియె మందోదరీవిభునకుఁ గైలాసవిభవ మెంత

* దుర్వర్ణము=వెండి, దుష్టవర్ణముగలది. † వెఱవను-యూ.

సగముగనవచ్చియునుమఱిసగముగాన,రానివలయాచలము గిర్పుదానదెంత
యనుచుఁ బవమానపూర్ణగుహాస్యసరణి, నట్టహాసంబుసేయునాగట్టుఱేఁడు.

గీ. వన్యమహిషవిషాణముల్ వ్రచ్చివైవఁ, గాఱు నగ్గిరి నవవజ్రకందళములు
శూలిశూలాగ్రదళితరక్షోగజేంద్ర, కుంభనిర్ముక్తమౌక్తికాంకురము లనఁగ.

వ. వెండి యు నక్కొండ పుండరీకాక్షుండు నుం బోలె వసుదేవప్రియం బై యం
బుజగర్భుండు నుం బోలె వివిధభువననిర్మాణకర్మఠచతురాననం బై త్ర్యంబ
కుండునుం బోలె శిరఃస్థలవిహారణనిపుణహరిణలాంఛనం బై వజ్రధరుండు
నుం బోలెఁ బ్రవర్షణాధిక్యహేతుభూతం బై భూతసృష్టియు నుం బోలె నతి
విచిత్రంబు ను జిత్రకారుండు నుం బోలె నశేషాచలప్రతిమాకుశలంబు ను
గుశలవజననియుం బోలె ననలప్రవేశవిశుద్ధంబును నై వెండియుఁ బలిసదన
గామి చరణన్యాసత్వంబున వామనావతారంబు నభినయించుచుఁ గల్పాం
తరస్థాయి ఫలప్రదంబగుట నందనవనంబుతోడఁ బొందువడయుచు ధాతు
వికారవినిర్ణయసన్నిర్ణితంబగుట నగదంకారగౌరవంబు నిచ్చుచునిచ్చక్రొత్తలగు
తత్తాదృశవిభవంబుల నభిరామం బయ్యె నందు. ౧౩౪

గీ. అపుడు యదువృష్ణిభోజాంధకాదిబంధు
జనులు గొల్వఁ బ్రసేనుండు సమదయువతి
పరికరముతోడ దీపించె భద్రగజము
కలభములు వశలును గొల్వ నలరుకరణి. ౧౩౫

సీ. రమణులు వెంజామరములు వీవకమున్న చమరవాలవ్యజనములు మెలఁగె
మెలఁతలు పన్నీరు మీఁదఁ జల్లకమున్న చనుదెంచె నిర్ఝరజలకణములు
సతులుగంధార్ద్రకుచములుచూపకమున్నడాసెవజ్రంపుఁగూటములగములు
వనితలు చెంగావివలువ లీయకమున్న కప్పె గైరికరజోగౌరవంబు
సలిలకేలివిహారార్తిశైత్యగాత్ర, లతలు చెలువలు మైమచ్చు రతికి మున్న
పూవుఁదేనియఁ దడిసిన తీవ లలమె, నాప్రసేనుని రైవతకాచలమున. ౧౩౬

క. చెలువలుఁ జెలులు భజింపఁగ, నలరైవతనగమునందు నతఁడు చరించెన్
బలితపుమెఱపులుఁజాతక, ములుఁగొలువఁగనందువ్రాలుమొగులున కెనయై.

సీ. ఉరుకూటముల యందుఁ జరియించుఁజరియించి కామినీవక్షోజగరిమఁ దెగడు
నవనవనిర్ఝరాంబువు లంటు నంటి కొమ్మల మేని చెమటలఁ జులుకసేయు
నడవియనంటుల ననఁగు ననంగి రామామృదులోరుసామగ్రి మఱచు
బింబఫలంబులు పీల్చుఁ బీల్చి పురంధ్రిమధురాధరంబులమమత నడలుఁ

గ్రాలఁగుఁదామరనెత్తావి గ్రోలుఁగ్రోలి, మదవతీముఖగంధంబు మదిఁ దలంపఁ
డభినవప్రియులైన ధరాధిపతుల, నడక లన్నియుఁ గంధాంధనాగగతులు.

క. గురివెందపొదలఁ గురవకి, తరువుల నెత్తమ్మికొలఁకుదండంబుల నా
సరసాగ్రేసరుఁ డలిపిక, మరాళగతి సంచరించె మలయఁగ నంత౯. ౧౩౯

ఉ. వారుణిమీఁదఁ గ్రొక్కిగల వాసరరాడరుణాంశుకంబు నం
భోరుహలక్ష్మి తమ్మివిరిమోడుపుఁగేలునఁ బట్టి త్రివ్వ దు
ర్వారగతిం జనుం దరణి రాగరసాంచితపూర్తి (మూర్తి) న
న్యారతిసక్తచిత్తులకు న్యాయమునం జనురీతి గల్గునే. ౧౪౦

క. అరమొగుడుచుఁ గెందమ్ముల, విరితేనియ యొప్పు రత్నవిగచితపాత్రాం
తరమధువుఁ జరమసంధ్యా, తరుణి ప్రసేనునకుఁ జూపెఁ దానపు డనఁగ౯.

గీ. పగలు నెత్తమ్మిపూవులఁ బ్రబలు లక్ష్మి, సంజస్ఫూర్తునఁ దొగలకుఁజనఁ దదంఘ్రి
లాక్షయంటినలీలఁ గొలంకులందుఁ, బర్వె నెఱసంజడాలుదృక్పర్వమగుచు.

గీ. కాలగరుడమూర్తి ఘుస్ఫాహిఁ దివియంగ, నంగకలితరక్త మయ్యె సంజ
ఫణమునందు జాఱిపడినరత్నం బయ్యె, గగనరత్న మస్థికడకు డిగ్గి. ౧౪౩

గీ. ముఱిముఱిచీఁకటికొదమల, నెఱసంజమెఱుంగు లెగసి యుంపాదవించెం
దటిఁ జెంచెతచనుగుబ్బల, గిఱికొను గుంజాఫలమ్ము (కెంపు)న కెనయై. ౧౪౪

సీ. జక్కవమదిఁ జేర సకలావనీచక్రమాక్రమించు విదాహావ్యవహాము
ప్రస్థానపటహ ముద్భటభంగిఁ జఱపించె రతిరాజు వే పుష్కరవళిచేతఁ
జిమ్మించుఁ గ్రొన్నిరుచెన్న లలాటామృతముగాఁగ విధుశిలాతాప మడఁగఁ
బరదేశ మరుగుచోఁ దరణి యిల్లడయిడ సిసువులై గృహదీపవిసర మనర
వీచెఁ జలిగాడ్పు నెత్తమ్మివిరులు నిద్ర, నొందఁ జుక్కలు మింటఁ బొడవుసూపె
నత్తమాలద్రుమంబున ననలకరణిఁ, గలువకనుదుల్లమ్మంమహిత త్రాలమునను.

క. రజనీవికాసమస్మథ, విజయంబులసందు లమకు వెలిగారము తో
యజవైరి యుదయ మయ్యె, న్నిజకరదీపములఁ దిమిరనికరము లడఁగ౯.

గీ. గగనభల్లూకముఖమైన కమలవైరి, పేర్చి కరముల నెఱసంజ పేరిచెదలు
పట్టుకొనినబ్రింగెఁగ్రైరవోద్భటమరంద, మనెడిపెరతేనె నానందమధిగమించె.

గీ. చెలువుఁ డిచ్చు నీలిచీర ముంగోరునఁ, దారతమ్య మరయఁ దరుణి యొత్తు
గతి నఖేందురేఖ గాఢాంధకారంబు, నిబ్బరము నొకింత యుబ్బులెత్తె. ౧౪౮

సీ. హరజటాకూటదీవ్యన్నవ్యకంకేళి పూర్వదిక్కాంతాకపోలపాళి
యనురక్తి రేచామ యఱుతఁగట్టిన తాళి వనధరపథసరోవరమరాళి

సకలదిక్పరిపూర్ణ చంద్రికారింఛోళి యుమవుల గిలిగింత లిమపి పాళి
దర్పితతిమిర భూధరకూటదంభోళి కైరవవదనకర్పూరధూళి
హిమములకుఁ జెన్ను మురవైరియెడమకన్ను
పద్మములవాఁడు వేలుపుఁబాలకూను
పారసౌందర్యపరసీమ చందమామ
యుదయమునఁ బొల్చె నెంతయు నోలిపుగాల్చి. ౧౪౯

క. ఆసమయమునఁ బ్రసేనుం, డాసవరసలోలహృదయుఁడై విధుకాంత
ప్రాసాదచంద్రశాల వి, లాసవతీజనము నలుగెలంకులఁ గొలువన్. ౧౫౦

సీ. చెంద్రిక నిడినట్లు చెరివిన నునుసేసకొప్పుపువ్వుల ఘుమఘుమలునిగుడ
గంధానుమేయ మహాఘనసారమయచర్చ నివ్వటిల్లిన నిగనిగలు గునియ
నాణిము త్తెపుఁ గంఠహారంబునందలి తళుకుమీఱిన ధళధళలు సెసఁగఁ
జంద్రికాపునస్సృజనక నూ నఖళియూదళిము-బు ధగధగద్ధగలు మొగువ
మదచకోరంబు విధుకళాభ్యుదితసుధను, నంగవించు విధంబున నతివ లిచ్చు
కాపిశాయన మాసించెఁ గంతువింటి, కొప్పుగవఁదేఁటి లేనారిగొనలుసాఁగ.

సీ. పూర్ణచంద్రిక లనుపువ్వారుఁబోఁడుల మందహాసప్రభాకందళములు
మలయానిలంబులు మదవతీలోకంబు కస్తూరియూర్పులగంధలహరి
సౌధస్థలంబులు చంద్రబింబాస్యల వలిచన్నుదోయి కౌఁగిళులబిగువుఁ
గందర్పచాపటంకారంబు నువిదల మణితాభినయకళామంజిమంబు
మంచియుపదంశకంబులుమానవతుల, ముద్దుఁగస్తూరి తేనెలముద్దరములు
నాసవాస్వాదపరుఁడైనయాప్రసేను, చిత్తమున(గలఁ) ధైర్యము వ్రేల్మిగొనియె.

గీ. పుష్పముకుళస్థ మగుతావిఁ బొదలఁజేయు
సమయమునఁ బోలె సీధుసంజనితమదము
వెలఁదులవిలాసదశ లెల్ల విఱుగఁజేసె
నించువిలుకానిజయసిద్ధిహేతు వగుచు. ౧౫౩

సీ. నిజకనీనికల క్రొన్నిగ్గులు వాసనోత్పలపత్త్రములసాటిఁ బొఱమీఱఁ
బ్రతిబింబితేందుబింబము గల్ల మనుబుద్ధి వేమాఱు మునుఁగేల వెరఁజివైచు
మోవి చేఁ దివియు నామోద మగ్గల మైనఁదలగంటగించుఁ గాతాళ మొందు
ముంచి పానఃపున్యమున నాథునధరంబు నుపదంశబుద్ధినై నులికి కొఱుకుఁ
గాడు నూరక తేఁటులతోడముచ్చ,టాడు నసియాడు నొకగుబ్బలాఁడి వాఁడి
మీఱుమదిరామదంబున మేనుసొరిగి, మదనుఖడ్గంబునొఱనుండి ప్రిదిలివ్రాల.

సీ. కంఠకంబువునందుఁ గరమ్మృణాళము చుట్టుఁ జిగురాకు వ్రేఁపలఁజిక్కనొక్కు
బింకంపుగుబ్బలు పేరురంబున గ్రుచ్చు నిర్విశంకంబుగా నీవి జార్చుఁ
జుఱుచుఱుక్కునమోవిసుధపంట్లసోఁకించుమ శితంబు శ్రవణసీమమునఁజొనుపుఁ
గల్ల చేసితి నని కాలిదమ్మికి మ్రొక్కుఁ దొడలపై నెక్కెను దూలి వ్రాలు
బాధముగఁ దప్పొనర్చిన భర్త మున్ను, ప్రార్థనలు పెక్కు చేసినఁ బాపమాని
తరుణిమదిరామదంబునఁదనకుఁదానె, యంతరంగంబులోనానియలుక మాని.

సీ. ఈసుధారోచికి నిఁకనింతమీఁదట స్వర్భానుభవభీతి సడలుఁగాక
యీకమ్మతెమ్మెర కిఁక నింతమీఁదట ఫణిచేతియలజడి వాయుఁగాక
యీతేఁటిదాఁటున కిఁక నింతమీఁదటఁ జనుపకంబులశంక సడలుఁగాక
యీవలరాయని కిఁక నింతమీఁదట మేను లేదనుమాట మానుఁగాక
శుక్రశాపదోషవక్రిమ యిఁక నింత, మీఁద మధువునకును మేళవింప
కుండుఁగాకయనుచునొకయింతియటచొక్కి, సొక్కిసొక్కి సలికె మ్రొక్కి మ్రొక్కి

గీ. యామినీలక్ష్మి వివిధ విహారగతులఁ, గెరలు కాంతామణులను వీక్షింపఁగోరి
కలయ నుత్తానితము లైనకన్ను లనఁగ, సారిదిమ్మైఁ జెరసపూన్గనుస్తులమరె.

మ. కలవీణారణనంబుఁ జంద్రవలయక్వాణంబులుం జెంగుమా
టులు వంశీస్వరతానమానములు సాటోపప్రసూనాస్త్రచా
పలతాఘోషముఁ గామినీగళగళత్పర్యాయనిర్యత్కభా
షలు రాగాంబుధివీచిగర్జితమనీషం జేసె ఘూర్ణిల్లుచున్. ౧౮౦

సీ. ఇది కన్నుదమ్ముల కెంజసంజ యగునేమొ కాదేని మురువింపఁగాఁ బనేమి
యిది కొప్పుపువ్వుల కెలయుగాడుపోయేమొ కాదేనియవిరాలఁగాఁ బనేమి
యిది సిగ్గుటీగంపుగుడికిఁ జేయగు నేమొ కాదేని మరలి పోఁగాఁ బనేమి

* * * * *

యనఁగ మదిరామదము హెచ్చి యబ్జముఖులఁ
బతుల నొక్కటిగావించి పరిణమింపఁ
జేసి ఘూతవిచేష్టితోద్భాసియయ్యె
రైవతకశైలకందరప్రాంగణమున. ౧౮౧

క. సత్రాజిదవరజునకును, సుత్రామసమానవిభవశోభితునకు నా
రాత్రి శివరాత్రి యయ్యెను, జైత్రరతిక్రీడఁ జేయు జాగరమునమిగా.

మ. ఉపధానీకృతబాహుశాఖములు ఘ్రాణోద్యాంతనిశ్వాసగం
ధపతద్భృంగనిభాలకాంచలపరీతస్విన్నఫాలాగ్రముల్

ద్వీపదీగర్భితమర్మదేశములు గంధీవాసనాపూర్ణవ
క్త్రపుటంబు లుసుఖసుప్తిసౌఖ్యములు వేడ్కఁ గ్లా యువశ్రేణికిన్. ౧౬౧

చ. అలరుల వృంతబంధముల నంటులు విప్పుచుఁ దమ్మిపూవు మొ
గ్గల*గిఱిగొన్న నిద్ర దొలఁగ న్సరసీసలిలంబుఁ జిల్కుచుం
డెలతెలవాఱ నొయ్య నరుదెంచి నిశాంతరతాంతతాంతలా
లలనలమేని కింపుగ మెలంగెఁ గురంగతురంగడింభముల్. ౧౬౨

ఉ. కాఁక వెలుంగుచున్న త్రిజగంబుల నొక్కట ముంచి మించుపెం
జీఁకటి†కొమ్ముటేనుఁగులఁ జించి మదించిన చంద్రకేసరి
నోస్ఁక జరాపరాభవము స్రుక్కె శరీరము పాదశక్తి బ
ల్మాఁకటివేరు వేప్పరుప్ర గొట్టెఁ గళాచ్ఛట లూడె నన్నియున్. ౧౬౩

సీ. ఒకపరి వేషంబునకుఁ జొచ్చి దుర్గినహేతువై తమ్ముల నేచు నితఁడు
సకలోన్నతుం డైన శంభునౌదలమీఁదఁ బాదంబులిడినదుర్భావుఁడితఁడు
లాఘవమ్మున సురాలయముఁ జుట్టుచు నింత పంకింపనట్టి కళంకి యితఁడు
తనరాక చక్రహితముగాక దోషానువర్తి యై పొడసూపు వక్రుఁ డితఁడు
విష్ణుపదసక్తుఁ డయ్యును వేఱె యితర, విబుధసేవకు లోనైన వెడఁగితండు
గాన నేనొల్ల నని సుమీ కలువలచ్చి, జరఠశశిఁజూడఁగానోడిశిరసువంచె.

గీ. ఘనసరణిలాంగలక్షేత్రజనితయామి
నీసమాహ్వయకృష్ణ కార్పాససస్య
ముడువు లనుప్రత్తి వినతతోఁగ్లొడుకు విడువఁ
జుక్కలిడునట్టు లొక్కొక్కచుక్క నిలిచె. ౧౬౫

గీ. కుదిసి రేయెల్ల నాఁకలిగొని తపించు, చక్రవాకంబు కొసఁగంగ శక్రుదిక్కు
కరమునందిడుదధ్యన్నకబళమనఁగ, సొబగుదళుకొత్తె వేగురుఁజుక్కమొక్క.

చ. విలసదనూనరక్తరుచివిభ్రమవాహిని ఫాలలోచనో
జ్జ్వలశిఖికీలమై నిగుడి సాగఁ బ్రభాతపురారి చూచెఁ జెం
గలువలవిందు పేరి రతికాంతు నిశాగిరిరాజపుత్రి బె
గ్గిలి చను నట్టు లొయ్య నుడిగెన్ దివిఁ దారకవర్గ మంతయున్. ౧౬౭

క. వేకువచలి మేల్కని హుహు, హూంకారము లెసఁగఁ గాంతకౌత్తిరికుచనా
లీకముకుళములు ముల్గొన, వీఁకలు పతియురము గ్రుచ్చి పిఁపున వెడలెన్.

* గరికొన్న- మూ † కొమ్ముసేనుఁగు- మూ.

చ. ఉరవడి నొక్కకంటఁ గృప యుల్లసిల్లఁగ వేఱొకకంటఁ గ్రోధని
ష్ఠురమెుఱుకంగ వేల్పుల నిశాచరలోకముఁ జూచు నంబుజో
దరుఁ బురుడించె *మిన్న హిమధామను దింగమలాకరంబుల
న్నిరి మెఱయించుచుం దరణిచేఁ గుముదంబుల నిద్రపుచ్చుచున్. ౧౬౯
సీ. ఇందుకాంతముల నీ రిప్పురక యే లుండు రవిశిలాస్థలి నగ్ని రవులుకొనఁగఁ
గమలదీర్ఘికలు నిద్ర మరల్ప కే లుండుఁ గుక్కుటమాగధోక్తులు చెలంగఁ
గుజములు క్రొవ్విరు ల్గూలింప కే లుండు గంధవాహుమదాంధకరటి రాయ
జక్కవ తాపంబు సడలింప కే లుండు దరదరవిందంపుసురటి వీవఁ
దిమిర మరుగక యే లుండుఁ దీవ్రభాను
భానువులు లోకదీపకప్రభ నిగుడ్ప
వెలివెలుఁగు జాఱు టది యెంత వేఁడివెలుఁగు
ననిచి యుదయాద్రిసింహాసనమునఁ దనర. ౧౭౦
గీ. అంబుజాకరశయ్య మత్తాళిమత్కుణములు గుట్టిన మేల్కొకు కుముదలక్ష్మి
నిదురపోఁజొచ్చె రే యెల్ల నీరజారితోడి రతికేళి మల్లుపోరాడి యొక్తా.
సీ. పొదలు జక్కవలగుంపులుగూర్చు పోరామి చిమ్మచీఁకటులకుఁ జేరరామి
త్రయ్యంతవిద్యాసదాఖురళీభూమి చంద్రార్ధధరరథచక్రనేమి
వ్యాపృతగగనఘంటాపథాంచలగామి దినరాజ్యభరభృతి కొనరు వామి
రాహుగ్రహాగ్రహారభస మోర్చిన క్షేమి నమదవనత్వరోన్నయనగామి
యుదుటు వెలుఁగుసామి యుదయభూధరసామి, దేశవర్తియగుచుఁ దెలివినిగుడు
తఱిఁ బ్రసేనుఁ డస్తతంద్రప్రబోధాను,సారి యగుచుఁ గొల్వుఁజేరి నగుచు.
— ప్రసేనునికడకుఁ జెంచులు వచ్చుట —
క. నెఱి చూపువేళ నొకకొందఱు పొలపరు లేగుదెంచి దర్శించిరి య
న్నెఱబిరుదుమగని భిదురపుఁ,దఱుపులువస్త్రాంబుదంబుఁదఱియువిధమునన్.
సీ. భల్లూకరోము లుత్ఫుల్లవాహద్విషన్నేత్రులు గజనీలగాత్రధరులుఁ
గంఠీరవసటాప్రకారశిరోజులు దంష్ట్రిదంష్ట్రాంకురాతరనఖరులు
సారంగవేగులు సారంగకఠినసత్త్వులు గండభేరుండతులితరవులు
సరభసశరభభాస్వరపదన్యాసులు నురగబాహువులు వృకోదరులును.
నగుచుఁదమయున్నవిపినాలయముల నెల్ల,నంగకమ్ములఁ బ్రకటించునట్టులమరు
భిల్లవల్లభు లొకకొంద ఱుల్ల మమర, నాప్రసేనునియాస్థాన మల్లఁ గదిసి.

* మిన్న హిమధామరుదింగమలాకరంబులం గిరి పొరయింపుచుం- మూ.

ఉ. ఓరలువోవఁ గన్గొనుచు నూరక యయ్యపనేము లిచ్చుచున్
జోరునఁ గాఱుక్రొంజెమట జొబ్బిలుమేనులఁ గంప మందుచున్
బారెఁట బారెఁట న్నిలిచి భంగురతాన్వితభంగి మ్రొక్కుచు
న్వారు ప్రణామపూర్వకము వక్రతరోక్తులు పల్కి రీక్రియన్. ౧౭౫

ఉ. ఈవరి* యేము కొండసెలయేఱులవంకలవార మన్నలున్
బావలు మామ లల్లుఁడులు బంధుగులు న్బలగంబు నొక్కటై
గ్రై విలువేఁట లాడికొని యాలయి బిడ్డయి యిల్లు ముంగిలై
బూవపుఁబొత్తు గూడి కసపు ల్దినియింతుము నాఁడు నాఁటికిన్. ౧౭౬

సీ. తట్టపుగ్గునఁ గాని తలరాయనేరము పెట్టఱుఁకలఁ గాని సుట్టనేర
మెఱచి పోఁచలె కాని చిఱుమంగి నేరము గదురుఁదోల్లే కాని కట్టనేర
మీారంబులనె కాని తూఱుండ నేరము వెదుఱుబియ్యమె కాని వెరఁజనేర
మడవినేలనె కాని నడయాడ నేరము గురులపాడియ కాని కొసరనేర
మెండ మాకు దండ యివము మామది కింబు, బల్లిదంపుగాడ్పు గాళ్ళసత్త్వ
మెట్టమొరపనేల యిక్కలు కంకటు, లిడియ కాని యన్య మెఱుఁగమయ్య!

వ. అని నిజప్రభావంబుం బ్రకటింపం గడంగి యావ్యాధయూథంబు నిజనిరీ
క్షణప్రబోధమధురాననుం డగు నయ్యోధవరునితో ని ట్లనిరి. ౧౭౮

సీ. నల్లదేవర మోచినాఁడు నాఁ డని కాని మలఁతుము గరుడాలమంతు నైన
ననరానిపని గంబ మయ్యెఁ దానని కాని చఱతుము తెఱనోరిసామి నైనఁ
జందమామకు ముద్దు సాగించు నని కాని యేసి తెత్తుము మింటియిత్తి నైన
దుగ్గిదేవమ్మకుఁ దోలుబోన మని కాని త్రుంతుము జముఁ డెక్కు దుంత నైన
సరబసాళువమళువంబుసార మెగము
గండబేరుండ మని మఱి కలుగుజీవు
లని యెఱుఁగమేము తడవింట నమ్మునిండఁ
దొడిగి యడవుల వేఁటాడఁదొడఁగినపుడు. ౧౭౯

వ. అని తదనంతరంబ. ౧౮౦

సీ. పనికతలలపై నేర్చి తెచ్చిన పచ్చిముత్తెంబు లాకకొన్ని ముంచి పోసి
తల్లిప్రక్కలఁ గూర్కఁ దలఁగించి తెచ్చిన సింగంపునిసువులఁ జేతఁజూపి
గిలుబాడి ఫణిఫణంబుల నొల్చి తెచ్చిన రత్నరాజములు పేరాశ మొసఁగి
గుత్తులకొలఁదికి గుత్తంబుగాఁ గట్టి తెచ్చిన పులిగోళ్ళ తెగలువైచి

* దేవర– మూ–

మఱియునతిమానుషపరాక్రమమునఁగన్న, వన్యవస్తువులుపథగావరుసనునిచి
చిత్తమలరింప మృగవధాజీవు లనిరి, యామ్రసేనుని ముకుళితహస్తు లగుచు.

శా. దేవా! యిప్పుడు మాఘసంబునకు నేతెంచెం గరాళాసన
వ్యావల్గత్కటుఘోషగర్జల దశల్ వ్రయ్యన్ హాలాహాలకం
ఠావిర్భావము కల్పనక్షయమునం దాటోపముం జూపున
త్యైవిద్రావితవాయురంహ మొకసింహం బెందు మున్నుండెనో. ౧౮౨

క. మాతరము గాదు సింగము, పోతర మడఁగింప బేటవోయితిమి సదా
యాతాయాతోద్ధతి సిద్ధాతాకృతిఁ బ్రక్షణములఁ గృకసహఁబుహన్. ౧౮౩

క. సింగంబుఁ జంపి మాడఁగు, బగంబుఁ దొలంగఁజేయు వ్యాఘ్రబులిమును గ
న్నింగలమువేల్పు మహ్మనుఁ, లంగలయలుఁగునఁ బగుల్చులాగున నధిపా.

గీ. ఇట్టి లిది యని చిత్తానఁ బెట్టు టపమ, దేవ దేవర విచ్చేసి నీవు వెన్ను
దన్ని యుండినఁ జాలు నాదగర మెకముఁ, బట్టువారము నేము నీపాదమాన.

చ. అదియును గాక మా యడవి నన్నునఁ గన్నునఁ గానలేక మే
చిదిమినమాత్రఁ గ్రొంజమురు చిల్లున మీఁదికి గుప్పలింపఁగాఁ
గదుపులు గట్టి యున్నయవి గంధగజంబుల నైన రాయుచు
న్మదకలకోలరాజములు మర్దితభిల్లకుమార తేజముల్. ౧౮౪

క. కలముల వోలిన భయదై, కలము లిపుడు చింతపంటికందువ యగుట
న్గళితఘ్నదర్పసంపదఁ, జెలఁగెడు నాలెల్ల మేనిపస్తునఁ దోఁగన్. ౧౮౫

చ. తొలఁగవు చిన్నకన్ను వడి దుప్పులు చప్పుడు గాకయుండఁ బెం
జిలువల బెట్టు మ్రింగుచును శృంగము లైదును నాలు ప్రంగలై
తలలకు వ్రేఁగుసేయ నవి దాసిన వ్రేసిన మేనెఱుంగ వే
పొలమునఁ జూడఁ దామ యగుఁ బున్నమవెన్నెల గాయ మైపొడల్. ౧౮౬

క. సీరామసేన లైక, ప్పారుశరీరములతోడ హరిణంబులు గాం
తారమునఁ దిరుగు వాని, న్నేరఁ డొడిసిపట్ట నిటలనేత్రుం డైనన్. ౧౮౭

క. కాసరములు నిజరేఖా, మాసరములు నిజవిషాణమథితగిరిరజో
ధూసరములు రుచికృతఘన, వాసరములు గలవు లెక్క వానికిఁ గలదే.

క. మిన్ను దలమోచి పొడవున, మన్నులు విహరించు వాని మడియింపము నే
మెన్నఁడును బసులకదుపుల, వెన్నాడెడులీల నుఱక వెలుతుము పోవన్.

ఉ. రంజితకృష్ణసారగళరక్తము దప్పికి నీరు, దుప్పిక్రొ
న్నంజుటికండ లాఁకటి కొనర్చినకూడును, నైకభృద్గుహా

కుంజములం జరించుఁ బడఁగు మ్మినఁ జిమ్మిన మే నెఱుంగ వెం
దుం జిరకాలకాయములు తోరపుఁగోఁతుల చిత్రకాయముల్. ౧౯౨

సీ. కరికుంభగస్తశార్దూలస్థలంబుల భ్రమితచంక్రమణసంభ్రమము నెఱపు
ఘుమఘుమనుఱుములు ఘోషింపఁ గెరలెత్తిమూర్ఛితమిన్నులుమోవ నెగయు
విద్యాధరకుమారవిహృతికిఁ జోటీక గంధన గుహ లెల్ల నిండియుండు

*   *   *   *   *

ననమలోఁ జనపటహ కంఠీరవములు, కాఱడవిలోని ఘోరకంఠీరవములు.

క. గట్టుల గుట్టలఁ బంచల, పట్టులఁ గుంజములగములఁ బడఁకుఁ గెలఁకులం
దొట్టిన క్రొవ్వునఁ బిట్టలు, చెట్టడిచినఁ జేటుఁడన్ని జలజల నెగయున్.

క. పెరతేనె తెరలు దేనియ, గురియు న్మఘములు వాన గురియు నెఱుఁగునన్
దొరువులఁ బొదలినపూఁబొద, యిరువులఁ గలచలువ వనలు నివతాళించున్.

గీ. ముదురుఁ జాఱపప్పు వెదురుబియ్యములును, గుములపాలు వెసఁగువారలక్కెన
మనసు లలరఁ జేయు మాష్పక్కాంబుల, సింధురాఘు దాన బిస్తాయముల. ౧౯౬

క. వడిగలఁడనిమా సెరివినఁ, బనుదు వెపుస వేఁట కిపుడుపయన మగుము నా
వుడునతఁడు వారిమార్గ్యపు, నోనవులుముద మొదవవినికనుంగననగుచున్.

వ. పసదనంబుం బ్రసాదించి యాచెంచుల నాదరించి సాటోపంబుగ నాఖేటం
బునకు నయనంబులం బొదలు సితాసితారుణప్రభలు ప్రబలం గిర్ణకుండల
మాణిక్యమరీచులు గడలుకొన నిలుసొచ్చి వెడలి నచ్చుటయు. ౧౯౮

శా. చోళీనాట్యవిలోకనప్రియ శ్రియాశుద్ధాంతశుద్ధాంతరం
గాళీస్వస్తికలాకరోద్యత ధరాయాగక్రియాగక్రియా
వ్యాళీకల్పితచారుచంక్రమణ సర్పారాతివాహా మహా
జ్వాలీజ్వాలలిలీఢ దైత్యశలభవ్రాతప్రతిక్షేపదా. ౧౯౯

క. తిరుమంగయాళువారు, స్థిర భక్తివిధేయ రంగదివ్యక్షేత్రాం
తరసన్నివేశ భట్టరు, తిరువంశ్యజ్ఞానభావ దీపితభావా. ౨౦౦

స్రగ్ధర. వేధోబోధోపదేష్టా విబుధరిపుచమూవిప్రియాపాదిచేష్టా
రాధానాధారణోక్తిప్రకటనవసుధాగ్రాసనసంఫుల్లహాసా
గోధుగ్బాలారిరంహాకులసజహృదయక్రోడ సౌఖ్యప్రశంసా
మాధుర్యస్మేరకీర్తీ మధుమథన జగత్సంగళాధారమూర్తీ. ౨౦౧

గద్యము. ఇది శ్రీమత్తిరుమల శ్రీనివాసాచార్యవర్య కరుణాపారంపర్యపాత్రా
త్రేయగోత్రాపస్తంబసూత్రపవిత్ర సకలకళాభోజ రామరాజ రంగప్పరాజప్ర
ణీతం బైన సాంబోపాఖ్యానమునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

సాంబోపాఖ్యానము.

తృతీయాశ్వాసము.

క. శ్రీరమణీకుచకీలిత, హారమణీమిళితవైజయంతీలతికా
హారస్మేరద్యోతా, ధారమహావక్షరంగ ధానూద్ధృతా. ౧

వ. దేవా భావికథాక్రమంబు నీదివ్యచిత్తంబున నవధరింపుము. ౨

—ప్రసేనుఁడు వేటకుఁ గడఁగుట—

సీ. తడవిండ్లనుండక తడవిండ్లవార లేతెంచిరి మదకలద్విరదలీల
హరిగలచ్ఛాలతోడ హరిగలవారలు వచ్చిరి సింహసంహానను లగుచు
గడలవారలును నల్గడలఁ దోతెంచిరి చటులజిహ్వాభీలసర్పలీలఁ
గరవాలధరులు భీకరవాలశార్దూలసమరేఖఁ బొల్చి రుత్సాహ మెసఁగఁ
దప్పెటలుమ్రోసెఁ దప్పటధ్వనులు రేసెఁ, గాలుతుతుటికిల నెక్కి ధాతుల చెలంగఁ
జాదముల తోడనలముంది గ్రందుకొనియె, నాప్రసేనుఁడు మృగయుఁ డగుచు వేళ.

క. మృగయులు దెచ్చిరి బంగరు, నగతులఁ జేపట్టి గట్టి జాగిలముల బ
ల్మొగులుల విద్యుల్లతికా, స్థగితగ్రీవములఁ బవనతతి నడుపు క్రియన్. ౪

క. ఉరులుం బోఁగులుఁ బెదపెద, తెరలును గుందేటివలలు దీమంబులుఁ దె
చ్చిరి వేటకాలు బహుధా, పరిచితమృగయావిశేషపరిణతు లగుటన్. ౫

సీ. వేదాధ్యయనవిద్య వేవిధంబుల నిది పఠియింపఁ బవనంబు చదువఁబోలు
నిది మావుగాఁ బుట్టి యీడేటిఁ గాఁబోలుఁ గల్యాణతారరత్నాకులారి
యిది వాగె గుదియింప నించుకసడలింప నలయూచలంబున నవ్వల నెవ్వాలు
నిడియ పట్టాశ్వమై యింట నుండినయేని పట్టికి నుచ్చైశ్శ్రవంబు గుఱ్ఱతె
యెంతలా వెంతవుద్ధత యెంతబిరుద, మెంతయనటంచుఁ జూపఱు సంతసింప
సాదియాయత్తపఱిచినజవనహయము, నెక్కెమృగయార్హశృంగార మెసఁగ విభుఁడు

క. పేరోజంబులకున్నీ, యా రాజకుమారశిరసునందుఁ దలిర్చెం
గారణమానవనందకు, మారకమస్తాగ్రపింఛమంజరి యనఁగన్. ౭

గీ. వనజినీపత్రరుచిమిత్రవారవాణ, మా ప్రసేనుని గాత్రంబునందుఁ దనరెఁ
గప్పుదళ్కొత్తుచిహ్నంపుటొప్పిదంబు, పూర్ణశశిమీఁద వైచిన పొలుపు దెలిపి.

క. రాజావర్తరసార్ద్రిపు, నేజా తద్బాహుశాఖ నెలవుకొనియెఁ జే
రోజ సురశాఖిశాఖిక, రాజిల్లు ద్విరేఫరాజరాజియుఁ బోలెన్. ౯

క. వనచరదర్శితమార్గం, బున నడవికిఁ జనియె నారాజపుత్రుఁడు మున్నా
వనచరదర్శితమార్గం, బున లంకకుఁ బోవు రామభూభుజుఁ డనఁగన్. ౧౦

క. తెరలొడ్డిరి పోఁగులువా, ఆరి త్రవ్విరి యోదములు పరిసరవనములం
జొరఁగొట్టిరి మృగముల నే, ర్పరు లగు పాలపసులు వివిధపరికరధరులై.

మ. దొర లశ్వంబులుఁ దేరులు న్ద్విరదపంక్తుల్ గ్రోలి తూలింపఁ గా
సరముం గేసరి భల్లుకంబు రురువు న్వ్యాఘ్రాలమున్ గోలమున్
హరిణంబు న్వృకము న్వృకంబు శలలం బాక్రాంతహృద్భీతి నా
తురతన్ బెగ్గిలి మ్రగ్గఁ గా నడవియందు న్సారదూరంబులై. ౧౨

క. ఆసత్రాజిద్భ్రాతృశ, రాసారము గ్రుచ్చికొనిన నవనిం బడియెం
గాసరము లగ్నకరశ్రే, ఖాస్పృష్టింబగులు నంధకారం బనఁగన్. ౧౩

గీ. ఆప్రసేనుఁ డేయు నర్ధచంద్రశిలీము, ఖములఁ బాదికొమ్ముగములు రాలె
విపినపవననిహతి విచ్ఛిన్నవృంతంబు, లైన యగిసెవిరులయంద మొంద. ౧౪

గీ. నింగిమోవంగ నెగయుసారంగ మొకటి, యధిపుసింగి శివింటితూపాయమూడ
నదటు వోనాడి చేతికి నగ్గమయ్యె, భర్గునకు యజ్ఞమృగము చేపడిన కరణి.

గీ. ఆప్రసేనుఁ డేయు నశనికల్పానల్ప, కాండవృష్టి దంతకళిక లూడ్పఁ
గుసుమలావిలూనకోరకకైతక, వనము ననుసరించె వనగజములు. ౧౬

గీ. కప్పికోలలనాతండుదుప్పిపదువు, నొడలనరుణాంబుబిందువుల్వొడమఁజేయఁ
గడుఁ బ్రకాశించెఁదమ తెల్లపొడలనవియుఁ, జిగురులలరులుగలిగినచెట్లులనఁగ.

గీ. రక్తకణము లుఱక రాలంగఁ బెనుగోలఁ, గొదమసుక్కెఁగొట్ట ఘోణి యొకటి
రాయబాటు గాన రణదానవిధి కాంక్ష, జాలె ప్రజ్వలించి చట్టె ననఁగ. ౧౮

గీ. బల్లెకోల దాఁకి పరవశత్వముఁ బొంది, యొక్కచెవులపోతు చిక్కె జలద
ఘట్టనమున మిన్నుపట్టాడి శశికళా, సక్తినంకమృగము జాఱె ననఁగ. ౧౯

క. గిరిజాసింహము మహిషా, సురదాయాదుల వధించు చొప్పున గవయో
త్కరములఁ గర మతఁ డేయఁగ, గొరువంకలకరణిఁ జాపగుణలత మొరసెన్.

క. పులులకుఁ దార్చినపులులం, బొలియించె విభుండు శస్త్రపుంఖితవదనం
బులు గాఁడ నేసి మోహా, దులను వివేకుండు మున్ను దునిమినకరణిన్.

క. నేజా నతండు మెకముల, వేజాడలఁ గెడప నట్ల వెలసిరి భటులున్
రా జెట్టిజాడవాఁ డగు, నాజాడనె ప్రజలు నడతు రద్ది నిజము సుమీ. ౨౨

గీ. ధర్మగుణముచేతఁ దగిలియుండియు నీకు, నో ప్రసేన యిట్టి యుగ్రకృత్య
మేలయనెడుకరణిఁ గోలాహలముచేసె, గిద్దు లలమి పొడువ ఖేచరములు.

క. నెత్తురు మెదడును నంజుడుఁ, జిత్తడి గావించెఁ దత్ప్రసేనభటులచే
కత్తులు నీఁటెలు మెకములఁ, దుత్తుమురుగఁ జేయ నడవిత్రోవల నెల్లన్. ౨౮

—ప్రసేనునకు సింహమునకును యుద్ధము—

ఉ. అత్తఱి వచ్చె నవ్వనమునందుఁ జరించుమృగాధిరాజు క్రొ
న్నెత్తురు జుంజు విచ్చి నిజనేత్రరుచుల్ లయను దద్భస్థలిం
బొత్తుకుఁ బిల్వ సర్పపురముంబు నశింప నదంష్ట్రినత్రము
న్నిత్తుకనాలుకం దెగడుమేటిరసజ్ఞ దవాగ్ని గ్రాయఁగన్. ౨౯

గీ. వచ్చి కంఠరవం బిచ్చి వాల మెత్తి, నఖశిఖరవజ్రపాతసన్నహనమునకుఁ
దొడుపడఁ గోఱలాసేనఁ దుముదు సేయ, బెదరి పఱవిరి తక్కినపినుఁగులెల్ల.

క. బలములు విచ్చినఁ దనదోర్బల మొకటియ దిక్కుఁబట్టి పతి నిలిచె మహా
కులభవులు ప్రాణభయముం, దలఁతురె మానానకధన్యులు గాకే. ౩౦

శా. ఈజాడం దిలకించు కేసరి నతం డీక్షించి శితాగ్రకరం
దేజీ నంటఁగఁ గొల్పి కల్పదహనోద్రేకంబు మున్నించుచే
నేజాము వ్మొన నింతనాటుటయు ఘూర్ణించె నృగద్వేషి క
ద్రూజాగ్నీశ్వరతుల్యవాలధికి నాందోళంబు పుట్టించుచున్. ౩౧

వ. ఇట్లు ఘూర్ణిల్లి యామృగతల్లజం బాబల్లెమునఁ నిఱుమగంబున దగయుట యు
నబ్బలుమగండు పాండిత్యంబునం దప్పించి వెనుకకు నూగుటయు నక్కంక
మెకం బొమపు దప్పి గొప్పుచు నలనంగం గ్రిప్పినప్పి యప్పురుషవతంసు
హంసరథదండచండం బగువాలంబునం గీలుమలంగి కొట్టుటయు నాదిట్ట
తట్టున నభిముఖంబుగ దాకొలిపి కరి వెరిం బరిపరియలు గా నాయుధంబు
నం జేయుటయు నాసటాలంబు తటాలున వెనుకకు నిగిడి తన్వెణికటి ప్రదే
శంబు చపేటంబున విపాటింప నాఘోటకంబు కైటభరిపునిపులసుదర్శన
స్పర్శంబు లగు వెనుగొరిజల నురుజవంబున నప్పంచాస్యంబు నాస్యంబునం
దన్నం దన్నుటయునుం గటకటం బడి పుడమిం బడి లేచి యేచి యమ్మహా
వీరంబు ఘోరంబుగ నెలవంకకు లంఘించి నెలవంకల మీఱు నోరికోఱల
నవ్వీరవరు నెడమప్రక్క నొక్కుటయు నక్కిక్కుమొగం బై యగ్గద్దరి పెద్దవడి
నార్చి యావృద్ధసింహంబు వదనగహ్వరంబున నలుఁగు చొనుపుట యు

నాకుటిలప్రచారంబు నాక్రూరాయుధంబు నురగంబుం గబళించు గరుడుని
కరణిం గొఱికి వేసిన రేసిన మగంటిమి నజ్జగదభినుతుం డొాలంబెట్టిన పట్టమ
యంబు వెఱికి పిఱికిగుండె లేక యాకేసరిం దెగవ్రేయ నుద్యోగించు సమ
యంబున. ౨౯

క. కవిసి మృగపతి ప్రసేనుని, నవశత నొందించి యతనిహయరత్నముఁ జెం
డి విడిచి కంఠాభరణము, నవలీలం గొనియె మాంసమని ముదమొదవన్.

వ. ఇట్లకుంఠితవిక్రమం బగు నాకంఠీరవంబు ప్రశాంతసంరంభం బై యాస్య
మంతకంబు నిజగుహాంతరంబునకుం గొని చనియె నంత. ౩౦

ఉ. ఆకడ కప్పటప్పటికి నర్ఘ్యమెయిం జనుఁగాన నాఁడ భ
ల్లూకవిభుండు వచ్చి యతిలోకపరాక్రమహారిఁ గేసరి
న్వీకునఁ జంపి తద్ధృతమణిన్ హరియించె ఘనాఘనంబు నా
భీకవనప్రియుం బొమవులీల నరాళకరాళచండిమన్. ౩౧

క. తనగుహకు స్యమంతకమణిఁ,గొని చనిసుకుమారుఁడ నడికొడుకున కొసఁగెన్
వనజాతప్రభవునితు,న్మునఁ బుట్టినబుఋక్షలోకముఖ్యుం డంతన్. ౩౨

సీ. ఆప్రసేనునిచర్య యంతయు నెఱిఁగి సత్రాజిత్తుఁ డాఁపులుఁ దాను వగచి
యెక్కడి మృగరాజ మెక్కడి మత్సహోదరవిమర్దనము రత్నంబుపోక
యెక్కటి యది యిది యెంతయు మురవైరి మాయాప్రపంచనిర్మాణమహిమ
మణిఁ దన కీకున్న మర్యాద లంఘించి బూమెలపోకలువోయి తనదు
తలఁపు సఫలంబు గావించె దానవారి, కన్యవిత్తాపహరణవిద్యానుషక్తి
కలిమి చాటుచునున్న దిగాదె ఘోష,యోషిదాలయరచితశౌర్యోల్లసనము.

గీ. తాఁ బ్రసేనుని జీవరత్నములతోడ,రత్నమునుబుచ్చికొన్నాఁడు రాధమగఁడు
చుట్టములలోన నిటువంటిసుళుగుగలఁడె, వెలుగు చేనెల్లమేసిన విధమువోలె.

క. అని యడలుచుండె నపుడా, జనవాదము నిండె సర్వజగతీస్థలిఁ జె
ర్వున నూనియ నెరసినక్రియఁ,బెనఁగొని నేత్రమున *నవిరి వెరిఁగినకరణిన్.

క. నిలయానిలవలయాహతి, జలనిధి యూటాడులీలఁ జక్రిమనము వె
గ్గల మపవాదభయంబునఁ, గలఁగె న్సర్వస్థభువనకంపముతోడన్. ౩౩

గీ. ఎట్టికృతులకైన నెవ్వారికేనియు, నియతిమహిమకతన నిందవచ్చు
శర్వమూర్తి యైనదుర్వాసునంతటి, వానిఁ బొాదువదే ప్రవాదశంక. ౩౪

*అయిర-మూ,

శా. చింతాతంతుపరీతచిత్తుఁ డగుచున్ శ్రీకృష్ణుఁ డాచందమా
ద్యంతంబుం దగువారితో నొడివి నిందాకర్దమక్షాళనం
బెంతే వేగ నొనర్పఁగాఁ దిరిగె లోకేశుండు దా నయ్యె నా
నంతర్వాణులు ధర్మరక్షణపరీక్షావ్యాససూక్తీక్షణుల్. ౩౯

చ. అలిగి హలాయుధాదులు తదర్థవిజృంభితసంభ్రమోగ్రులై
యలబల మాచరించుటయు నందఱ నొయ్యన మస్తరించె న
జ్జలనిధిశాయి నీతినడిసన్నబుధుల్ నడి వచ్చెనేనియుం
గలఁగక యుల్లముంటఁ దివఁగాఁ దలపోయుదు రాత్మధైర్యులై. ౪౦

క. వేదాంతార్థంబులు దను, వేదజ్ఞులు వెదకి నలుగువిధుఁడు ప్రసేనుం
డేదిక్కు చనియె వేఁటకు, నాదిక్కు ననడిచె వింత లచ్యుతునిగతుల్. ౪౧

సీ. గరుడకేతనశిఖాఘాతభీతిభ్రాంతి జలజాప్తుతేరిమోకులు వడంకఁ
జక్రనేమిక్రమప్రక్రియాపరిపాటి నిలయు నట్టిటిన స్ఫుత్తిరాఁగ
నిరుసులకొనలొత్తహరిదంతగజములు మొగములుస్రుక్కించిముచ్చముడుఁగ
గల్పాంతఘనసుహృత్స్ఫూర్తిన ఘోషంబుల దివి శబ్దగుణ మాటఁ జేటపఱుప
సైన్యసుగ్రీవమేఘపుష్పకవలాహకములఁబూన్పఁ జతుర్యుగఘటితకాల
చక్రమును బోలు తేరెక్కి చక్రపాణి, దారకుని కౌశలమ్ము చిత్తమ్ముగఱఁప.

గీ. ఎక్కి పరిమితపరివార మిష్టజనులుఁ
దగిన తెఱఁగునఁ గొలిచిరాఁ దనరె శార్ఙ్గి
త్రిపురములమీఁద నడతెంచు త్రిపురవైరి
సురలు భజియింప సొంపొందుసొబగుఁ దెగడి. ౪౩

శా. విధ్వస్తగ్రహతారకం బగుచుఁ బర్వెన్ ధూళి ప్రస్థానభే
రీధ్వానంబున వ్రక్కలయ్యె దిగిభశ్రేణీకటప్రాంతముల్
విధ్వాదిత్యులు తప్పఁగ్రుంకిరి మహోద్వేలాస్యరుట్ప్లవకం
బధ్వాచ్ఛాదన మాచరింప హరిసేనాటోప మేపారఁగన్. ౪౪

సీ. ద్వీపిద్విపాహితద్వీపధేనుకణ్ణాదిసత్త్వసత్త్వస్థితిజన్మభూమి
చక్రచాతకచాషచంద్రకిబకశుకీలోకలోకాధికోత్సేకకారి
శాండిల్యశౌనకశాతాతపశమీకకృతకృతకేసరవ్రతవశంబు
జటిజంతుఫలజంబుజంబీరవిరచితభానుభానుప్రవేశానవసర
మగుచు నందనంబు నగుచుఁ జైత్రరథంబు, డంబుమీఱి ఖాండవంబు నీన
డించు నొకవనంబుఁ గాంచెఁ గాంచనవర్ణ,నేత్రధారి శక్రశత్రువైరి. ౪౫

గీ. ఉప్పొంగడలిఁ జొచ్చునప్పయోదములీల, నీలవర్ణుఁ డింద్రనీలనీల
మైనకాననంబు నటఁ జొచ్చె ననుకూల, వాయులీల ఘటులు సేయఁబనులు.

గీ. అందు వెదకి వెదకి హరి గాంచె నొకచోట, హయను గూడ నిహతుఁ డగు ప్రసేను
మనసు నబ్బుసుపోక వనలక్ష్మి యుచ్ఛ్వాసశ్రేణంబుతో జయంతు వ్రాసినను గ.

సీ. నడుమ రెండుగఁ దున్న నమలి ఖండించిన సర్పంబుఁ బోలు నేజామఁ గాంచి
యొఱవాసి జమ్మిలో నుండి వెల్వడు కీలికీలఁ బోలెడు మేటివాలుఁ గాంచి
మణులంటు రోహణక్ష్మాధరం బన గంట్లు గలమేని పురుషప్రకాండుఁ గాంచి
పగిలిన మఱుదోసపంటితో దొరయంగ వదనంబు దెఱచిన వాజిఁ గాంచి
యసువు లెదవ్రచ్చికొనిపోవ నందు నొంట
నెగసి పోయెనొ యనఁగఁ దప్పగనరత్న
దత్తరత్నంబు లేమి తథ్యముగఁ గాంచి
యద్భుతము నొందె నయ్యద్భుతాద్భుతుండు. ౭౮

క. దీనికిఁ గారణ మగుపం, చానన మెయ్యదియొ యనుచు నరుఁగులు దానుం
దానవరిపుఁ డటుచని ప్రాణానకు నెరవైన మృగగణప్రభుఁ గనుచున్.

శా. ఈసింహంబు నృసింహదేవనిభ మం చే వింత నేప్రొద్దున
త్రాసాహంకృతిఁ గ్రాలు నీమృగపతిం బ్రాణంబులం బాపువాఁ
డాసుత్రాముఁడో దండహస్తుఁడో జలాధ్యక్షుండొ యక్షుండొ శ్రీ
దాసూనాస్త్రహరుండొ కాక యటు గాఁడా యన్యుఁ డప్పించునే. ౮౦

క. కాదేని జాంబవంతుం, డీదుర్గగుహాంతరమున నిరవై పరమా
హ్లాదమున నుండు నాతం, డో దీనికి హేతు వెద్ది యొకొ యూహింపన్.

వ. అని పరితఃప్రసారితనిరీక్షణుం డై పుండరీకాక్షుండు. ౮౨

క. వనితామణి నెమ్మదిఁ జొ, చ్చిన తత్ప్రియ భాషణముల చెలువున క్షితిఁ దూ
ఱిననఖములు గలశతధృతి, తనయుని చరణముల చొప్పు దాఁగనుఁగొనుచున్.

—శ్రీకృష్ణుండు పాతాళమున కేగుట—

సీ. నందద్దివానాథనందినీజలబిందుకందళిస్యందసంక్షాళితములు
(గోవర్ధనాచల) శ్రీ వర్ధనాధిత్యకాధాతురసపరిష్కారకృతులు
కాళియఫణిఫణాగ్రస్థలస్ఫుటమాణిక్యరంగాసంగినృత్యవిధులు
గురుపుత్రశరతప్తతరశరీరగోత్రా పుత్రవారుణసూక్తఫూత్కృతములు
నైన శ్రీపాదములకుఁ బ్రయాస మనక
మెలఁగుచొప్పున హరి యొక్కఁ డేగఁ దొడఁగెఁ

దేవనంబున సేన నాదెసనయునిచి
కలదె-కార్యాతురలకెందు గర్వభరము. ౫౮

చ. మణిహారణాభిలామరయమ్మానామనస్సుఁను గోపురాగ్రసీ
మణి యట నేగియేగి మణిమండితకుండలభోగభాగభృ
త్ఫణిపతివక్త్రభీమ మగుపర్వతగర్భము చొచ్చె రత్నభూ
షణఘృణిదీపమాలికలు సాంద్రతమఃపటలంబు ద్రుంగఁగన్. ౫౯

సీ. ఇంచుక చెవిసోఁకె నిసితంత్రపలుకుల నైఖరి యువ్వెత్తువట్టసరణి
నొకపాటిపొడసూపెయువతియుమగవాఁడునని యేర్పఱుపరాని యంగలతలు
కొంత వివేకింప గోచరం బయ్యెఁ బ్రాకారంబు లనియు నగర్లు లనియు
నగము నగంబు నిశ్చయము సేయఁగవచ్చె హాస్యరత్నరశ్మిప్రభాత్యతిశయంబు
లంత జవనిక దివిసినయట్లు తోఁచె, సర్వసౌభాగ్యభాగ్యప్రశస్తి పౌర
వరము పాతాళభూమినూపురము నొక్క, పురముగగనాగ్రదర్శిగోపురముహరికి.

ఉ. వాసవపట్టణప్రతిమ మై భవ మన్నగరంబు చొచ్చి ని
త్రాసవిహారహేల యదురాజశిఖామణి జాంబవంతు కే
లీసదనంబుఁ జొచ్చినఁ జలించిరి గొల్లలు వృద్ధకంచుకు
ల్విసరహోయె నూడిగపుతేమలచిత్తము మోహనస్త్రలై. ౬౦

శా. ఆలావణ్యము నావిలాసవిభవం బాధైర్యగాంభీర్యరే
ఖాలంకారవిశేష మాయెబగు నాయానాభిరామంబుఁ జూ
డాశ్రీన్ హాళి విరాళిఁ బెట్ట హరి బుద్ధిభ్రాంతమై నుద్రాంతమం
గేలీమందిరరీతిఁ జొచ్చునెడఁ గంకేళీద్వారేషికాకృతిన్. ౬౧

క. ఉద్దండవృత్తి నపుడా, మద్దులసడఁగించినట్టిమతకరి స్వామ్య
ట్సిద్దామవిద్యుదాళిన్, ఖద్దించుగృహంబు చొచ్చి కహాకహా నగుచున్.

సీ. శరదభ్రవేష్టిత తరుణచంద్రుఁడువోలె వెలఁదిపొత్తులమేను వెలువరించి
యఱచేతఁగొని పాదసరసిజాతము పికస్వరముఖాంబుజమున సారెఁ జొనిపి
తోయ్యలు లొయ్యొయ్య నుయ్యెల లూఁపనిద్రానందసౌభాగ్యమనుభవించి
రత్నకుడ్యాంతరప్రతిబింబ మీక్షించి బాలకాంతరబుద్ధిఁ బట్టఁదివిరి
బాల్యచేష్టల దాదికిఁ బ్రమద మొసఁగు
చున్నసుకుమారుమ్రోలఁ జూపొలయఁ గేలి

కందుకముగా నొనర్చినగగనరత్న
దత్తరత్నంబు దానవధ్వంసి కాంచె. ౬౦

గీ. మింటనంగారకుని మ్రోల మెలఁగుతరుణ,తరణిఁ గబళించు కేతువక్త్రంబు వోలె
శ్యామలాంగుని శ్రీహాసమాహరించె, డింభకుని మ్రోలనున్న కడింది కెంపు.

క. సురవారణ మంతఃపుర,సరసీగతరత్నరక్తజలజాతంబుం
గరమునఁ దెమల్ప నంచల, కరణిన్ బెగ్గిలిరి చంద్రకాదగహంసల్. ౬౧

క. స్త్రీభయముత్పాదించె ధ,రాధరపరిహారణాకరణారతుఁ డట్టిద యగా
స్త్రీభయమొదపంచుట ల,క్ష్మీభర్తకు నొంట రెంట సిద్ధము గాదే. ౬౩

సీ. కుచములువంచినఁ గచభరంబుఁ బిఱుఁదు వెనుకకుఁ దివియంగ వెకలులగుచు
మరలిచూచినచూపులురుభయగ్రస్తంబు లగుటయుఁ దరళించితాళ్లు లగుచు
నభ్యాసపరిచితి హాసంబు సోఁచి కేలూఁద వేటికి ప్రాగ్గి యున్నరనుచు
మందతఁ గఱచిన మదమరాళంబులు గూడి రాసేరమిఁ గుతిలపడుచు
నొకతెఁ బట్టఁగఁ బదురుగా నునడించి
చంచలాక్షులు జాంబవత్సవిధభూమి
గదిసి ప్రణమిల్లి ముఖచంద్రకాంతి మూఁగు
తమ్ములో యన హాసపద్మములు మొగిచి. ౬౪

సీ. పీలినెట్టెమువాఁడు బింబఫలారుణ్య తారుణ్యమున మోవి దనరువాఁడు
వెడఁదకన్నులవాఁడు విధుబింబసిభవిభాసిభవవిభ ముముఖప్రభలవాఁడు
రత్నకీలితనిజోరఃకవాటమువాఁడు మేఘసంకాశమగు మేనివాఁడు
మిగులఁ జక్కనివాఁడు జగతీతలాభోగగమన కారణచరణములవాఁడు
లావుగలవాఁడు మరుఁగన్న తేవవాఁడు
బెట్టిదపువాఁడు మిగులఁ జూపట్టువాఁడు
దేవ యెవ్వఁడో యొక్కఁ డేతెంచి యాస్య
మంతకము నాహరించెఁ గుమారుఁ డలుక. ౬౫

క. ఆతని గనుఁగొని భయపడి, తోతెంచితి మనుఁడు బుభుక్షుధూర్జటి రణక
ర్మాతతనేపథ్యకళా, ద్యోతితుఁడై విల్లుఁగొని విహూతాంగకుఁడై. ౬౬

క. పులిమీసలనెవ్వఁడో యు, య్యెల లూఁగఁగఁడంగె వానియదటున్ గిదటున్
బలముల్గిలముంజలమున్, గిలముం జఱువుత్తుఁగలనఁ గృతకృత్యుఁడనై. ౬౭

క. అనివచ్చితాఁకిహరితోఁ, బెనఁగఁదొడఁగె వానిదాఁకి పెనఁగెహరియు నా
పెనఁకువ శార్దూలంబులు, పెనఁగుట కంఠీరవములు పెనఁగుట యయ్యెన్.

— శ్రీకృష్ణజాంబవంతులయుద్ధము —

సీ. వాయెత్తి వెఱచుఁబో వారణసింహనాదంబులు విని సింహతల్లజములు
నురుమదప్రక్రియ నుఱుకుఁగ వెఱచుఁబో యశనులు వారల యార్పువినికి
వనగజంబులు వారిపెనఁకువ వీక్షించి కదలంగ వెఱచుఁబో గర్వరేఖ
వారలజవసత్త్వదారుణాటోపంబు గాడ్పులు నెఱిఁగనేఁ గదలవెఱచు
ననఁగ జాంబవంతుఁ డారుక్మిణీకాంతుఁ,డలరుముసలముల గదాయుధములఁ
బోరుపోగు చాలఘోరమై దీపించె, బలిని కేతనమునఁ బ్రబలమహిమ. ౬౯

క. మణి కీవె వ్వఁడ వనఁగా, మణి కేఁబో కర్తనఁగ మానకపెరిఁగెన్
రణ మది దిగ్వారణదా,రుణకర్ణజ్వరకృదుగ్రరోషారవమై. ౭౦

క. ఆహరియు భల్లుకేంద్రుఁడు, మోహాంధతఁ బెనఁగి రపుడు ముష్టాముష్టిన్
బాహాబాహిఁ గచాకచి, సాహసికత్వమున భువనచలనం బొదవన్. ౭౧

సీ. ఘోషయోషాకుచకుట్మలకాఠిన్యపర్యాయపరిపాకపారదృశ్వ
ముద్దామగోవర్ధనోద్ధృతప్రక్రియాపాండిత్యతాండవహిండితంబు
గ్రాహనవగ్రస్తకరిరాజగురుకుంభసముపలాలనకళాచతురతరము
భయభంగురాశ్రితభంగిభీతిత్యాగకల్పనాకల్యాణకల్పశాఖ
యైన శ్రీహస్త మసురలోకాక్షిపాత
ధూమకేతువు జాంబవంతునియురమునఁ
బూఁపుచక్కనదై హరి పూఁచెఁ దానఁ
దోలఁగె నజ్ఞానబంధ మయ్యెలుఁగుదొరకు. ౭౨

సీ. హరశిరశ్శశిరేఖ కనుగలఁగ బగుళోత్క్షిప్తయోఁబు పాదంబున నేఁటుపడియెఁ
దొలిపట్లునుంగేల నలుమోము లలరఁగఁ బొక్కిట నొకపట్టి వాఁడము దెంచె
నాదిగర్భేశ్వరి యై యెమ్ముక్కులనాఁగ యురముపై నిలిచెఁ బేరోలగమున
వెట్టవెగ్గును జలి నెఱుఁగు నస్త్రీనునఁ గన్నులపోఁడుపుమైఁ గానఁబడియె
గగనభాగంబు శిరసుపొంకంబుఁ జూపె, దిశలు చేతులచందమై దీప్తి మిగిలె
నేఁడు గాడ్పులు నూర్పులై మొనసెనఁగఁ, గృష్ణునకుభక్తలోకవర్ధిష్ణునకును.

శా. ఆమేటింగని భల్లతల్లజము సాష్టాంగంబుగా మ్రొక్కి యో
స్వామీ యాదవనాథ యే నెఱఁగనై సంగ్రామపాండిత్య ము
ద్దామాహంకృతి నాచరించితి నినుం దర్శింపలేనైతి మ
త్సామర్థ్యం బది యెంత యింతటనె నిస్సారుండనై తూలితిన్. ౭౩

క. ఇల నేడు బ్రహ్మకల్పం, బులు బతికితి భూమిదేవిపులిపిరి నై నా
యలవును బలముచు నీదగు, వలచేతికి లోకునమ్యో వనజదళాక్షా. ౭౫

ఉ. శ్రీస్తుతిపాత్రగాత్ర కృతచేష్టము మృత్తికపోలపాలివి
న్యస్తకురంగనాభిమకరాంకురసౌరభభాసితంబు నీ
హస్తము తిర్యగన్వయమునం దుదయించిన నన్ను నంట వి
ధ్వస్తము లయ్యె మత్సరితదర్పము లోయహపద్మనాయకా! ౭౬

సీ. అరణ్యాకాగ్నిహోత్రాంతరాయవిరామచతుర మెవ్వనిపాదజలజ మదియు
వంతకాతిథులైన యసురవంశజులకుఁ బాధేయ మెవ్వనిబాహుశక్తి
పాథోధిగాంభీర్యపర్యాయనైకల్యహేతు వెవ్వనిబాణపాతమహిమ
యాచంద్రతారార్కమసురసామ్రాజ్యంబు నెరిలో నిలిపి నెవ్వఁ డొసఁగె
దశముఖముఖాంబుజాతకాంతారఘోర, తుమారం బెవ్వని వాఁడి బాణవిద్య
యట్టిరఘుపతినిన్నుఁగా నాత్మఁదలఁతుఁ, బూతనాభూతసంహారి పురుషపుణ్య. ౭౭

దండకము. దేవా! సముగ్రానుభావా, విశుద్ధస్వభావా, సురయూధసేవా, భ
వానీశభాషాధిపస్వర్విభు ల్మున్నుగా నున్నవిద్వన్నికాయం బ్రినున్ భావింప లేర
న్నఁ బెన్నాటకం బైననీపాటనం బస్దమాను లున్నతిఁ దలంగలారే! బలారే!
భవద్భాగధేయం బమేయంబు ముసిన్నులెందాటుపాటన్నతం డీనిదాట న్నె
మొత్తవేమెత్తవే మందరాద్రిస్థసాటోద్భవ శ్రీతోడ నేఁగోల మిలనలిప్తి కాటం
కకైలాసకూటాగ్రకాదంబినింజేయు వేలీయు నేనూయునింగంబు నెరింబముగా
గ్రచ్చి కార్చిచ్చునుంబోని యచ్చిద్రిక్రాతైత్యనాథు న్నరున్మాకుముకోఁ బుట్టి
కన్పట్టుచుం బొట్టినైచేరి వైరోచని న్యాచకత్వంబున న్వేఁడవే మువ్వరములో
కంబుల న్వాఁడికోపంబుతోడం గుఠారాగ్రధారావహాకాళిరాదృ న్భజిం
పింపవే హైహయశ్రేణి నిర్ణీతిగాఁ జేయవే బాణపంక్తి న్నవం బెన్నుపాల
స్త్యవంశ్యాళి కెల్ల న్నరసాభీర సీమేర లేమందు మందాకినీజన్మహేతువంఘ్రి
కంజాత కంజాతగర్భుండ వై పుట్టి పుట్టించుచు న్సుసురాతొల్పనై పొల్పు
గల్పించుచుం బన్నగాకల్పవేషంబుతో శోషఁ బొందించుచున్ మించి లో
కంబు నేకాధిపత్యంబు నీనిత్యకృత్యంబుగా నుండు నీపండితత్వంబుఁ దత్తా
దృగైశ్వర్యగాంభీర్యమాధుర్యవంశంబు లే నెన్నఁగా నేర్తునే కూర్తునే
నీకు లోకేశ శ్రీకేశవా! కేశిసంహారకారీ మురారీ హరీ హావభావాభిరా
మా భవైకప్రియా భావనాతీత భిన్నాహితవ్రాత భీమప్రతాపా భుజంగాధి

రాష్ట్రల్ప భూతిప్రదా భేదదృగ్దూర దైతేయాన్నభుక్సేవధీ భోగభద్రాత్మ భౌ
మాంతకా భక్తనిస్సక్త భర్మాంబరా నన్ను రక్షింపు పక్షీంద్రవాహా. ౭౮

క. అని పొగడు భల్లుకాగ్రణిఁ, గనికరమునఁ గని కరమునఁ గంసారి నయం
బున మేను దువ్వె మేఘముఁ, దనకరమున సంస్పృశించు తరణియనంగన్.

గీ. హరికరస్పర్శమునఁ బావనాంగుఁ డగుచు
జాంబవంతుండు సంతోషజలధిలోన
మునిఁగి పులకితదేహుఁ డై మ్రొక్కి లేచి
పలుకు ముకుళితనిజహస్తపల్లవమున. ౮౦

క. జన్యస్థలి మానవహా, మాన్యమతి న్నిన్నుఁ దొడరి మద మేఁదితి మ
త్కన్యాపరిగ్రహంబున, ధన్యుని గావింపు నన్నుఁ దామరసాక్షా. ౮౧

క. అని తనడెందముకై వడి, ననుపమగంభీరతరము నతివిశదముసౌ
పెనుగుహకుఁ గృష్ణుఁ దోకొని, చనియె న్భల్లూకలోకచంద్రముఁ డెలమిన్.

సీ. హరిణలోచన లెల్ల నప్సరఃకాంతలు కలభూరుహము లెల్లఁ గల్పతరులు
సామజఘట లెల్లఁ జౌదంతికోదమ లుచ్చైశ్శ్రవంబులు సింధుజంబు లెల్ల
శుద్ధోదకము లెల్ల సిద్ధరసంబులు చింతామణులు మణిశ్రేణు లెల్లఁ
బురుషు లెల్లను దివ్యపురుష ప్రకాండులు హేమాబ్జకలితంబు లేలు లెల్ల
నిత్యకళ్యాణమయములు నెలవు లెల్ల, వైభవము లెల్ల నధిగతప్రాభవస్థి
తెలుఁగుమన్నినివీటికి జలజగర్భ, వాసవేశ్వరపురములు గీసవెలితి. ౮౩

ఉ. ఆనగరంబునందుఁ గమలాక్షుఁడు పౌరవధూదృగుత్పల
శ్రీ నిజదేహయష్టిఁ గనిసప్పుఁబట్టగుచాయఁ బూన్పఁ బా
దానతులై జను ల్గొలువ హాటకహర్మ్యమునందు రత్నపం
చాననపీఠి నిల్చెఁ బ్రభమూర్తియై ప్రవి వొల్చుచాడ్పునన్. ౮౪

శా. విద్యుద్వర్ణసువర్ణదండభృతము ల్విఁజామరల్పర్వె దీ
పద్యోతంబులు ప్రజ్వరిల్లె నమృతప్రాయంబులై యంబుము
క్పద్యామధ్యలగానము ల్నిగిడె నాపద్మాక్షుఁ డవ్వేళ సం
పద్యుక్తం బగు ధర్మమే యనఁ గను న్భాసిల్లె నుల్లాసియై. ౮౫

క. సకళత్రపుత్రముగ నా, సకలేశ్వరుఁ గొలిచి తత్పదంబున భ
ల్లుకనాథుఁ డమరె మధుమా, సకళాకమనీయతరుణసహకారరుచిన్. ౮౬

చ. కళలు భజింప వచ్చు శశికాంతి విధంబున నేగుదెంచె న
య్యెలువుల తేనియ ల్గ్రాఁగమలేక్షణుసన్నిధికి న్నభీజనా
వలి భజియింప జాంబవతి వజ్రమయాభరణౌఘశింజితం
బులు పదవమ్మ నీ వనుచు బుజ్జవమాఱఁగఁ బల్కునట్లుగన్. ౮౯

— జాంబవతీకన్యావర్ణనము —

క. మెఱుఁగుఁజిగురాకుమడుఁగులు, పఱచినవాఁడేమొ పద్మభవుఁ డంగనయి
య్యాఱకాళులు నిర్మించెడు, తఱి నందలియీనియలు గదా శుభరేఖల్.

గీ. అడుసుఁ జొరము కాల్గడుగ మే మంచున, న్నలినలక్ష్మిఁ దెగడునగవులనఁగఁ
గాంతచరణనఖరకాంతులు వెన్నెల, గాయుచుండు బహుముఖముల నలరి.

గీ. అతివ వ్రేళులు పిల్లాండ్ల నందమంది, పల్లవచ్ఛాయములమీఁద మల్లచఱచుఁ
గేలి నుపమానవస్తుజిగీష నేస్తుఁ, జేరి పెనఁగంగ నవి జగజెట్లు గావె. ౯౦

చ. మదనజయాంకకాహళుల మంజులతాగుణగర్వరేఖ యం
ద్దడుకులు చేసి బత్తళికలందలి కందళితప్రశస్తి గొ
ప్పిదమును వ్రెక్క త్రొక్కి పరబృంహితశాలివిశేషగర్భసం
పదయును బొల్లుసేసి నగు భామచిఱుందొడదోయి యాయతిన్. ౯౧

క. అతులితలావణ్యౌఘము, ద్వితయంబు ఘనీభవించువిధమున వికస
చ్ఛతపత్త్రపత్త్రనేత్రకు, సితపటఫేనములు దొడలు జిగిబిగి దనరున్. ౯౨

చ. తనదుపురాణచక్రమున దానవలోకజయంబె కాని యం
జనఘనవర్ణహస్తజలజంబున కింకిటమీఁద స్పర్శసం
జనితసుఖంబు గాంచి మణిచంద్రికలాలనలీలనంబు న
వ్వనితకటీరచక్రవిభవంబునఁ గల్గుఁగదా తదాదృతిన్. ౯౩

గీ. కమ్రలావణ్యసారంబుగరఁచి తెచ్చి, చెలువకటి సేయఁ దలువ నించినఁ బొడమిన
పోఁతకాలును బోలె నింపులు దనర్చు, నాభి గాంభీర్యలాభసన్నాహశోభ.

ఉ. కాళిమఁ జంద్రమఃకళలఁ గైకొని ధాత సగోరుహాక్షి వే
ణీలసితంబు మోము హవణింపఁగ నం దవశిష్టపుంగళల్
కాళిమ మధ్య మన్నభము గావున డాఁపఁగఁ బోలు రోమరా
జీలతికావళిత్రితయశిల్పము పేరిట నింతికౌనునన్. ౯౪

గీ. ఘనజఘనచక్రవిభమకౌశలమున, నింతికుచకుంభములు చేసి కంతుఁ డురక
యుబ్బ నెత్తినతదవకాశోదయంబు, కామినీమణిమధ్యంబు లేమితీఱు. ౯౫

మ. స్మరదంతావళకుంభపీఠములు సాక్షాత్కారముం జూపున
య్యరవిందానన చన్నుఁగొండ లగుఁ గాదా నూత్నకస్తూరికా
పరిమిశ్రాగురుపత్రభంగమ్మదజంబాలంబు గల్పించునో
వరహారావళి శుక్తిమౌక్తికపదత్వంబుం బ్రతిష్ఠించునో. ౯౭

క. హరినఖపదయోగ్యములుగఁ, బరమేష్ఠి సృజించెఁ గాన భామకుచంబుల్
గిరివరడింభము లనఁదగుఁ, గరికుంభము లనఁగరాదు కవిసూక్తులకున్.

చ. విధుడినరత్ననేత్రకర వేష్టనయోగ్యత కర్హమైన య
వ్విధుముఖిబాహుయుగ్మము వివృద్ధమదస్తనకుంభము ల్లహో
నిధు లని కాచియుండిన ఫణిద్వితయంబటుగాని దయ్యెనే
నధికతరస్వభోగలసదంచితకంచుకలబ్ధిఁ బోల్చునే. ౯౯

గీ. భూరిరత్నమయోర్మికంబు మృగనయన, కేలుకలశాంబునిధి వేలఁ గేలిసేయుఁ
జేతఁ బదివేలతరమైన సిరుల విల్తు, వీఁగువారలు సరకు గావింప రౌరుల.

గీ. పువ్వుఁబోఁడి గ్రీవ పోఁకబోదియగాన, నగవుపువ్వుఁబాళ లిగురు లోష్ఠ
నధరఫలము చాలనరుణిమ వహియించెఁ, బత్రలతలు పత్రభాతిఁ దనరె.

క. శ్రీకారములకు సతిక, ర్ణాకారంబులకు నొక్కటియన్వయ మగునేఁ
గాకున్నఁ గమ్మ లంటుట, చేకుఱునే యక్షరప్రసిద్ధియుఁ గలదే. ౧౦౨

శా. ఆరక్తాగ్రము లైనజాంబవతి నేత్రాంభోజములు ల్లన్యసిం
దూరాకారవిభాతసంధ్యగుచిఁ దోర్మూలరంజితాగ్రంబు నా
నీకేజచ్ఛదరేఖలం దెగడు రాణించుం దదాసక్తభృం
గీరూపంబు గనీనిక ల్వెనుచుచున్ శైలప్రచారంబులై. ౧౦౩

క. సురపొన్నమొగ్గవజ్రముఁ, బరువపుసంపంగిమొలికిఁ బట్టించి రతీ
శ్వరుఁడు సతిబొమ్మసింగిణి, నరిపోసినగతి సరత్న మగుముక్కలరున్. ౧౦౪

ఉ. తామర నీరుమోవ హిమధాముఁడునుం గళవచ్చి డిగ్గఁ దే
జోమహిమాభిరామ మగుచు న్నుదతీవదనంబు వోల్చు నే
మీమముకురంబుఁ బోవ దది మేనులఁ దేనియలందు రూక్షహా .
త్తామసుల న్గణింపరుగదా హరిఁ జేరినవారివారలున్. ౧౦౫

క. అలకాభిరామ మగుటం, జెలి కలరు లలాటరేఖ శ్రీదప్రభ బొ
మ్మలు పద్మమహాపద్మం,బులు మొగమున నిలువ నిడిన మొదలిటిలెక్కల్. ౧౦౬

క. ఆహారినీలములు గుణ, గ్రాహులు దామయ్యెనేనిఁ ద్రాస మఱిఁ దృణ
గ్రాహు లగుచు నా త్రిభువన, మోహనకచభరము శరణముగఁ జొరవలయున్.

గీ. సొబగునీలవేణి సుమనస్సమాసక్తి, యుతము నుత్తమాంగయుతమునగుట
వెన్ను నాశ్రయమున వేమాఱు నెఱిచూపు, భల్లూకేంద్రతనయ భావమునఁగ.

సీ. అకురు లానెఱు లామందహాసంబు లాముఖచ్ఛాయలు నామృదూక్తు
లాకటాక్షేక్షణవ్యాపారధారలు నాకరనఖరరత్నాతపములు
నానిస్తులస్తనాహంకారరేఖలు నామధ్యతానవం బాగభీర
నాభిసరస్థిరశోభితైవాలశంకాకారిరోమరేఖాప్రవృత్తి
యానితంబగరిమ యాయూరుసౌభాగ్య, మట్టె చిలుకతొడల యందచంద
మాశిరీషకోమలాంఘ్రితలస్ఫూర్తి, జాంబవతికి నిచ్చె జలజసూతి. ౧౦౯

గీ. నడకచూపు నెడల నాళీకపత్త్రాక్షి, గనియు హంసహరిణులగర్వరేఖ
వీరపత్నులెందు విపులతేజస్స్ఫూర్తిఁ, జూపు లెల్ల ఘనదీపితంబు. ౧౧౦

సీ. అడుగులకెంజాయ లన్నియు నూరిచి తెచ్చి కెంపులుగాఁగ గ్రుచ్చరాదె
ఘనజఘనాభోగగౌరవంబు హరించి పృథివీతలంబు గల్పింపరాదె
భారంపుగుబ్బల పసిఁడిక్రొమ్మించుల బంగారుగిరులుగాఁ బన్నరాదె
లపనలావణ్యలీలామోహనశ్రీలఁ జంద్రకోటులఁ జేసి సాఁకరాదె
కన్నుఁదళుకులవిద్యున్నికాయకాయ, విసరములకును ఘనపదం బొసఁగరాదె
కురులఁ బుట్టింపరాదె భాస్వదళిభృంగు, నిరుల నననింతి యెంతయు సిరుల మెఱయు.

శా. ఆకన్యాతిలకంబు దెచ్చి హరి కుగ్రారాతిసంహారికిన్
లోకస్తుత్యచరిత్రపాత్రుఁ డగు భల్లూకేశుఁ డర్పించె సీ
తాకాంతన్ జనకుండు రామునకు ధర్మాధీనశౌర్యోదయో
త్సేకప్రీతమనస్కుఁడై యొసఁగురీతి న్సత్యసంకల్పుఁడై. ౧౧౨

— శ్రీకృష్ణజాంబవతుల కల్యాణము —

వ. అప్పు డాభల్లూకవల్లభు నుల్లాసంబునకు ననుకూలంబుగ యదుతల్లజ కళ్యాణార్థం బాగుహాగృహరాజంబునఁ బ్రతిగృహంబును శోభనసంభారంబు విజృంభించె నందు. ౧౧౩

సీ. కస్తూరికాగోముఖములు * ధాత్రికిని గంధవతి యన్పేరు తథ్యముగఁ జేసెఁ
బురరమాసితనేత్రతరళప్రభలలీలఁ గలువపూఁదోరణంబులు సెలంగె

* గోముఖము=అలుకుట.

హరిఁజూడఁ దలలెత్తు నహివల్లభులఫణంబులు వోలెఁ గేతనంబులు చిగిర్చె
గృహదేవతోరులక్ష్మీసహోదరములై ద్వారస్థితాంశుమత్ఫలలు వొలిచె
వేణువీణాది వాద్యనిక్వాణ మెసగె
సారఘనసారమునఁ బట్లు చఱచి రింతు
లురగగృహకల్పతరువులవిరులు నెఱసె
నంగడులఁ బుణ్యాలగ్నంబు నపుడు గదిసె. ౧౧౪

క. అత్తఱిఁ బాతాళమునీంద్రోత్తము లొనరింపఁదొడఁగి రుచితశుభకృతుల్
పొత్తములు విప్పి చూచుచుఁ, దత్తాదృఙ్మంత్రతంత్రదర్శకు లగుచున్.

ఉ. వాసుకిముఖ్యు లౌనురగవల్లభు లింతులతో మురారివా
రై సకలప్రయోజనము లర్హగతిం బొనరింపఁ బూని ర
మ్యాసనపుత్రపక్షమునయందు గృహస్థపురంధ్రిరత్నముల్
సేసలు వెట్టి జాంబవతిఁ జేరి యొనర్చిరి భద్రకృత్యముల్. ౧౧౫

క. జలకమునింటికి నిజతను,ఫలకము పులకములు దాలుపఁగ హరి వచ్చెం
గులకములు గట్టి కాంతా, తిలకము లూడిగ మొనర్చు తెఱఁగున మెలఁగన్.

సీ. శేషసింహాసనాసీనున కొకయింతి యర్పించె నాణిముత్యాలగద్దె
హరిరుద్రజనకమహా నలికంబునం దొకతరుణి హరిద్రాక్షతములు వెట్టె
సకలరక్షకుఁ డైనస్వామికి నొక లేమ కౌక్షేయకంబు రక్షగ నొసంగె
నమరాభిషిక్త మౌనచ్యుతుశిరసున నెలఁతుక యొర్తు నూనియ ఘటించెఁ
గీర్తికర్పూరగర్భితాఖిలదిశునకు
నతివ యొక్కర్తె గందాన నటళ లిడియె
దృక్కృపాస్నాతనిజభక్తదేహునకును
హరిణనయనలు జలకంబులార్చి రపుడు. ౧౧౬

సీ. శిరసార్చి తడి యొత్తెఁ జెంద్రికపావడ నొక్కర్తె గోపాలయూథపతికిఁ
జంద్రికానిభశుభక్షౌమంబు లొక్కర్తె యొసఁగె సజ్జనపద్మభసళమునకు
నీరాజనావళి సారించె నొక్కర్తె దైత్యదావాగ్నికంధరమునకును
సురటిగా డ్పొక్కర్తె సరణిగాఁ బసరించెయదుసరఃకువలయాభ్యుదయమునకు
దానసింధురమునుబోలె ధవళజలజ
పత్రములుఁబోలె వైద్యుతప్రభలుఁబోలె
రాత్రి పవనంబుచేఁబోలె రహివహించె
మాధవుఁడు భక్తసహాకారమాధవుండు. ౧౧౭

సీ. పూను మీఁకహ్లారపుష్పదామము మాకుఁ బీలినెత్రెము లేదు క్ష్మాళియారి
భరియించు దాడిమీఫలకమాలిక మాకు గురివెందసరులు లే వురుగుణాఢ్య
సాతుము కాశ్మీరచర్చ మేనున మాకు రాధమైపూఁత లే దోధృతారి
కట్టుము కలహంసకలితనేత్రము మాకుఁ బసుపుఁబచ్చడము లే దసురవైరి
భక్తులము గాని యడవులఁబడిచరింప, శక్తులముగాము మేమంచుజాంబవత్యు
మారినెచ్చెలు లాడంగ శౌరి నగుచు, వివిధనేపథ్యసౌభాగ్య మవధరించె.

వ. జాంబూనద సమానద్యుతి యగు జాంబవతికినిం బుణ్యాంగనా జనంబులు పరిణయోచిత శృంగారంబులు గావించి రంత నాసద్యోభావివధూవరులు విద్యోతమాన విధూపలఫలక కలితంబును లలిత ముక్తాఫల లలంతికావందన మాలికాకాంతంబును నై సకుటుంబంబుగ నవతరించిన విధుమండలంబు విధంబునం బుష్కళం బగు కళ్యాణచతుష్కంబునందు ధవళపుష్కరంబు నలంకరించు మధుకరీ మధుకరంబుల విభవంబు నభినయించి రభిమతప్రదాత యగుజామాతకు భల్లూకపతి యుల్లోకతరానంద తరంగితాంతరంగుండై ధారాప్రధానవిధానంబు ను మధుపర్కాచారంబు ను నాచరించెఁ దదాస్వాదనం బాదామోదరునకు ఘోషయోషాగృహా కుటీర గోరసపానంబును దలఁపించె నప్పుడు. ౧౨౧

క. నీరాజనపత్రంబుల, చేరాజీవాక్షు లుల్లసిల్లిరి నవమే
ఘారంభజనితరత్నాంకూర లగు విదూరధరలకుం బ్రతి యగుచున్.

క. హరిణీనేత్రకు హరికిని, దెర నడుమ నొనర్చి రపుడు తెలివలు సిరికిం
బురుషోత్తమునకు నంబుధి, తెరఁ బెండ్లి ఘటించు సలిలదేవత లనఁగన్.

గీ. తండ్రి యుపదగఁ జేయు-చో దానవారి, కాంతి సుత నేత్రశుక్తినాకంఠముగను
గ్రోలియును దెరయడ్డంబుగొల్పుటకును, బాలపతిఁజూచుతహతహంబల్లటిల్లె.

క. తెరచాటున నుండిన న, య్యిరువురడెందములుఁ జనుఁగనేసె మరుఁడు ద
చ్ఛరములను గాన రా దటఁ, దొరిగెఁ జెమటపేర నరుణతోయకణంబుల్.

క. తెరఁ దివిచినఁ బక్ష్మన న, య్యిగుర్పరచూపులును గలసి యిదియదియనరా
నిరసావేశంబునఁ జొ, క్క రభసమున లజ్జ మరలఁగాఁ ద్రోయించెన్. ౧౨౬

గీ. మధుకణాస్నాతమైనపద్మంబు రేకు, ధార్తరాష్ట్రంబు ముక్కునఁ దడవుకరణి
బాలికామణిచెమరించుకేలు దొడికె, నీలవర్ణుండు రక్తాబ్జనిభకరమున.

క. కేలుం గేలును బతిపతి, గీలింపఁగ నేయు మకరకేతనుబాహా
నాళంబు కండెవట్టిన, నాలో రతి పువ్వుఁ దేనెయంటునఁ బిసుకున్. ౧౨౮

క. ఇరువురకుఁ బ్రేమబంధము, లురలకయుండఁగఁ గూర్చు నొఱపుమరఁగ న
య్యిరువురకొంగులు ముడిచిరి, సరసులు బాంధవులు నైన సాధ్వీజనముల్.

క. ధరణీధర మెత్తిన తన, కరమునకుం గంపభరము కసువ్రేఁగుగ న
య్యరవిందవదనకంధర, ధరణీధరుఁడు గట్టెఁ బసిఁడితాళీ హాళిన్. ౧౩౦

క. కాలాతిదీర్ఘ మగున, త్తాళి నరాళాలకామతల్లిగళము ల
క్ష్మీలలిత మయ్యె రత్నపు, మాలిక సుట్టిన రమారమణుశంఖ మనన్. ౧౩౧

చ. నిను నినుఁ దల్లి దండ్రి యని నీతి దలంపక యేఁచుచున్న యా
మనసిజుఁ బాసి వచ్చితిమి మమ్ము దయామతిఁ బ్రోవుఁ డంచు నా
యనవిలునారి రెండుదెగ లై కరపద్మమునం బెనంగె నా
వనితకు శౌరికిం దగు శివప్రదకౌతుకసూత్రబంధముల్. ౧౩౨

చ. జిలుఁగున వస్త్రఘూలితము సేయఁగ రాలు పసిండిముగ్గు వె
గ్గలమున బాహుమూలతలకాంతులు గుప్పసముం బిగిల్చి రాఁ
గలకలఁ గంకణక్వణనగర్వ మఖర్వముగా వలగ్న మ
గ్గలముఁ గృశింప నింతి నిజకాంతుని చేఁతలఁ బ్రాలఁ దేల్చినన్. ౧౩౩

క. కలశాబ్ధి వీచిజలకణ, ములఁ దడిసిన కల్పభూజమున కెన యయ్యెన్
దలదరవిందదళాక్షుఁడు, మలయజదరహాస పుష్పమంజరులజడిన్. ౧౩౪

వ. అప్పుడు హోమకృత్యంబును బ్రవర్తించి కన్యాకుమారు లంగనాకరా
ర్పిత కనకాసనంబునందు ధర్మంబు నధిష్ఠించిన లక్ష్మీవిజయంబులయోజ రా
జిల్లి రాలోన. ౧౩౫

సీ. పావ బెట్టు ముంచిన సవిభాంగనలు గాన రనుబుద్ధి నాభిముఖ్యము వహించి
యొండొరుఁ గదియంగ నొత్తర వెట్టినో కంతుఁ డనఁగ వ్యాజకలనఁ గదిసి
మఱపుల బెరసిన మరలింప లేకయు బాలిశదృష్టుల బలిమిఁ ద్రిప్పి
యనలంబు నోర్వక యన్యోన్యమును జేరఁ బాఱిన క్రియ మిథస్స్పర్శనొంది
స్వేదముల దోఁగి పులకల విఱ్ఱవీఁగి, కంపములఁ గుంది స్తంభసంగతుల డింది
హోమ మొనరించి రవ్వేళ నొకవిధమున, లోలలోచనయు నబ్జలోచనుండు.

క. సతతస్నేహము రత్న, క్షితిధరకూటాంచలములఁ జిలికెడుకరకా
వితతి యనఁ గనకవస్త్రా, న్వితుఁడై శిఖిశిఖలఁ జక్రి వేలిచె లాజల్. ౧౩౬

క. పలపలని మొగులుఁ దెరలో, పల నింపుఁ దనరు శశియుఁ దోఁచుపగిదిని విభుఁడున్
జలజాతాక్షియుఁ దోఁచిరి, తొలితొలి ధూమాంకధూమధోరణి నడుమన్.

క. హెచ్చిన చెందొవకొలఁకు, న్మెచ్చు మెయిం జుట్టుహంసమిథునము సరిరా
నచ్చతురమతులు దిరిగిరి, విచ్చినశిఖ లడరు నాహవిర్భుజు చుట్టున్. ౧౩౯

సీ. శార్ఙ్గయోజితశాతశరపుంఖసంఘాతనిర్భరాకర్షణోన్నిద్రతరము
లూధస్యధారామహోదగ్రధేనుపయోధరదోహనోద్యోగకృతులు
గోపికాకుచశాతకుంభకుంభకఠోరచూచుకలాలనశోభనములు
సాత్యకిప్రముఖేష్టజనసహద్యూతాగ్రశారికాశీలనచతురములును
నైన హస్తాంగుళంబుల యాదవేంద్రుఁ, డతివ... ... ...
... ...మునఁ దనలోచనముల, నగవు గదురంగఁ బది వేలునగఁగ నెమర.

గీ. తారు నిల్పినట్టివారలు నొక్కొక్క, వేళఁ బని ... ...
... ... దానును, ధ్రువవరప్రదాయి ధ్రువునిఁ గాంచె. ౧౪౧

స్రగ్ధర. సూక్ష్మంబుల్లాక గానస్ఫురణనమృతవృష్టుల్ ప్ర
... ... నలగుచు బాలామిళత్పార్శ్వలాచుం
బక్ష్మాగ్రానమ్రభావప్రకటిత సుషమల్ పారపారీణబాధుల్
... ... రాన్నేడితోక్తిన్. ౧౪౨

సీ. "పుత్రవాన్ భవ"యనఁబూనిమస్తముఁగన్నతండ్రియాటకునుసాధ్వసమునొంది
"కనకవాన్ భవ"యనఁగాఁబోయి యాదిలక్ష్మీవల్లభుం డని శంకమలఁగి
"యారోగ్యవాన్ భవ"యనఁ బన్ని భవరోగవైద్యుండు గావున... ...
"ధర్మవాన్ భవ" యనఁ దలఁచి ధర్మస్థాపకుం డితం డౌనని కుతిలమంది
వెదకి తా రెద్ది గలుఁగ దీవింపఁ గడఁగ,
నొకవిధంబున దీవించి రుర్విదివిజు, లగ్రవర్ణశ్వపారగాఢాత్ము లగుచు. ౧౪౩

క. మామకునుమ్రొక్కె నల్లుఁడు...
ప్రేమమునఁ గౌఁగిలింపన్, బూమెలదేవరకు నెన్నిపోకలు గలవో. ౧౪౪

వ. ఇట్లనన్యసామాన్యసంపన్ను లగు నాదంపతులు (వృద్ధ)జనంబులకు నభివం దనంబు లాచరించి తదభినందితు లై రంత జనార్దనుండు రక్తార్ద్రం బగుబలీవర్దచర్మ(ంబున) గజాసురాజినోపరివిరాజితుం డును గోత్రపెంఢ్లి కొడుకును నైన దక్షిణామూర్తి ననువర్తించె నప్పెండ్లి నాలుగుదినంబులును నభీష్టాన్నభోజనంబులను విశిష్టపూజనంబులను గంధతాంబూలోపలాలనంబులను విచిత్రచేలనంబులను విహారంబు లుదారంబు లయ్యె నంతఁ జతుర్థహోమానంతరంబున భల్లూకలోకవల్లభుం డల్లునకు నరణం బొసంగం దలంచి,

—। జాంబవంతుఁడు కృష్ణునికిచ్చిన హారణసామగ్రి ।—

సీ. త్వష్ట మున్నరుణాంశుఁ దఱిమెన నిడ రాలు తేజంబుచేఁ జేసి తీఁడి తెచ్చి
బ్రహ్మకు నిచ్చె నా బ్రహ్మయుఁ బుత్త్రుండ నగుట నన్నెంతయు నాదరించి
భావికాలంబునఁ బని చాల నున్నది యోవత్స దీని నీవునుపు మనుచు
నా కర్థి దయచేసి నాఁ డిది దీన నే రామరావణరణరభసవేళఁ
జెండి చెకబొక లాడితి దుండగంపు, సోఁకుమూఁకల జగమెల్లఁ జోద్య మంద
ననుచు జామాతకునొసంగె నచ్ఛభల్ల, భర్తయొకఖడ్గమతుల ప్రభావయుతము.

మ. ఇది శుద్ధం బిది సిద్ధయోగ్య మిది చిత్తేష్టార్థసంధాయకం
బిది లక్ష్మీకర మీవు గొమ్మనుచుఁ దానిచ్చె న్నుతాభర్తకు
న్నది నుప్పొంగుచు జాంబవంతుఁడు నిశానాథప్రభాపూరముం
బొదువంజాలిన మొక్కహారము జగత్పూర్ణప్రభాధారముల్. ౧౪౭

ఉ. భోజనపాత్ర మొక్కటి యపూర్వము పర్వతధారి కిచ్చె నం
భోజభవప్రసూతి యది భోజనవేళఁ దలంచు భోజ్యముల్
యోజనసేయఁ జాలు నది యోజనమాత్రవిసారి కాంతి వి
భ్రాజితగారుడాశ్మవిసరస్థగితంబు విషాపహారముల్. ౧౪౮

చ. ఇది గరికంటిగానిరుచి నింపగు మాయుట లేదు భూతల
త్రిదివభుజంగసద్మములు దీనఁ గనుంగొనవచ్చు దానవ
త్రిదశులకైన లే దిది మదీయతపఃఫల(లబ్ధ)ముంచు న
మ్మదుకఁ డొసంగె నల్లునకు ముత్తెపుటద్దముఁ బెద్దసేయుచున్. ౧౪౯

సీ. చదివెనా యిది బ్రహ్మసభలోనిమునులచిత్తంబులకును నపత్రప యొసంగుఁ
గైలాసపతియింటిగాణలనేనియుఁ బాడెనా యిదియె కీర్తులుపఁజాలు
భాషించెనాయిదిపలుకుఁదొయ్యలి మొనమూఁగయెవదనంబుమూసికొనును
నయశాస్త్రమిది దెల్పెనా బృహస్పతిశుక్రసర్పాధిపతులైన జలదరింతు
రిది దశాననకాంతకు నిచ్చు ముదము, నరమయిది దెచ్చియున్నిచ్చె జనకసుతకు
నా కెమశ్సతి కిచ్చె నీయనుఁగుఁజిలుక, నేలికొమ్మది హరి కిచ్చె నెలుఁగుఱేఁడు.

క. ప్రళయవ్యథకోర్వక యబ్బలిసద్మమునందుఁ గాఁచు భాస్కరకిరణా
బులువోనిదివ్యమణు లా బలివైరికి నిచ్చె మాను బహుమానముగన్.

మ. తలపూవాడక దీని నెక్కి సమరాంతర్వీథులన్ గెల్వుల
చ్చలఁ జూఱలుగొని తెచ్చు రావుతుఁడు తేజోలాభము ల్గాంచు భూ

తలను న్నాల్గుచెఱఁగు తేలు నని చంద్రజ్యోత్స్నయుం బోని త
త్తళి నిచ్చె న్నగచారి చారణసురస్త్రీణస్తుతఖ్యాతికిన్. ౧౫౭

సీ. కరటస్రవద్దానకర్దమనిమ్నయందధోరణీకల్పితదుర్దినంబు
దంతకుంతామేయధాళధళ్యనికాయకల్పితాకాలికకౌముదీక
ముదుతరక్రోధోగ్రతరనేత్రరోచిర్విభార్చితఫణిరాజపాటలిమను
నీలగాత్రాధిక్యనిర్జితనీలాచలేతరభూమిధరేంద్రజాతి
నైనయొకహస్తిఁ దెచ్చి దైత్యారి కిచ్చె,భల్లుకస్వామి దాన నబ్బల్లిదుండు
కువలయాపీడపునరుక్తిసవి మహోద్భ,తాభ్రవిభ్రగ్నతరచిత్తుఁ డయ్యెనపుడు.

సీ. మలయానిలంబు వీరలయూర్పులఁబోలుఁ జిలువ లెంగిలిసేయఁ జేరవేని
గలువలవిందు వీరలమొగంబులఁబోలు దక్షాధ్వరధ్వంసి తన్నఁడేని
జలజాతములు వీరిచరణాబ్జములఁ బోలు రవ్యస్తమయపీడ రాయదేని
గంధసారము వీరిగాత్రగంధముఁబోలు ఱాపపుఁగోఁతల ప్రయ్యదేని
ననఁగ నుపమల కుపమలై యతిశయిల్లు, పల్లవకృపాణకరవాలపల్లవములు
వల్లవేంద్రున కిచ్చె నాభల్లుకంబు, దేవతాస్త్రీల నేలెడు తెఱవపిండు. ౧౫౮

గీ. ఇది విధాతృదత్తమిది యమానుష మిది,తలఁచు నెడల కరుగు గెలుపులిచ్చు
ననుచు నొకరథంబు హర్యక్షతురగంబు, హంసకేతనంబు నతఁ డొసంగె

క. చాపం బొక్కటి యిచ్చె, గ్గోపాలున కచ్ఛభల్లకులపతి విజయా
టోపప్రదంబు గత్నక,లాపాలంకృతము భువనలాలనపరమున్. ౧౫౯

సీ. ఇది దాల్చువీరున కెడ'దప్పి జనియించ దరులతోఁ బోరంగ నాహవమున
హరివిరించులహేతు లరిదైన నిది దాఁకి యుత్పలక్లిబత నొంది డిందు
నిది లోహమయముగా దెల్లవేల్పుల తేజములు గొని కావించె జలజసూతి
బేతాళపన్నగప్రేతభూతపిశాచభయముల నిది పాఱఁబట్టఁ జాలు
దీని దొడి నేను గల్పాంతదీప్తభాను, భానువుల వేఁడి యాఁగిప్రాభవముగంటి
ననుచు నొకవారవాణమయ్యల్లునకును,రామభక్తుండు ప్రేమానురక్తినొసఁగె.

వ. మఱియుఁ గఱియవేలుపునకు నాళీకభవప్రభవుం డభిమతార్థంబు లొసంగి
జాంబవతికిం దదధికం బగునరణం బిచ్చి యచ్యుతునింగూర్చి కూఁతు నను
పఁగ నంగవించి కన్నీరు నించి. ౧౬౦

— జాంబవంతుఁడు పుత్రికి బుద్ధులు గఱపుట —

గీ. తెఱవ పాతాళమాణిక్యదీపకళిక, రమణి కందర్పధాటీపురఃపతాక
బాల భల్లూకకులసౌధధర్మకలశి,యనఁగఁ జెలువొంది వెలసితి వబ్జవదన.

ఉ. అట్టితెఱంగు గాదు సకలాధికుఁ డైనమురారికేలు చే
పట్టితి రుక్మిణీప్రముఖపద్మదళాక్షుల కెక్కు డైతి వో
పట్టి పతివ్రతాత్వపరిపాటిఁ గులద్వయవృద్ధిహేతు వై
పట్టము గట్టుమీ భువనపావనకీర్తివిలాసపూర్తికిన్. ౧౬౦

సీ. ప్రాణవల్లభుఁ డెంతభక్తి గావించిన నంతకంతకు వినయము వహింపు
సవతులగుణరూపసౌందర్యములఁ గాంచి సుళుగులు వన్ని యసూయపడకు
మత్తమామల నెమ్మి నారాధనముచేసి వారలోసంగుదీవనలు గనుము
స్వాతంత్ర్యమున నీవు వారల కర్థంబు లీకు మించుక యైన నిల్లుమొఱఁగి
కొలువు మిలువేలుపుల నిష్ఠ దలకొనంగ
శీలతాచారపరిశుద్ధచిత్త వగుచుఁ
బుత్త్ర పౌత్త్రాభిలాభవిస్ఫూర్తిఁ బొందు
మిందుముఖులందు విఖ్యాతి నొందు తల్లి. ౧౬౧

వ. అని బుధ్యుపదేశపూర్వకంబుగా నాయిందుముఖ్య శిబికారూఢం జేసి యా రూఢయౌవనలావణ్యతారుణ్య లగుచిగురుఁబోండ్లం గూర్చి యనిచె నను చుటయు నయ్యిందుముఖి ముకుందసమన్విత యై సేనాబృందంబు గొలువ నిజపురంబు నిర్గమించె నామార్గంబున. ౧౬౨

గీ. భద్రమూల ముదగ్రసుపర్ణయుతముఁ, విపులఫలదాయకంబు నై విబుధతరువుఁ
బోలు రథ మెక్కె వేదాంతజాలపంజ, రాంతరాళశుకంబు ప్రోత్సాహంచితముగ.

క. హరిగలవారలు నడచిరి, హరియిరుగెలఁకులఁ బురాణహరిఁ గూర్మి పరి
స్ఫురితము లై చనుమానుష, పరికరములు గొలుచుపగిది బహుభాగతులన్.

గీ. గడలపౌఁజు నడిచెఁ గంసారి యిరుగడ, వానకాళ్ళతోడి వారిదంబు
లింద్రుఁ గొలుచులీల నెసకంపుటార్పులు, కుటిలజటిలవజ్రఘోషణముగ.

క. బలువిండ్లవారు వొదివిరి, బలిబంధను నతఁడు పవనపాతానతవం
శలతాప్రత్యంతనగా, వలివృతకులపర్వతంబు వడువునఁ దనరెన్. ౧౬౬

క. ధళధళదసివల్లికలన్, జళిపించిరి కృష్ణుఁ గొలుచుసద్భటవృషభుల్
మలయానిలచలితోత్పల, దళములు గలకొలఁకు లనఁబొదలెఁ దత్తనువుల్.

సీ. అర్కాంశులఁ జెమల్చునబ్జంబులును బోలె వేత్రలతాహస్తవిభవ మడర
రవళిసేయుమరాళరాజంబులనుబోలెఁ గమనీయబిరుదశంఖములు మొరయ
నలినచ్ఛదంబులు చలియించుటయుఁ బోలె సమదవారణకర్ణచలన మలరఁ
బొరుగు బేడిసపిండు పుటముగొంటయుఁ బోలె జవనహయంబులు చౌకళింప

రాజదంభోజరాజపరాగరాజి, పోలెఁ బెందూళి దిక్కుల మూసికొనఁగ
సకలభూచక్రకూలంకషంబు లగుచు,నందనందనవాహినుల్నడువఁదొడఁగె.

చ. హరిరథరేణు వత్తటిఁ బరాసుతఁగన్న ప్రసేనుమీఁదఁ ద
త్తురగముమీఁదఁ బర్వుటయుఁ దొల్లిటియట్ల సజీవభావముం
బొరయుట గల్గె నత్తెఱఁగు పూర్వమునందు నహల్యశాపసం
జ్వరము నడంచు రాఘవప్రచారము దూరము సేయకుండునే. ౧౬౯

క. హరిహృతజీవము బుషే, శ్వరహృతరత్నంబు నిచ్చి సత్రాజిత్సో
దరు ననిచె గురుకుమారక, వరపునరుజ్జీవకుఁడు వరదుం డగుచున్. ౧౭౦

—కృష్ణుఁడు జాంబవతితో నిజపురమునకు వచ్చుట—

క. వెన్నెలతోఁ జుక్కలతో, వెన్నెలవేలుపు వెలుఁగువిధమున నడచె
న్వెన్నుఁడు జాంబవతి యుఁ దా,ను న్నిబిడము లైనవాహినులు సేవింపన్.

సీ. మిహికాదిశాయ   సమాక్రాంతలజ్జ
స్త్రీతృసారథిసూనుసామీప్యపన్నగి యవిచారయోగరాజార్థనీతి
...   .
యనఁగఁ దగు జాంబవంతుగుహాంతరమున
డించి వచ్చిన యదుసేనఁ గాంచి చంచ
లించు ద్వారక నలరించెఁ బంచవిశిఖ
జనకుఁ డేతెంచి సంతోషజనకుఁ డగుచు. ౧౭౨

సీ. తనచక్రచక్రమిత్రప్రభావలిచేత వదనాంబుజంబుల వాడు దేర్చి
తనపాంచజన్యచంద్రవినూత్నచంద్రికఁ జక్షురుత్పలములఁ జలువఁ దనిపి
తనవైజయంతికాదామసౌరభముల సకలాంగముల బడలిక లడంచి
తనయురశ్చిహ్నకాదంబినికాళిమ వెలవెల్లఁ బొల్లు విరియఁ దట్టి
నిజవిరహభీతహృదయుల నిఖిలబంధు, గురుసహోదరముఖ్యులఁ గుస్తరించె
భల్లుకాధీశనందినీప్రాణభర్త, యార్తరక్షణదక్షదక్షైకకర్త. ౧౭౩

ఉ. వారిజనాభుఁ డీకరణి వచ్చుటయుం బురివారలెల్ల మా
యూరము వారిదంబు గని యుబ్బుగతిం బురివిచ్చి యాడి రా
శౌరియు మేరుశైలసమసారభుజాంచలపీఠిఁ దాల్చె భూ
భారముఁ బూర్వధారఁ బరిపాండురకీర్తిసుధానిధాన మై. ౧౭౪

మాలిని. సకలభువనయోషాసాంద్రలావణ్యపోషా
ధికశతధృతిపాత్రిన్ దివ్యతారుణ్యగాత్రిన్

వికచకమలగంధర్ విభ్రమస్ఫూర్తిసంధర్
మకరధ్వజయుఁ డేలెర్ మన్మథక్రీడఁ దేలెర్. ౧౭౫

సీ. మధురాధరాధర మాధవప్రియ యయ్యు మరుకేళిఁ జెమటలమంచుగురియు
శైవలాలకజాల చక్రిలాలిత యయ్యు నెత్తావితేన్మొర నిర్వహించుఁ
గురువిందనిభదంత హరిమనోవశ యయ్యు లేనడ మత్తేభలీలఁ జూపుఁ
గిన్నరోపమకంఠి కృష్ణపాలిత యయ్యు నెమ్మోము తెలివి వెన్నెలలుగాయుఁ
గనకగౌరాంగి వామనవనిత యయ్యుఁ
బొడవుసూపు సపత్నులపొంక మడఁచి
స్రష్టకును మన్మరాలంట జాంబవంతు
కూఁతు రెటు లుండె నేనియుఁ గొదవ గలదె. ౧౭౬

చ. తరుణి నితంబచక్రముకతంబునఁ జక్రియుఁ గృష్ణుఁ డింతికం
ధరమున శంఖహస్తుఁడు మదావళిగామిని కన్నుబొమ్మ క్రొ
మ్మెరువున శార్ఙ్గియు న్భువనమోహిని జంఘలపొల్పుచే గదా
ధరుఁడును నయ్యెఁ గాక కలదా యభిధాన మనాదిమూర్తికిన్. ౧౭౭

క. ఈకరణి మదనభరణ, శ్రీకి స్తుతియైన విభునిచిత్త మెఱిఁగి భ
ల్లూకవిభుతనయ యొకనాఁ, డేకాంతంబున ముకుందు నిట్లని పలికెన్.

ఉ. తామరసాక్షునాభివెలితామరఁ బుట్టిన సర్వదేవతా
గ్రామణిమన్మరాల నన గౌరవముం దగి యచ్ఛభల్లుక
స్వామితనూజనై భువనశాసి నినుం గడు వాసిఁ జెందితి
నోములు నేను నోఁచుక్రియ నోఁచిరె యెవ్వరు నివ్వసుంధరన్. ౧౭౯

ఉ. కట్టితిఁ బట్టుఁబుట్టములు కాంచనరత్నవిభూషణావళుల్
వెట్టితిఁ జేయి మీఁదుగను బెట్టితి బంధుల కీప్సితార్థముల్
చుట్టితి దిక్తటంబుల యశోలతికాకృతి కౌముదుల్ తుదల్
ముట్టితి భాగ్యసంపద నమోఘభవత్కరుణాగుణంబునన్. ౧౮౦

క. దంతరుచికోరకంబు న, తాంతాంగుళిపల్లవంబు దరహాస్యఘనసం
క్రాంతము నగుసంతానము, సంతానము దీని నా కొసంగవె నాథా. ౧౮౧

సీ. ఋణదారుణవ్యథారుణభానుఁ గబళించుతమము పుత్రకునిమ స్తకముకప్పు
సంతోషరసనుధాజలరాశి నుబ్బించుపర్వేందుబింబ మర్భకునివదన
మన్వయాంబుజషట్పదాలాపలీలలు బాలకుజిలిబిలిభాషణములు
పితృమనఃకల్పకక్షితిరుహాగ్రమునకుఁ బువ్వులు పసిబిడ్డనవ్వుపసలు

నిఖిలబాంధవదృక్పద్మ నీడచూచు, నద్దములు చిన్నిపాపని ముద్దుమోము
లధిప సంసారసౌఖ్యంబు లనుభవింప, వారలకుఁ గల్గవలదా కుమారకలిమి.

సీ. తనుసంభవుండు యౌవనవనచ్ఛేదకుఠారాంచలం బైన గౌరవంబ
యాత్మజాతుండు గాత్రార్థిని ర్భేదనమందరం బైన నానందకరుఁడ
సుతుఁడు వక్షోరుహక్షితిధరకాఠిన్యటంకాగ్ర మైనఁ బ్రేమాంకురంబ
బాలుండు పతిరహఃకేళీనిరసనైకహేతుభూతుం డైనఁ గౌతుకంబ
తల్లికిని నేడుగడయుచు దారకుండ, జననికిని బట్టి తనుతాపచోదనంబు
గాన నా కిమ్ము సంతానదానలాభ, మాశ్రితావనకృతదీక్ష యంబుజాక్ష.

— కృష్ణుఁడు సంతానమునకై కైలాసమున కేగుట —

క. అన విని నిజసతిఁ బలుకు, న్ననవిలుతుని గన్నతండ్రి నాళీకనిభా
నన నీకోరికితీవకు, నొనగూర్తు ఫలంబు వగవ కుల్లములోనన్. ౧౮౪

సీ. శూలిచేఁ జంద్రార్ధమౌళిచే వ్యోమసిచోళిచే ఫాలస్థకీలిచేత
రుద్రుచేఁ గరుణాసముద్రుచే భోగనిర్నిద్రుచే గుణగణాచ్ఛిద్రుచేత
భీముచే నిష్టప్తకాముచే నప్రసుత్రాముచేఁ గరుణాభిరాముచేత
భర్గుచే హృతభూతసర్గుచే దత్తాపవర్గుచేఁ దనువనస్థసర్గుచేత
శంభుచేత సుధాదృక్తరంభుచేత, శివునిచేత నిరంతరోత్సవునిచేత
వరము వే కాంచి సత్పుత్రవరు నుదంచి, తాత్మనేఁ దెత్తు నీకోర్కులందియిత్తు.

వ. అని యాప్రౌఢ యద్దయాళుండు కైలాసశైలయాత్రోన్ముఖుం డై నిఖిలభువన
దీపాంకురాయమానప్రభాకాంతుం డగు గరుత్మంతుం దలంచిన నాశకుంత
పతి యాజాంబవతీకాంతునుందటఁ నావిర్భవించుట యు. ౧౮౬

సీ. బంధురత్రోటివిభావిభవప్రౌఢి మిన్నేటి తెలినీటిఁ గన్నుగీటఁ
గోటీరతటనిరాఘాటరత్నచ్ఛాయ లర్కాంశుసంపర్క మభినయింప
నక్షీణవీక్షణాప్రక్షేపముల నభస్సీమ విదూరంపుభూమిఁ జేయఁ
బక్షాగ్రజాగ్రత్ప్రభాశ్రీలు దిగ్బాలికాంగవల్లులఁ బసుపార్చుచుండఁ
జండగతిచూపు నప్పక్షిమండలేంద్రు, నదిలోకైకభర్త నీలాద్రిహోత
నెల్లదిక్కుల నిజతేజ మెక్కుచుండ, నెక్కె దైత్యారి యభిమతం బిచ్చఁ గోరి.

సీ. దిక్కరీంద్రములతో దివిఁ దేలుభర్మాద్రి యన తెక్కమొగుపుల ఘనములంట
శీఘ్రయానోద్వృత్తిఁ జెమటచిత్తడి దాల్చె ననఁ దారకములు మై నావరింప

నంటి ప్రాయని ప్రతాపాతపోదయలక్ష్మి యన మేనిడాలు దిగ్వ్యాపి గాఁగ
వెంటనే మొగసిన విబుధస్రవంతి యో యన నానజ్యోత్స్న యల్లికొనఁగఁ
జండతరవేగవిభ్రమాఖండలీల్ల, హాళి మించిన గరుడవాహనము మ్రోయ
భల్లుకేశ్వరనందినీవల్లభుండు, గదిసెఁ గైలాసనగము శంకరదిదృక్షు. ౧౪౮

—॥ కైలాసవిశేషములు ॥—

ఉ. సారెకుఁ గమ్మఁదెమ్మెరలు చల్లెడు మానసభర్మపద్మకాం
తారభవాణురేణుసముదాయము క్రిందట రాలి పొల్చు నాఁ
డారజనీచరాధిపభుజాగ్రసముత్పతదద్రిరాజభా
రారభటీవిమర్దితమహాంగదహేమరజచ్ఛటాకృతిన్. ౧౪౯

మ. హరుఁ డాడంగఁ గరోటిటాత్కృతకృతాహంకారము ల్పొంగ నూ
పురనాదంబులసావి గౌరి యెటయేఁ బో నీశ్వరానుజ్ఞచే
మరలింపం జను నెచ్చెలు ల్దివియ రామార్గంబు నాత్మాస్వరు
క్సరదిందూపలవీథులం జరణలాక్షాచిహ్నాము ల్దోఁపమిన్. ౧౫౦

సీ. అలయాలసవిహారమలయానిలాంకూరసలయాహతరసాలవలయితంబు
కాలాగురులతాళిలీలాగతకపాలిబాలాగణవిహారలాలితంబు
గంగావనాభంగభంగావళీతుంగశృంగాభినిర్ఘరాలింగితంబు
భృంగీతతోత్సేకసంగీతపరిపాకభంగీతరంగితప్రాంగణంబు
కటకతటపర్యటద్భోగికటకతనయ, కటసముత్కటదానశీకరసుగంధ
గంధవాహకిశోరసంఘాతముదిత, హరిదిభేంద్రకపోలాళి యచలమాళి.

క. ఇల్లయ్యె నందుఁ గలుషము, లిల్లయ్యె జగంబులేలు నీశ్వరునకు నా
వెల్లనిగట్టులదొరమురు, వెల్ల నిరూపింప శక్యమే యెవ్వరికిన్. ౧౫౨

గీ. కేళివనమాళితటఝుకిజాలశంభు, మందిరధ్వజదండదంభమున శిఖరి
యభవశుద్ధాంతరక్షకుం డగుటనొక్కొ, కంచుకోష్ణీషవేత్రసంగతి వహించు.

సీ. ప్లవమానపవమాననివహనిర్భరకంపితద్రుశాఖాపతత్ఫలమిషమున
భూరిసానుస్థానహారిహీరాంకూరగుచ్ఛాచ్ఛచాకచక్యచ్ఛలమున
నిస్తులవిస్తృతప్రస్తరోల్లంఘనారంభజర్జరఝుకీదంభకలన
గర్వభరాఖర్వశర్వవాహనధేనువరఘణాత్కృతిరవవ్యాజలబ్ధి
నిజగుహాగేహకిన్నరీనిరతగీయ
మానవానాపదానసంధానములకు

మెచ్చి డెందంబులో వేడ్క హెచ్చ నించు
నవ్వుఁ బులకించుఁ గొనియాడు నగధరుండు. ౧౯౪

సీ. అభ్రంలిహాభంగశుభ్రతరోత్తుంగశృంగవజ్రస్ఫటికా స్మితవికాస
మఖిలజగన్నందితాచారనారదవ్యాసాదిపరమసంయమినివాస
ముద్ధరణసముద్ధతోద్యోగనిర్వేగచకితమానసధృతచంద్రహాస
మతులగుహాగేహాగతఖేచరద్వయారచితనానావిధరతివిలాస
మభిమతప్రాప్తిసంభ్రమోద్ధతకిలాస, మాగమాంతచరిష్ణుకృతాధివాస
మైనకైలాసమునకు నాయతవిలాస, భాసి యై యేగి యాహైమవాసుఁడంత.

వ. తపశ్చరణసముచితస్థలంబు సరయుచుండె నప్పుడు. ౧౯౫

శా. కుండీధారులు నిర్వికారులు తపఃకుక్షింభరు ల్భీగురు
ద్దండాలంకృతపాణిపద్మలు దయాదాక్షిణ్యసత్పక్షసం
శ్చండాంశుప్రతిమాను లయ్యచలరాజస్థాను లేతెంచి త
త్పాండుప్రోద్భవవత్సలుం గనిరి బోధశ్రీఘను లన్మునుల్. ౧౯౬

—। కైలాసవాసు లగుమునులు కృష్ణు దర్శించుట ।—

మ. దినకృద్బింబము డిగ్గ నాదిహరిరీతిం గశ్యపాపత్యవా
హనముం డిగ్గి యదుప్రవీరుఁడు శమాయత్తైకచిత్తంబున
న్వినతిం జేయఁగఁ బోయినం గరముల న్వే యెత్తి దీవించి ర
య్యనవద్యోదయహృద్యమూర్తి స్తుతిపద్యాసంప్రవర్తిన్ హరిన్. ౧౯౭

సీ. కలశాంబునిధిలోలవలమానకల్లోలయుత కేలి కేసటియగ్గ్యమింగి
సనకాదికస్వాంతజలజమధ్యనిశాంతవిహరణకృతికి సేవిరులపూజ
యఖిలవేదవిదీశయజ్ఞపురోడాశహారికి నేఫలాహారరచన
పద్మసంభవముఖ్యభజనలీలాసౌఖ్యశాలికి నేయుపచారక్లృప్తి
సంతతోల్లాసి నిగమనిశ్వాసభాసి
నెట్టిసూక్తులచే నుతియించువార
మాదిమధ్యాంతరహిత మాకతిథి నైతి
వనుచుఁ బూజించి రచ్యుతు నాదిమునులు. ౧౯౮

శా. ఆపూజావిధు లెల్లఁ గైకొని ప్రసాదామోదమేదస్వియై
యాపద్మోద్భవుతండ్రి వల్కు దరహాసాంకూరచంద్రాతప

శ్రీ ప్రాఁడిత్యము తద్విలోకకుముదశ్రేణీవికాసోదయా
టోపంబుం బచరించు మూఁడ మృదుచాటుప్రౌఢవాగ్వైఖరిన్. ౨౦౦

శా. నీవారం బని యాదితత్త్వము మది న్నిత్యంబు భావించుచు
న్నీవారంబులు నీరము ల్పలదళానీకంబు లీకంబులున్
దైవాఱం గొని మీరు సేయు తపము ల్తత్తత్ఫలప్రాప్తులం
గైవారంబులు సేయఁగాఁ దగునె యీకైలాసవాసంబునన్. ౨౦౧

చ. అనవుడు వార లిష్టు లని రంబుజనాభునితోడ నోజనా
ర్దన వినవయ్య మాతప ముదాత్తఫలాప్తమహత్తరస్తుతిం
గనుటకు వేళ యున్నదె యొకానొకహేతువు తావకాంఘ్రిద
ర్శనము నిదర్శనంబు జలజంబునకు న్రవిరాకయుం బలెన్. ౨౦౨

చ. ఉరమున నచ్చి లచ్చి గొలువుండఁగఁ జక్రమనస్త్రవైఖరిం
గరగత మై తగంగ నలగంగ పదాంగుళి నుబ్బ గబ్బినై
సరసిజసంభవాదిసురసంఘ మసంఖ్యము గొల్వ నుండియున్
హరువకు విందవైతి తగు నాప్తబహూకృతి దోస్తవాదికిన్. ౨౦౩

క. మాహృదయంబులఁ గలసిన, నీహృదయము మాకుఁ దెలిసె నిఖిలాధిప నీ
యీహిత మవ్యాహతముగ, నిహితకల్పకమొసంగు నీశ్వరుఁడిచటన్. ౨౦౪

సీ. ధూర్జటి యాయుష్ప్రదుం డౌటకును సాక్షి దండితాంతకుఁడు మృకండుసూతి
భూతేశుఁ డపవర్గదాత యౌటకు గుఱి మన్యుదూరుం డుపమన్యుమౌని
రుద్రుండు సంపత్ప్రదుం డౌటకును లక్ష్య మక్షీణధనకర్త యక్షభర్త
హరుఁడు సంతానదాయకుఁ డౌటకును గరియగు శిలాదుఁడు శిలాదాభిధేయుఁ
డాశ్రితాంబుజహేళి చంద్రార్ధమౌళి, శంకరుఁడు భక్తులకును శ్రేయంకరుండు
శివుఁడు నీకిచ్చు నిష్టార్థసిద్ధి హెచ్చు, మేదురానందగుణసాంద్ర యాదవేంద్ర.

మ. ఇట భానుండు తపంబు సేసె నిట దేవేంద్రుండు శ్రీఁ డాసె ము
న్నిటఁ జంద్రుండు ప్రసిద్ధి మించె నిట యక్షేశుండు దీపించె నాఁ
డిట సప్తర్షులు హర్షముం గనిరి భూయిష్ఠైకనిష్ఠాఢ్యులై
యిట నీవుం దప మాచరింపు భవదీయేచ్ఛాప్త్యుద్దేశంబునన్. ౨౦౫

గీ. అని దినాధీశు దీవించి యరుగు కిరణ, పాయులును బోలెఁ బక్షిసేప్రాణనాథు
డాసి కొనియాడి చనిరి కైలాసవాసు, లమ్మహాత్ముండుఁ దపమునకుఁ బూనఁ గడఁగె.

శా. పారావారవిహార హారివదనాబ్జా యబ్జరాగప్రభా
గార శ్రీచరణానతార్తహృతభంగా శృంగభృద్భేదన
స్వైరస్ఫారబలా బలాహితముఖస్వర్ధామకోటీరకో
టీరారజ్యదభీతిదానపరిపాటీచాటు హస్తాంబుజా ! ౨౦౮

క. కావేరీతరళతరం,గావళివలమానపవనహాతిపరిహృతల
క్ష్మీవక్షోరుహకనక,గ్రావాఘాతప్రయాస కల్పితహాసా. ౨౦౯

భుజంగప్రయాతము. శరత్పుండరీకాక్ష చక్రాయుధా ని
ర్జరేంద్రోపలశ్యామ సంవర్తవహ్ని
జ్వరాభీతలోకౌఘసంచారయోగ్యో
దరాంతఃప్రదేశా సదా సుప్రకాశా. ౨౧౦

గద్యము. ఇది శ్రీమత్తిగుమల శ్రీనివాసాచార్యవర్యకరుణాపారంపర్య పాత్రా
త్రేయగోత్రాపస్తంబసూత్రపవిత్ర సకలకళాభోజ రామరాజరంగప్పరాజప్ర
ణీతం బైన సాంబోపాఖ్యానమునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

సాంబోపాఖ్యానము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీమత్సప్తావరణా,గ్రామావృతరంగమందిరవిహారి ముని
క్షేమంకరసంచారో,ద్దామా యాముక్తమాల్యదాస్తనహారా. ౧

వ. దేవా ! భావికథాక్రమంబు నీదివ్యచిత్తంబున నవధరింపుము. ౨

— శ్రీకృష్ణుఁడు తపముచేయునపు డీశ్వరసాక్షాత్కారము. —

సీ. అభిషేకసమయమా టరసి తీవలనుండి జోరునఁ బూఁదేనె సోన గురిసెఁ
గాషాయములు గట్టుకందువ పరికించి ప్రాఁకె సానుస్థలి రత్నరుచులు
భూతిఁ బూయఁగఁ బూనుపూనిక యారసి యలమె నేడాకుపొన్నలరజంబు
మానసబంధంబు మదిలోపల నెఱింగి సారంగచర్మమై జలద మమరె
సకలలోకేశునకు గిరిస్థావరములు
జంగమంబులుఁ దగుసేవ సలుపఁదొడఁగె
హరుఁ గృతార్థునిఁజేయఁ బుత్రాభిలాష
దంభమున శార్ఙ్గి మునివృత్తి దాల్చునపుడు. 3

మ. కనుమోడ్పన్ జగమంధకార భయలగ్నంబౌనన న్నేర కా
సనబంధంబున వృద్ధకచ్ఛపము నిస్త్రాణం బగు న్నాక భో
జనదూరస్థితి గర్భగాఖిలజగజ్జాలంబు శోషించు నో
యన కాత్మోద్భవకాంక్షఁ జేసెఁ దప మబ్జాక్షుం డురుక్షాంతితోన్. ౪

సీ. వాలఖిల్యద్విజావలిఁ గూడి ఖద్యోతకీటంబునాఁ దీవ్రకిరణుఁ డుండె
భూచ్ఛాయమైనిండఁబొదివినయాదికూర్మమువోలెఁగసుగందెఁగుముదహితుఁడు
జగములు మూర్ఛిల్ల జగదసువులు గానఁ గదలనిగతి వాయుగతులుగుదిసెఁ
గురులచిక్కెడలించి హరుఁ డోసరించిన వాడుఁబూవులు వోలె వ్రాలెఁ దార
లఖిలదిక్కులు ధూమ్రంబు లయ్యె దిగిభ, గండమండలసంగిభృంగప్రకాండ
గరుదుదంచితకాళిమాక్రాంతిఁ బోలె, శ్రీమనోభర్త తప మాచరింప నంత.

ఉ. బాలశశాంకరేఖయును బన్నగహారము గాత్రలగ్నకా
శీలలితాంగరాగము దలిర్పఁగఁ గ్రొన్నన తీవచుట్లు పూ
దూళియుఁ గల్గు కల్పకముతో నెనవచ్చు ననంగ గట్టురా
చూలిమగండు శ్రీలదొరచూలికి సన్నిధి యయ్యె నెయ్యుఁ బైన్. ౬

చ. ఘనతరశృంగకంబు గళికంబళకంద ముదారపాదశో
భనమును జంద్రసాంద్రరుచిభాసియు నై యెసకొండఁ బోలి యం
జనఘనగర్జలం జెవుల్ఝళ్లము దాల్పనలంతి నైనవా
హనముఁ దటాలునం డిగియె నంబయుఁ దాను బ్రియంబు సంధిలన్. ౭

శా. వాత్స్యాపరణభూషణుండు గదిసె న్వందారుమందారముం
బ్రత్యుత్థాన మొనర్చి ఘోషమహిళారాగాంకురావాలము
న్నత్యాచార మొనర్పఁ బూన గిరిజానాథుం డహో చాలునం
చత్యంతప్రమదంబునం బొదివె బాహామధ్యసీమన్ హరిన్. ౮

సీ. కౌస్తుభచ్ఛాయయుఁ గంఠంబుకప్పును గిరికాంబుదసమాక్రాంతిఁ బెనుపఁ
గనకాంబరంబును గరటిచర్మముఁ దృగ్జ్యోతిర్వనావృతిస్ఫూర్తిఁ బొదువ
వైజయంతియు భోగిరాజహారము హరితాళిసానువు ఘుకస్థలముగాఁగ
నెమ్మోము తేటయు నిటలాక్షిదీప్తియు నలగొనుచంద్రార్కవలయములుగఁ
జేసి లీలకై నీలకైలాసయుగము, గూడియుండినకైవడి బోడుగూడి
యుల్లసిల్లిరి రుక్మిణీవల్లభుండును, వసుమతీధరనందినీవల్లభుండు. ౯

ఉ. కిన్నరసిద్ధసాధ్యవసుఖేచరచారణరుద్రయక్షరా
ట్పన్నగపుంగవుల్ ప్రమదబంధురులై చనుదెంచి కల్పకో
త్పన్ననవీనపుష్పములు పైపయిఁ జల్లుచు సన్నుతించి రా
పన్నశరణ్యుల న్విబుధపాలనగణ్యుల నవ్వరేణ్యులన్. ౧౦

స్రగ్ధర. రంభాదిస్వర్గకాంతాప్రకటనటనసంరంభగంభీరహేలా
దంభప్రౌఢుల్ దలిర్చెన్ దశదిశలు సుధాంధస్వనద్వాద్యహృద్యా
స్తంభప్రస్ఫూర్తి మ్రోసె న్సకలభువనము ల్సమ్మదశ్రీలఁ దేలన్
జంభామిత్రారివైరీశ్వరు లచట మిథస్సంగతిం జెంగలింపన్. ౧౧

సీ. వారణవల్లభావనసముత్సాహాయ వారణదైత్యనివారణాయ
గోరాజభంజనోదారప్రతాపాయ గోరాజవినుతసుగుణగణాయ
భోగీంద్రశోషణాద్భుతపదన్యాసాయ భోగీంద్రమణిమయభూషణాయ
పర్వతోద్ధరణనిర్భరబలోత్తంసాయ పర్వతావాసవైభవపరాయ

య్యార్ధవేంద్రాయ పారిషదాధిపాయ, బ్రహ్మభూపాయ తారకాపతిధరాయ
నమ యటంచు నచంచలప్రమదగరిమఁ, బొగడిరజముఖు లద్దేవయుగముఁ జేరి.

క. బిసరుహపత్రాక్షుండును, బిసరుహరిపుధరుఁడు నపుడు బిసరుహరాగో
ల్లసితమహావేదికపై, వసియించిరి సురలు రెండువంకలఁ గొలువన్. ౧౩

మ. అమృతస్యందము కందళింప దరహాసాంకూరము ల్లోచనా
గ్రములం దాండవమాడఁ జంద్రధరుఁ డాకంజాక్షు నీక్షించి యో
కమలాక్షా! పరుకీతి నీవు వ్రతదీక్షన్ రూక్షచర్యాసము
ద్యమముం జూపుదువయ్య యెయ్యెడ సుహృద్భావంబె యీచందముల్.

సీ. ఆభీరభీరుమధ్యాక్షీణవక్షోజకుంభకాశ్మీరకరంభితంబు
రాధామనోభవారాధనాస్పదదృగ్ధామచంద్రాతపధౌళితంబు
రుక్మిణీభుజలతాస్యూతసమోద్దామదామవేష్టనసముద్భాసితంబు
కుబ్జామనోజ్ఞహస్తాబ్జాతవిన్యస్తకస్తూరికాగంధగంధిలంబు
నిరుపమాగణ్యలావణ్యనిర్విరోధ, దివ్యసుషమాప్రవాహదేదీప్యమాన
మైన నెమ్మేను వలయింతువయ్య నీకు, నందరాని యభీప్సితం బెందుఁ గలదు.

క. లోకంబుల నిజకరుణా, లోకంబుల మనుచునట్టి లోకేశునకు
న్నీకీప్సితంబు నొసఁగఁగ, నాకీపెద్దఱిక మిచ్చినాఁడవ కృష్ణా. ౧౬

క. నీవన నేనన నేక, గ్రీవము నీమానసంబుకీ తెఱిఁగితి ల
క్ష్మీవల్లభ సంతానఫలావాప్తిగుఱించి వచ్చి తద్గిరికిన్. ౧౭

క. పుత్రుఁడ నై యుదయించెద, గోత్రసముద్ధరణకరణగుణశౌర్య తటి
ద్గాత్రి యగుభల్లుకేశ్వర,పుత్రికి భవదీప్సితంబు పూర్తి వహింపన్. ౧౮

మ. అన నంతం జనుదెంచెఁ జంద్రసుషమాహంకారశంకావహా
ననని ర్యద్దరహాసచంద్రికలతో హస్తీంద్రయానంబుతో
ననుకంపాభరభాసమాననయనాబ్జాళిందదర్పంబుతోఁ
గనుసన్నం బనిసేయు నచ్చరలతో గౌరీమహాదేవియున్. ౧౯

క. చనుదెంచి యార్య వలుకుం, గనదంచితగుణవిశాలుఁ గరుణాల్లోలున్
జనతాజనితాపవిమో, చనతాత్పర్యప్రవీణు శాశితబాణున్. ౨౦

సీ. నీపదాబ్జమరందనిష్యందమునఁ గాదె సగరులు దివి కేగుజాడఁ గనుట
నీనాభిజనియించు నిసువుచేబడిఁగాదె భువనప్రచారంబు పొంకపడుట

నీయురఃస్థలి నున్న నెలఁతుకకృపఁ గాదె విశ్వంబు సరి విజృంభిఁగి మనుట
నీలోచనంబులడాలు వర్పటఁగాదె యీయహోరాత్రంబు లెరుపడుట
నీదునిశ్వాసములఁ గాదె నిఖిలనిగమ,నర్తనము లచ్చుకట్టిన వఱలనునికి
నిన్నుఁ గొనియాడ నెవ్వరు నేర్చువారు,దళితదంభవికార యాదవకుమార.

స్రగ్ధర. ప్రభుమంత్రోత్సాహ శక్తిప్రభుతకు నిరవ్న భాగ్యసౌభాగ్యయోగ్య
ప్రభలం జెన్నొంది పద్మోద్భవముఖనిఖిలప్రౌఢ వాగ్గీతకీర్తీ
శుభలీలం గాంచి తేజస్స్ఫురణ దిగళిదృక్చాళికాహేమభూషా
విభవప్రౌఢిం జెలంగ న్వెలయు మనని నోవిశ్వలోకైకనాథా. ౨౨

గీ. అంత నయ్యంబికాకాంతుఁ డఖిలనాథుఁ
జూచి యోయయ్య తప మొనర్చుటకతాన
నింత బడలితి మాయింటి కేగుదెమ్ము
శ్రాంతి డిగఁ గొన్నినాళ్లు వసింతుగాని. ౨౩

వ. అనిన నప్పుడు. ౨౪

సీ. జిష్ణులోకముఁబోలెఁ జిత్రశేఖాఢ్యంబు ఖగముఁబోలె ననంతగమనశాలి
పద్మాకరముఁబోలెఁ బద్మరాగమనోజ్ఞ మలదశాస్యుఁడుఁబోలె నక్షలలిత
మహారాదియునుబోలె హంసనంసనంబు పద్మజాంగముఁబోలె బహుముఖంబు
కృష్ణవర్త్మయుఁ బోలెఁ గీలోల్లసన్మూర్తి యతలంబుఁబోలె హిమాన్వితంబు
సతతసుమనఃపరంపరాశయత సజ్జ, నుండుఁబోలె ననర్ఘ్యమై ఖండపరశు
నాజ్ఞ నేతెంచె న్నాకమహావిమాన, మానతారాతి యైన పద్మాక్షుకడకు.

క. సాంబుండు వృషము న్నెక్కె సి, తాంబుజనాభుఁడు విమాన మధిరోహించెం
బాంబి నలుగడల దిగ్గజక,దంబాంబుధి గొలువ నలువనయుఁ బొగడఁగ.

క. జగదధినాయకయుగళీ,ధగధగితశరీరకాంతి ధారాంకూర
స్థగిత మగుమిన్ను కల్వలఁ, దొగలం జిగిమిగులుకొలనితో సరివచ్చెన్.

వ. ఇవ్విధంబున మన్మథమథనమన్మథమథనులు గగనఘంటాపథంబునం జని
రప్పుడు. ౨౫

గీ. విద్యుదాహతములువోలె వివిధవిబుధ
కులము మూర్ధములు మిఱుమిట్లుగొలుపఁజాలి
తళుకు దీపించు రత్నకందళకలాప
కిరణకులములు దిక్కులఁ గ్రేళ్ళుదాఁటె. ౨౬

గీ. తన్మహాభారవృత్తికి దందశూక,లోకనాథుండు ముక్తనిర్మోకుఁ డగుచు
బహుశరీరంబు లెత్తినరహి దుకూల, వేష్టితేందూపలస్తంభవితతి దనరు.

క. అల మింటఁ దిరుగువేలుపు, వెలఁదుల ప్రతిబింబపంక్తి విధమున నిందూ
పలశకలరచితకుడ్య,స్థలవీథులయందుఁ జిత్రతరుణులు వెలయున్. ౩౧

క. అరవిందహితుల నందఱ, నరవిందభవుండు చేసి యవశిష్టమహా
పరమాణుచయము డాఁచిన, కరణిన్ బహురత్నదీపకళికలు బెళుకున్. ౩౨

గీ. ధవళనేత్రపితానసుధాకరాంక,పంకకాళిమ వోనూకు భానులతిక
లనఁగ దేనియఁతోఁగూడ నళులుజాఱు,చారుతరపుష్పమాలికల్తోరమగును.

వ. అఖండప్రభామండలమండితంబై వెండియు భాగ్యవంతు నిశాంతంబునుం
బోలె నవిచ్ఛిన్నసంతానకాంతంబును, స్వర్గవికపిత్వంబునుంబోలెఁ దతబ
హుళధ్వనిపనితంబును సిద్ధావధసేనకు శరీరంబునుం బోలె ముక్తామయంబు
ను సుధాశర్కరయుంబోలె వివిధసుమనోమనోహరంబును వీణాకల్పనంబునుం
బోలె ఘటితప్రవాళంబును వాలఖిల్యవలయంబునుంబోలె నరుణకిరణాగ్రస
నరసికంబును శశిబింబంబునుంబోలె సుధామధురంబును, వినతాద్గర్భంబు
నుంబోలె విభవస్థలంబును సిద్ధసారస్వతంబునుంబోలె వివిధవర్ణోదీర్ణంబును
బసిండిబేహారంబునుంబోలెఁ దులాలాలితంబును నై ప్రమదమదనవిజృం
భమాణయౌవనోద్దామభామినీకుచశాతకుంభకుంభసంభూతప్రభాజటిలజటి
లంబును సకలకలకంఠకాకలీకోలాహలహారితసహకారప్రముఖతరూద్యాన
పద్యాహృద్యంబును గంధర్వగంధేభగామినీగాంధర్వసౌగంధ్యబంధురంబు
ను నగున్నాకక్రీడాభవనంబున నాత్రిభువనజుస్థభవనంబు నునిచి ప్రమథపతి
నిజనికేతనంబునకుం జనియె నంత నక్కడ నమ్మురాంతకుండు. ౩౪

సీ. ఏదిక్కుఁ జూచిన మేదురామోదసంపాదితకల్పకాచ్ఛాదనంబు
లేవంకఁ జూచిన హిమవాలుకారజఃకస్తూరికాసల్పకల్పితంబు
లెచ్చోటఁ జూచిన నిందుబింబాననాకమనీయనృత్యరంగస్థలంబు
లేపట్టు చూచిన హేమాబ్జకహ్లారకుముదగుంభితసరస్సముదయములు
గలిగి యుత్తుంభశంఖమర్దలవిరావ, కవచితాశేషకకుబంతమవుచు నలరు
కేళిభవనంబు భక్తుల నేలుసురభి, చూచి తేలెఁ బ్రహ్లాదాబ్ధివీచిఘటల. ౩౫

మ. సరసాన్నంబులు దివ్యశాటికలు భూషాపేటికల్ వాటికో
త్తరము ల్సారసుగంధవస్తువులు శీతక్షోణిభృత్పుత్రి యా

దర మొప్పం బరిచారికావితతిచేతం బంపె శంపామనో
హారదివ్యాంబరధారికిం గలుషవిద్యాహారికిన్ శౌరికిన్. ౩౬

క. వారికిఁ బరిచర్యయొసఁగం, బరమేశుఁడు పనిచెఁ జతురభాషాచణలం
బరిచితమన్మథరణలం, దరుణులఁ జంచత్కపోలతలదర్పణలన్. ౩౭

మ. చరణాంభోరుహనూపురధ్వను లుదంచన్మన్మథజ్యాలతా
సరసారావముగాఁగ రత్నమయభూషాదీధితుల్ రాగసా
గరవేలానవవిద్రుమద్రుమలతాకందాకృతుల్గా రమే
శ్వరు సేవించిరి రుద్రకన్యకలు భావప్రావకప్రక్రియన్. ౩౮

సీ. అసమానతారక లంట వారికనుతీరు శ్రవణసంశ్లేషంబు దప్పులు టరుదె
యభినవవిటపంబు లంట వారిబాహువు లగ్రపల్లవరాజ నలము టరుదె
యలరాజబింబంబు లంట వారివదనము ల్పద్మాహితస్ఫూర్తిఁ బరఁగు టరుదె
యలకాభిరామంబు లంట వారికొప్పులు నీలకంఠప్రీతి నెఱపు టరుదె
కొండలంటవారివక్షోజకోరకములు,కూటములయందుఁబ్రోదిగ్రాలుటయరుదె
యనఁగవిలసిల్లిరుద్రకన్యలుమురారి,యిచ్చకెంతయు గిలిగింతఁదెచ్చిరపుడు.

శా. ఆకన్యాతిలకంబులు స్మితహస్తానంగరమ్యాంగరే
ఖాకాంతం బగు నస్సురాంతకుని యాకారంబు వీక్షించి స్వే
దాకీర్ణాంగలుఁ గంపమానకుచకుంభాభోగలు న్భోగదీ
క్షాకాంక్షావలమానమానసలునై కన్పట్టి రప్పట్టునన్. ౪౦

చ. హరి పదియాఱువేలజలజాక్షుల నక్షతరాగసాగర
స్ఫురణఁ గరేణుల న్గజము పొంపునఁ దేల్చె నటంచు నాత్మ న
బ్బురపడనేల నాగపతిభూషణకన్యలఁ గోటిసంఖ్యల
న్మరులుకొనంగఁజేసె సుషమావిషమాస్త్ర కృపాణధారలన్. ౪౧

క. చామరముఁదెచ్చి యందొక, కోమలి మెయిమఱచియంచఁగొమ్మని యిచ్చెం
దామరసాక్షునిచేతికిఁ, గామిను లందఱును జూచి కవకవనవ్వన్. ౪౨

ఉ. అలగోవర్ధన మెత్తినాఁడ నని గర్వాటోపముం జెందఁగా
వల దీకొండొకకొండ లెత్తు నిను సత్త్వస్ఫూర్తిమన్మూర్తిఁగాఁ
బలుమాఱు న్నుతియింతు నంచు నొకశంపాగాత్రి వక్షోరుహాం
చలము ల్రాయఁగఁ గౌఁగిలించె హరివక్షఃపీఠి సాపేక్షతన్. ౪౩

గీ. ప్రసవదామకమునఁ బెలుమాఱు హయవక్త్రమూర్తియైన శౌరినోర్తు సెలసి
మదనకేళిగతుల మర్మంబు లెఱుఁగంగ, సాటుకోలఁ బట్టు సానివోలె. ౪౪

చ. కలశజుఁ డట్లు చేసె నను, గన్నపయోనిధిఁ ద్రొల్లినీవుఁ ద
త్కలశసఖుంబ వౌదు వని గాఢగతిం బగ నీఁగఁ బూని చు
క్కలగమికాఁడు పంచిన యొకానొక రాజకుమారుమేర ను
జ్జ్వలనఖరేఖ యొప్పె నొకచామకుచంబున శార్ఙ్గినించినన్. ౪౫

క. వదనశ్రీగృహదేహళిఁ, బొదివినరక్తాక్షతములపోలుపు వహించెన్
యదునాథుఁ డునుప నందొక, మదిరేక్షణపెదవి రదనమణిచిహ్నంబుల్.

మ. సరసస్వేదకణార్ద్రదేహ యగుచు న్సంతోష ముప్పొంగ శ్రీ
హరి నాలింగన మాచరించె నొకహేమాకార యేతెంచి యం
గరుచివ్యాప్తిఁ దత్తనూగ్గతవిభాకాళింది యచ్ఛధ్వజ
ధ్వరజశ్రీఁ గనఁ జెంద నుత్పలలతామాధుర్యధుర్యస్థితిన్. ౪౭

మ. స్మరకీర్తిచ్ఛట లా తుషారకణికాసారోద్గతు ల్గామకో
త్కరహృజ్జాలకకూలవాతములుగాఁ దర్పించుహేమంతవా
సరవేళ న్నవయౌవనోద్ధితసరోజాతావలోకాపయో
ధరపాళీపరిరంభగుంభములు మోదం బిచ్చె దైత్యారికిన్. ౪౮

శా. చేతోజాతమదద్విపాధిపశిరస్సిందూరపాతంబు ల
జ్జాతాస్యామధురంజితాక్షియుగళీచంచత్ప్రభాభానురు
గ్జాతంబు ల్చలిదర్ప గంధిలధనుర్జన్యైకవనోన్నతిన్
పీతుంగందువఁ గ్రీడసల్పు వినమజ్జిష్ణుండు కృష్ణుం డొగిన్. ౪౯

మ. జగము ల్గాఁడు భుజాబలచ్ఛలనచే సాధింపనూహించు న
య్యగురుంగైదువురాచవాని కిరవౌహేలాగతిశ్రేణి లేఁ
బొగరుంబ్రాయపుఁ బువ్వుఁదోఁట ననయంబుం గ్రీడ గావించెఁ బ
న్నగతల్పుండు వసంతవేళల నితాంతప్రీతచేతస్కుఁడై. ౫౦

మ. స్మరభూపాలకకేలిదీర్ఘికలయోజ న్వేణికాశైవలో
త్కరవక్షోరుహచక్రహస్తబిసదృక్పద్మంబులం బొల్చు న
య్యరవిందాక్షుల కాంతిపూరములయం దశ్రాంతసంతోషపుం
బెరలం దేలె నిదాఘకాలమున దైతేయారి హరిస్థితిన్. ౫౧

చ. గురుకుచశాతకుంభమయకుంభ దరస్మితచంద్రికాసుధా
భర చికురాగ్రధూపలవపంక్తి విలోచనజాలజాలక
స్థిరత రతీశుమేడ లనఁ జెన్నువహించిన రుద్రకన్యలం
బరిపరిలాగుల న్రతులఁ బజ్జకుఁ దెచ్చె ధృతారి తొల్లిరిన్. ౫౨

మ. మది నెయ్యంపుఁదగు ల్పయోధరరసామాధుర్యముం గ్గి య
మ్మదనారాధన కామధేనువులన న్సత్తిల్లు నత్తన్వులన్
యదునాథుండు గరంగఁజేసె నధరన్యంచత్సుధావారి శా
రదవేళం దమివోవఁ గ్రోలి రతిసామ్రాజ్యైకపూజ్యోన్నతిన్. ౫౩

క. ఇటువలెఁ బద్మదళాక్షుఁడు, నిటలాక్షుఁడు దనకు నోసఁగు నెలఁతల హేలా
నటనఁ గరఁగించె రాగో, త్కటమతి నొకయేఁడు సురతకౌతూహలి యై.

—॥ కృష్ణుని కడకు నారదముని వచ్చుట ॥—

చ. జడముడి కెంపుఁ గృష్ణమృగచర్మము నల్లని విభూతి కాంతియున్
జడదుహసంభవాచ్యుతనిశాకరశేఖరు [illegible] తేజమి
ల్లడయిడి రాపుఁ జౌనని తదాకృతియం దననొప్పునారదుం
డుడుపథవీథి డిగ్గి ప్రియమానఁగ వచ్చె ముకుందునింటికిన్. ౫౪

ఉ. వచ్చిన యమ్మహాత్ముఁ గని వారిజనాభుఁడు మ్రొక్కి యర్చనం
బిచ్చి మహామునీంద్ర శుభమే యని కాంచనపీఠినుంచి వై
యచ్చరకార్యనిర్వహణ మన్వహముం బనిగాఁ జరించు నీ
వచ్చుట భాగ్యసంపదలు వచ్చుట నావుడు నాతపస్వియున్. ౫౫

సీ. జలజసంభవురాణి చరియించుపథమున బలియించుసోపానపంక్తి యనఁగ
గానసుధావృష్టికల్పికనమ్మోఁదఁ గానంగవచ్చు నాగడప లనఁగ
రాగలక్ష్మీమందిరప్రాంగణంబునఁ గీలించు తోరణశ్రీ లనంగ
సరసస్వరస్థానజలధిలో నుదయించు సమధికాభంగభంగము లనంగ
మించురత్నమయంబులౌ మెట్లచేత, రహివహించినతనదైనమహతిఁ(బూని)
పాడెనొకకొంతవడి మానిభర్తృదైత్య, హర్త సంతోషవార్ధి నోలాడుచుండ.

క. హరిమనసుఁ గరఁచి ముని కేసరి యిట్టను దేవదేవ సాళ్వుఁడు గర్వో
ద్ధురుఁడై సవిమానంబుగఁ, గర ముద్ధతి విడిసె ద్వారకాపురిమీఁదన్.

వ. అమ్మాయావిచేత యాదవనికాయం బపాయంబుం బొందకమున్న వేంచేయు
మనవుడుఁ గాంచనాంబరుండు పంచవదనుచేత ననిపించుకొని ప్రతిప్ర
యాణోన్ముఖుం డై వైనతేయుం దలంచుటయు. ౫౬

— కృష్ణుఁడు ద్వారకకు మరలి వచ్చుట —

సీ. ఊరమెట్టిన నెల వులుక వ్రస్సిన నేలలోని భోగీంద్రుని మేను వడఁక
త్రెక్కలు జాళింప జివ్వనునుధవడి దిక్కు లన్నియు నొక్క దిక్కు గాఁగ
నీక్షణోగ్రప్రభ యెసఁగఁ జంద్రజ్యోతి మ్రోల దీవియపంజుఁ బోలి వ్రాల
నెఱపీఁక పై మెడ నిక్కించుటయును బ్రహ్మాండంబు పైచిప్ప యతుకు విప్ప
నురక మిన్నేటి నీరెల్లఁ గలకుటూర్పు, వడిని సుడివడి పిండలివండు గాఁగ
గరుడుఁడే తెంచుటయు రమాకాంతుఁ డెక్కె, విజయలక్ష్మీసనాథు నా విహగనాథు

మ. గరుడస్కంధము మీఁద మేరువుపయిం గాలాభ్రమో నాఁగ ని
ర్భర వేగంబున నేగుదెంచి నగరప్రాకారసంరోధిభీ
కరసాల్వక్షితిపాలసైనికులఁ జక్రజ్వాలకీలానలాం
తరతూలాకృతి చేసె ద్వారవతి కుత్సాహంబు పుట్టించుచున్. ౬౧

గీ. క్రొత్తమోసులు గుఁబూవుల యొత్తరంబు
తోడి చైత్రంబు వలికింపఁ దులుకరించు
నుపవనము వోలె ద్వారక యుగ్రరిపుల
యాఁక చక్రాయుధుఁడు మాన్ప నరుదు వొడమె. ౬౨

సీ. ఘోషయోషాకుచకుట్మలంబుల మీఁదఁ జంద్రరేఖలు నిల్పుజాణతనము
రుక్మిణీసీమంతరుచిరసిందూరరేఖాపుండ్రకము దిద్దు కౌశలంబు
జాంబవతీసుస్నజలకణంబులు వోవ మీటంగ నేర్చిన పాటవంబు
రుద్రకన్యకలకును గ్రుచ్చి చిక్కు వాపుటఁ దోఁచు రసికత్వపోషణంబు
గలుగు వాఁడు గోపనగరు కలువరేకు
మొనల మై దువ్వ ప్రియురాళ్ళ మద మొనర్చి
పోయి రమ్మని యనిచె నంభోజనేత్రుఁ
డండజాధీశు దీప్రదాహప్రకాశు. ౬౩

క. హారుఁ డిచ్చు వరము తోడం, బురసంరోధద్విషన్నృపులఁ గడపి యనిం
బోరసిన విజయము తోడన్, హరి యంతఃపురము సొచ్చె నఖిలనుతుండై.

క. బలభద్రసాత్యకిప్రముఖుల నలరఁగఁ జేసి నందగోపతనయుఁ డెం
డల వాడిన సస్యములకు, నెలమి యొసఁగు మేఘమునకు నెనయై తగి యొప్పెన్.

క. పితృగతిగను వాలస్యము, శతకల్పసమాన మయ్యెఁ జక్రాంకునకు
న్ధృతి జాంబవతీదర్శన, రతికౌతూహలము మనసు రాయిడిపఱుపన్. ౬౬

క. అంతఃపురాంతరస్థిత, కాంతాగృహములకుఁ జనక కనుగొనుచుఁ దా
గ్రాంతాసుతుసుతగృహమున, కెంతయుఁ దనుకమునఁ జని యెంచివిభోత్కర్షల్.

చ. చని తనపోయివచ్చినప్రకారము సర్వముఁ దెల్పి జాంబవ
త్తనయ మనఃప్రసాదసహితంబుగఁ జేయు నవోపచారముల్
మనసు గరంగఁజేయ నొకమానము తద్భవనంబునందు ని
ల్చె నఘవిరోధి యత్తరుణి చేసినపుణ్య మగణ్య మయ్యెడన్. ౧౮

—॥ జాంబవతి గర్భోత్పత్తి ॥—

చ. కమలదళాయతాక్షుకృప గర్భము దాల్చిన భల్లుకేంద్రపు
త్రి మిగులు స్వాతితువ్వర గరిష్ఠమణిన్ ధరియించు శుక్తిచం
దమునఁ దదుద్భవుండు గుణధన్యుఁడుఁ జంద్రసమానకాంతివి
భ్రముఁడు వధూకుచాభరణభావభవుండును గాకయుండునే. ౧౯

క. హరితేజము నిజగర్భాం, తరమున ధరియించి యొప్పెఁ దాటంకిని భా
స్కరగర్భిణి యగుసంధ్యా, తరుణియునుం బోలె నధికతరరాగమునన్. ౨౦

మ. అయభాపూర్వవపుర్విలాసము స్వభాషాదాననైరాగ్యని
ర్ణయసంక్రాంతమనస్స ముగ్ధతనిజప్రాణేశసంసర్గ మ
ష్టియుగీసంప్లవనోపదేశము త్రిమక్లిన్నాంఘ్రివిన్యాస మ
వ్యయనిద్రాసుఖగోల మిందుముఖి గర్భాధాన మొప్పం గడున్. ౨౧

గీ. మధురసము గ్రోలి తేలెడు మధుకరములు
గలుగు వెలిదమ్మి విరిపోలెఁ జెలువ మొగము
వెలయఁ బారిప్లవాక్షి తారలఁ దలిర్చె
యాడవేంద్రమరాల మాన్యోన్నమొంద. ౨౨

క. సీమంతవిరహితం బగు, సీమంతిని కచభరంబు చెలువగు మర్యా
దామార్గోల్లంఘనపర, మై ముఖశశిఁ బొదువు తిమిర మన నురుతరమై. ౨౩

గీ. అబ్ధినుదయించుశశిమేననంటిపిదపఁ, దనువుతడియాఱరాలుముత్యాలువోలె
హంసగామినివదనంబునందునుండి, యురకపలుమాఱుఁజిన్నచిట్టములు వెడలు

గీ. డెప్పరం బైనతనదు కాఠిన్యధనము
పోవఁగల దని తర్కింపఁ బొడము చింత
మొగము గందెనొ యనఁ గుచయుగము సతికిఁ
జూచుకాక్రాంతనీలిమ సొబగునొందె. ౨౫

క. క్రొందళుకు కల దనఁగా మఱి, కొందళుకు లేదనఁగ నున్న కోమలిమధ్యం
బందఱకుఁ గలుగుటే తెలి, పెం దానవ మెడలి గర్భబృంహితమగుచున్. ౨౬

గీ. అతివబింబారుణాధర మ్మాను వేళ, మందభావంబె చూపు మురుండుఁ దలర
జడిమ గావించుటకుఁదాన చాలుఁగాదె, బింబికాఫలలాలసస్పృహాజనులకు.

గీ. దరవికచపద్మవదన మృత్స్నా బుభుక్ష, యసురవైరికి నానందమొసఁగఁజాలె
గ్రస్తనీలాభపటలశరత్తుకరణిఁ, జిట్టుము లకాలపుష్పవిజృంభణముగ. ౨౭

క. సొమ్ములు విరళముగా నా, కొమ్మ ప్రకాశించెఁ దెలుపుఁగొలుపు మొగముతో
నెమ్మెలఁ గారా కెడలుచుఁ, గమ్మవిరులగుత్తి గలుగుగవాసరమ క్రియన్. ౨౮

శా. ఏకాంతం బగు వేళ వచ్చి సతిమో మీక్షించి మృత్స్నాసుగం
ధాకీర్ణం బగు మోవి యాని మురదైత్యారాతి మోదించు న
మ్మాకందప్రసూనపల్లవంబుఁ గడుఁ బ్రేమం జంచునం జేర్చి యు
ల్లోకానందముఁ బొందు కోకిలమునల్లుప్రక్రియం జూపుచున్. ౩౧

ఉ. ఐదుగ్రహంబు లుచ్చగములై విలసిల్లెడుపుణ్యవేళ శా
తోదరి గాంచెఁ బుత్త్రకు సముజ్జ్వలలక్షణలక్షితాంగు స
మ్మోదలి దీపయుక్తదశ భానుమదగ్రిమదిక్కు నిర్భరా
మోదవిశాలజాలకసముజ్జ్వలమంజరి యయ్యె నయ్యెడన్. ౩౧

సీ. ప్రతివేశినీసమర్పితతపతోయహారిద్రపంకకషాయము దితంబు
మహిషీవిషాణకోమలధూపమాలికాలింగితాఖిలకకుప్ప్రాంగణంబు
నవనవనింబపల్లవగుచ్ఛకవచితద్వారబంధోపరదారుకంబు
మోహాంధహారిమహస్ఫురంఖ్రిఘట్టితవిద్రుమదేహళీభద్రతరము
మంత్రవిత్పురంధ్రిమణిగుంభితంబునై, కమలవదనసూతికాగృహంబు
నలువఁగన్న నాఁటినలినాక్షుప్రోక్కిలి, వోలె నిత్యలక్ష్మిఁ జాలనెఱసె. ౩౨

ఉ. సూనుఁడుపుట్టినం బ్రమదశోభనచంద్రనవోదయంబున
న్మానసవార్ధి యుబ్బవఁ ధుమర్త్యనుఁ డాగమతత్త్వదర్శన
జ్ఞానధురీణులైన ద్విజసత్తములం బిలిపించి యిచ్చె గో
దానసువర్ణదానమహా*దానముఖాఖిలపుణ్యదానముల్. ౩౩

గీ. జలద ముదయింప నాపోవఁ జాతకములు
తుములధారాముఖాంబుబిందువులఁ గ్రోలి

---

* భువిదాన- మూ.

యలరు క్రియఁ గృష్ణునకుఁ బుత్రుఁ డవతరింప
భూరిఁ దసిసిరి భువిఁ గల్గుభూమిసురులు. ౮౬

సీ. ఉష్ణాగమారంభయోగంబునవపోలె దినమండలము మెఱుఁగెక్కి యలరె
మహిచక్రమంతయు మలయాచలంబయ్యెఁ దనుపుగాడుపులు వాసనలు చల్ల
భసితనిఘృష్టదర్పణబింబములకాంతి నాలింగనము చేసె నఖిలదిశలుఁ
గుడివంకసుడిపీఁకఁ గొదమకీలలు పర్వ నాజ్యమానియుఁ బోలెనగ్నులడరెఁ
బట్టులేదని గగనంబుఁ బాసి వచ్చు, చుక్కగమి యనఁ బ్రాక్పురిపోన గురిసె
సర్వలక్షణపరిపూర్ణచారుమూర్తి, పట్టి జాంబవతికిని జూపట్టినపుడు. ౮౭

గీ. నలువ ప్రజలనీనునాఁటిసందడి వోలె, ద్వారకాపురమున బోరుకలఁగ
సురలు సిద్ధమునులు ధరణిదేవతలును, బాలుఁజూచు వేడ్క నోలిఁబొదువ.

—। సాంబకుమారుని బాల్యము ।—

గీ. పురుడుచన్నపిదపఁ బురుషోత్తముఁడు సాంబుఁ, డనెడు పేరొసంగ నాత్మజునకు
నిద్ధరత్నమునకు నిది యిట్టి దని జాతి, యేర్పరించు నేరు పెసకమెసఁగ. ౮౮

సీ. చిలుకునూనియలఁ జిమ్మిలిముద్దయునుబోలె సతతస్నైలార్ద్రిమస్తకము దనర
జిలుగువెన్నలఁగ్రోలు తెలితొగవిరివోలె నుగ్గానుముఖపద్మ ముజ్జ్వలముగఁ
గాంతిపూరమునిండు కమలాదియునుబోలెఁ గాలుఁ గేలల్లార్చుగాత్రమమర
మెట్టతామరలఁ దుమ్మెదఱెక్కలునుబోలెఁ గన్నులనంజనాంకనము లొదవఁ
గదియుశ్రుతిగూడ మెఱయుశంఖంబువోలెఁ, గంఠమూంకృతికలకలోద్గారిగాఁగ
శుక్తిలోనున్ననూతనమౌక్తికంబు, వోలెఁ బొత్తులఁ బవళించుబాలకుండు. ౮౯

గీ. నవ్యరత్నతరక్షురార్ణాఖముఖమున, వెలయు తలిమతలంబున నలరుషట్కె
కౌస్తుభముతోడవటపత్రకమున నిదుర, వోవు బాలముకుందుని పోలుపు దెలిపె.

శా. సాలప్రాంశువిశుద్ధనూతనసుధాసౌధాంతరాళంబునం
దాలోలాక్షులు కృష్ణనందను మనోజారాతిసంపూర్ణలీ
లాలంకారు విచిత్రరత్నమయడోలాహ్వానునింజేసి యు
య్యాలో లాలి యటంచుఁ బాడుదురు వీణారావహేలాగతిన్. ౯౦

ఉ. విందులువిందులంచు నరవిందదళాక్షులు హస్తపద్మముల్
గ్రందుగఁజూప వాలుఁ బెలిగన్నులు చెన్నెసఁగంగఁ జక్రభృ
న్నందనుఁ డందియల్ మొరయ నవ్యకటీతటహేమకింకిణీ
కందళితారవంబు చెలఁగ న్నడచుం దలిదండ్రు లుబ్బఁగన్. ౯౧

శా. గోవత్సంబుల వెల్చు, బండ్లు దఱుముం, గ్రోలుం బయోధారఁ జా
ర్యావేశంబునఁ గన్నుఁ బ్రామి, శతవిద్యల్పన్నుఁ, బీడింపఁగాఁ
బోవుం బాములపైని, జంచలత చూపుం జెట్లకుం జెట్లనుం
లావం బెక్కుడు సాంబుఁ డచ్యుతుని లీల ల్నేర్చికోఁబోలునా. ౯౨

క. మీటించుఁ బర్వతంబులు, పోటనబాతులుగ వీరపురుషాగ్రణి యా
స్ఫోటించె బాలకేళీ, నాటక మొనరించునాఁడునాఁటికి నెలమిన్. ౯౩

క. ఉపనయనగౌరవంబున, విపులప్రభనొందె వృష్ణివిభునందనుఁ డా
త్రిపురాంతకుండె తానఁట, యుపనయనముచేతఁ దేజ మొదఁగవలదే.

గీ. దినదినమునకుఁ బాల్యంబుదివిచిపోవ, యౌవనారంభ మొద వెఁ గృష్ణాత్మజునకు
శుక్లపక్షంబునందలిసోమునందు, బింబపరిపూర్తికళలతోఁ బెరిఁగినట్లు. ౯౫

గీ. నవనవపరాగమోహచూర్ణంబు చల్లి, యజుఁడు సారససౌభాగ్యమాహరించి
చేసెఁగాఁబోలు సాంబునిచిన్ని మొగము, నిత్యలక్ష్మీనివాసమై నించుఁగళలు.

శా. అంబూద్గారిపయోదమేచకకచుం డాజానుబాహాయుగుం
డుం బద్మచ్ఛదచారులోచనదళుండు న్బింబతామ్రాధరుం
డుం బక్షీంద్రసమానవేగుఁడు గుణాఢ్యుం డబ్ధినిమ్నాశయుం
డుం బుష్పాయుధమూర్తి సింహగమనుండు న్సాంబుఁ డొప్పెం గడున్. ౯౭

చ. అవనికి భావికాలమునయందు డిగంగలపారిజాత మా
త్రవిటపడింభకద్వయము ద్వారకకు న్మనుమున్న పన్ప న
న్నవకపుఁగొమ్మదోయి హరినందనుబాహులపేర నిల్చె వా
ని వెలయఁజేయు సాక్షులు విదిగ్గలహస్తనఖాంశుపుష్పముల్. ౯౮

క. హలకులిశంబుల నిజకర, తలమున వహియించె నతఁడు తనపెదతండ్రుల్
బలభద్రుఁ డద్రివైరియు, హలి కులిశియు నగుటఁ దానునటులయ్యెనొకో.

గీ కోరివేఁడి వచ్చి శౌరికిఁబొడమిన, యష్టమూర్తి యగుట నతనినడుము
నందు వచ్చినిలిచె నంబరతత్త్వము, నిలకు నట్టితెఱఁగుఁ దెలుపుకరణి. ౧౦౦

గీ. కన్నుఁగలువలు రాగసాగరము హృదయ
చంద్రకాంతంబులును వికాసంబు నుబ్బఁ
గరఁగి నీరొటయును జూప ధరణిఁ గలుగు
చాను లలరిరి యదువంశచంద్రుఁ జూచి. ౧౦౧

సీ. తండ్రి బాహావక్రధారావిదారితబాణాసురభుజాలిబలవిరోధి
తల్లి లోకముల నుద్భవమొందఁగాఁ జేయువనజాతజాతునిమనుమరాలు
తోడఁబుట్టినయన్న దూషితశంబరగర్వుఁడై వెలయు ప్రద్యుమ్నమూర్తి
తనపుట్టినకులంబు ధనదేంద్రజలధీశతులితయాదవవీరవిలసితంబు
రూపమనపాయమౌజ్జ్వల్యగోవర్ధనాద్రిశిఖరమపఘన మనఁగల్గు చిన్నిప్రాయ
మలనలజయంతనలకూబరాదులైన, నించుకంతయు సాంబుతో నెనయు లేరు.

గీ. చంద్రశీతల మయ్యె నాసకలలోకనాగుణనయుని తనుకాంతి నలినముఖుల
వెన్నలోలెను గరఁగించు విపులవోక్షము, తాపభానుమరీచిసోదర మనుటనా.

మ. మహితాంగాభినయాభిరామముగ నానూత్నయౌవలు త్కేర్చె వా
గ్గృహగర్భంబునఁ గుస్తరించె నయుశక్తిసిద్ధి యాచారసం
గ్రహ మూహించె ధనుఃకళాగమపరీణాదీక్ష వర్తించె న
మ్మహిమాహ్యంపు గురూపదేశమహిమాస్త్రీస్పృహాదర్పసఁడై. ౧౦౪

క. సాంబునిగుణములు నిఖిలజగంబులఁ గర్పూరఖండకాంతి వాసిం
కాం బూర్వపక్షమయ్యెఁ గృతంబునఁ గలరాజసుతుల తాదృగ్గుణముల్.

సీ. తారుణ్యరసగృహద్వారదేశమునందు నిమ్మఁబోగుతలు పమ్యె వెడఁదయురము
మదమహోక్షమునందుఁ బోదలుమూఁపురమయ్యెబలితంపుమూఁపులబటువు బిగువు
నిబిడగాంభీర్యాంబునిధియందుఁ జంద్రోదయంబయ్యె నెసలంబగుమొగంబు
గమనము దేభరాజమునందు దంతకుంతములయ్యె దృఢభుజాదండయుగళి
ధైర్యశౌర్యాఖ్యమల్లసత్వములు పెనఁగు
కంబములచేగ వరియించె ఘనతఁదొడలు
లలితకంఠీరవేంద్రావలగ్నుఁ డతని
నాలుగంచులనవయౌవనంబునందు. ౧౦౬

వ. వెండియు నప్పుండరీకాక్షనందనుం డమందానందసౌందర్యచంద్రాతపచు
ళుకితయువతిలజ్జాంధకారధారాప్రవాహుండై త్రిభువనమోహనుండై
తల్లిదండ్రులకు నుల్లసంబును గురువులకుం బరమశుశ్రూషణంబును బాంధ
వులకు భావబంధనంబును వంశంబునకు విభవమాంసలత్వంబును బొందిం
చుచు వితరణంబునకు మణిశిఖరియు విద్యలకు విబుధగురుండును వివేకంబు
నకు విష్ణునాభీసముద్భవుండును విజయంబునకు విహారణగృహంబును నై
విలసిల్లె నంత. ౧౦౭

— లక్షణాకన్యావర్ణనము —

శా. ఆకాలంబున హస్తినాపురమునం దవ్యాజనవ్యాజిత
శ్రీకాంతిం బ్రథమానరూపనిధి లక్ష్మీపక్ష్మలాక్షీపద్మ
ఖాకారాక్షత లక్షణాఖ్య యగుకన్యావర్య దుర్యోధన
క్ష్మాకాంతాత్మజ యొప్పు దర్పకభుజాంచచ్చాప మానేపునన్. ౧౦౮

క. భానుమతీగర్భసుధా, భానువునం దనతగిలిన బాలిక సుధయో
నా నఖిలనేత్రపేయా, నూనద్యుతి నతనుసంపదుదయ మొనర్చెన్. ౧౦౯

గీ. జవ్వనమువచ్చుటకుఁబూర్వశైశవంబు, పోవుటకుమీఁది నెమ్మిచభావభవుఁడు
పంచశరియనుపంచాంగపత్తి మొదుఁ, గనియెనోకాని యొక్కలగ్నము నొసంగె.

క. ప్రాయమురాఁ బయనముగా, నాయెడ బాల్యంబు జాఱ నాయితపడఁగాఁ
దోయజముఖి శాత్రవమన, స్థాయుగ సమ్మర్గమునకుఁ బానకమయ్యెన్.

ఉ. అమిహికావికారముక్రియం దను శైశవ మోసరిల్లఁగా
నామనివోలెఁ బాయ మఖిలాంగవనావలి నావరింపఁగాఁ
గోమలలీల నీలకచగుచ్ఛమిషంబునఁ బర్వె షట్పదీ
స్తోమము మోవిడా తెసఁగెఁ దోరపుమోదుగుఁబువ్వ నల్వసన్. ౧౧౨

సీ. వ్రాక్పార్శ్వమున మొగ్గలెలసి మీఁదికినిక్కె ననఁ బూపచను మొగ్గలంకురించె
గూఁటిలోననయుండికొదమచకోరప్ప తెగయుచందమునఁ గన్నుఁగవ బెళికె
నాభికూపంబులోన మునింగెనో యన నవలగ్నయష్టి తానవము నొందె
శైశవనది యింకి చన నొయ్యఁ గాన్పించుపులినావకాశమై పొసఁగెఁ బిఱుఁదు
గమనవిషయమునఁ బదపంకజములకును, సుకేసరాయించ నెమ్మేను సోఁగతీఁగ
తావిరాకకుఁ జయ్యనఁ దలుపు దెఱచె, నంబుజాక్షికిఁ దొలుజవ్వనంబునందు.

సీ. నీలంపు నెఱరంగు నిగిడించు కురులును నిగనిగ వెలయించు నిటలతటముఁ
జిఱునవ్వు మొలకలు చిగిరించు మోవియుఁ బాదు చేర్పడి యొప్పు బటువుఁజన్ను
లస్తివాదము మానునసదు నెన్నడుమును గాంభీర్యమూరయఁ గడఁగునాభి
వాస్తల్యముదయించు వాటంపుఁబిఱుఁదును మాంద్యంబు నేర్చుగమనవిభూతి
సరసభావమునకుఁ బురపురమను చెయుల్, లమృతగర్భమైనయలరుఁబల్కుఁ
గలిగి క్రొత్తప్రాయ మెలయుచో దీపించె, ధార్తరాష్ట్రతనయ ధన్యవినయ.

చ. కురులు నిండి వచ్చుకుచకోరకయుగ్మము ధాళధళ్యముల్
పొదివియు బిత్తరంపుఁ బొలుపు ల్పచరింపనిచూపుఁగోపులుం

జడురుఁదనంపు లేఁబదను సాగియుసాగని ముక్తాఁబక్షులు
గ్నదవతియందు నొప్పుఁ దనుమాలిక యౌవనగంధ మానుటన్. ౧౧౫

సీ. నన లెత్తె నేత్రకోణములఁ బుష్పాస్త్రశస్త్ర ప్రఘూర్ణోన్నమచ్చకచకములు
తలచూపెఁ గటిసీమ దానాంధ ధన్యదంతావళము స్తనకస్థాల్యలక్ష్మి
పాకంబునకు వచ్చెఁ బరువంపుఁ జాలింగ్ల లలితతాళీఫలోల్లాసమున,
ధ్వని చూపె నిజసూక్తి వైదగ్ధ్యభారతీకీరకలక్వాణవిలసనములు
వన్నియల మించె దేహసువర్ణలతిక, యతనుగతి చూపె రతికాంతులాస్యవీథిఁ
గురుధరాధీశతనయకు గానబుఁగోదము, కలికిజవ్వనమెలమి మైఁగౌఁగిలింప.

శా. లావణ్యౌఘసముద్రవేల మదనాలంకారశాస్త్రంబు ద
ర్పావిర్భావనిధాన మవ్యయవిలాసావాసభూపాంకుర
శ్రీపీయూషమృతవర్తి సూక్తిసుమమాశృంగారసింహాసనం
బా వామాక్షి నవోదయోద్గతవయోహావానుభావంబుగన్. ౧౧౬

సీ. పాపటచెంద్రంబు పల్లవద్యుతి యయ్యె నలక లాకులకప్పు చెలువ మయ్యె
మందహాసాంశుసామగ్రి ప్రసన్నన లయ్యెఁ జనుదోయి పుష్పగుచ్ఛంబులయ్యె
నంగరాగము పరాగాభిరమ్యంబయ్యెఁదనుగంధములు పువ్వుఁదావు లయ్యె
జిగిమీఱు రోమరాజి మదాళికులమయ్యె నడపు లారూఢకేకి నటనలయ్యె
మదభరోద్భిన్నోద్భవంబు చెమటలతాంత, మధుకణాసారసారసామ్యమునహించె
నాసుమోధనుపుత్రికి యౌవనోప, వనము పాయంపుటామని వచ్చిపొదువ.

గీ. మగువచూపులందు మార్గణగణములు, దర్పకుండు తీఁడి దాఁపఁబోలు
యువమనంబు లెల్ల నుచ్చిపాఱఁ దొడంగె, ధైర్యకంచుకము విదారితముగ.

క. ధృతకుంకుమధాతువు లూన్నతనుకరీపత్ర వల్లిరేఖావృతముల్
సతికుచము లచలములకుం, బ్రతి యయ్యెను నలరునుభయపక్షవశములై

క. ఘన మేనా యేను ఘనమో, యని జఘనముఁగుచభరంబు లడిగిన నవుఁగా
దన నేరక యవలగ్నము, చనియె నెటకొ సూక్ష్మదర్శి సాక్షి నుడువునే.

సీ. సతికొప్పుసరిపూనఁ జమరవాలంబులు గోరె నేనియుఁ దోఁక గోయవలదె
ముకురాస్యసుస్వరంబులఁబోలఁ బికములు మొగిసె నేనియు నోరుమూయవలదె
దీపకాంతులు సుదతీలోచనముల ఘర్షించె నేనియు నివాళించవలదె
శశి వధూమణిమోము సవతుకుఁ గడఁగెనేఁ బొదివిముక్కున మసిపూయవలదె

యనవగతైక్యకలావణ్యయౌవనోద,యాభిరామ్యసమారూఢయగుచు గూఢ
పద్ధ్వజకుమారియొప్పునా భావభవుని, జీవయుతుఁ జేయఁగాఁగాయసిద్ధియనఁగ.

ఉ. కమలసహస్రముల్ నయనకాంతి యొనర్పఁ గపోలబింబముల్
కుముదహితాయుతంబు నొడఁగూర్పఁ బెనంగు మృగాక్షిమోముతోఁ
గమలముఁ జంద్రుఁ బోల్చు కవిగాథలకెయ్యది మేర యుత్తమో
త్తము నధము న్సమాన మనఁ దాఱఁడె బుద్ధి యవజ్ఞ చేరదే. ౧౨౩

చ. మరుకరవాలు మన్మథుని మంత్రరహస్యము కాముదీము శం
బరరిపుభాగధేయము రమాసుతునోముఫలం బనన్యజ
స్ఫురణవిధాముహూర్తము మనోభవుదోర్బలవైభవంబు నాఁ
గురుధరణీతలాధిపతికూఁతురు బ్రాంతి యొనర్చుఁ జూపరికిన్. ౧౨౪

సీ. కురులు చీఁకటులేని విరియకుండుట యెట్లు ముఖచంద్రచంద్రికల్గాంచిపర్వ
నడుమాకసంబైనఁబడకయుండుట యెట్లు కుదురులైచనుగుబ్బకొండదోయి
కటి సైకతంబైనఁ గరఁగకుండుట యెట్లు లావణ్యవర్షకోలాహలమునఁ
దొడలనంటులయేని దూలకుండుట యెట్లు గమనమత్తేభసంఘర్షణమునఁ
బదము లబ్జంబు లేనియు నుదితనఖర,చంద్రికలచేత విలసిల్లుచంద మెట్లు
మన్మథుఁడుపన్నియాడించుమాయగాని, కాంతగాదిది యెందునీక్రమముగలదె.

వ. ఇట్లు సర్వలక్షణసంపూర్ణశరీర యగు లక్షణాకన్యావిలాసం బశేషభువనమో
హిని యై నిజహృదయవిగాహమాననమనోజతేజోవిశేషయై సాంబునందుఁ
బ్రతిబింబితమనోరథయై యుండెఁ దత్సమయంబున. ౧౨౫

—॥ సాంబుఁడు లక్షణ సౌందర్యము విని విరాలిఁ బడుట ॥—

క. కర్ణాకర్ణిగ నావర,వర్ణనిగుణమణులు జాంబవతితనయునకుం
గర్ణాభరణము లయ్యె సు, వర్ణస్యూతములు నభినవంబులు నగుచున్. ౧౨౬

క. హరియించెఁ బ్రద్యుమ్నుఁడు, హరినందను ధైర్యవిత్త మడరగుటయు న
య్యిరువురు సవతులకొడుకులఁ, బెరుఁగ దెమాత్సర్యమాత్మభేద మొదవదే.

చ. ఉరవడిసేయు తెమ్మెరల కుష్మాను నూర్చుచుఁ జంద్రచంద్రికా
ఝురములు గప్పిన న్మొగముచక్కటి వెల్వెలనై చరించుచున్
విరులసలార హృజ్జలజవృంతపరిచ్యుతి నొంది వాడుచు
న్స్మరుశర మింత తాఁకుటనె మాధవసూతి తపించు నిచ్చలున్ ౧౨౭

క. సాక్షాత్కారము లేదు ని,రీక్షింపఁడు చిత్రరూప మేనియు నంభో
జాక్షతనూజుఁడు సతి ప్ర,త్యక్షం బై యున్నయట్లు తమకమునొందున్.

సీ. అంబుజంబులనింతియడుగులనుపమింపఁదల్కుచియందులనిశాంధతకునడుగు
సైకతంబులఁ జామజఘనంబుసరిపోల్పఁ గ్రిమ్మియందులయస్థిరతకునుడుగుఁ
గొండల నెలనాఁగకుచముల నెనసేయ వెదకి యందులధాతువికృతికుడుగు
శశినింతివదనాంబుజముసాటిసేయంగఁబూనియందలియొచ్చెమునకునుడుగు
బేడిసెఁ గొప్పకన్నులతోడ నీడు, సేయ నూహించి వలవంత చిక్కు లరసి
యుడుగునీలాభ్రకచమూర్తియుల్లమునకు, నిత్యదీపప్రకారమైనిలువనతఁడు.

ఉ. కేకికలాపలక్ష్మిఁ గనుగీఁటుచు నీలశిలాకికానవా
త్సేకము నాకళించుచుఁ గసీసపుఁబట్టులచుట్ట మాచు నె
ట్టాకటిభాగస్థైర్యమున కాస్పద మాసతివేణి నాకనుం
జీఁకటి సేయు నక్రమవశీకృతు లాచరితాన్యనిగ్రహుల్. ౧౩౨

క. శుకవాణివదనశశి మా,మకలోచనపద్మములఁ దమము గొల్పెడుఁ జం
ద్రకమృగమదలాంఛనమున, సకలంకుల కేల గల్గు సౌజన్యంబుల్. ౧౩౩

క. శైలస్థూలతరం బీ, కాలాగురుగంధకుచయుగం బటుపరిమా
ణాలంకృత మగు నామన,మేలాగునఁ దూఱి యున్న దిది వింత యగున్.

క. కోమలతాగాహువు వద, నామృతకరుఁ బొదువ నొడియు నని మేరలుగాఁ
గామాహితుండికుం డిడు, నామర్యాదలు మృగాయతాక్షివళు లగున్.

ఉ. సారములేని రంభల ప్రచారము లేదని చక్రవర్తి శం
బైరుచిఁ గప్పు సామజకరాభినయంబు హసించియుం దదా
కారమె చూపుయూవతశిఖామణియూరుల నామనంబు సం
చారము చేయుచున్నది వశాగతి దీని మరల్ప నేర్తునే. ౧౩౬

క. చనుపకపువిరులసర మగు, వనజాయతనయనతనువు వారక మల్లో
చనమధుకరంబులకు మో, హనిరూపణమై సుగంధ మలరుచు నునికిన్.

వ. అనిమనోభవశరగరుత్సమీరణవిశీర్ణహృదయుం డై యమ్మదనజనకతనయుం డు నెళవుననె యుండి యేకాంతంబున నిజస్వాంతంబున వితర్కించు.

ఉ. బాలికగావునం గదిసి పైఁబడ నోడినక న్నెఱింగి కెం
గేలఁ గుచాంబరాంచలముఁ గీల్కొన మ్రోలికిఁ దివ్వ నెన్నకున్
వ్రాలి మదీయధైర్యమను వాలుగుఁబట్టఁ గడంగుకాముచే
గాలపుఁజప్పఁ బోలుసతిగాత్రము గాత్రము చేర్పఁగల్గునే. ౧౩౮

ఉ. చేరువ మోముమోముఁ దగఁ జేరిచి వాసన గ్రోలిక్రోలి దు
ర్వారమదాతిరేకమున వాతెఱ (యించుక) పంటనంటినం
గ్రూరకటాక్షవీక్షణశిఖు ల్దలిగించుచు నాజ్యకుంభముం
గా రహి నామదిం గరఁచుకామినిఁ గూడెడుజాడ యెట్టిదో. ౧౪౦

చ. కినియుడు నేను మ్రొక్కిన నొకించుకరోషము నోసరించి పా
దనలినపత్రతాడనవిధం జరితార్థునిఁ జేయుచున్నయ
వ్వనితచెమర్చుమో మమృతవర్షి సుధాకరబింబ మంచు నె
మ్మనమున సంస్మరించి బహుమానము సేయుట గల్గు టెన్నఁడో. ౧౪౧

చ. మును రతి పువ్వుబంతులకు మోదుగుమొగ్గలు చేర్చిన ట్లురు
స్తనముల నే నఖాంకములు దార్చిన నోర్చి పునారతిక్రియా
జనకము లైనచేష్టలఁ బిసాళము చూపు మసారసారలో
చన మది మెచ్చఁగాఁ బెనఁగుచందము లెన్నఁడు నాకుఁ గల్గునో. ౧౪౨

వ. అని యథోచితజాపట్టి లక్షణపయింబుట్టినవలవంత బలవంతంబగుటయు. ౧౪౩

సీ. స్రక్చందనముల జాజుసొమ్ములు గీలూడె నని కళాదునిమీఁద నాగ్రహించుఁ
బొరలంగఁ బాన్పుగళ్పాడుచేల నులివడ్డ నుడిగంపుఁబూఁబోండ్ల నురకకినియు
వలపు చాల దటంచు నలుగు సైరంధ్రిపై యక్షకర్దమచర్చ యరుచి యైన
నమృతోపమానంబు లగుభోజ్యములు చప్పనైన మహానసాధ్యక్షుఁ దఱుము
రానినిదురలు వోవు వారణరథాశ్వపంక్తి నెక్కనకాని వే పఱపనోపఁ
డచ్యుతునిపట్టిసాంబుఁడాహారిణనయన మీఁదఁగలుగువిరాళిచే వేఁదుఱొందవి.

గీ. ఇతఁ డిచట మదనశరమర్దితధైర్యుం డగుచు వగలఁ దెరలఁగఁ గురుభూ
పతిపురమునందు విష్ణుప్రతిమోత్సవ మాగమోక్తపద్ధతి నడచెఁ. ౧౪౪

—॥ సిద్ధాంతదర్పణగురుప్రస్తావన ॥—

ఉ. ఆతిరునాళ్లకు న్వేగి రఖిలాగమవేదులు వీతఖేదు లం
ద్యోతితభక్తివాదులు విధూతమతాంతరవేదు లుగ్రదో
షాతపచంద్రపాదులు నిరస్తసమస్తవికారశాదు ల
ర్చాతనుపూజనాహతవిషాదులు సాదులు నైనవైష్ణవుల్. ౧౪౫

సీ. దోషాంధకారంబు దొలఁగించు చండదీప్తులు వోనిద్వాదశపుండ్రకములుఁ
దన్మధ్యగతములై ధవళాంబుజపరాగశుభ మామతించు శ్రీచూర్ణరేఖ

లపవర్గరమఁ దామె హత్తించు వరణదామములుఁబోలినతిరుమణివడములు
విష్ణుగర్భత్వసంవృతి దేవకీగర్భములు వోని తిరుపగూడలబెడంగుఁ
జెర్వములుఁజెంబులాదియాచిహ్నములును,గలుగుశ్రీవైష్ణవశ్రేష్ఠులలమికొలువ
ద్వారవతినుండి చనియెనాదంతిపురికి,నపుడు సిద్ధాంతదర్పణుండనుగురుండు.

శా. ఆచార్యోత్తము హేమపల్లకియు హేమాంభోజరాగప్రభా
వీచీరమ్యము శైబికాంసపదవీవిన్యస్తదండాగ్రమై
తోఁచె న్విష్ణునివాసమై యరుణదీప్తుల్పర్వఁ గాలంబుపైఁ
బ్రాచీదిక్తటనుండి వచ్చు రవిబింబంబో యనం దోఁచుచున్. ౧౦౮

వ. అట్లు చని యయ్యాచార్యవర్యుం డార్యధుర్యుం బగుహస్తిపురంబున కరిగి తృణీకృతహరిహయనగర సౌభాగ్యధట్టం బగునప్పట్టణంబునందు సిద్ధాపూర్వకంబుగా విరచితానుష్ఠానుండై మహోత్సవసమృద్ధంబును సమిద్ధగరుడధ్వజశిఖరవిలిఖిత గగనతలంబును దివ్యప్రబంధానుసంధానబంధుర భాగవతవదనధ్వని ముఖరితగవాక్షరంధ్రంబును వైనతేయాదివాహనవ్యూహామహితంబును మిహిరమండలసువర్ణకలశదశశతాలంకృతంబును దూర్వాదళశ్యామలకోమల హేమఘూమధోరణీధూసరితదశదిశంబును నమరమిథునసమానవారీనరాకీర్ణంబును నైన యాయర్ణవశాయికోయిలం బ్రవేశించి జనార్దనమూర్తి యగు నద్దేవతాచక్రవర్తిని సేవించి యుచితకృత్యంబులం బ్రవర్తించె నంత. ౧౦౯

క. సిద్ధిప్రదు శేషోపము,బుద్ధున్ బుధపూజితాంఘ్రిం బూతచరిత్రున్
సిద్ధాంతదర్పణుం గురు,వృద్ధులు సేవించి రమరవిభులు హరిబలెన్. ౧౧౦

క. ఆయయ్యచేత నఖిల,శ్రేయస్సంప్రాపకైకచింతామణిచేఁ
గాయజగురుతత్త్వము ని,శ్శ్రేయసకారణము కురువరేణ్యుల కొదవెన్.

వ. వెండియు నమ్మహానుభావుండాస్తిక్యబుద్ధి ప్రశస్తులును విద్వత్ప్రశస్తులంబులు నగుభీష్మద్రోణవిదురాదులకు దనుజగిరిభిదురాకారం బగు మురారిపరమతత్త్వంబుఁ దెలిపి పంచసంస్కారసంస్కృతులం గావించి యభిగమనోపాదానవిద్యాస్వాధ్యాయభక్తిప్రకారంబులు సుధాకరకరపోషకభాగ్యస్వరూపంబులును స్వజ్ఞానప్రాపకప్రాప్యజ్ఞానంబును నానుకూల్యసంకల్పప్రాతికూల్యవివర్జనభావిరక్షణవిశ్వాసగోప్తృత్వవరణాత్మనిక్షేపణకార్పణ్యంబులును శరణాగతధర్మంబుల మర్మంబులు ను భాగవతవాత్సల్యంబు ను బరమపూరు

షపూజానుమోదనంబును దా నర్పించుటయు నఖిలేశ్వరునియందు మాయ
సేయకుండుటయు హరికథాశ్రవణంబును విష్ణుస్తోత్రపఠనయంబున స్వకనే
త్రాగవికారం బగుటయు ముకుందునకు దండంబు వొందించుటయు నత
నిం జొచ్చి బ్రదుకుట యు ననుభేదంబులం గల యష్టవిధభక్తిప్రకారంబును
శ్రీభాగవతహరిభక్తిసుధోదయంబులయందుఁ బ్రకటించిన సకలాధిపతిం ద
లంచు నవవిధభక్తియుక్తులు ను బ్రాకృతసంసర్గపరిత్యాగంబును మంత్రాసన
స్నానాసనాలంకారాసనశయ్యాసనంబు లనునవయనంబులం గలుగు తిరు
వారాధనానుష్ఠానాదులు నాదిగాఁగలపరమవైష్ణవసిద్ధాంతంబు బుద్ధిగోచరం
బుగఁ జేయుచుండె నాత నొక్కనాఁడు. ౧౬౭

—| లక్షణాకన్య సిద్ధాంతదర్పణుదర్శనము చేయుట |—

సీ. సద్గుణోజ్జ్వలనఖ తై సాధుకనిష్ఠాబు ననుసరించు మనోహరాంబరములు
వనితయలఁ దనర్చి నారాంగవాజనంబులఁ బోలు నుజ్జ్వలభూషణములఁ
గేసరోద్భేదంబు భాసిల్లుహరికిశోరంబుల నవరించు ప్రసవములును
గంధనహాశ్వంబు పంధించు తైదిరపనుసంబుఁ బాలించు పరిమళములు
నులుపయుచునూడిగపువెలఁదులుధరించి, రాఁగనందలమెక్కి రారాజపుత్రి
గురుజనానుజ్ఞ నాచార్యవరునిఁ గొల్వ, వచ్చెనలుగడ బద్ధలవారుమ్రొక్క.

ఉ. వచ్చి జనార్దనాలయము వాకిట యానము డిగ్గి ముక్తి య
న్లచ్చి ధరించుపంకజములాగున నొప్పు విమానముం దగం
జొచ్చి ముకుందుఁ గొల్చి గుడిచూరెల హేమగృహంబులోనఁ గొ
ల్విచ్చిన దేశికేంద్రుఁ గనినె న్నృపకన్య యనన్యచిత్తయై. ౧౬౮

క. కని కుచభారానత మగు, తనులత గంపింపఁ దత్పదములకు మ్రొక్కెన్
వనలత నిజగుచ్ఛభరం, బునఁ దూలుచుఁ దరువుమూలమున వ్రాలు క్రియన్.

గీ. మ్రొక్కుటయు నన్నుతైన్నుప మోనువిచ్చి, నీమనసులోననుండిననిత్యపుణ్య
సిద్ధివొందెడ మనుచు నాశీర్వదించె, దర్పదూరుండు సిద్ధాంతదర్పణుండు.

వ. ఆశీర్వదించిన నాచంద్రముఖి నిజసఖీసుఖంబునం దనచిత్తంబు సాంబాయ
త్తంబగుట యెఱింగించుటయు నప్పంచసంస్కారచతురుండయ్యువతికిట్లనియె.

శా. ఓకళ్యాణి భవన్మనోరథము నాయుల్లంబునం దోఁచి కా
దే కాంతావృతుఁ డైనభర్త గలుగన్ దీవించితి న్నమ్ము ని
న్నాకృష్ణు పథవుండు పెండ్లియగు నీ వామోహనాకారు నా
లోకింప న్వలతేని చూడు మని యాలోకజ్ఞతాశాలియై. ౧౬౯

వ. శాంతస్వాంతు లగు కతిపయాంతర్వాణులుం దాను నేకాంతంబునఁ ద్రి
యవయస్యాసహితంబుగ నప్పుహిళాలలామం బిలిపించి పింఛలాంఛనచరణా
రవిందతీర్థంబున నయ్యిందువదనవదనారవిందసమ్మార్జనం బాచరించి యచ్చ
టికి నొక నిద్దం బగునద్దంబుఁ దెప్పించి నిరీక్షించు మనుటయు. ౧౫౯

క. పక్షిరథచరణజలజ, ప్రక్షాళనవారిధార భాసుకు ముకురీ
కుక్షిం ద్రిజగము లొక్కట, వీక్షింపఁగ దివ్యదృష్టి వెస నొసఁగుటయుఁ.

క. త్రిజగద్దర్శనభయమున, గజగజ మై వడఁక రాజకన్యకపై పం
కజనాభపాదతీర్థము, ఋజుగతిఁ జిలికింప సుదతి యొడ లెల్ల పుడిగెఁ.

వ. ఇట్లు ధీరస్వాంతను జేసి యయ్యింతికి సిద్ధాంతదర్పణం బిట్లనియె. ౧౬౨

గీ. సుదతి పాతాళలోకముఁ జూడు మిందు, నలరుచున్నారు కర్కోటకాదినాగ
వర్యు లీలోకమున నున్న వాఁడు సువ్వె, బలిమహారాజు వితరణప్రసవభూమి.

క. అటు చూడు మమరలోకము, కుటిలాలక వార లెల్లఁ గులిశాంకునకుఁ
భటు లైనవిబుధవర్యులు, చటులపరాక్రములు రూపసంపన్నహిమల్.

క. బలిరిపుబలిసదనంబులఁ, దల మొలను ధరించె ననఁగఁ దా నున్నది భూ
తల మేతన్మహిమములం, దెలిపెద విను సాధుమతి విధేయచరిత్రా. ౧౬౫

చ. జలనిధు లేడు నేడుకులశైలములు న్ననఖండమండలం
బెలయుటఁ బెన్నిధానములు నేఁబదియా అగుదేశవిస్తృతు
ల్గల మహిమండలిం గరముఁ గన్నియ యల్లదె కంటివే నవో
త్పలదళవర్ణుఁ డైనహరితాళనిభాంబరువీడు ద్వారకఁ. ౧౬౬

గీ. యాదవులువృష్ణులునుభోజులంధకులునువారెయిచ్చటఁదోఁచుచున్నారుతల్లి
వీరిబలపౌరుషాటోపవిజయభోగ, భాగ్యసౌభాగ్యములనెన్న బ్రహ్మతరమె.

మ. కనుదోయి న్నిగిడించి చూడు మిట నో కళ్యాణి శ్రీద్వారకా
వనజాతాకరహంస మయ్యె నిదె దివ్యన్నవ్యసౌధంబు కృ
ష్ణనివాసం బిది విశ్వకర్మ నిజకౌశల్యైకమూ(లంబు)గా
నొనరించె న్బహురత్ననూత్నకళికాయుక్తంబు నుత్యాంతమై. ౧౬౮

సీ. కల్పవృక్షారామకటకభాగంబుల నప్సరఃస్త్రీలు లాస్యములు నెఱపఁ
గుముదకహ్లారసంకులసరోవరములఁ గిన్నరాంగనలు సంక్రీడ సలుప
వితతరత్నస్ఫాతకృతకాద్రికందరభూములం జారణభామ లలర
నభ్రంలిహాదభ్రశుభ్రగోపురముల గంధర్వకన్యలగాన మడరఁ

బృథులజవసత్త్వహయస్వారథపదాతు, లర్థనిధిసేవ్యాభివార్థములును
గలిగి యున్నది చూచితె యలఘుచరిత, మందరాచలధారి శ్రీమందిరంబు.
గీ. మగువయీమేడకునుబశ్చిమమునఁదూర్పు, నందుఁజూపట్టుకాంచనహర్మ్యరేఖ
నలహలాయుధునిల్లు సాత్యకిగృహంబు, నేతవాధిక్యమెన్నంగ నెవ్వఁడోపు.
ఉ. చూచితె యల్లవాఁడు మధుసూదనుఁ డాయువతీమతల్లి గా
దా చపలాక్షి భల్లుకవరాత్మజ జాంబవతీసమాఖ్య త
ల్లోచనచంద్రబింబము త్రిలోచనుఁ రౌడవప్పు వారరే
ఖాచలితాంగజుండు వినుమాతఁడె సాంబుఁడుగా నెఱుఁగుమీ. ౧౭౧
క. నలుఁ డన జయంతుఁ డనఁగా, నలకూబరుఁడనఁగళాధినాయకుఁ డనఁగాఁ
గలరూపధన్యు లితనిం, గలియుదుఁ గారాకుఁ జిగురుఁగా మదిఁ గనుమీ.
క. అని పలుకు నతనిపలుకులు, తనచెవి సోఁకకయున్న తరళేక్షణ నె
మ్మనమును జూపును యతనం, దనయందమునందు నిలిపెఁ దాదృగవస్థన్.
గీ. నిటలపుఁగాఁక వఱువన్నె వట్టినట్టి, యాంబుజాక్షికటాక్షంబు సాంబువదన
చంద్రబింబసుధా బునిష్యంద మాని, సారిగెనో శేకమెరగానిచాక్రాన్తాక్షి.
క. అమాలాంగము కౌరవ, భూమీశ్వరతనయమూపు పొదివె హరిసుత
గ్రామణిదేహమున రతి, స్వామిధనువునందు నిగుడు జ్యాలతవోలెన్. ౧౭౫
గీ. అద్దమున సాంబుఁజూపుసిద్ధాంతదర్ప, ణునిప్రభావంబుఘనమొ నాథునకుఁగూర్చు
రమణికిలికించితప్రకారంబుఘనమొ, తెలియఁగాఁబోలదవి రెండు దేవుఁడెఱుఁగు.
క. జనపరివాదభయంబున, మనుజాధిపకన్య హరికుమారకు మీఁదం
బొనిపినమూపొక్కవిధంబున మదకరిఁ దివ్యసాదిపోలికఁ ద్రిప్పెన్.
గీ. కదలకున్నియుఁజెయ్యుీలు పిదులు తెఱఁగు, వెఁబాటునిరంతరస్వేదజడిమ
యునువహించెనిశాలనయనని జేసు, మీఁదిమమతనొగురుభక్తిమీఁదితవినో.
వ. ఇట్లార్యస్తోత్రతాపాంగచర్య యగు దుర్యోధనతనయ ధైర్యంబు చిక్కంబ
ట్టి సిద్ధాంతదర్పణాచార్యులఁ గులదెవతంబునుం బోలెఁ దనతెచ్చిన వస్తు
విస్తారంబున నారాధించె నప్పు డబ్బోధశాలి వధూరత్నంబున కిట్లనియె.
సీ. నీరజదళనేత్ర నీవు సాంబునందు ననోన్యంబు (గల)యుట యది ధ్రువంబ
యతఁడు నీకునుఁ దగు నతనికి నీవయ తగుదువు నీయాన తలిరుఁబోఁడి
యే ద్వారకకు నేగి యేవిధంబున నైన నిటకు సాంబుని బంతు నిందువదన
చపలంబు లజ్జలోచనలచిత్తంబు లోయిాంతిమీఁదటిమాటయావ యెఱుఁగు

దాకలితధైర్య వై కెల నరసి కన్గొ, వెల్లివిరిసేయకుము రమావల్లభుండు
భక్తిమజ్జనజంగమపారిజాత, మున్నవాఁడు గదా నీకు నుత్పలాక్షి. ౧౮౦

గీ. శౌరి మామ గాఁగ జాంబవదాత్మజ, యత్త గాఁగ సాంబుఁ డఖిలలోక
వనితకీర్తి నీకు భర్తగాఁ గలిగిన, విభవ మేమ చూతు నిందుముఖి. ౧౮౧

వ. అని సబహుమానంబుగా మహిధ్వజతనయ ననిచి యనుచితదూరచర్యుం
డగు సిద్ధాంతదర్పణాచార్యుండు శ్రీవత్సధరునుత్సవానంతరంబున నవవర్గ
లక్ష్మీనయనతారక యగు ద్వారకకుం జనియె నంత నక్కడ. ౧౮౨

చ. ముకురములోనఁ గనఁ యగునుఖ్యని రూపవిలాససంపద
ల్లికుచకుచామనోంబుజనిళిందము లౌటనౌ తెక్కుగాఢ్యులై
ప్రకటత చూపె నూరువులు భావము మోహితమోనికారనై
ల్యకలితమయ్యెఁ జేమనును తానుట గ్గి భ్రమించెఁ జేష్టలున్. ౧౮౩

సీ. కరనఖరుచిపుష్పకళికాకలాపంబు తోరఁపుఁగొప్పునఁ గాలునుఁగోరు
నిజముఖజ్యోత్స్నావినిర్గలచ్ఛాయచే వదనేందు నలరించి పొగునఁ దలఁచుఁ
గఠినస్తనము లను కంచుగుబ్బలు భుజాంతరకవాటంబునఁ దాగ్పఁ దివురుఁ
గటిచక్రవిక్రమగతి మనోరథకుంభముల వాని యందాద నిలుపఁ దివురుఁ
గల్పవృక్షంబు సాంబుఁ డీకల్పలతిక, యన్ను వటంచు హత్తించుమనుతనించు
లక్షణాకన్యక సవళరతురగ, తీవ ముఖదారితాంగియై ధృతిఁ దొలంగి.

గీ. కన్నుఁగలువలు వదనపంకజము నొకటఁ
దెలివి వహియింప నవ్వవెన్నెలలుఁ నధర
తరుణతరణిప్రభయుఁ గ్రొంబు హాశకునూరు
వదన మన్మథకరనుంచు ముదిత వొగడు. ౧౮౪

చ. కనదత్యుప్రతాపశిఖిఁ గాఁగలు దేఱిన సాంబుదేహముం
గనకము నొక్కరూప యని కామిని, దైనఁ బయోధరద్వయం
బనునొరగంటిపై నొఱసి యందులవన్నియ తీర్పఁబెంపఁగాఁ
దనమదిఁ గోరఁజొచ్చె సురతక్రమదీక్షకు బచ్చు గావునన్. ౧౮౫

మ. పొలయన్ల్లం దనపాదపద్మముల కంభోజాక్షపుత్రుండు ప
ల్లవలచేఁ దీర్పఁగరాక మ్రొక్కుటయుఁ దాఁ గోపంబు లేకుండి చే
తులకుం జుల్లనగాఁ బెనంగ వెపఁ దద్ధోరంతరశ్రోణికిన్
బలుతెప్పంబులు సేయుట ల్పతి సదా భావించు భావంబునన్. ౧౮౬

సీ. హరినందనుఁడు మ్రోల నడుగిడినట్లైన నగవుఁజూపులఁజాలుచిగురుకొల్పు
యదునాథసుతుఁడు పయ్యెద పట్టినట్లైన నించుకతడవు చేయాక పెనఁగు
హలధరానుజసూతి పిలిచినయట్లైన నల్లన చెవియొగ్గి యాలకించు
శ్రీవిభుప్రభవుండు చేరినయట్లైన గృహదీపములు మలిగింపఁ గడఁగు
ధరణిధరుపట్టి వేఱొక్కతరుణిపేరు
నొడివినట్లైనఁ గనుదోయికడ చెఱఁగుల
బాష్పములునించి ధరవ్రాయుఁ బదనఖమున
నింతి మోహభ్రమాకులస్వాంత యగుచు. ౧౮౮

చ. పలికియుఁబల్క (దాభరణ)పంక్తియుఁ దాల్చియుఁ దాల్ప దంబుజో
త్పలకుముదాంచితాంబురుహధామము నాడియు నాడ దెంచు నె
చ్చెలులను జూచి చూడ దలచిల్కకుఁ బద్యము చెప్పి చెప్ప ద
న్నెలఁతుక సాంబుపై నిగుడు నెయ్యము తియ్యముఁ జేయురాయిడిన్.

సీ. జలజాక్షి డెందంబు చిలుకపల్కుల నరంధ్రత దాల్చె బిసకాండలతికఁ బోలె
విరహపాండిమముచే వెలఁది దేహము పాదరసము సోఁకినకప్పుపసిఁడిఁబోలె
నిట్టూర్పువడ దాఁకి నెలఁతుక కెమ్మోవి పరువమందినదొండపండుఁ బోలెఁ
జింతాజ్వరంబుచేఁ జెలువపాలిండ్లు చీఁకటికి లోనైనజక్కవలఁ బోలె
దినముయుగమయ్యెఁబక్షంబువనజగర్భకల్పనిభమయ్యె నెలయును గల్పకోటి
యయ్యెఁదరియింపరానివియయ్యె మోహసాగరతరంగఘటలు రాజన్యసుతకు.

ఉ. మారుఁడు క్రూరబాణముల మర్మము లేయఁగ నైనవేదనా
భారముచేత నంబురుహపత్త్రదళాక్షికి నొప్పదయ్యెఁ గా
శ్మీరము నీరము న్మృదుసమీరము వాసితవారిపూరమున్
హారము హీరము న్వనవిహారముఁ గీరము గంధసారమున్. ౧౯౧

గీ. ఈతెఱంగున లక్షణ యిక్షుధన్వ, బారి కగపడి శిఖిశిఖాప్రాంతలతిక
పోలె వసివాడుటకు నాత్మఁ జాలనడలి, పాటలయు మాల్యవతియు నాఁ బరఁగు సఖులు

వ. మున్నా సిద్ధాంతదర్పణుండు దర్పకోదరంబున నాదర్పసారసారథకుని నిరీ
క్షణాతిథిం జేయ సాంబు నాయాయి తెఱంగులు తా రెఱింగినవారు గావున
వారిజానన కిట్లనిరి. ౧౯౩

చ. గురుకృప గల్గుదానవు చకోరవిలోచన నీతలంపు వే
గిరము ఫలించె నేమిటికి ఖేదము నొందెదు నీవు పెంచి ము

స్నరయుచకోరపోతకము లాఁకలిగొన్నవి మందహాసపుం
బరువపు వెన్నెలల్చిలుకుమా కమనీయకపోలరేఖలన్. ౧౯౪

చ. స్మరనమితేక్షుచాపలత చయ్యన ప్రయ్యలు వార నందులన్
జొరజొరఁగాఱు తేనియలచొప్పులఁ దప్పుల నోర్చు పల్కులం
దరలతరాయతాక్షి వడ దాఁకిననీగరువంపుఁజిల్కకుం
బొరలినడప్పి మాన్పు మెగుబోదయ కావున వాఁడె నెంతయున్. ౧౯౫

క, గమనాధ్యయనము మఱచెం, గమలేక్షణ నీవు దిద్దు కలహంసంబుల్
మము నొల్ల వేమిసేయుదు, మమృతరసము గొన్ననోరి కామ్రము చవియే.

శా. పూవుంగొమ్మకు వచ్చియున్నయపి యంభోజాక్షి నీపెంచు లేఁ
దీవ ల్త్వత్తరహేమకుంభజల మర్థిం గోరెడి న్నీవురా
గా వెన్నానియ కాని పోఁదగదు మా కగ్రంబునన్ బాలవ
ల్యావాలంబున నీరునింపు పతిభృత్యన్యాయసంపన్నతన్. ౧౯౭

చ. వెలఁదుక పల్కకున్నయది వీణియ మూసినము త్రైస్రు భవ
ల్లలితకరాంగుళీనఖరలాలన లేకయొ త్వత్స్తుచోపరి
స్థలిఁ దగ విశ్రమింపమినొ తావకకంఠవిముక్తగానల
క్ష్ములు దను సోఁకకుండుటనొ మోహావశుం డగుసాంబుఁ బోలుచున్.

క. ధవళవిలోచన సిద్ధాంతదర్పణుండు, నాకు నెఱిఁగించె నాజగన్నాథసూతి
భవదసాధారణోదారవివిధసుగుణ, నాటకమునకు మోహించినాఁడటంచు.

వ. వెఱవకుము నీతలంపు శుభోదర్కం బయ్యెడు నని యాశర్కరాధర లాకర్ణ
శస్తని నూరార్చి. ౨౦౦

గీ. అలరుఁబన్నీరుచే నక్కు నక్షియుగము, దడిపి తనకంకణంబులు బడిసిపోవ
వైచుటయునింతవడదేఱివా లుఁగంటె,పలికెఁ జెలికత్తియలఁగొర్కి బయలుకుడఁగ,

చ. తొలుతటివుట్టువం దఖిలదుర్లభఘోరతపంబుచేయు పు
ణ్యులకయకాక కల్గునె మనోరథసిద్ధి ముకుందసూతినిం
గల్గుచుట కెంతనోఁచితినొ కాక తదంగకసంగలాభముం
గలిగెడునంతనోము లవి కానఁ గదా గతజన్మవృత్తముల్. ౨౦౨

గీ. మీరు నున్నారె తాదెయపారమహిమఁ, బరఁగుసిద్ధాంతదర్పణగురువరుండు
దర్పణంబున జాఁబవతనయుపట్టి, మించురూపఁబు నను గనిపించెఁ గాదె.

క. ఏమున్ను విన్నరూపము, నామకురములోనఁ దోఁచునారూపు సమం
బై మెఱచె మెఱచె నేనియు, నేమి గలదు స్వప్నదృష్ట మిది నిజ మగునే.

సీ. సొబగుని తెలిమోము చూచితినయ కాని యానఁగల్గెనె మధురాధరంబు
కాంతునినిడుఁగేలు గనుఁగొంటినయ కాని దొరకెనే పరిరంభపరమసుఖము
విభునివక్షఃపీఠి వీక్షించితినె కాని వ్రాలుట యొదవెనే రతుల నరసి
ధవునిపాదంబులు దర్శించితినె కాని యొత్తుట గల్గెనే మెత్తఁగేల
నెండమావుల నీరనుచండియాసఁ, బఱచుహరిణంబ నైతి నోభామలార
వైష్ణవాచార్యదర్శిత విష్ణుతనయ, మూర్తిదర్శనచాపలంబునఁ జలించి.

ఉ. పాండవపక్షపాతి యని పంకజనాభుని నీసడంచు ను
ద్దండభుజావిజృంభణవిదారితవైరి సుయోధనుండు క్రూ
రుండతఁడేల యిచ్చు నను రూపకళావితతప్రసూనకో
దండునకు న్మురాంతకసుతప్రవరేణ్యునకుం బ్రియంబునన్. ౨౦౬

క. ఏనేమి బ్రాఁతి జాంబవ,తీనాథతనూజునకును దీవ్రతరవియో
గానలశిఖ కాహుతిగా, మే నిచ్చెద సకియలార మీరలు మెచ్చన్. ౨౦౭

సీ. మత్తరావర్జిత మణికుంభజల మాను బాలరసాల మేపాటు వడునొ
మత్తుచంబులమీఁదమలయుకిన్నెర(కాయ)యిటునటువ్రైవంగ నేమియగునొ
మద్భూషణంబుల మరఁగిన నున్కిల్లి యొంటిమై (నేమెడ) నుండఁగలదొ
మన్ముఖప్రీతి కామనిసేయు నద్దంబు పాటింపకునికి నేపగిది యగునొ
మలయవలమానపవమానములకు నెదిరి,నిండుగుండియయుండు నేనిలిచినప్పు
డమ్మలార నాకూర్చినకొమ్మలార, యే మరుసి గెల్తు మీ రుండుఁ డేలమికలిమి.

మ. అని డగ్గుత్తికతోడ మూర్ఛిలుసుమధ్య న్సాంద్రచంద్రాంబుసే
చనసంక్లృప్తి నఖేదఁ జేయుచు వయస్యల్లేళికాంతారఖే
లనదంభంబునఁ దాప మార్పఁ జని రమ్యానాంగరేఖాలతా
జనితామోదము దిక్కు లన్నరణుల నంపూర్తి నొందింపఁగన్. ౨౦౮

— వనితలవనవిహారవర్ణనము —

సీ. బటువుఁగొప్పులు చూచి బర్హిబర్హము లంచు వింట*బర్హిణములు వెన్నడింప
నుదుటుఁ(గన్ను)లు చూచిమదచకోరములంచు వెన్నెలపుల్గులువన్నెడాయఁ
గుచభరంబులు చూచి కోదమజక్కవ లంచుఁ జక్రవాకంబులు సందడింపఁ
నలసయానము చూచి హంసడింభము లంచునంటిమరాళిములెవ్వంటరాఁగఁ

* విన్న బర్హిణములు-మూ.

బలుకుకులుకుల నమృతంబుగులుకరింపఁ, దనుతటిత్కాంతిధళధళధళయనంగ
శంబరారాతిమోహనాస్త్రములరీతి, వనిత లేగిరి యుద్యానవనమునకును.

క. పొదిఁ జొచ్చు మదనచండ, ప్రదరంబులకరణిఁ జకితబాలమృగాక్షుల్
త్రిదివోపవననిభంబై, యొదవిననిష్కుటముఁ జొచ్చి రుల్లము లలరన్. ౨౧౧

చ. తనురుచిఁ దీవపిండు, హసితంబులఁ బువ్వులుఁ, గేలుదాలుసొం
పునఁ జిగురాకు, మైవలపు పొల్పునఁ దావుల, నుబ్బఁ జేయుచు
న్వనితలు చొచ్చి రవ్విపినవాటము మున్నయ మించి ధారుణీ
జనములచేత మీఁద నరి చాలఁ గొనంగలరాజులో యనన్. ౨౧౨

క. చిలుకలు పండులు గొఱికెం, గలవీణాక్వణనతులితకాంతామృతభా
షలు దమపలుకులఁ బెగడిన, నలుక న్మొగ మెత్తిఁ జేసె నసఁ గుటమందున్.

గీ. మందమందంబులైన భామాజనంబు, నడపులకు నోడు టఖిలజనంబులకును
బ్రకటితంబుగ వనమయూరములు పాముఁ, బట్టఁగాఁ జొచ్చెఁ గేకాశపథము లెసఁగ.

క. కాండములఁ జొచ్చెఁ దుమ్మెద, తండంబులు లక్షణాగతవ్యథ యను పె
న్గండముమాన్పం దలఁచి యు, నిండుఁగొలఁకుఁ గెంపుఁదమ్మినిప్పుక లనఁగన్.

సీ. కలయఁగఁ దేనెబొట్టుల సుళాకించిన పుప్పొడితిన్నెలపొంతలందుఁ
జల్లనిగాడ్పులు తళ్లుగొట్టు రసాలసాలనిరంతరచ్ఛాయలందుఁ
గేసరచ్ఛటలచే గిఱికొన్న మాధవీలతికాసికుంజసంతతులయందుఁ
బరువంపునెత్తావి గరువంబు దుళుకించు గురివెందపందిళ్ల పొరువులందుఁ
జలువకలువలకొలఁకుల కెలఁకులందుఁ, బాటలావృతగంధప్రవాటులందు
లక్షణాన్వితముగ నాకశాధినాథ, వలయవదనలు గ్రీడించి రెలమికలిమి.

గీ. నారి కడమపనులు నారికడమునీడఁ, జేయఁ దలఁచె దేమొ చిగురువాలు
శంబరాసురారి జళిపించుచున్నాఁడు, తగునె నీకు డాఁగఁ దలవ రెదుట.

గీ. ఏల తాంతభావ మీలతాంతంబులు, గోయవమ్మ నీవు తోయజాక్షి
యలరువిలుతు బాణములును నిందొకకొన్ని, నిలుపవమ్మ తొల్లిదెలుపవమ్మ.

క. చూతము నీసాహస మీ, చూతమునకుఁ బోవఁగలవె సుదతీ యందుం
జేతోభవాహ్వయం బగు, భూతం బున్నయది మున్న వో రెవ్వారున్.

క. వకుళంబుఁ జూడు మీఁది దే, వకులంబును గల్పలతను వాంఛింపదు దీ
నికుసుమసౌరభసంపద, లకుఁ జిక్కెనె యెని హరిణలాంఛనవదనా. ౨౨౦

క. సురపొన్నవిరులపుప్పొడి, హరనిటలకృశానుశిఖల నడలిన మరుమే
నిరజంబువోలె విరహ, జ్వరహేతుక మయ్యెఁ జంద్రవదన తెలిసితే. ౨౨౧

వ. అప్పు డుప్పొంగు వియోగవిదాహ మూర్ఛిత యై లక్షణాకన్య య వ్వనాం తరంబున. ౧౨౭

గీ. గాటమగుచిలుకపోటులుగల్గుగు దాడి, మీఁ ఫలముపృక్షరాజిలో మెలఁగుచుండి చూచిశంకించె మాధవసూతినించు, నఖముఖములంటుతనదుచన్గవయటంచు.

చ. చిలుకలపల్కుల న్మనసు చిల్లులువోవఁగ డిల్లపోవు నె
చ్చెలిఁ బరికించి మాల్యవతి చేడియ రాఁగదవస్తు మారుపూ
ములికి మనంబు నాటెనొ విమోహమునొందెదు వావిలేని య
క్కలువలవిందు నీమొదకుఁ గాఁకయ నించెనొ గాడ్పు నొంచెనో. ౧౨౮

ఉ. మారుఁడు క్రూరుఁ డీమలయమారుతముల్ హాతకంబు లంబుజా
తారి వికారి కోయిలవిహారము ఘోరము చంచరీకఝం
కారము కార మేకరణిఁ గాచెద మస్తు మనోరమ న్బహి
ష్కారము చేయుఁ బూన్కి కలకంఠవధూకలకంఠి యివ్యోడన్. ౧౨౯

గీ. అనుచుఁ బాటలయిట్లనునధిపతనయఁ, జూచి యో చెలియీమావి యేచియున్న యసమసాయకు తేజోహాయములఁగట్టు, డాలుమీఱినతోఁపుగుఱ్ఱాఱువోలె.

గీ. తరుణి చూడు మల్లెవిరిమీఁద నొక తేఁటి, తేనె లాని యాని మేను మఱచె దర్పణమున సొంబు దర్శించి చొక్కునఁ, గదురు నీకనీనికయును బోలె.

క. నీయధరము చవిగొనుయను, నాయకనందనుఁడు వోలె నలినేక్షణ యీ కాయజహాయంబు బింబని, కాయము ముక్కునఁ బగిల్చి గబ్బున నుబ్బెన్.

వ. అని వెండియు నమ్యోడల వెడవిల్తు ధనుష్టంకారంబులువోని భ్రమరఝంకారంబు లాదరించియుఁ బంచశరమహావీరసింహనాదంబునుంబోని పికనికాయ కుహూకారంబు బహూకరించుచు సంపదచేడియకొమరునడగని సకిలింతల వంతుకువచ్చు పచ్చపులుఁగుల రవళికి నవిరళప్రమదంబు నొందుచు నుద్యానవిహారోద్యమంబునం బ్రవర్తించిరి వెండియు. ౧౨౯

మ. మకరందాస్రులఁ బుష్పరేణుకణసంపర్కాభిరామాంగులు
న్వికసచ్చంపకమాల్యభూషణలు నీవీబంధసంబద్ధన
ద్వకుళశ్రేణులు నై చరించిరి వనీవాటంబునం బుష్పసా
యకబాణాగ్రవిలోకన ల్లదభవాహంకారసంకీర్ణ లై. ౧౩౦

శా. కాకుత్స్థాధిపగేహదైవతమ లంకానాథదత్తానుకం
పాకళ్యాణ కణాదకశ్యపముఖబ్రహ్మర్షిరాడ్ధ్యేయ మా

యాకంఠీరవరూపకుంఠితమహేంద్రారాతివక్షఃకవా
టాకీర్ణాగ్రహ (నిగ్రహ)వ్యసనలోలాకీర్ణహంసాంబుదా. ౨౩౧

క. కౌండిన్యవరద మకరీ,కుండలఘృణిమండలానుకూలకపోలా
పాండవరక్షక లీలా,తాండవనిర్దళితభోగితలభోగివరా. ౨౩౨

పృథ్వి. సమగ్రమహిమోదయా సకలభోగభాగ్యాశ్రయా
రమాకుచకృతాస్పదా రచితతాపసాంతర్ముదా
యమామఖనుతాకృతీ హుతవహప్రపూర్ణాహుతీ
సమజ్జనసురద్రుమా నయభయానుకారిక్షమా. ౨౩౩

గద్యము. ఇది శ్రీమత్తిరుమల శ్రీనివాసాచార్యవర్యకరుణాపారంపర్యపాత్రాత్రేయ
సగోత్రాపస్తంబసూత్రపవిత్ర సకలకళాభోజ రామరాజరంగప్పరాజప్రణీతంబైన సాంబోపాఖ్యానంబునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

సాంబోపాఖ్యానము.

పంచమాశ్వాసము.

క. శ్రీహాసితలసితకారణ, మోహనదీహాభిరామ్య మునిహృద్గమ్యా
వ్యూహామయరంగమండల, గేహా మణివలయకోదకితనిజబాహా. ౧

వ. దేవా భావికథాక్రమంబు నీదివ్యచిత్తంబున నవధరింపుము. ౨

సీ. వనవిహారంబు చాలించి వనజవదన, లంబుకేళికిఁ జేరి పూలవులఁ జొనిపి
పులుకడుగఁ దెచ్చుమరునితూపులనుబోలి, సొమ్ములెడలించియును జాలసొబగుగనిరి

— । వారికేళీవిహారము । —

క. చరమాద్రినితంబంబుల, నెరసిన మొలసంజకెంపునిగ్గులువోలెం
దరుణీజనకటిబింబో, పరితలములఁ జెంద్రకావిపావడ లమరెన్. ౪

క. వలిపపుఱవికలలోన, న్గలనాకుచకుంభవసుకలశములు దనరెన్
జిలుగునునునురుపుపొదివిన, వెలితామరమొగడపింఛపు విన్నాణమునన్.

క. కొలనపుడు కామినీజనములు చొచ్చినఁ గలఁగె జఘనముల వారి ద్రుగం
చలములను గలఁగుపులినో, త్పలములకుం గలుగు నెగులు తప్పిది గాదే. ౬

సీ. కఠినకుచకుంభకరిశిరోఘట్టనమున, కోర్వలేకయొ కొలనినీ రోడగిల్లి
పల్లవోష్ఠుల నాభికూపముల నడఁగె, నరసులకు నేల కష్టశజనులపొందు.

క. కచరించి తోడిసకియల, నెచరించుచు నోలలిడుచు నెత్తిలి నగుచుం
గుచకుంభప్లవవతి యలి,కచ యొక్కతె గడవ నీఁదెఁ గమలాకరమున్. ౮

క. చిన్నములుఁ జాతికెలు బలె, నన్నునఁ జరుగుబ్బలందు నధరములందు
న్నున్ననఁగుగోరుపలుసొఁ,కున్నిగ్గులు బయలుపడుట కొమరొదవించెన్.

మ. చరణాంభోరుహలాక్ష లోచనసరోజన్యస్తకాలాంజనం
బురువక్షోరుహకుంకుమావృతి కపోలోత్కీర్ణపత్రచ్ఛటల్
గరఁగించెన్ జలకేళి దాన మిగులం గంజాక్షు లింపొందిరొ
ప్పిరి యుత్తేజితమస్తధాసిలతికాబృందంబుచందంబునన్. ౧౦

సీ. ఎపుడుఁ బాయక యుండునయ్యిందిరకును, నిడినతలగడవోలెఁ బూర్ణేందువదన
యొకతె కరపద్మమున నేత్రముని చియొప్పె, సలిలకేళీవిహారావసరమునందు.

క. పక్కునఁ దాఁకినఁ బగిలెన్, లక్కకరవటంబు లోక విలాసిని మేనం
జక్కెరవిలుతుని తూపుల, వ్రక్కలగు వియోగిహృదయవనజములనఁగన్.

సీ. ఆమ్రేడితంబయ్యె నంభోరుహములకుఁ దావి వక్త్రాబ్జగంధముల చేత
ద్విస్త్రిరుక్తం బయ్యెఁ దేఁటిబోదలకును గప్పుచెల్వము గొప్పకొప్పుపసల
వెలసెఁ బౌనఃపున్యవిఖ్యాతు లుత్పలములఁ జపలనేత్రాంశుకజలసమృద్ధిఁ
బునరుక్తివిధ మయ్యెఁ బులినవేదికలకు భ్రమిగొనుఘనజఘనముల కలిమి
మదనమోహనశక్తిసమ్మానయువతి, జనవతంసంబు లఖిలలోచనసరోజ
వికసనారుణకాంతులై వివిధగతులఁ, గొలని నీరున జలకేళి సలుపునపుడు.

క. జలకేళి మాని తీరం, బులకుఁ జనిరి చంద్రముఖులు పొదిగొని నాచుం
గలువలుఁ దమ్ములు జక్కవ, పులుఁగులుఁ గచ్ఛపము లొక్కత్రోగ గుళీలన్.

సీ. పీడించి నురువుగప్పిన సైకతములనఁ బిఱుఁదులు వెలిపట్లఁ బిస్తరింపఁ
దెలిసంజ ముంచిన దిశలన మేనులు మెయిపూఁత చేనిఱుమిట్లు గొనఁగ
సెలయేఱు లీనుకొండ లనంగఁ గుచములు తారహారశ్రీలఁ దళుకుచూపఁ
దతిఁ బూచుకల్పకలతలు వోలెఁ గచంబు లతులపుష్పాసక్తి నసఁగి పెనఁగ
లక్షణాకన్యమానసలగ్నతాప, శాంతి కుదయించు వర్షల చంద మొంది
యంబుజాతులు వొలిచిరయ్యంబుజాక, రంబుతీరంబునందు నెయ్యంబుతోడ.

క. తదవసరంబున సంధ్యా, మదవతి యేతెంచి కమలమందిరలక్ష్మిం
బొదివికొని చనియె హరరో, షదళితమతి గిరిజఁ దుహినశైలసతిక్రియన్.

ఉ. కాలధనంజయుం డదనుగాంచి దివాకరమత్స్యయంత్రముం
గీలెడలించి సంధ్యయను కృష్ణ నుదంచితరాగవిభ్రమ
శ్రీలలితాంగిఁ గైకొనుడుఁ జేరి తమఃపటలీవిరోధిభూ
పాలకసేన లేయు సితభల్లములం బలెఁ బర్వెఁ దారకల్. ౧౭

సీ. కరులు కొమ్ముల వ్రేయ విగియు గందపుఁగొండ తరురాజిపువ్వులతావి కొంత
తెగటుపూఁబోఁడుల మొగడచన్నులపూఁతపసుపుగస్తుఁదనంబు పసయుఁ గొంత
జముదిక్కునేనుంగు మకంపుఁజెక్కులఁ గాఱు చిక్కని జిడ్డు గబ్బుకొంత
వాటంపు మున్నీటివలని చెల్లెలికట్టఁ గలిగిన నళికల వలపు* కొంత
కూర్చి పెక్కు కదంబము గ్గుస్తరించి, యుపవనంబునఁ బయ్యెర యొరసెఁ బ్రొద్దు
తల్లికద్దుపునఁ బసియెడు తటిని వోలెఁగు, నుగువలకు నెల్ల నెమ్మనసొగటు దీఱ.

గీ. వనవిహారవేళ వనజాకరవిహార, వేళఁ గురునృపాలమాళితనయ
సక్తగాకయుండె సంసారసౌఖ్యంపుఁ, టురులఁ దగులువడని యోగివోలె. ౧౮

* గలుగు నలర్చుల వలపు- మూ.

గీ. ఎగుర వైచె నప్పు డింగ్ర దిక్కామిని, సహజకాళిమాళిసంగతంబు
నిజకళాకలాపనిబిడమరందాంబు, ఖనియు నిందుకుందకందుకంబు. ౨౦

గీ. విసనకఱ్ఱ లయ్యె విపినవిహారంబు, లాజ్యధార లయ్యె నంబువిహృతు
లహిపతారుతనయయాయల్లకానలో, ద్బోధమునకు రచితబాధమునకు.

గీ. పాటలయు మాల్యవతియు నప్పద్మముఖికి,నూని వలవంతబలవంత మైనఁదలఁకి
విన్ననై మానసంబులఁ జిన్నవోయి, యొకరసాలప్రసూనవాటిక నొయ్యఁ గదిసి.

లఘుసీసము.

గనివెరల పరువమును గనకమయకదళితరు
కుసుమముల వడినెడయునిసుమదియు ముద మొసఁగ
లకుచముల వికవికలు లవలితరుచకచకలు
సకలవిరహులకు నలయికసొలయికల నొసఁగఁ
జనుపకపు ననవలపు పెనుఁబసలు మదివదలి
హాలహాలములగుచుఁగడు హాలహాలికఁ బుటమెగయ
వకుళ (కుసుమములఁ) గడువడిదొరుగు మధువు వన
సరణులకు నధికవిలసన మొసఁగి ముసురుకొన
నెసఁగు నొకకేళివనమున కేగి యందుఁ
జంద్రికా(దరహాసను) సకియఁ దేర్చి
పాటలయు మాల్యవతియును బలికి రిట్లు
మదనకార్ముకనినదసమానఫణితి. ౨౩

సీ. పెంపుడుగున్న లీపికనికాయము వీసి (యులివు) కుహూధ్వయం బొసఁగకున్నె
మధుమత్తములు మలిమసము లీ తేంట్లును దెగి మనోంబుజము గంధింపకున్నె
నిలుకడచాల దీమలయానిలమునకు వికటభావంబున వీవకున్నె
యంగహీనుం డైనయసమాస్త్రపసి యెంతపాండురుక్కుఁడిందుబలిమి యెంత *

వ. అని యసమశర సింహాసనంబునుం బోని కిసలయతలిమతలంబున నతలోదరి
నునిచి నెయ్యఁపు తి...వయస్యాజనఁబుల నాలస్యంబునం జంద్రాస్యకుం
బ్రసవ యుధపశిఖరేఖాశిఖాతిజ్వరంబు శాంతిసేయం గడంగి. ౨౫

చ. విరులను వెల్లువఁ దామరపాకులు సన్నో
హారబిసకాండకాండములు నబ్జపరాగముఁ జందనంబుఁ గ

* ఈసీసములోని గీతము లేదు. "వినిమ త్రిమునను సిగిడభూరిగోప్పధుకనకలనయన"
అని మాత్రమున్నది.

స్ఫురము హిమాంబు భోరనునుంజిగురాకుఁ గల్వపూ
సురటులుఁ గ్రొత్తకావులు విశుద్ధవినూతన హారవల్లులున్. ౨౮

వ. తెచ్చి యమ్మచ్చెకంటిదగు పచ్చవిలుతు వెచ్చ యుచ్చలితంబు సేయునపుడు.

గీ. వెలుఁగు దివ్వియమీఁద గుగ్గిలపురజము, చిలికినట్లయ్యె నొకయింతి
వపువ సల్లిన భగ్గురనుచు, మలసిమదనాగ్నికీలాసమాజముర.

గీ. తరుణిసందులఁ గట్టిన తమ్మితూఁడు, గొనల మొగములఁ జిలచిలమనుచునిరవు
వెడలె విరహజ్వరానలవేదనాప్తి, చంద్రకిరణాలనమృతంబు జాఱునట్లు. ౨౯

గీ. అతివడెందానఁదామరపాకువైప, ముదురుఁదాపంబు చేముచ్చముడుఁగుటమరె
లలితకుచలక్ష్మిదమ్మిమొగ్గలనొసంగ, వెళిఁగని కేలఁ బిల్చినవెరవొయనఁగ.

ఉ. ధాతుపటంబుచేఁ బొదువఁ దామరసాక్షి చలించె మన్మథో
ద్యోతితదోఃప్రతాపశిఖి యొక్కట ముంచినలీలఁ దచ్ఛిఖా
జాతనవీనధూమలవశంక నొనర్చెఁ దదంగిసౌరభో
యాతమధువ్రతంబులు నిరంతరధారఁగఁ జేసి క్రమ్మఁగన్. ౩౦

—— లక్షణాకన్యకు శిశిరోపచారములు. ——

గీ. చికురశైవల ముఖపద్మ వికచహాస, ఘనవళీభంగ గతిహంస మన నటించు
నతివలావణ్యసరసిమత్తాళులయ్యె, నతనుతాపాగ్నిఁ బొగచూరుహారమణులు.

క. ధాతుజల మబలమేనున, నాతియొకితె చిలికెఁ బువ్వునారాచశరా
ఘాతక్షతముఖములఁ గడుఁ, దోఁతెంచునసృగ్జలంబుతోఁ గవగూడన్. ౩౧

గీ. కళలువైపసిండి నెఱసనఁ గందుసిందు, వలనఁదొరఁగినకిందువెన్నెలయుఁబోలె
నకియ నెమ్మేన నలఁదిన చందనంబు, కాయజుని వేఁడిఁ గస్తూరిచాయయయ్యె.

మ. చివురుంబోఁచలు కిలకిలములుగాఁ జల్లించుపన్నీరు చె
లివిదిర్పుం జలధారగా సురటులన్ దీపించు లీగాడ్పు నా
శివశిద్వాయువుగాఁ గరంచె నట బాలాగాత్రహేమంబు న
ప్పువుఁవిల్కాఁడు కిళాదులీలఁ ద్రిజగద్భూషాకృతిద్యోగియై. ౩౨

క. శిశిరోపచార మతివలు, శశివదనకుఁ జేయుటయును జల్లాఱక
క్రశ మయ్యె విరహతాపము, కృశ మయ్యె స్తనము మరుఁడు గినిసినరీతిన్.

సీ. సలసలనెసరుగాఁ దలచూపు చెమటలఁ జగురాకుఁబొరకలు చిమిడిపోయెఁ
గుప్పలుగాఁ దెచ్చి కుప్పళించిన కమ్మవిరులెల్ల సొరువులై ధరణిఁ దొరఁగెఁ
దపలోహంబుమీఁద విదిర్చుటనుఁ బోలె హిమవారి చివ్వున నివిరిపోయె
సున్నంపుతాళుల చెన్నున మణిహారఘుటిక లేపటి తోటతోటన రాలెఁ

బోఁట్లఁ జేతులఁ జెలులకుఁబువ్వుఁదోఁట, దవశిఖాలీఢమగురీతిఁ దరువులుకొనియె
నంగనామణి నెమ్మేన ననలుఁగొనలు, నైనవిరహజ్వరానలవ్యాప్తి దనర.

గీ. సాంబజస్నేహపాత్రమై యంబుజాక్షి, మేన దీపించె నవదశామేళనంబు
శంబరారి ప్రతాపాగ్ని జ్వాలగాఁగ, ధైర్యతిమిరంబు విరియ సుస్తంభయుక్తి.

క. ఉరరీకృతశోకాహతిఁ, గురరీగతి నడలి రవుఁ గొన్నులు విరహ
జ్వరరీతియుఁ జేతోభవ, శరరీతియు మాన్పలేక చంద్రాననకున్. ౩౯

సీ. గుడినుండి గుడిత్రాస్తి గోయంగ నేటి కోయతనుండ నతిచిత్త మాత్రయించి
మొగమోట లేక యోతోఁగలనెచ్చెలికాంత ఘనబాధ వదనపైఁ బగ యదేల
మీపల్లులోనిది మొలఁత మీ కేటికి నూడు పాటింపంగ శుకములార
చెలువయూరువుల నెచ్చెలివి జగత్ప్రాణి సుడియఁగాఁదగునెయసూయనింత
యేమి సేయువార మెవ్వరిఁ గనువార, మెట్టి వేల్పుఁ గొలుతు మేది తెరువు
హేమసారవర్ణ కీబారి దప్పింప, నెట్టు మొక్కొ ప్రియ మొనట్టు మొక్కొ. ౪౦

మ. అనుచుం బెగ్గిలి కుందు నంగనల నయ్యబ్జాక్షి వీక్షించి యో
యనుఁగున్నెచ్చెలులార మీరలు సరోజాలి స్మనోజాతుఁ గ్రొ
న్ననలం జిల్కలఁ గోకిలప్రతతి నిందల్సేయఁగా నేల నా
తను వేసిత్యము ప్రాణమేమి ధ్రువమా తర్కింపుఁడీ యీదెసన్. ౪౧

క. ఏనొక తెరువునఁ జనియెద, సూనాయుధుఁ దెగడనేల సోముని దూఱం
గా నేల కమ్మఁదెమ్మెర, పైనలుగఁగ నేల వట్టపగ యేమిటికిన్. ౪౨

వ. అని నిర్వేదంబు నొంది యామందగమన గమనోన్ముఖి యై రానెరక. ౪౩

గీ. గోలుగోలున నేడ్చునక్షిములాంగి, వెడఁదకన్నీరు కుచపాళి మడుఁగుగట్ట
నందుఁ బ్రతిబింబితంబైనయతివమోము, స్వాంతగతనాథుపూజాంబుజాతమయ్యె.

ఉ. లక్షణ యిట్టనుం జెలువలం జెలులార శశాంకుఁ గంటిరే
పక్షమొకింత లేక ననుఁ బాదగతిం దపియింపఁ జేసె నీ
ఋక్షవిభుండు దాహగుణహేతువు పేఁడుదయింప నబ్ధిగా
ట్బుక్షి జ్వలించుచున్నయది ఘోరతరౌర్వశిఖిచ్ఛలంబునన్. ౪౪

సీ. బలిమిమై సురలెల్లఁ బాఁపలు వైచి లోఁగోసినసిగ్గుఁగనికుటిలుఁ డితఁడు
దక్షాధ్వరధ్వంసితాఁపున గులగుల లయ్యును నెఱచూపువాతకుఁ డితఁడు
ఖరకరబింబసంగతిఁ జాలఁ జముడుచుఁ జేవవోనాఁడు దుర్భావుఁ డితఁడు
చేటుల పిఘంతు దాస్యదవాగ్నిఁ గరఁగిన సెలసివో నుమియునుచ్ఛిష్టమితఁడు

ఫాలలోచనుఫాలాగ్నికీలపొరుగు, వేఁడిఁబొగచూరునట్టి దుర్వృత్తుఁ డీతఁ
డితని కేటికి దొరకునే యింతులార, విరహిహృత్ప్రీణనం బొకపిసనమైన.

క. గురుతల్పగమనదోషా, వరణము హరిణాంకుమేన వర్తిల్లెడుఁ గం
టిరె వాలుఁగంటు లీరలు, హరిణ మనం బుడమినీడ యన శశ మనఁగన్.

ఉ. మున్ను విధిప్రసూహరణముం బ్రకటించిన కీఁడు పుర్వమి
త్రోన్నతి సైఁపలేని యదయుం డలగోవధ సేయుపాపసం
పన్నులపాలి వేలుపు విభాకరతప్తనభోంబరీషలా
జోన్నయ మీనిశాకరుని యొచ్చెము లెన్నఁగ నేల సారెకున్. ౪౯

క. ఒడలెఱుఁగఁడు మధువశుఁ డీ, వెడవిల్తుం డీతఁ డేయు విషమాస్త్రంబుల్
తొడిమలకుఁ జిదిమి వైతమ, యుడుగుఁగదా యంతవానియుబ్బుఁగబ్బున్.

శా. పూమొగ్గల్వరము ల్గరుద్రథకులంబుల్ సైన్యము ల్విఁటియం
దేహాత్రంబును జేగయుండకయు నిట్టిడ్పించు నియ్యంబికా
స్వామిద్రోహికి నాజ్ఞ యెయ్యది యొకో చంద్రాననల్మీర లీ
కామాకారపుఁదొంగఁ బట్టి తునుమంగాఁ జాలరే యెల్లరున్. ౫౦

గీ. అతనుచంద్రహాస మంగనలార నా, హృదయపంకజంబుఁ గుదిలపఱిచెఁ
బఱుప కేలయుండుఁ బాథోరుహములకుఁ, జంద్రహాసములకు శాత్రవంబు.

ఉ. క్రూరషారాక్షివహ్నితతిఁ గ్రొంబొగచూరినమేన నామది
న్మారుఁడు దూఱి యేఁకిని మానుపరాక జ్వలించుచున్నవాఁ
డోరజనీశబింబసదృశోల్లసదాననలార యేక్రియ
న్వారణసేయువార మనివార్యము లేతదుదారశౌర్యముల్. ౫౧

సీ. మదిదప్పిచనుఁగాని ముదురఁబాఱిన బింబములు దెచ్చి పోయుఁడీ చిలుకలకును
దగ్గుత్తికలు వడి దయ్యుఁగా చిగురాకు నొగరాన్పుఁడీ పికవ్యూహములకుఁ
దేనెలో నీఁగలై తెగుఁగాని పుష్పాసవములు నింపుఁడు మదభ్రమరములకు
భువిఁదూఁటుఁబోతులై పోవుఁగాని మరాళములకు మేపుఁడు తూఁటిమొలకలుఆర
పుష్పాదులుగ్రుమ్మరింపుఁడు పొలయమలయ, మారుతాంకురములకు సమగ్రమగుర
జోనికారాపయశమాని స్రుక్కుఁగాని, వీనిఁ బాటింప నేటికో వెలఁదులార!

వ. అని యనవధికవిరహవేదనా దూయమానమానసయై యాకిసలయోష్ఠి
దశమదశకు వచ్చియు నదృష్టవైభవంబున ధృతప్రాణయై సఖీసమేతంబు
గా నిజనికేతనంబుఁ బ్రవేశించి మనోరథపరంపరాసోపానంబుల ననంగుం

గొని తెచ్చి హృదయహర్మ్యంబునందుఁ బ్రతిష్ఠించి ప్రతిముహూర్తంబును
నారాధించుచు నుండె నంత నిక్కడ ద్వారకానగరంబున సాంబకుమారుం
డొక్కనాఁడు. ౫౫

—: సాంబునకు సిద్ధాంతదర్పణుఁడు రాజనీతిఁ జెప్పుట. :—

గీ. ఉద్ధవాదిసుధీమణు లోలగింప, భృగుముఖులు చేరి సేవింపఁ బెంపుమిగుల
నాదినారాయణుఁడుహో లెనమితమహిమఁ, గ్రాలుసిద్ధాంతదర్పణుఁ గదిసిమ్రొక్కె.

వ. మ్రొక్కిన నక్కుమారు నిరీక్షించి యర్వీచక్షణుండు కృపాకటాక్షంబున నా
దరించి యేకాంతంబున నిట్లనియె. ౫౬

శా. అన్నా! సాంబకుమార సంతతవిచారాయత్తచిత్తుండవై
యున్నా వంచుఁ బ్రజ ల్వచింపుదురు నీ కుద్వేగ మింతేల సం
పన్నశ్రీ లభియించుఁ దావక మనఃపర్యస్తము ల్భోగ్య తే
ను న్నీభావ మెఱుంగుదుం దలఁపునందు ర్జాయల నన్నన్నలన్. ౫౭

సీ. నీకీర్తికలశాంబునిధి పయఃకణ మిందుఁ డీమెఱ ని న్నేమిసేయఁగలఁడు
గురుగభీరమయూఖఖరము నీమానసం బసమాస్త్రహేతి యెందాఁడునోటు
నిర్జరాచలసారనిధి నీశరీరంబు కంపించునే కన్నుగాఁడుపులకు
వివిధవేదాంతార్థవిబుధపూర్ణములు నీశ్రుతులు చిల్లులపల్లు చొచ్చుటెట్లు
లన్నియును జక్కనయ్యెడు నతిరహస్య, వృత్తిఁ గురుపతిపురి కేగి చిత్తవీథి
నీవు గోరెడి లక్షణానిలవేణిఁ, దెచ్చు రాజుల కెదలోనఁ దెగువ వలదె.

క. సామము దానము భేదము, నామీఁదట దండనియతి యనునయములలో
భీమప్రతాప లక్ష్మీ,వ్యామోహితులకును నాల్గవదియే యొప్పున్. ౫౯

క. అరిఁ దటితో నొక సింధు, స్ఫురణము మై నొత్తవలయు భూపతి చంచ
త్తరవారిధారఁ దద్బల, తరుమూలము లెల్లఁ బెకల దర్పము దివియన్.

క. కోపంబు లేనిపతియును, శాపాక్షరశక్తిలేని సంయమివరుఁడుం
దాపంబు లేనివహ్నియు, రూపింపఁగ నొక్కరూప రూపధనాఢ్యా. ౬౧

క. పతిబాహుశక్తి పెరిఁగినఁ, జతురంగబలంబు లెల్ల జయసహితంబుల్
పతిబాహుశక్తి తఱిఁగినఁ, జతురంగబలంబులెల్ల జయరహితంబుల్. ౬౨

చ. జనపతిపోటు మున్నయి ప్రశస్తి వహించిన నెట్టిపందవాఁ
డును రణవీథిలో బలకఠోరతమై జయ మిచ్చు భర్తకున్

జనపతి మెత్తన న్వేమకసాగిన నుత్తమనీరకోటికి
స్తనను గలంగుఁ గానఁ బతి మానధనుండయు శాంతగుం దగన్ ౬౩

గీ. పాముఫణమునందుబలిమిమహాపకయున్న, దోఁకనేమిని సేయు వ్యగ్రనడియు
రాజు చేయి మున్ను రానేరకుండిన, భటులబలము కలసఁబనికిరాను. ౬౪

గీ. విభుఁడు సప్తాంగసంపద వెలయు నేని, భూమిభారంబు నిస్తంద్రముగ వహించు
నష్టహాయ మగురథ మెక్కి నడిపెడినవ, రాజ్యకృత్యము నీఁడేర్పఁగ హాయిగుర్వ.

గీ. విశదభూతిసమగ్రంబు విపులకామ, దాస్యదర్శనమును దై ధరాధినాను
నీతి పంచాంగనిష్ఠయఖ్యాతి దనరుఁ, బంచపవనుని వడనప్రపంచ మనఁగ.

క. శక్తిత్రయపోషణి యగు, యుక్తి గలుగురాజు వెలయు నుపగని కలిమిన్
శక్తిత్రయపాలనసం, సక్తిముదిత హరహరాబ్జసంభవనిభుఁ డై. ౬౭

క. అరివిత్తాహరణస్పృహ, ధరణీపతి మనుపఁదగు సదా హృద్యముమునన్
వరవిద్యావరణాద్భృతి, పరిణతి విపులముఁ బోలెఁ బౌరుషశాలీ. ౬౮

క. అరివర్గము నమరీకుచ, గిరిద్వయము లెక్కఁ బసుపుక్షితినాథున కీ
ధర్మ దుర్గచతుష్టయసం, భరణము గావలె జయమానుభావాయతికిన్. ౬౯

క. వనితాధరసుధ పలుపోఁ, దునఁ జాలుకుప్పించి పియుఁడు గోలుకరణి భూ
జనము మదిఁ దృప మించక, గనిపింపు ననొయ్యఁ దినియుఁ గాఁదగుఁ బతికిన్

క. కనవలయుఁ బగులహృదయము, దనమది నెఱుఁగనీక దాఁపఁగఁ దగుదం
డనమునఁ శోధము లాలన, మునఁ బ్రమదముఁ జూపుకొన్న భూపాలునకున్.

క. పతి సేదవడియుఁ దలఁకక, ధృతిఁ దనవరివారివలనఁ దేజము గను న
మ్మతిబహుళపక్షకార్యాక్, క్షితచంద్రుఁడు తరణిఁ బొడ్చి తేజము గనఁడే.

క. క్షితిఁ బాలు విఱిగెనే నొక, గతి జున్నై యొప్పఁగుఁ గౌతుకంబు ప్రజలకుం
బతి యని విఱిగెననే నా, క్షితక్షీర మవనిఁ జిందఁగఁ బోయున్. ౭౩

క. ఏల విచారము జయమున, భూలోకసుఖంబు లెల్లఁ బొందఁగ నచ్చున్
వాలికశరవిధి నీగ్గినఁ, గేలు గమియు రంభ నృపతికిం గుశలమతీ. ౭౪

క. కినిసిన దావానల మాఁ, జన విచ్చేన యేనిఁ బూర్ణచంద్రాకృతి యూ
జననాథుని సాత్వాద్వి, ష్ణునిఁ గా మదిఁ దెలియవలయు సూరినిధానా. ౭౫

క. ఆహారి ధ్యూహాభేద, శ్రీమానవణిం మురను సకలసిద్ధులు గనెడున్
ఊహావిశేషము లెఱుఁగు ను, హోహావజయశాలి గాంచు నభిమతలబ్ధుల్.

క. తనపౌరుషరాజు నావలి, జననాథునిపొందు సేయఁజను నరపతికిం
దను సామంతుఁడు పొదివినఁ, గనలియ తండతనిమీఁదఁ గవయుట కొఱకున్.

వ. ఇదియె కాదు, వెండియు శుక్రబృహస్పతి ముఖ్యులు వక్కాణించిన నయము లుం ధర్మోక్షితార్థసాధనంబు లనేకంబు లై లోకంబునం బెంపు వడయు, నీ కె ఱంగెఱింగించెద వినుము. ౭౮

గీ. సీరి పెదతండ్రి, తండ్రి లక్ష్మీవిభుండు, సత్యకిసుతుండు పినతండ్రి శంభుమాఱు బోండె నీవు రణాంగణభూమినిన్నుఁ, దాఁకి గెలుచునె దివిజబృందంబులైన.

క. తిరునాళ్ల కేగి సామజ, పురమునఁ గనుఁగొంటి నేను బుష్పాయుధమం
త్రరహస్యవిద్యఁబోలిన, కురుపతిసుత లక్షణాచకోరనిభాక్షిన్. ౮౦

వ. ఆకొమ్మ మిమ్ము సేవింప వచ్చి యచ్చట శ్రీవైష్ణవానుగ్రహపోషితసౌభాగ్యవిశేషయై యేకాంతంబున లతాంతవిశిఖశిఖిశిఖాపీడిత యగుచు నాతో డంబుట్టువుంబోని యాబింబాధర సాంబుండు మత్ప్రాణావలంబం బని నొడివె నీవును వడిగల తురంగంబులం బూనినయరదం బెక్కి యుక్కుమెఱసి కక్షసు లగు నొక్క కొందఱు వీరవరులం గొని కూరిమికి సార మైనవారిచేతం బరివారితుండ వై భేరీమృదంగపణవాదికంబు లగు సద్భటచిహ్నంబు లడంచి వంచనాప్రకారంబున లతాకాంతారవీథికి మాధవమధుసమారాధనకు వచ్చు నచ్చపలహరిణలోచనం దెమ్ము. ఏతదర్థంబులు శుభోదర్కంబుల య్యెడు నని యయ్యష్టమూర్తిద్వితీయావతారునకు శ్రీమదస్త్రాక్షరంబు నుపదేశించి మున్ను విశ్వామిత్రుండు దశరథపుత్రునకుం బోలెఁ బ్రశస్త్రశస్త్రాస్త్రగమస్త్రకారంబు లన్నియు నెఱింగించి కించిద్దరహసితాననుం డై యాచార్యపంచాననుండు దీవించి యంచితనాప్రతాపశాలి వికాసభాసమాన హృదయుండై యాప్రొద్దె కదలి కతిపయసైనికసమన్వితంబుగం గరిపురంబున కరిగి యక్కక్షసపు జవ్వని జాడఁ గోరి యేకాంతంబున నొక్కయిక్క నుక్కళంబు గాచి యుండె నంత నిక్కడ. ౮౧

— సాంబుఁడు హస్తినాపురమునకుఁ జనిన బలభద్రాదులయలజడి —

క. ఇంద్రప్రస్థపురంబున, కింద్రానుజుఁ డటకమున్న యేగెను నాఁడ
య్యింద్రోపము లగుపాండున, రేంద్రతనూభవులఁ జూడ హితకరుఁడగుచున్.

క. బలభద్రుఁ డొక్కఁడయ దో, ర్బలభద్రుం డగుచు నగరరక్ష యొనర్చున్
హాలముసలలలితనిజభుజ, బలమునఁ జంద్రాతపప్రభానిభయశుఁ డై. ౮౩

గీ. అంబుజాక్షతనూజుండు సాంబుఁ డెందుఁ, జనియెనో యనిపౌరులాశ్చర్యరసని
మగ్నమానసులైరి ప్రేమమునఁ జాంబ, వతియు వత్సరహితగవాకృతి వహించె.

క. బాలకళి లేనిపడమర, వోలెన్ ద్వారవతి చాలఁ బొలుపఱె యుండెన్
న్నాళీకనాథనందన, కేళీరసరహిత మై యకించనత మెయిన్. ౮౫

క. కొందఱు (హరితోఁ)జనియె ము,కుందసుతుండ్రందు ఱొక్క కొంద ఱరులచే
తండూలెఁగొమరుఁడందురు, కొందఱతఁడ జేయుఁడట్లగు నెయుం బ్రజలెన్.

వ. వెండియు నందఱు నన్నివిధంబుల నితనిం గానమికి మనికితపడుచుండి రప్పు
డుప్పొంగు విచారక్రోధంబు లనుయూథనాథంబులు నిజమానసంబుం గలం
పఁ దలంపరాని యుద్రేకంబున బలభద్రుండు తుహినాద్రికి మొలచిన మణిశి
ఖరంబు చందంబున వివిధరత్నఘటితంబగుకిరీటంబు మీఁటి మోవ రేవతీము
ఖదత్తగంధోత్తమాంగంధ ధురంధరం బగు వదనబింబంబు పరిమళ పరిపూరిత
సితాంబుజంబునోజ రాజిల్లం బద్ధరాగ పల్లవస్థగితంబు లగుచు ధగధగ మె
ఱచు కుండలంబుల తఱచు మెఱుంగులు ముకురగర్భ ప్రతిఫలిత తరుణత
రణి కిరణంబుల కరణి గండమండలంబులం బ్రతిఫలింప నలఘు తేజోమయ
వలయవలయితంబు లగు నాజానుదీర్ఘంబు లగు భుజాదండంబు లలంకృత శే
షద్వితయంబుం బోషింప నిలింపాధిప ధనుర్లతాపరివారిత హరిశిఖరసాను
స్థలంబుం బరిభవించి కనకవనమాలికాలింగి తోద్యంగ వక్షఃపీఠంబు కనో
రాకారంబై తోరంబుగ నిజబాహువరణాంబుజంబున నుద్దండ తేజోమండలం
బగు గండపెండేరంబు ఖండపరశునకు నురగమంజీరంబునుం బోలె రం
జిల్ల నుల్లక్షిత మధుకరమాలికా కమనీయకల్పవృక్షసపక్షంబై కవుంగుప్పటి
గప్పినమే నుప్పొంగ నాస్థానమండపమ్మునకు నేతెంచి పంచాననపీఠం బలం
కరించి యుచితాసనాసీను లగు నుద్ధవాదిబుద్ధినిధులతో శంఖధ్వనిభాస్వ
రం బగు వికస్వరస్వరంబున ని ట్లనియె. ౮౭

క. హరి యింద్రప్రస్థమ్మున, కరిగె నన విూఁద భార మంతయు నిడి యే
వెరవొక్కొ కుమారునిం గను, ముమ వది దా నీళ్లలోని ముల్లై యుండెన్.

చ. చనియె దినంబు లైదు దను సంభవుఁగానక భల్లుకేంద్రనం
దని మదిఁ జింత వంతఁబడి తాంతలతాంతసమానమూర్తి య
య్యె నకట సాంబుఁ జూచుటకు నేది తెఱంగొ విరోధి యెవ్వఁడేఁ
దన పెనుమాయ దార్పఁడు గదా యలశంబరుఁ డంగజుంబలెన్. ౮౯

క. వ్యసనము లెఱుఁగఁడు విద్యా, భ్యసనములయ కాని యట్టి పట్టిఁ గనమి గ
న్నసతికి నోర్వఁగవచ్చునె, కసిమసఁగుంగాక శోకకల్పానలమున్. ౯౦

క. షార్ఙి వచ్చి సాంబుఁ జెచటికి, నరిగె నొకో యనిన నేమి యనువారము దు
ష్పరిభవముగాదె యీశ్వర, వరలబ్ధుని మోసపోక వరమతులారా. ౯౧

మ. స్మరజిన్మూర్తిధరుండు విక్రమకళామత్తేభవిద్వేషి స
ద్గురుభక్తిప్రవరుండు ధైర్యవిజితక్షోణీధరేంద్రుండు భా
స్కరతేజుం డతిదీర్ఘబాహుఁడు జగచ్ఛ్లాఘ్యుండు సాంబుం డతం
డొరుచేఁ జిక్కునె యేమియో (యెఱుఁగ) మీ రూహింపుఁడా ధీనిధుల్.

క. అనిరుద్ధుని తెఱఁగైనం, జని యానిర్బంధకారిఁ జక్కడఁచి కుమా
రుని దెత్తు భుజాంచలసం, జనితబలము నారదప్రశంసకు నెక్కన్. ౯౩

స్రగ్ధర. కలఁగింతు న్వారిరాసు ల్గహనదహనరేఖ న్విజృంభింతుఁ గొండల్
నలఁతుం బెందూళిగాఁ బన్నగనిలయముల న్మట్టి మల్లాడుదు న్భూ
తల మెల్లం ద్రొత్తు ద్రెంతున్ దశదిశలు హరిత్పాలకావాసపంక్తిం
దలక్రిందై యుండఁ దార్తుం దనయుని మగుడన్ ద్వారకావీథిఁ జేర్తున్.

క. జమునిల్లు సొచ్చెనేనియు, భ్రమితముసలసరభసాగ్రపాతంబుల నా
కమలాప్తసంభవునిమై, చమరుక పడనడఁచి సాంబుఁ జయ్యనఁ దెత్తున్.

క. ఘోరాహితగళవాగుర, సీర మిది గదాయుధప్రసిద్ధోరగజి
హ్వారంగనటి మహాహవ, ధారుణి నాకెదురె దైత్యదానవులైనన్. ౯౬

చ. అనుడు సభాసదు ల్వలికి రంతటివాఁడవు నిక్క మీవ యే
యనువున నైన సాంబు తెఱఁ గారయ నేర్పఱు లైనవారిఁ బం
పుసతగు వేగిరింపకు మమానుషవిక్రమ నీదుక్రోధవ
హ్ని నిగుడునేనియు న్నిట(లనేత్రుని కేనియు) నోర్వశక్యమే. ౯౭

వ. అని యీచందంబున నుద్ధవాది పిద్వద్బృందంబును రోహిణీనందనుండు నూ
హాపోహాగా విహ్వలహృదయులుగా నున్నయెడ. ౯౮

గీ. గగనభారతి వల్కె లక్షణగుఱించి, యాహరించుటకై సాంబుఁ డరిగినాఁడు
హస్తిపురమున కతనికి నచటఁ బ్బు పోరగుఁ గలుగుజయము. ౯౯

క. బలభద్ర నీవు పొమ్మని, పలుకుటయును నెల్లజనులుఁ బలునాశ్చర్యా
విలచిత్తులైరి హాలి రిని ప్రమదరభస తమకియై. ౧౦౦

గీ. కొడుకునునికి కలరి కోటానఁగోటులై, యదుబలంబు గొలువ నపుడుగదలి
కరిపురం నాథుఁడై, నడువఁ దొడరెఁ దూర్యనాద మడర.

వ. అంత నద్దంతిపురంబునందు. ౧౦౨

శా. ఆదుర్యోధనపుత్రి నారిమినయస్యల్ గొల్వ నుద్యానవా
టీదేశంబున కేగుదెంచి మణిశాటీపుష్పకస్తూరికా
శాదామల్గొని యాదిలక్ష్మిని భజింపం బర్వకాలంబు గాం
గా దీక్షావిధి నవ్వయొ రథాయోహ్నత్తయు. ౧౦౩

గీ. ఇట్లు విజయలక్ష్మి నిందీవరాక్షియు, ద్యానలక్ష్మి గుడికి నరిగి యచటఁ
బూజసేయఁ దొడఁగెఁ బుష్ప(దలంగొని,) నిజలలోక కామునిమతిల్లి.

సీ. కమ్మగొజ్జఁగనీటఁ గావించె జలక మంభోరాశిసుందరీపుత్రికకును
దడియొత్తె (మేటిసుగ్గడి)తంపునలువల వనజాక్షివరుస నొసగెనిసఁ
గలహంసచిత్రితకౌశేయ మర్పించెఁ బుష్పాయుధుని గన్న పుణ్యనిధికి
సాంకవమ్ము బదల్లయుకును
సకలజననికి రత్నభూషల నొసంగ, నిధికటాక్షకుఁ గపూరనికరశోకల
ఘటితనీరాజనము ధూపకల్పనాప్రపుష్పములఁ బ్రప్ప నాకిశాపూర్ణవదన.

క. జయమంగళాదిగీతు లు,దయదమృతస్యందములుగ వయస్యలు వ్రస్తు
ప్రియమొప్పలం బాడించును, నయనపృథ్వితజితిచకోరసంతతిధారిక్. ౧౦౬

గీ. మృదులకరపల్లవాంజలిం బొదివి పట్టి, భామ పూవులు ప్రసంచెఁ బద్మగృహాకు
నమ్మనిపట్టినను సేయునాశుగంబు,లిపుడుమిాచూడుమని చూపు లునికిమునఁగ.

క. పరమాన్ననివేద్యంబులు, పరమళినంభారభరితబహువిక్రంబుల్
శరనిధితనయకుఁ గౌరవ,వరతనయ యొసంగి చరణవందన పరయై. ౧౦౮

చ. కనుఁగవ మోడ్చి నెమ్మనము గ్రంగట నాథుని జేర్చి యాజగ
జ్జనని విలాసమున్నథు యశఃకలికాఘనసారసారచం
దనరసలిప్తదిక్తటు సదాశివమూర్తి ముకుందనందనుం
బెనిమిటిఁ జేయుమిా తనకు బ్రుంహితసాధుకిదంబు సాంబునక్. ౧౦౯

వ. అని నిశావసానంబునఁ బావనాంతరంగ యై యాకురంగనయన నయనం
బులు విచ్చి తనకుం బచ్చవిలుతుతల్లి శుభసూచకంబుగం బెట్టిన ప్రసాదం
బు సాదరంబునం గైకొని యాక్షైటభాంతకకాంతాలయాంతంబు వెలువడి
వచ్చునవసరంబున. ౧౧౦

— సాంబుఁడు లక్షణాకన్యను హరించుట —

క. ఆదనెఱిఁగి మున్న యచ్చట, మధువని నివసించుహరికుమారుఁడు గదిసెన్
మదకరికలభము పద్మినిఁ, గదియుకరణిఁ గేలుఁదమ్మిఁ గబళించుటకున్.

గీ. కలలఁ గన్యరూపు గనుఁగానసాంబుండు, ముకురనిభకపోల ముకురకుక్షి
నధిపుఁ జూచెఁగానననుమానమింతయుఁ,గలుగదయ్యె వారుగదియునపుడు.

చ. హరి మును రుక్మిణీజలరుహానన నొర్తునె తెచ్చెఁ గాని యా
హరితనయుండు లక్షణఁ బ్రియాళియుతంబుగ వేగఁ దెచ్చి బి
ట్టరదముమీఁదఁ బెట్టె నది యట్టిద పుత్త్రుఁడు తండ్రికన్న ని
ర్భరబలశౌర్యధైర్యగుణభాగ్యరమన్ ఘనుఁడైనఁ జెన్నగున్. ౧౧౩

గీ. అపుడు సాంబుండు నిజబలం బలఘుశౌర్య
సారసముదగ్రమై మహాస్త్రముల వెడలు
దీధితులు భాస్కరాంశులఁ దివిచి మ్రింగు
చుండఁ దను గొల్చి రా రథసోగ్రుఁ డగుచు. ౧౧౪

క. తరలెన్ ద్వారక కేగెడు, తెరువున లక్షణయుఁ దాను దేరెక్కి నభోం
తరమున రోహిణితోడం, బెరసి సతారముగ విధుఁడు బెళికెడుసరణిన్.

గీ. అంత లక్షణవెంట మున్నాదిలక్ష్మిఁ, గొలువవచ్చినవారెల్లఁ గలఁగి పఱచి
యద్దిరా యెంతపని పుట్టె ననిపురంబు, సొచ్చిసాంబునితెఱఁగెల్లనుచ్చరింప.

చ. ఉరగఫణాగ్రలగ్నమణి నుద్ధతి సిద్ధుఁడు గొన్నలీల శ్రీ
శ్వరసుతుఁ డాత్మనందని ననాధ్వసుఁడై కొనిపోయె నంటకుం
గెరలి మహోగ్రుఁడై యురగకేతుఁడు భీష్మసహోదరాంగరా
ట్కురుసుతబాహ్లికాదులుఁ దగుంబరివారము వెంట నంటఁగన్. ౧౧౭

క. చిచ్చార్ప వెడలుకైవడి, వచ్చెఁ బురము నిర్గమించి వసుధావలయం
బెచ్చటఁ జొత్తునొకోయని, ఱచ్చవడె న్గమనవేగరేఖారభటిన్. ౧౧౮

గీ. ఒకఁడు సంభ్రమమున నొఱలోనిపట్టెంబు, వెతికిపాఱవైచియుఱకయొఱయె
పట్టి మనుచుఁగేలఁబలుమాఱుజళిపించెఁ,గెలనిప్రజలుగాంచి(కెరలి)నవ్వ.

గీ. అనికిఁ దమకించు నుద్రేక మడరి యొకఁడు, వెనుకకాళ్లకుఁ గట్టినపీతినెక్కి
తఱటుచేయంగనదిబద్ధచరణమగుట, నెగయుటయకానిమ్రోలికినిగుడదయ్యె.

క. ఏనుఁగుపల్లము వాజికి, నేనుఁగునకు హయముపల్ల మిడి పల్లింపం
బూని యవిపొంకపడమికి, నానావిధవిహృతి నొకఁడు నలఁకువఁ బొందెన్.

శా. వీరావేశముతోడ మోవి గొఱుకు న్వేడించుఁ గంబంబు ఘో
రారావంబుగ బొబ్బవెట్టుఁ బదవిన్యాసక్షతక్షోణి యై

హారంబు త్రెగి రాల మల్ల చఱచున్ హర్మ్యావళీద్వారకల్
బోరుందల్పులు మూసి యున్నఁ జనఁ దెప్పుఁజూపు నొక్కఁడు దాఁగెన్.

గీ. శూరుఁడొకఁడిల్లువెడలవాచూరు దాఁకి, పగిలెఫాలంబు నిజవైరిఫాలసహితిఁ
బగులు నీరీతి నని తెల్పు పగిది నపుడు, దారుణారుణజలకణాసార ముఱుల.

గీ. విభుఁడు వెడలి రాఁగ వెలఁది యాతనికట్టు, చీర చెఱఁగుఁ గేల నెలకుఁదిగిచెఁ
జంద్రుఁ డస్తమింపఁ జనఁ గైరవిణి మొగ్గ, నలినియంశుకంబు నలముకరణి.

వ. ఇవ్విధంబున నయ్యాభనాథులు వివిధవిచిత్రశస్త్రాసనాథులై యాయుధ ప్రభావిభవంబున నభోమణివిభానిభవంబు నవరోధింపఁ గంపితకరవాలురై వాకిళ్లు వెడలనేరక యిఱుకటంబులకు నోడి కోటగోడలు డిగనుఱికి యురక యరుగువారును పాదంబుల బొమిడికంబులును శిరంబుల జోళ్లును దొడివి వికృతవిహారులై కరవాలధారల నెసు గిసవారల విదళించుచు నిది త్రోవ గా దిది త్రోవ యగు ననువివేకంబు జాఱి వీరావేశకలితహృదయులై పతి నెదురువారును నంగంబుల శృంగారం బగ్గలం బంగీకరించి చేసిన విసరూపుల నెసంగువారును నై వీరు లుగ్రాకారులై యేనికపీడు వెడలి పుడమిలోసిం గడిసి రట్లఖిలసైన్యసమేతుండై ధృతరాష్ట్రసుతుం డర్ధయోజనమాత్రంబు చని పత్త్రిరథపుత్త్ర నిజపుత్త్రికాహరణమూఢితహృదయుం డొదివెం బొదు
పుటయు. ౧౨౪

—సాంబుని దుర్యోధనుఁడు లెదిరించుట—

గీ. సాంబుఁ డపుడు నిజబలంబుల లక్షణా, కన్యకామణికిని గావలిడి మ
హాగ్రరోషరేఖ నొకరుండ రథమెక్కి, యెదురు నడిచె శత్రుభిదురలీల. ౧౨౫

క. పూనికొని దూదితిట్టల, పై నడరు కృశానుపగిది భల్లుకపుత్త్రీ
సూనుఁడు గవిసెం గౌరవ, సేనలపై వింటిమ్రోఁతఁ జెవుడుపడ దిశల్. ౧౨౬

సీ. ధైర్యపర్వతకూటతాదాత్మ్యమై శిరస్త్రాణంబు మణికీలితంబు దనరెఁ
బ్రబలతేజశ్చిత్రభానునిం బొదివిన ధూమధోరణి యయ్యెఁ దొడినజోడు
కఠినసత్త్వగజంబు కరమునఁ బెకలించి పట్టసాలం బయ్యె గట్టివిల్లు
వివిధసంగరకళాపశదోరగము లుండు పుట్టలై యమ్ములపొదులు పొదలె
ననమనేత్రుండు త్రిపురసంహరణమునకుఁ, గడఁగునట్లైవడి యదువంశకమలహేళి
యతిరథశ్రేష్ఠుఁడరివీరహననవిహార, ణాభిముఖ్యంబువహియించునవసరమున.

మ. తురగంబు ల్గరులు న్రథంబులుఁ బదాతు ల్ముంచిన న్భూరజః
పరమాణుచ్ఛట లేసరేఁగ రవిబింబం బుజ్ఝితద్యోత మై
తెరలో దివ్వియ యయ్యె బిట్టు గదిసెన్ దివ్యాస్త్రజాలంబు లు
ద్ధురవేగంబుగఁ గల్పసంక్షయఘనస్తోమాశనిప్రక్రియన్. ౧౨౯

క. కురుబలవిలయాంబుధికిని, హరిసుతుఁడు మహావరాహ మగుటనొ దంష్ట్రాం
కుర మయ్యె విల్లు నిగిడెను, శరములు నై విద్రుప రాలు జలకణము లొకో.

క. కరిబృంహితరథఘుంకృత, హరిహేషాదికరవంబు లన్నియు నడఁగెన్
హరిసుతునివింటిమ్రోఁతలఁ, గరువలి యురగాధిపతిముఖంబులఁ బోలెన్.

వ. ఇత్తెఱంగున నుత్తరించి యప్పంచశరసహోదరుండు దుర్యోధనవరూథిని నిరోధించిన న్విరోధించి కల్పాంతకుపితకృతాంతాకారుం డై తేరు దఱిమి విల్లుఱును లుమియ నమేయంబు లగుశరనికాయంబులు దొరఁగించినం గుంభకూటమ్ములు వగిలి కొమ్ములు దునిసి కరంబులు తెగి చరణంబులు విఱిగి ఝంఝానిలవిశకలితవలాహకవ్యూహంబులుం బోలెం బుడమి నొరలుచు నొరఁగుకరిఘటలును నిటలంబు లవిసి నెన్నడుములు వ్రస్సి వాలంబులు సీలి మోరలు ముడింగి బెడంగు దప్పి కుప్పఁగూలిన పోలు తురంగంబులును, ఇరుసులు విశీర్ణంబు లై చక్రంబులు వ్రక్క లై కూబరంబులు రూపఱి సూతులు చదిసి హరులు గెడసి పొడ వడంగు వరదంబులును, గపాలంబులు విపాటితంబు లై కడఁతలు పెటిలి కరంబులు జర్జరితంబు లై కాళ్లు వ్రయ్యలై కరవాలకుంతముసలముద్గరగదాదిచ్ఛేదంబులతోడం గమరిన భటసముదయంబునుం గలిగి నెత్తురుల గొత్తరంబు *మెదడుల పొదువును, నెమ్ముల దుమ్మును గండల మొండును నొండొంట నిండఁ గంకాళగృధ్రగరుత్సమీరప్రేరితంబు లై చామరచ్ఛత్రావయవంబులు పాయవడం గటకగైరివేయకేయూరాదులం బెల్లు డుల్లు మణిపల్లవంబులు భల్లంబుల పెల్లువ యనుచిత్తజల్లునకుం బ్రథమహూపకంబు లగునింద్రగోపకంబు లై దీపింపఁ దత్ప్రితాపబడబానల జ్వాలలకుం గల్లోలమాలి యయ్యునుం గురుబలంబు చలంబునం బోక పెనంగునవసరంబున. ౧౩౨

క. శంఖధనుర్గుణనిజరథ, పుంఖితఘోషంబు దిశలఁ బొదువఁ బలభి
త్కంఖాణహితసుతుండరి, శంఖమహాశంఖములను సమయించు ననిన్.

*నెరదుల.

గీ. లాచి యొకని గళము లక్ష్యంబు గావించి, గాఢముష్టి నేయఁ గత్తివ్రాతి
వెడఁదతూపు ద్రుంచు వేవురతల లిట్టి, వింటివాని నెందు వినుట గలదె.

గీ. బలియుఁ డతఁ డేయు నెఱవాతియములుకు లడరి
మించి నడుములు రెండుగాఁ ద్రుంచి చనిన
ధార గానంగరా దసృగ్ధార గాఱ
నురక ప్రాణానిలమె పోవు యోధులకును. ౧౩౪

క. అరిఁబోసి సునిశితము లగు,శరము లతం డేయ శిరముఁ జరణముఁ దొడయుం
గరము నురము దునియఁ గళే,బరములు వడుఁ బవనభగ్నపాదపసమ్మతిన్.

క. తత్తఱమున నతఁ డేయఁగఁ, దత్తాదృగ్విశిఖశిఖరదళితము లగుచు
న్మత్తకరికుంభకోటులు, ముత్తియములవాన గాటముగఁ గురియించున్.

క. హరినందనశరముఖజ,ర్జరితాంగము లగుచుఁ గూలు జవనాశ్వము లు
ద్ధురమృగభుగ్నఖరదళిత, శరీరగవయానుకృతిని సమరధరిత్రిన్. ౧౩౫

చ. పృథుభుజుఁ డన్మహారథుఁడు పెన్శరంబుల నుక్కు సూపిన
న్రథికసహస్రము ల్వడిమె రథ్యము లన్నియు మిథ్యయయ్యె సా
రథులు పరాసులైరి నవరక్తనదాభ్యుదితోర్మిరేఖలం
బృథివియుఁ దొప్పదోఁగె సురబృందము లార్చె నభఃస్థలంబునన్. ౧౩౬

వ. వెండియు నక్కోదండవిద్యాకుండలికుండలుండు కుండలితధనుర్ధరుండై చం
డకిరణమండలంబు గనినకొండొకలుం బోని కాండప్రకాండంబు లొం
డొండ నిగిడించుటయు నజ్జగిరూపు తేపగేఁగి తెలిదమ్మివిరుల వెలినైచు
కలహంసంబుల వైఖరి చిత్రధవళచ్ఛత్రంబు లుత్తరించుచుఁ, గాశకుసుమ
విసరంబులం గసిమసంగు సుగకరువలివిసవిసల పరువునఁ జామరంబులఁ బో
మిటుచు, ధవళోరగంబులం గబళించు గరుడంబులవడువునఁ దోరంబు
లగుహారంబులఁ ద్రెంచుచుఁ, బువ్వుఁగొమ్మలు దెగనైచు కుఠారపాణుల
కరణి వివిధభూషణాలంకృతం బగుయోధవ్రజంబు భుజంబులు దునుముచుఁ
గరికపోలవిపాటనమహావిహారంబులును హయహరిణవిదారణమృగాదనం
బులును శతాంగప్రతిసీరదహనజ్వాలలును బాదాతసైకతవేదివృష్టిపాతంబు
లును నై కకుప్పు లప్పళించి గగనంబు వగిల్చి గాడ్పులం గీడ్పఱిచి ధర
ణి గెరల్చి యారపాతలపాతి నూతన రక్తధారాసారంబులచేతం బాతాళఫ
ణాధరభామినీకుచకుధరకూటంబులం బంకజరాగరత్నమాలికల పోలికలై

ఘనీభవింపం జేయుచు మించిచీఁకటులు పుట్టించుటయుం గోదండికంబు లై కౌరవానీకంబులు కరవాలంబులు విఱిగియుఁ గత్తులు ముత్తునియ లయ్యును గద లదవద లయ్యును గడలు గెడసియు విండ్లు బెండ్లయ్యును వంకియలపొంకంబు లడంగియును దరవారులు మురు వేదియునుఁ గాలభైరవకరాలాటోపంబున రూపఱు ప్రాణిజాలంబులీల నిస్త్రాణంబు లై తలలు వీడియుఁ దప్పుతప్పు లాడియుఁ దడంబడియుఁ దత్తఱించియుఁ బెరలి యు మరలియు నఱచియు వ్రేళ్లు గఱచియుఁ బఱచిరి యందు నొక్కకొందఱు పోక నిలిచి పెలుచందనంబున ననేక ప్రహరణప్రవాహంబులం బ్రవాహగర్భిత మహాకారునింగాఁ జేయుటయు నాకుమారకేసరి యాశాపూరకంబుగా ఘోరాంబుదధ్వని చూపి చాపజ్యానాదంబు త్రిదివపురంధ్రీశుద్ధాంతసౌధగవాక్షంబులఁ బ్రతిశబ్దంబులు పుట్టింప నుట్టం దఱిమి మొగు లుఱిమిన పెంచ్చున నార్చి యర్చిష్మజ్జ్వాలానఖంబు లగునానావిశిఖంబుల నవ్వీరవరులం జీఱుటయు నగ్గాయంబులు తత్కాయంబు లనుకాసారనికాయంబులకు నభినవకహ్లారకోరకోదయం బయ్యె నయ్యెడ. ౧౮౦

చ. తెరలినసేనల న్వెఱపుదీఱిచి యొయ్యన నూఱుకొల్పుచుం
గురువరనందను ల్సమరకోవిదు లయ్యువరాజు మున్నుగా
శరమయవృష్టి ముంచి రఱజాము యదూత్తముమీఁద నాతఁడుం
దిర మయి నిల్చె మంచునకుఁ దీల్పడునే రవిబింబ మెయ్యెడన్. ౧౮౧

క. తనతనువు సూతు నరదంబును హయములఁ గాచి శార్ఙ్గిపుత్త్రుఁడు వాల్చెం
బెనుమొగులుతోడి గుణగర్జనజర్జరితంబు గాఁగ జగ మఖిలంబున్. ౧౮౨

మ. కరిగాత్త్రంబులు చించి యుచ్చిచనుచుం గంఖాణరింఖ ల్ధరం
దోరుగం జేయుచుఁ బుష్పకాభరథపంక్తు ల్గున్ని తూటాడుచుం
బురుషశ్రేష్ఠుల సింహవిక్రముల రూపు ల్మాపుచుం గౌస్తుభా
భరణప్రోద్భవుతూపు లద్భుత మొనర్పం జాలె దివ్యాలికిన్. ౧౮౩

క. పఱిపఱియ య్యెఁ బడగలు, విఱిగిపడియె గొడుగు లఖిలవీరులసొమ్ముల్
నుఱుమయ్యె నాయుధంబులు, నఱిగె నవనిదొప్పదోఁగె నరుణాంబువులన్.

వ. ఇవ్విధంబున వివిధవాదిత్రఘోషఘోరగర్జితంబును గరాళకరవాలపటలతటిదలంకృతంబును శరాసారోదారంబును నైనకౌరవసేనావారివ్యూహంబును నిజాశుగవేగంబునం బఱపుటయు నందుఁ గొందఱు యోధు లై దుస్సాధు లై పంబి జాంబవతేయుం బొదివి. ౧౮౪

క. సారథిపై హయములపైఁ, దేరిపయిన్ యాదవాబ్జతీవ్రాంశునిపై
నూరక కురిసిరి బాణా, సారము జలరాశిఁ గురియు జలదములక్రియన్.

క. సాంబుఁడు గినిసి తద్విశి, ఖంబులు ఖండించి వారిగాత్రంబులు రం
ధ్రంబులుగఁ జేసె వజ్రము, ఖంబులనుం బోని కనకఖచితాస్త్రములన్.

క. కొందఱవిండ్లను విఱిచెం, గొందఱకంటకము లఱిచెఁ గొందఱయలుఁగుల్
ద్రుంచె మఱియొక్క కొందఱ, కుం దనువులు సిరిగె నతనికోలలచేతన్. ౧౪౮

వ. అప్పుడా దుశ్శాసనదుర్మర్షణదుష్ప్రహులు దక్కఁగ దక్కిన మూఁక లన్నియు
వెన్నిచ్చుటయును. ౧౪౯

క. భీమం బవ్వీరుఁడు కం, ఠీరవనాదం బొనర్ప డెందంబులు మూ
ర్ఛారసమగ్నము లయ్యెం, గౌరవులకు విదితసత్త్వగౌరవుల కనిన్. ౧౫౦

సీ. దుశ్శాసనుని రెండుతూపుల నొప్పించి దుష్ప్రహు నొక్కకోలఁ దూలపఱిచి
దుర్మర్షణుని మూఁడు దుర్నిభేదశిలీముఖము లేసి మేన రక్తములు దొరుఁగఁ
జేయుటయును వారు సింహనాదవిశీర్ణదశదిశాభాగు లై దట్టకెంపు
కన్నుల జనియింపఁగా నోరి పడుచ నీకింతేల యని చిందు లెక్క వెట్టి
మైదు నాలుగు నాఱును నంబకములు, సాంబుపై నేసిసూతురథంబుహయచ
యంబుఁగప్పిరినలువదియస్త్రములద, శాసుగములనుషోడశోగ్రాస్త్రములను.

క. ఆవీఁక కలిగి జాంబవ, తీవల్లభనందనుండు తెగనిండ ధను
ర్జ్యావల్లిఁ దొడిగి శితబా, ణావళిఁ దొరఁగించె దుష్ప్రహాదులమీఁదన్.

వ. తొరఁగించుటయు నవ్విపాతంబులు. ౧౫౩

చ. తనువులు చించి కేతువులు దంచి హయంబుల నొంచి కేలిబ
ల్ధనువులు గీసి జోళ్లు శకలంబులు చేసి ససూతులం
దునుకలుగాఁగఁ గోసి యతిదుస్సహ వేదన నొందఁజేయ వా
రనిపని మాని ముక్తరథు లై చని రగ్రజుఁ డున్నచోటికిన్. ౧౫౪

వ. ఇట్లు కురుకుమారమానమర్దనదుర్దాంతుం డగుజనార్దనకుమారుండు త్రిపు
రసంహారవిహారణహారి యగుహాలహలగ్రీవుండునుం బోలె వెలుంగుచుండె
నంత. ౧౫౫

— కర్ణునకు సాంబునకు యుద్ధము —

క. యువరాజు విఱిగి వచ్చిన, రవితనయుఁడు యదుకుమారరత్నముఁ బొదివెం
దివిరి నభోరత్నముపైఁ, గవియుతమం బనఁ జమూనికర మొనఁగంగన్.

క. తురగస్యందనభటకరి, పరివృతుఁ డైనట్టి కర్ణు వాఁడిమి లవముల్
సరకుగొనఁ డతఁడు మెఱుఁగుడుఁ, బురువ్రలుశశినేమిసేయుఁబున్నమ రేలన్.

ఉ. కర్ణునిసేన త న్నొంచుదువఁగా మ్మణిపుంఖసమీరవిస్ఫుర
త్తర్ణి శరాగ్ని నాతఁ డెనగ్రమ్మఁగఁ జేయుడు లీలఁ దత్సమూ
హార్ణవ మింకె బాడబశిఖాహతవారిధిలీలఁ బద్మినీ
పర్ణవసత్పయఃకణవిభాతి జగంబులు దూఱె నన్నియున్. ౧౫౮

క. ఆరాధేయుఁడు క్రోధర, సారంజితనేత్రుఁ డగుచు యాదవకులకం
ఠీరవము తేరికిం దన, తే రభిముఖముగ నొనర్చి ధృష్టతఁబలుకున్. ౧౫౯

శా. ఈహీనంపుఁబలంబులం దునిమి నీ కే లుబ్బ భల్లాకరా
డ్దౌహిత్రా విను భల్లుకంబు చెదలుండండంబులన్ మ్రింగి యు
త్సాహంబుం బచరించుఁగాక మదహృద్యత్కుంభికుంభస్థమాం
సాహారోగ్రవిహారకేసరికిశోరాటోపముం జూపునే. ౧౬౦

చ. అన నతఁ డాతనిం బలుకు హా తెలిసె న్వను సూతపుత్ర నీ
కెనయునె జోడు మేన వలయే తగుఁ డ్రెడ్డటువెట్టి విల్లుచే
నునిచితి వేల యెవ్వ రిఁక నోడలు గొప్పెద రన్వయార్హ్ణవ
ర్తనల నదీనులై నడుపరా నినుఁబోలు సుధీవరు ల్భువిన్. ౧౬౧

గీ. అనుచు నాక్షేపములు పల్కి నర్కసుతుఁడు
నర్కశశిలోచనసుతుండు నహాహ చేయుఁ
జేయి వ్రేసినఁ జప్పుడు చెలఁగుఁగాక
యందుఁ గల్గునె తారతమ్యంబు తెఱఁగు. ౧౬౨

శా. ఈషోక్తిం బరుసంబు లాడుచు రమాధీశానపుత్త్రుండు రా
ధాపుత్త్రుండును విండ్లమ్రోఁతలు సుధాంధఃపద్యఁ బర్వంగ బా
ణాపాతంబుల భీతచిత్తులుగఁ జేయంజాలి రీక్షించు కాం
తాపూర్తిన్ దివిఁ దన్నియున్న దివిషద్గంధర్వయక్షేశులన్. ౧౬౩

సీ. తనవలుఁగాల్లను దలఁ బొట్టలోఁ జొన్పఁ గదలక శాంబరీకచ్ఛపంబు
భోగంబులు ముడించి బొక్కలు చొరఁబాఱెఁ బవనపారణలోకపరివృఢుండు
దానధారాసముద్రము లింకఁగాఁ గాడి నెఱియలువాఱె దిక్కరికటములు
నీలంపుగవిసెన నించినమించుటద్దపుఁబిల్ల వోలెఁ బద్మప్రియుండు

తార లుడివోయె గగనకాంతారవాటి, గిరులవనిఁ గూలికందుకాకృతివహించె
నంగరాజు ననంగప్రియానుజుండుఁ, గెరలి పోరాడు నుద్భటక్రీడఁ దలఁకి.

చ. పడగయు విల్లుఁ ద్రుంచె హరిపట్టి యినాత్మజుఁ గిట్టి కర్ణుఁడుం
బడగయు విల్లుఁ ద్రుంచె మధుభంజనసూనుని ముట్టి వేఱ బ
ల్పడగలు విండ్లుఁ దేరులును బాణిపుటంబుల నుండఁ జేసి ర
క్కడిఁదిబలాధికుల్ భటనికాయము సొంపున నేర్పు పెంపునన్. ౧౬౫

క. చిందంబులు పూరింతురు, చెందంబులు వగులఁ గడువడిగ నార్తురు మా
కుందియు నిందీవరరిపు,నందనుఁడును విశిఖవిహితనానాదిశలై. ౧౬౬

క. నలుఁదూపు లేసి కర్ణుఁడు, చలియింపఁగఁ జేసె సాంబుసారథి నతఁడు
న్నలుఁదూపు లేసి యాసునఁ, జలియింపఁగఁ జేసె సూర్యసంభవసూతున్.

క. ఉర మేయుడు నుర మేయుచు, శిర మేయుడు శిరము నేసి చెలఁగుచుఁ గలహిం
చిరి సాంబకర్ణు లిరువురు, గిరులు గిరులఁ గేసరులును గేసరుల నన్.

క. ఆలోఁ గాలానలకీ,లాలీలాశాలి యయి వెలయు తూపున న
బ్బాలకు ఫాలము సూతకు, లాలంకారము వగిల్చి యార్చిన నతఁడున్.

క. కర్ణునికర్ణాభరణముఁ, గర్ణాంతాకృష్టఘోరకార్ముకుఁ డై యా
యర్ణవశయనాత్మజుఁడు వి,శీర్ణంబుగఁ జేసె నిశితశిఖరాస్త్రములన్. ౧౭౦

గీ. రథములును రథ్యములుఁ జక్రరక్షకులును
సారథులు గాసిఁబడ సాంబసవితృసుతులు
పోరి రాలోనఁ గర్ణుఁ డంభోజనాభ
పుత్రుపై నల్గి బొమముడి పొడమ నుదుట. ౧౭౧

ఉ. ఈసువహించి యగ్నిశర మేయుడు నవ్విశిఖంబు పేర్చి యా
ర్యాసఖఫాలభాగజనితానలకీలలువోని వహ్నులు
ద్భాసితలీల నీనుటయుఁ బద్మదళాక్షతనూభవుండు న
త్రాసమనస్కుఁ డై జలధిరాజశిలీముఖ మేసె నేసినన్. ౧౭౨

క. ఆయాగ్నేయాస్త్రముఁ ద,త్సాయకము హరించి భువనశాంతి యొసఁగ రా
ధేయుఁ డజేయబలోద్ధతి, వాయవ్యాస్త్రము యదుప్రవరుపై నేసెన్.

గీ. వీచుటయును దాన నెల్లశైలములకు, నివము పుట్టె దిశలు చెవుడుపడియె
నర్ణవములు గలఁగె నవనియు దిర్దిరఁ, దిరిగె సాంబుఁ డొకఁడ తెరలఁ డయ్యె.

క. ఆయమ్ము భుజగశరహతి, మాయించిన నలిగి భానుమతూసతి తమ
స్సాయకమునజగములుగను, మాయుటయునుసాంబుఁడలుక మోముననిగుడన్.

గీ. భాస్కరాస్త్ర మేసి ప్రభలు వర్వఁగఁ జేసి, చీకువాలుటమ్ము వీఁక చెఱిచె
హరిపదాబ్జభక్తి నజ్ఞాన మెడలించి, బోధ మొసఁగు సాధుబుద్ధి వోలె. ౧౭౬

క. ఏయస్త్ర మేసెఁ గర్ణుం, డాయస్త్రముఁ దద్విరోధి యగునస్త్రమునన్
వే యడఁచె సాంబుఁ డచ్చెరు, వై యుండెం దత్ప్రభావ మఖిలంబునకున్.

శా. అంత న్యాదవపుంగవుండు యమదంష్ట్రాభీలనానాశుగా
క్రాంతి న్భాస్కరసూతిఁ గప్పుటయు వి ల్ఖండించి మై చించి యిం
తింతల్గా మణికేతువుం దునిమి తే రిట్టట్టుగాఁ జేసి వి
భ్రాంతి స్ముంచెఁ దదస్త్రవహ్నికణము ల్రాధాతనూసంభవున్. ౧౭౮

క. మతిఁ గలఁగి తేరుడిగి యిన, సుతుఁ డుఱికె న్మృగేంద్రుకడిమిసుశీసియునొకసం
గతి బ్రదికి పఱచుకరక్రియఁ, గులమద్రువ గగనచరులుకోయనియార్వన్.

సీ. ఎవ్వాఁడు జనియించె నెల్లలోకములకుఁ గన్నైన పద్మినీకాంతువలన
నెవ్వాఁడు నేరిచె నిషువిద్య లన్నియు హైహాయభేకకాలాహిచేత
నెవ్వాఁడు పాయనిహృదయశల్యం బయ్యె రాజసూయాచారరాజితునకు
నెవ్వాఁడు విశ్రాణనేందిరాదేవత వసియింపఁ బద్మనివాస మయ్యె
నంతవాఁడును నని నొకయింతవాని, చేత నభిమాన ముడివోయి చెదరిపఱచెఁ
బిన్న పెద్దనరాదు గెల్పింప నోడఁ, జేయుటకుఁ గర్త యీశ్వరచేష్టితంబు.

క. కులనగముఁ దఱిమి నిలిచిన, కులిశాయుధమూర్తి వోలె గోవిందసుతుం
డలఘుబలదళితశాత్రవ, కులుఁ గర్ణుని దఱిమి ప్రమదగుంభితుఁ డయ్యెన్.

శా. నిశ్వాసం బఱి నిక్కి యంగకముల న్నెత్తుర్లు గ్రమ్మంగ న
ప్పాశ్వప్రోద్భవుఁ డేగుదెంచుటకు నత్యాశ్చర్యనిర్మగ్నుఁడై
యశ్వత్థామ బలాభిరామముగఁ దూర్యశ్రేణి మ్రోయంగ న
వ్విశ్వాధీశ్వరసూనుఁ డాఁకె భువనోద్వేగావహాహంకృతిన్. ౧౮౨

— కర్ణుఁడు పాఱిపోయిన, నశ్వత్థామ సాంబు నెదుర్చుట —

క. గురుపుత్రుబలము త్రిభువన, గురుపుత్రుని బొదువుటయును గోదండకలా
పరమేష్ఠి యతఁడు నానా, శరముల నుఱుమాడె సహితసైన్యము నెల్లన్.

సీ. ఉరములు భేదించె నొకకొన్ని వేఱొకకొన్ని శిరంబులఁ గూలఁద్రోచె
భుజదండములు కొన్ని పొడిపొడిగావించెఁ బదములొక్కొకకొన్ని చిదిమివైచె
నొకకొన్ని బరిమెమ్ములుతకనుగ్గుగనొక్కెఁ గొన్ని చష్మలపైఁ గుదురుకొనివె
నూరుకాండంబుల నొకకొన్ని చక్కాడెఁ గటాంతరంబులఁ గాఁడెఁ గొన్ని

ప్రళయజలధరగళితనిర్ఘాతపాత,పాతములు జాతవేదప్రపంచవంచ

కప్రభలుగల్గుయదుకులాకల్పసుత్తు,బాణములుద్రోణిపురికొల్పుబలముఁబొదివి.

క. సారథుల రథులఁ దేరుల, వారువముల వారణముల వసుమతిఁ గూల్చెన్

ధారాశుద్ధము లగున, న్నారాయణతనయునిశితనారాచంబుల్. ౧౮౭

ఉ ఎత్తినభీతిమై బలము లేపఱి తూలిన ద్రోణి యోగ్రహో

యత్తమనస్కుఁడై యరద మస్మహిమాధరుమీఁదఁ బొన్పి తే

లత్తుకచాయ కన్నుఁగడలం గడలొత్తఁగ నూర్పువేఁడి ని

ట్టొత్తడిసేయఁ బల్కు నొకయుగ్రశరంబు గరంబుఁ గూర్చుచున్. ౧౮౮

క. కల్పాంతకీలికీలా,కల్పము నిదె చూడు నాదు కాండ మురగరా

డ్తల్పసుత చంద్రలేఖా,కల్పుఁడు నిను చూచనేని గనుమూయుఁ జుమీ.

గీ. చేయరాని చేఁతఁ జేసి వెండియు నిట్లు, చెప్ప నగుగు దెంచి చెలఁగ దహహ

యీమహాస్త్రమునకు నెఱ గాఁగ నినుఁ జేసి,కౌరవేంద్రునసుకలఁకఁ దీర్తు.

ఉ. నావిని యాతఁ డి ట్లనియె నవ్వుచుఁ దావక బాహుసత్త్వకీ

ర్తావమునందు నే వెఱవ బ్రాహ్మణతాగరిమంబు చూచి కా

దే వెఱవయ్యెదు న్నిను మదాశుగలక్ష్యము సేయ నన్న భూ

దేవకులోత్తముం డలిగి దీప్తబలోదయమానమానుఁడై. ౧౮౯

ఉత్సాహ. కురిసె భానుభానుతులితఘోరపిశిఖవృష్టి ని

ర్భరకఠోరగుణవిరావపాటితాఖిలాశుఁడై

కురియుటయును శరవిహారకోవిదుం డతండు వే

తెరలఁజేసె శరసమీరధిగధిగన్మహాగతిన్. ౧౯౦

చ. తెరలిచి ద్రోణిపైఁ బఱపె దేవకిమన్కఁడు గ్రీష్మకాలభా

స్కరకరకాండచండతరకాండము లుగ్రధనుర్గుణధ్వనుల్

హరిదవధిద్విపేంద్రకరటాంతరభృంగకులంబుఁ జోవ బె

ట్టరదము చిత్రవిభ్రమణహారిగతి న్నలుదిక్కుఁ దిప్పుచున్. ౧౯౧

క. శాతతరసాంబవిశిఖ,వ్రాతంబునఁ జిక్కి స్రుక్కి వలలోపులుఁగై

యూఁతం గ్రమ్మిన మీనై, గౌతము...... ౧౯౨

వ. ఇవ్విధంబున నిప్పుఁ జెద లంటుట యుం బిడుగులు పిడికిట నడఁగుట యు

నైన నత్యాశ్చర్యధుర్యం బయ్యె నంత నాయా.........చ్ఛనికరంబులు

తుత్తునియలు గావించి యుదంచితరోష హాసభాసమానుం డై శంఖంబు

పూర్తించి సింహనాద......భులు లాఘవలక్ష్యశుద్ధు లేర్పడఁ జేయుటయు
నాదశ్వత్థామనుజుం డవియును నవలీలం దునిమె నంతకు మున్ను వె......
మానంబు వాటించి యప్పటిమగనికి బాసట యై యప్పుం గొలసేయుటయు
నలిగి యాలో నబ్బాలకుండు. ౧౯౩

చ. మున న్గురుపుత్రుచేతిబ
ల్విలు దునుమాడి వేఱొక శిలీముఖముం బరఁగించి బిట్టురః
ఫలకము నాట నో
జలజము నిర్గ జాఱుపురందరనంబుకైవడిన్. ౧౯౪

క. కొండొకవిలుగొని యప్వీరుం డతని
కాండములు నొవ్వనేయఁ బ్రచండామర్షమున వృష్ణిచంద్రుఁడు నగుచున్.

క. గురుసుతుసారథి మూర్ఛిల, హరులతను
రురులఁగ శరీరకీలకశుకతరువున ననలెగయ నేసెఁ దాదృక్ఛరముల్.

క. ఆయశ్వత్థామ శిరస్తోయరుహము మెచ్చు మై విఘాతముగఁ దటి
చ్ఛాయాదాయాదము లగు, సాయకముల మూర్ఛ దేల్చె జాంబవతేయుఁ.

వ. ఇట్లు సాంబుండు సొరుగు నాలో నప్పటి కంకటాంతరధారి యై సారథిం బ్ర
చోదించునంతన సిద్ధాంతదర్పణప్రియశిష్యుండు మూర్ఛ దేఱి తేరిమీఁదఁ దిన్న
నై నిలిచి పొలిచి వికటభ్రుకుటిసుటిలనిటలుం డై ఘటసంభవసంభవుంగనుం
గొని బెట్టు గిట్టి. ౧౯౫

సీ. కాలదండాకారకాండాష్టకమున ఖండించె సింగపుఁదోఁకటెక్కెంబుఁ
దేరివాహమ్ముల దేహంబు లాతాఱుశరముల నొంచె నెత్తురులు గురియ
సారథి నధికమూర్ఛాతమంబున ముంచె మించి నాల్గమ్ముల మేనఁ జొనిపి
యరదంబు నలువదియంబకంబులఁ గప్పె నెక్కడ దక్కడ యని చెక్కలెగయ
విల్లుఖండించెజ్యాఘోషవిహృతిచెలఁగఁ, గుశకుసూరసమానవల్గుప్రచారుఁ
డై నయవీరుఁ గొనియాడెనమరమౌని, ద్రోణనందనుఁ డప్పుడత్యుగ్రుఁడగుచు.

గీ. శమనదండసమం బైనశక్తిఁ బరఁగ
నైవ నవ్వీరుఁ డదియును వమ్ముచేసె
గదఁ బ్రయోగింప సాంబుఁ డగ్గదయుఁ దునిమె
బాణసంధానరేఖాప్రవీణుఁ డగుచు. ౨౦౦

వ. ఇట్లీశ్వరసంభవుం డగునశ్వత్థామ నిస్సీమం బగుతనపరాక్రమంబు నక్రమ
వహించుటకు సహింపక గాంధర్వి యగుమాయం బ్రయోగించిన జగం
బంతయు నంధకారమయం బయ్యె దానివలన నుల్లోకంబు లగు భల్లూకం
బులును నుర్వీధరనిభంబు లగునిభంబులును నుగ్రకంఠారవంబు లగుకంఠీ
రవంబులును నుత్పాతితజగద్భేదనంబు లగుమృగాదనంబులును నుత్పాత
కేతుభీమంబు లగుసర్పస్తోమంబులును మున్నుగాఁగ ఘోరసత్త్వంబు లుప్ప
తిల్లి యాబల్లిదునిఁ బొదువుటయు నతం డఖండప్రభావనిష్ఠాత యగువైష్ణవ
మాయం బ్రయోగించిన నందువలనం దాదృశంబు లగుహింస్రంబు లుద్భ
విల్లె నయ్యిరువెలుంగులకు ననన్యజన్యం బయ్యె నయ్యెడ. ౨౦౧

సీ. గంధాంధగజఘటాఘుముల ఘోత్కృతికోర్వ కఖిలదిక్తటులు నట్టిట్టు చనఁగఁ
తురగపరంపర నౌరిజరాయిడి నుల్కి మేదిని రేణువై మిన్నుఁ బ్రాఁక
రథపతాకాచామరంబు లంబరనదీజలములఁ దలలప్పఁ జల్లుకొనఁగ
భటహతిఁ గాలిమ ప్రబలి నై ముంప హేళిం బొగలొంది స్ఫులింగములను
దూరమున నల్పగతిఁ దోఁచి తోన కదియఁ
దమయథాస్థితిఁ గనుపట్టి దాఁటి మరలి
చూడ శైలవనాదులు సూక్ష్మములుగ
నరుగు వాలితేరుఁ బొడివి సైన్యములు నడిచె. ౨౦౨

—॥ బలరాముఁడు సాంబునికడకువచ్చుట ॥—

సీ. కవిసి దిక్కులు రాలి కపిసెనలకుఁ దాఁగ్చ దివి దన్ని పెందూళి తిరుపుగట్ట
జలధిఘోషము మ్రింగి శైలగుహలఁ దూర్యకోలాహలము పల్లటీలుగొనఁగ
నిభమదవాహిను లేఱు లన్నియు దాఁటి పుడమియవ్వలికడఁ బుటముచూడ
భటరోషశిఖిశిఖప్రభల మ్రింగి బలారికులిశధారలమీఁదఁ గోపులెత్తఁ
జనియె నంభోజసంభవసర్గదివస, సంభవత్ప్రాంశినిస్సర్గసన్నిభంబు
భద్రశౌర్యోగ్రుఁడగుబలభద్రుబలము, పురుషజయరేఖహాస్తినాపురమునకును.

వ. తదవసరంబున నట్లు యదుమహాత్త్వికప్రయత్నవైష్ణవ మాయ నిజమాయను
మాయించుటయు నుం జేయునది లేక యాకలశసుతసూతి విలయపవనప్రే
రిత కులశైలశిఖరంబు కరణిం దెరలి పఱచుటయుం జటుల పరాక్రమక్రీడా
వలంబుం డగుసాంబుండు కంబుధ్వని జ్యాఘోషశోషిత సప్తానిలస్కంధబం
ధురుం డై నిజరథ్యసారథిరథంబుల నశిథిల సన్నాహమహితంబులు గావించి

వెన్నడించి యొక్కసమస్థలంబున నిలిచి చెఱంగు విసరి వీరులం బోరికి రమ్మని పిలుచుచు బాలస్త్ర్యమూలబలసంహారం బొనరించిన నాఁటి తాటకారియుం బోలె వెలింగె నట దుర్యోధనవరూథినియు నప్పురుషవృషభు నతిమానుషపౌరుషంబునకు వేసవిమధువనమువలన మానసంబు లింకం బాకించుచు నుండెఁ దనకొడుకుపరాభవంబునకుం గనలి ద్రోణుండు కుపితస్వాంతుండునుం బోలె నాగ్రహించి యరుణతురంగము వల్గువల్గన చటులంబును హాటక వేదికాలంకృత ధ్వజపతాకారాజితంబును నైన మహారథంబు నెక్కి దిక్కులు వ్రక్కలుగా గుణధ్వనినాదంబుగ నార్చుచుం బేర్చి దర్పంబునం జనుదెంచి గాంగేయబాహ్లిక భూరిశ్రవః ప్రముఖులం గలపికొని చతురంగసహస్రసంకులంబుగ రాజుం బరివేష్టించి యనికిం గవియించె నాలోన.

సీ. పగటఁ జీఁకటిచేసెఁ బ్రాణిలోకములకు విశ్వవిశ్వంభరావిపులధూళి
మనుజసింహుము గన్నదనుజసభాస్తంభమురవంబులను దూర్యములు చెలంగెఁ
గ్రస్మి తేజఃసృష్టి గావించె నఖిలంబు కరవాలవల్లికాగాఢరుచులు
జడివాన గురియించెఁ జటులమత్తేభరాడ్గండస్థలీదానకర్దమములు
రథపతాకలు చుక్కలు రాల్పఁ దొడఁగె, సెలసె వీరరసాబ్ధివీచికలుహారులు
రౌద్రరసశాలి యై బలభద్రుఁ డనుజ, తనయుదగ్గఱవచ్చుతత్సమయమునను.

మ. అదె భూరేణువు తూర్యఘోష మదె దీవ్యచ్ఛస్త్రశస్త్రాగ్ని య
ల్లదె మాతంగశతాంగసప్తు లవిగో నాఁ బర్వెఁ బాదాత మ
ల్లదె యావచ్చు మహారథంబు పయిఁ జంద్రాకారముం బోలె నే
మెదిమో గుల్కి మహాసుహాం బడరెఁ గాదే సీరి వీఁ డారయన్. ౨౦౬

క. తాళధ్వజ మదె యగు నగుఁ, దాళాంకుం డనుచుఁ జాలఁదలఁకి కురుమహీ
పాలునిదళములు భయరస,కోలాహలతరళితముగ గుజగుజవోయెన్. ౨౦౭

క. ఆకలకల మాయమసే,నాకిలకిలములు నెఱింగి నరపతి చింతా
వ్యాకులుఁ డగుటకు భీష్ముం, డాకౌరవవర్యు నిట్టు లను ధీమంతుఁడై. ౨౦౮

ఉ. కౌరవనాథ యేఁ గలుగఁగాఁ గలశీతనయుండు గల్గఁగాఁ
బౌరుషసహ్యమూర్తు లగు బాహ్లికముఖ్యులు గల్గి యుండఁగా
నూరక కుందె దేటి కిది యోధులచందమె సీరసాధనున్
వారణచేసి సాంబు నని వ్రాలిచి లక్షణఁ దెమ్ము క్రమ్మఱన్. ౨౦౯

క. అరదములఁ గరుల హరులం, దిరముగఁ జేయింపు వేగ ధీరభుజబలో
ద్ధురము లగుకొన్నిమూఁకలు, నరుగు మనుము సీరిఁబొమ్మనవనధియొల్లనిశన్.

సీ. దుశ్శాసనుంగూర్చి తొమ్మిదివేలు నేనుంగులు లక్షతురంగములుఁ
బదివేలు రథములుఁ బాదాతకోటియుఁ బెడతలవీఁకగాఁ బెట్టి యనుపు
మంతియ యైనసైన్యము సుశర్మనుగూర్చి పనుపుము దక్షిణభాగమునకు
నుత్తరంబునకు బహూత్తమ షష్టిసహస్రంబు లిరువదియాఱువేలు
తేరులు పదాఱువేలుబల్వారువములు, గరులుపంద్రెండువేలును గౌతమునకు
నిచ్చి పొమ్మను మెదురుగాఁ జిచ్చువనముఁ, జొచ్చుగతినీవు నేనును జొత్తమంటిమి.

వ. ఆచార్యుం డవార్యధైర్యంబున సాంబుమీఁద నరుగవలయు నది యట్టిద
యేని యట్టు నిట్టుఁ గదలనేరక సీరి సబలంబుగ వలకుం జేరినపుడుఁ గగు
నీ వతనికి శిష్యుండ వేని ప్రాణంబులు కలుగక పట్టి విడువుమను నయ్యవస
రంబున నయ్యసమశౌర్యునకు వసువులు సన్నిధి నై సఖితాంబూలరససిక్త
రదరత్నావళి ధనురాకాంక్షుం దత్తరంబు నొందుచు సకలసేనలు వినంగ
ని ట్లనిరి. ౨౧౨

సీ. సర్వసర్వంసహాచక్రమే బలశాలిశిరసుపైఁ దిరమూటఁ జెదర దనియు
నేకాధిపత్యమై యేదివ్యమూర్తికి నారసాతలరాజ్య మమరు ననియు
సకలోన్నతుం డైన శార్ఙ్గికిఁ బాను పేపుణ్యునిదేహ మై పొదలె ననియు
హరువింటికిని మార్వి యై యిచ్చె నేగుణోదారుండు సంగరోత్సాహమనియు
నిందురయ కాదె మీర లవ్విమధరాధి, రాజు నాశేషుఁడయ జగత్రక్షణార్థి
యదుకులంబున బలభద్రుఁ డై జనించె, నాతనిని గెల్వనోపఁడన్న లువ యైన.

వ. మీర లతనిమీఁద నెంతటివారలు ముందటఁ గార్యభరంబు చాల నున్నది,
యవ్వీరుం డెదురక యున్న మరలుం డని యంతర్ధానంబు నొంది రంత
నిచ్చట. ౨౧౩

క. మునుకొని వసువులమాటయు, వినక పెనఁగఁదివురు రాజవృషభులుమదిలోఁ
బెనుదిగు లొక్కటి పుట్టినఁ, జని రెల్లరు భీష్ముఁ దొట్టి సామజపురికిన్. ౨౧౪

గీ. లక్షణాకన్య పొందు దొలంగి వగవ
మూర్ఛవొందిన పురలక్ష్మి మూసెఁ గన్ను
లనఁగఁ దలుపులు మూయించె నహిపతాకుఁ
డిభపురమునకు బలరాముఁ రభస మెఱిఁగి. ౨౧౫

—। బలరాముఁడు సాంబుని గలిసికొనుట ।—

చ. కురునృపకన్యఁ జౌర్యగుణగుంభితవృత్తి హరింపఁగాఁ దనుం
బొరసిన దుర్యశంబు రణభూమి గతాగతయోధయూథసం
హరణముచేతఁ బోఁదఱిమి యద్భుతశక్తి దలిర్చు సాంబునం
బరమణితేజుఁ గాంచె బలభద్రుఁడు సైన్యసమన్వితంబుగన్. ౨౧౭

క. హలి యేతెంచినఁ బ్రమదం, బొలయఁగ హరిపుత్రునాత్మ యుద్ధాగతభూ
తలనాథకంఠదళనో, త్కలికాభర మెక్కు డౌటఁ దత్సమయమునన్. ౨౧౮

ఉ. కేలం బట్టినవింటితోఁ దనువునం గీల్కొన్న బల్జోడుతో
వాలుందూపులతూణియుగ్మకముతో వ్యాకీర్ణరత్నప్రభా
జాలాలంకృతధర్మనిర్మితశిరస్త్రాణంబుతో వచ్చి య
బ్బాలుం డానతుఁ డయ్యె సీరికి రిపుప్రాణానిలాహారికిన్. ౨౧౯

క. ఈకైవడి మ్రొక్కిన సుతు, రాకాచంద్రోపమాను రా రమ్మని బా
హాకులిశపంజరమున ద, యాకులహృదయముగఁ దార్చి హలధరుఁ డనియెన్.

ఉ. చెల్లరె యింత సేయుదురె సింహకిశోరసమప్రచార నీ
తల్లియుఁ బౌరులు సఖులు దాదులు నాదిగ నెల్లవారు ఘూ
ర్ణిల్లిరి తీవ్రవేదనల నీ తెలిముద్దు మొగంపు చిన్నిజా
బిల్లిని గానలేక వెఱపింతురె యీక్రియఁ గన్నవారలన్. ౨౨౧

ఉ గౌరవహార నేనెఱుఁగఁ గాని సుయోధనకన్య నీమన
స్సారసహంసియై మనుప్రచార మెఱింగితినేని నాఁడె మ
చ్ఛీరముఖంబుచే నడవఁ జేయనె ద్వారక కుగ్రవైరిసం
హారవిహారకారణరణాచరణస్ఫురణోగ్రమూర్తినై. ౨౨౨

క. అని సాంబుమౌళి మూర్కొని, తను నను బరికింప కిట్లు ధౌర్త్యంబు సుయో
ధనుఁ డాచరించెఁ దనసుత, కును దగవా నీవు విమలగుణరత్ననిధీ.

క. నిను మోహించిన తనయం,దన నీవిటు దెచ్చుటెల్లఁ దగుఁ దగువనితా
జనములు లౌరయ కామిం, చినఁ జేతోభంగ మెట్లు సేయఁగవచ్చున్.

చ. లలితగుణాంగలక్షణకు లక్షణకుం దగు దీవు నీకు న
మ్మెలఁతుక యెంతయేని దగు మీరలు ము న్నొనరించునోములం
గలసుకృతంబు నేఁడు ఫలకాలము వచ్చిన సంఘటిల్లె నో
యలఘువిచార బ్రహ్మలిఖితార్థము వేఱొకత్రోవఁ ద్రొక్కునే. ౨౨౫

క. కాదేని మనము తప్పక, యేదేనియుఁ జేయునెడ నహిధ్వజునికి నా
మాదరణంబున మెల్లన, గా దిది యనరాదె మనసు గలసినచోటన్.

ఉ. శౌరికిఁ గూర్చునట్టి సువిచారులఁ బాండుకుమారులం దనుం
జేరఁగనీక వారలకుఁ జేటయ కోరు తను స్సదారణో
దారచమత్క్రియాచతురతాధికుఁ జేయుటఁ జేసి మాకుఁ జే
కూరెఁ గుమార కౌరవులు క్రూరులు వారలఁ గాననేటికిన్. ౨౨౮

వ. సమూలఘాతంబుగఁ గురుకులంబు ద్రెచ్చి నై చెద నిందు నగణంబులుగ లలాటలోచనుండు వచ్చినం ద్రోచెద నీవునుం దే తక్కను మని యతనిని యోగించి సాంబదర్శనావసరంబున నాదరాతిశయంబునం జేసి యనతిస్నిగ్ధగుటఁ దానును నారూఢస్యందనుండై రోహిణీనందనుండును. ౨౨౯

క. సరభసగతిఁ జని సేనలఁ, గరిపురికి ద్వితీయసాలగతిగా విడియిం
చి రథంబు డిగ్గి నాఁగలి, కరమునఁ గొని నిలిచి పేర్క గమకించుటయున్.

—। బలరాముఁడు నాఁగలితో హస్తినాపురము ద్రెచ్చుట ।—

సీ. తోటతోట రాలె దిక్కటములు పేట్టి యందులకరులకు నణఁగె మదము
పటపటఁ బగిలె నంబరతలం బంతయు నందుల రవిచంద్రు లత్తి గనిరి
తటతట వడఁకె సంతతధారగా ధాత్రి యందుల గిరు లిట్టునట్టు నయ్యె
జొటజొట వడిసె శేషునిమేన వేచెను రంధ్రముల కుప్పసం బవిసె నురక
సాగరోపరిసంజాతచటులరోష, ముద్రితాకారుఁ డగు రామభద్రుఁ బోలి
దంతిపురి ద్రెచ్చుటకుఁ బ్రయత్నంబొనర్చు, నాప్రలంబాసురారాతియాగ్రహమున.

గీ. యమున కొకయింత యోరఁగా నడుగు లూఁది
సాలమూలంబు నాఁగటం జాల ద్రెచ్చి
యీవ తుదఁ గేలఁ దివిసిన నీవదార్తిఁ
గ్రేళ్లుమసలుచు వెస నొడ్డగిల్లెఁ బురము. ౨౩౧

గీ. హలధరు హలాగ్రహతిచేత నంటువడలు
ధరణిసందునఁ దోఁచె నయ్యురగకులము
కదల్పఁ ద్రవ్వినతాపసకందమూల
పీఠిఁ బొడకట్టు నందలి పేళ్ళపగిది. ౨౩౨

గీ. గర్భమున నున్న ప్రజలు వెక్కస మగుటయు
నురక తలవాంచి వెడలంగ నుమిసి పిదప

యమునలో (పలఁబడునొక్కొ) యనఁ బురంబు
మిగులఁ(గాఁ)గడవగుచుఁ బెట్టగిలఁబడియె. ౨౩౩

క. అలకర్ణనిరథచక్రం, బిల విక్రియఁ గ్రుంగుఁ గలన నిది నిజ మనుచుం
దెలుపు క్రియయమున మొగమై,కలకలజనఘోషమడరఁగం బురియొరగెన్.

వ. ఇట్లకాండసంవర్తహారవిహారచండం బగు నయ్యేకకుండలు నుద్దండభుజాదండ
బలపాండిత్యంబునకు నోటువడి యప్పీట నుండ నేరక సకలజనులు సాధ్వ
సవికారవిశకలితహృదయు లగుటయు. ౨౩౫

ఉ. ఆయెడఁ గానుక ల్గొనుచు నాగ్నజబాహ్లికకుంభజన్మగాం
గేయసుయోధనాదులు ప్రకల్పహలాంచలలగ్నమూలుఁ డై
వే యమునానదీసలిలవీచిక నప్పురిఁ ద్రోయుచున్న నా
గాయుతసత్త్వుఁ గాంచిరి మహామహవిస్రుతదోర్బలు న్బలున్. ౨౩౬

మ. కని యంతంతన చాఁపకట్టుగ నమస్కారంబు లర్పించి లో
చనగోళంబుల నీరు గ్రమ్మ వదనాబ్జంబు ల్గసుంగంద నో
యనఘప్రాభవ నిన్నెఱుంగని విమోహాంధాత్ములం గావు మా
పని యింకెయ్యది దేవ పిచ్చుకలపై బ్రహ్మాస్త్రము న్నింతురే. ౨౩౭

చ. కినుక మరల్పు మాపయి నొకించుక చల్లనిచూపు చూపు చే
సినయపరాధము ల్మఱచి చిత్తమున న్గమ నీజనంబుగాఁ
గనుఁగొను రేవతీరమణ కంధియ మేరకు మీఱ నేని యే
యనువునఁ ద్రిప్పఁగాఁ దరమె యవ్వల బ్రహ్మకు బ్రహ్మతండ్రికిన్. ౨౩౮

క. అని పడియుండినవారలఁ, గని కరుణాహారణహృదయకమలుం డగుచుం
దనహలము దిగిచి కరిపురి, నునిచె యథాస్థానమున బలోన్నతుఁడగుచున్.

చ. అనుపమకీర్తి యాదవకులాంబుధిచంద్రుఁడు వారి గౌరవం
బునఁ (గరుణించి) తద్రచితపూజలు గైకొని వారితోడ ని
ట్లను నను మీఱి మీరు మరియాదయె నాకును మిమ్ము మీఱఁగాఁ
జనునొకొ నీరు రెం డగున శాతకృపాణము(చేతవ్రే)సినన్. ౨౪౦

ఉ. నావిని ద్రోణభీష్ము లభినంద్యబలుల్ హలిఁ బల్కి రార్దర
తావిభవంబు దుష్టజనశాసనముం బచరింప భూమి భా
షావిభుప్రార్థన న్వఱలు చక్రికి నన్నవు నీవు (మేము) నీ
సేవకవృత్తివార మని చిత్తమున న్గముఁజూడు మెప్పుడున్. ౨౪౧

మ. కరశాఖాంబురుహాత్వమూలము మణిగ్రైవేయకాంతిచ్ఛటాం
కురరేఖాకిసలంబు కీర్తిసుమనోగుచ్ఛంబు సౌభాగ్యబం
ధురతానవ్యఫలంబునై పరఁగు నీదుర్యోధనామర్త్యశా
ఖి రహిం జూపుఁ గదా భవద్గురుకృపాసిక్తాలవాలంబు)గన్ ౨౩౨

క. మును సగదము చేసితి వీ,యనకర మి ష్టితని డెంద మగదము చేయం
జను నందునకు నుపాయం, బనఘా యితనింటఁ బెండ్లి యాడింపు సుతన్.

చ. (అడిగిననిచ్చు)వాఁడ తనయ న్వినయాన్వితలక్షణాఖ్య మీ
కొడుకునకు న్సుయోధనుఁడు కూరిమి నెల్లువ ధైర్యసేతువుం
గడనను జేయు దానె మును కాని
యడరుట నెవ్వగ గల్గె నిది యా సని కా దని యారయుం డెదన్. ౨౩౩

క. అన్నియు నూ సేరములయు, మన్నన నవి మఱచి నీవు మాయింటికి(నిన్)
మున్నువలె స్నేహంచేయు ప్ర,పన్నుల రక్షింప నీకు భారము గలదే. ౨౩౪

వ. అనినం బ్రసన్నహృదయుండై యాసదయుండు సుయోధనావసథంబునకు సాంబసహితుండై సముచితజనపరివృతుండై చనియె సలక్షణ యగులక్షణయు సౌవిదల్లప్రయత్నంబున నిజనివాసంబు నలంకరించెఁ గలంక లుభయపక్షంబుల జనంబులకుం దొలంగె నయ్యవసరంబున. ౨౩౫

—(లక్షణకు సాంబునకుఁ గల్యాణము)—

గీ. కొలనిలో పలితోవలుఁ జెంగలువవిరులు
వెలఁది వెన్నెలఁ దిలకించువిలసనమున
లక్షణాసాంబుల వివాహలక్షణమునఁ
గౌరవులు యాదవులు వింతకాంతిఁ గనిరి. ౨౩౬

మ. కలతూర్యధ్వనిపత్రిఘోషము దళత్కాంజేక్షణ ల్పద్మినుల్
చలితాగుర్వభిరామధూపములు చంచచ్చంచరీకంబు లు
జ్జ్వలభూషామణిదీప్తి చెంగలువపూజల్గాఁ బురం బొప్పగుం
గొలఁకుం బోలి వివాహకౌతుకశరద్గుంభంబు జృంభించినన్. ౨౩౭

గీ. అపుడు శుభముహూర్త మెదాయుగడియల, కరుగుదెంచునంచు నాగమజ్ఞు
లమనవారునొడువ నాకన్యకామణి, నిందుముఖులు జలకమింట నునిచి.

గీ. కమలకర్ణికఁ గొలువున్న కంజసదనఁ, బోల బంగరుగద్దియఁ బొలఁతి నునిచి
రచితకల్యాణగానాభిరామలీల, మన్నగా మంగళస్నానమునకుఁ గడగి.

క. ఆ నెల్తకుంతలంబులఁ, జాన యొకతె నించెఁ గమ్మసంపెఁగనూనెన్
స్వాస్థ్యగుణమునకు రతి, యానెఱిఁ బూఁదేనె దెచ్చి యలఁదినపగిదిన్.

క. శిరసంటిరి జలకము లా, ర్చిరి తడి యొత్తిరి శశాంకశీతల మగుపూ
సురటులగాడ్పుల నలకలు; గరగరగాఁ జేసి రబ్జగంధికి నతివల్. ౨౫౨

గీ. జిలుగుబంగారు వ్రాఁతయు చలఁదలిర్చు, నంచులును జెఱఁగులుఁ గలయట్టి తెల్ల
బట్ట గట్టిరి సతికటిఁ బద్మముఖులు, ఫేనవలయిత సైకతశ్రీ నటింప. ౨౫3

క. కన్నియకు నతివ లలఁదిన, నున్ననిగందంబుచేఁ దనూలత యలరు
న్వన్నెలల మోరలొంటిన, క్రొన్ననవిలుకానివాలుగొన బానగూడన్.

గీ. పడఁతి బిగియారుకొప్పులో భామ లపుడు
కలయఁ దుఱిమిన కస్నుచెంగలువవిరులు
*దనరెఁ దదర్పముగ్ నాల్బు తరణి నీల
పేటి గందర్పగణములు పెట్టి రనఁగ. ౨౫౪

గీ. సుదతిసీమంతమునఁ జేసు ద్మక్ష యొకతె
నిలుపుటయుఁ జూష్టునకుఁ జాలఁ జెలువ మొనఁగెఁ
దిమిరపుంజంబుఁ దలశ్రాక్కి తీఁడిరించు
చంద్రకిరణకుమారకచ్ఛాయ యనఁగ. ౨౫౬

క. ఇరుసుఁదొడిపయిని దొడిగిన, మరురథచక్రములు వోలె మానిని వీనుల్
పరఁగు మణిమయపుఁగమ్మల, మురుపునఁ జూపరులడెందములు ముద మొదవన్.

గీ. వలుదముత్యాలపేరిందువదనగుబ్బ
చన్నుఁగవ నొప్పె నక్షత్రచారుకాంతిఁ
దరళమాణిక్యరుచిశిఖం దశుకుమిగిలి
సాంబుఁ డొత్తెడు గోరొత్తుడంబు వోడమ. ౨౫౮

క. లీలావతి కంగేలునఁ, గీలించిరి యతులరత్నకీలితభూషా
జాలములు మరునిబొట్టియ, †కోలలకు న్విరులు చుట్టుకొలిపినపగిదిన్.

క. కామునియింటికిఁ బెట్టిన, హేమప్రాకార మనఁగ నిందుముఖికటీ
సీమ నవరత్నకాంచన, దామక మభిరామ (పుష్ప) దామకమయ్యెన్. ౨౬౦

* దానం దత్కర్పముంవాల్పుదరణలీల, పెట్టంగదర్పగుణములు పెట్టిరనంగా—మూ.

† బొద్దియకోల—మూ.

క. శింజితకూజనములతోఁ, గంజేక్షణయడుగుఁదమ్మికవహంసకముల్,
రంజిల్లె మొగపుఁగెంపుల, మంజిమ నిజచంద్రకాంతిమంజరిగాఁగన్. ౨౬౧

వ. ఇవ్విధంబున సర్వాభరణభూషితాంగి యగు నయ్యంగన యంజనాంచిత విలోచనకంజంబు లలర ముకురావలోకనం బాచరించె నంత జాంబవతీనం దనునకుఁ బరిణయోచితశృంగారం బొనఁగి రవ్విధము. ౨౬౨

సీ. మ్రోసె నానాతూర్యములు శోభనాంభోధిసంభవచ్ఛటులనిస్వనము గాఁగఁ
బాడిరి గంధర్వభామినీగాంధర్వగర్వనిర్వాపణకంఠ లతివ
లిభతురంగరథంబు లెక్కి యాదవకౌరవాధీశు లేగుట యధికమయ్యె
నేమదీవులనుండి యేతెంచువస్తువర్గములచందంబునఁ గ్రంత నడచె
నంకురార్పణ పాలికాసంకులంబు, పూజనాకుంభరాజవిరాజితంబు
నైనరత్నంబుచవికెకు నరిగెసాంబుఁ,డఖిలబంధుసమన్వితుఁ డగుచు నెలమి.

మ. కురువృద్ధు ల్గురువు ల్బుధప్రవరులుం గోటానఁగోటు ల్గసీ
సురవర్యు ల్పరిగాయకు ల్సచివులు న్సూసు ల్సఖు ల్సోదరు
ల్పరివేష్టింప సుయోధనుం డమరె నజ్ఞాతావనీమధ్యహం
నరుచిం దద్భవనంబు నిండుఁగొలువై సత్పాద మొందింపఁగన్. ౨౬౪

గీ. హరిదంతదంతిపరివృత, హరినాయకరీతి గుమురు లాగ్యులు సఖుల్
దొరలును భజింప నీలాం,బరుఁ డోలఁగ మిచ్చెఁ దత్సభాభవనమునన్.

వ. అప్పుడు వీణామృదంగశంఖభేరీప్రముఖవాదిత్రవాదంబులు మేదురంబు లయ్యెఁ బద్ధదశాత్తులు లక్ష్మీకళ్యాణధవళప్రబంధంబు లనుసంధించిరి, భూసురాగ్రేసరు లాశీర్వాదంబులు గావించిరి, వందిమాగధసైతాళికకలకలంబు చెలంగె నంత. ౨౬౬

సీ. స్రక్చందనంబులసారాంశ మొక్కచోఁ గరువువోసినరీతిఁ బరఁగువాని
వినయవివేకదోర్విజయంబు లొకచోట ముచ్చటకై యున్నమురువువాని
వైభవప్రాభవౌజ్జ్వల్యంబు లొకచోటఁ గూడఁబెట్టినభాతిఁ గొఱలువానిఁ
గాంతిప్రతాపశృంగారంబు లొకచోటఁ బూదెగట్టినయుక్తిఁ బొలుచువాని
సాంబు యాదవవంశావలంబుఁ గాంచి, తానొనర్చినచేఁత చిత్తమునఁ దలఁచి
సిగ్గువడుచు సుయోధనక్షితివరుండు, కూరిమితనూజ నతనికి ధారవోసె.

క. హారకరసుధఁ గ్రోలెడుశా,క్వరముకరణిఁ గ్రోలె యాదవవృషభరాజం
బు రథేశదత్తమధుప, ర్కరసము నిష్టార్థసౌఖ్యకల్యాణదమున్. ౨౬౮

క. జ్యోతిర్లతలు వహించిన, శీతాచలగహ్వరముల చెలువు వహించెన్
నాతిగృమి సాంబదర్శన,జాతస్వేదాంబుధవళజాలధరము లై. ౨౭౦

క. అందఱుఁ గురుపతివారల, యిందీవరనేత్ర లెల్ల నేత్రస్ఫూర్తి న్నై
కొందఱు సాంబునివారలు,గొందఱు లక్షణకుఁ గూర్చుకొమ్మలు నగుచున్.

వ. పురంధ్రీకృత్యంబులు నత్యంత ప్రమదంబున నిర్వహించి రయ్యెడ.

గీ. పతియు సతియును గౌతుకబంధనములు, కేలుఁదమ్ములఁ బూనిరి కిసలయాబ్జ
కాంతి నిజకరమ్మితఁగాతుమనుచు, నతులకృప బద్ధకంకణు లైరొ యనఁగ.

క. చేలాంచలబంధనములు, బాలకు యదుపాలునకును భాసిల్లె మిథః
కీలితదృఢానురాగ, శ్రీలసితము గానుపించు చెలువం బమరన్. ౨౭౩

గీ. అమరపతియును శచియును నాభిముఖ్య,ము ననునుండంగ గాలి కె మ్మొలకఁ దెరలి
నడుమ మొగులడ్డమై వచ్చు బెడఁగు మెఱసి, పతికి నతివకుఁ దెరయడ్డపడి యెనడుము.

గీ. పుష్పబాణుండు రతియును బొ ట్టెకోల
సాదనలు చేయుతటి నస్త్రసాధనములు
బెరయుగతిఁ దెరఁ దొలఁగింపఁ బెరసె నొకట
మగువ చూపును సాంబకుమారుచూపు. ౨౭౫

క. పోతుతెర పెంటితెర లు,ద్యూతపయఃకణములొలుకుపోల్కి హారితనూ
జాతుఁడు దుర్యోధనతను,జాతయుఁ దలఁబ్రాలుబోయుసంభ్రమ మడరెన్.

గీ. పసిఁడితాళిఁ గట్టెఁ బతి యింతిగళమున, వడఁకుగదురుహ స్తవనరుహమున
జాంబవతికిమున్ను శార్ఙ్గపాణియుఁబోలెఁ,దంష్ట్రిఁబోలుటొ ప్పెఁదనయునకును

గీ. పులకితప్రకోష్ఠముఁ జకోరలోచన, కెంపుకేలుదొడికెఁ (గృష్ణసుతుఁడు)
శితకరుండు కంటకితనాళ మగునెట్టి,తొగఁ గరంబు సాఁచి తొడుకుకరణి.

క. హోమం బొనర్చునప్పుడు, భామకపోలంబు ధూమపటలము వొదివెం
గాముఁడు ధరించుహరిగల,పై మించునఁ గనఁగవచ్చు పసిమిదలిర్పన్.

గీ. హోమ మొనరించువేళ నయ్యుత్పలాక్షి
మొగము వంచెను మది సిగ్గు మొలచి కాదు
*(మేశ)బింబాభిరామని జేశచరణ
నఖరచంద్రావలోకనానందమునకు. ౨౮౦

గీ. నెలఁతతోడ వసంతుండు నిష్కుటాంత,రాళకిసలయకలితరసాలశాఖి
జుట్టివచ్చువిధంబున సుదతిఁగూడి, ప్రప్ర దక్షిణ మొనరించెఁ బావకునకు.

* చెసభిబ్బాబిరామ-మూ.

గీ. పతికరాసక్తపాదాబ్జపల్లవంబు, జలజరాగమయం బైనసన్నికంట
మెట్టఁగాఁ బూని నేరకి ట్టట్టు జడిసె, నంప్రిరక్తిమ గలయంగ నానటింప.

క. ధ్రువదర్శనంబుతఱిఁ బ్రతి, ధవళాక్షియు ధవళనయనదామముఁగాఁ జే
య వితానంబై పొడివిన, నవకాళం బారయుచుండె నతిమహార్ఘ్యమునన్.

క. మరుపై రతిపై నవకే, సరము లలులమ్రోఁతతోఁ గుజము లొల్కుక్రియన్
ధరణీసురు లార్ద్రాశిషత, లినపురకు సమంత్రకముగ నిచ్చుట యొప్పెన్.

చ. అనఘ భవత్ప్రతాపరవి నస్తఁడు డాయఁ దలంచి యున్న నా
యనఁ బరివారయుక్తముగ నన్నిటిఁ దెచ్చినవార మంచు ది
గ్వనితలు చూపుచందమునఁ గాంతలు కాంచనపాత్రయందు నిం
చినమణిదీపపంక్తి యనుసింహున కిచ్చిరి సంతసంబునన్. ౨౮౫

వ. అమ్మహోత్సవం బఖిలజననయనానందచంద్రోదయరాకాశర్వరియు నమిత
పదార్థసార్థవినియోగవిశ్రాణనపాదపవాటియు ననివార్యసల్లాపమలయాని
లాగోపపల్లవితసరసహృదయోపవనంబును నర్థార్థిచాతకజలధరసమయం
బును నయ్యె నప్పుడు భోజనావసరం బగుటయు. ౨౮౬

ఉ. తోరణరాజితం బగురుధూపసుగంధిగవాక్ష మాత్తకా
శ్మీరపటీరనీరకణసేచన ముజ్జ్వలహేమపాత్రవి
స్తారము రంగవల్లిలలితంబు వితానలతాప్రతానవి
స్ఫారము నయ్యె భోజనముశాల విశాలదృశ లొప్పనర్చుటన్. ౨౮౭

—(పెండ్లిలోని మేలములు, భోజనములు)—

క. చిఱునగవులతోఁ గన్నుం, గిఱుపులతో సాళగంబుగేరడములతోఁ
దఱచయ్యె జాణతనములు, నెఱతన మిరువంక బంధునివహంబులకున్.

సీ. గుహ్యకేశశ్రీలఁ గోరగింపుము నీవు పరమభద్రము ప్రజాపతి యొసంగ
సర్వేంద్రియప్రీతి చామ కియ్యది యిచ్చె గురుతరగుణరత్నకోశమిావు
లలితశష్పశ్యామలం బిచ్చెలువకొప్పు కామపాలకవృద్ధి గలుగునీకుఁ
గుడుపుసుఖంబు నీకునె కాని లేదెందు లలితంబు పంచాంగుళంబు నీకు
నవ్యబిందుత్రికోణార్చనాప్రశస్తి, శాశ్వతం బగుఁగా కంచు జాణతనము
లాడిరిరువంకసరసులామ్రేడితముగ, భుక్తిగృహకాయమానాగ్రభూములందు.

ఉ. పచ్చనినారికేళదళపంక్తి నొనర్చినమాయపాము వే
తెచ్చి మృగాక్షి యొత్తు............... ౨౯౦

చ. ... ...
...నృతపీఠము వెట్టినఁ గూరుచుండి వె
క్కసముగ మ్రొగ్గఁ గూర్మగతిగాఁ గని నవ్విరి వాని నందఱున్.

చ. పదనలినంబుల న్వలచి పావలు మెట్టుచుఁ బోయిపోయి లేఁ
గొదమపిసాళియాదవుఁ డొకొం డొకకొండొకగుబ్బలాఁడి ప
య్యెద చెఱఁ గింత తాఁకుటయు హేమమృగంబును బోలె ధైర్యమం
దడుకులు గాఁగ మ్రొగ్గె మలయానిలకంపితచందనాకృతిన్. ౨౯౨

సీ. పెడమఱ్ఱి చూచుచోఁ బెడమఱ్ఱి యేయు నయ్యసమబాణాసవిద్యకుఁ దలంకి
యభిముఖక్రీడల నాభిముఖ్యస్థాన నేయు వేగమునకు నెదచలించి
యిరుప్రక్కలొరయుడు నిరువురినంటసిలఁగ నేయుచాతురులకును నదరి
చూచిపోయిన పోటుచూపుల వెంట నారాచంబులేయు దుర్ధరత నెరిసి
వారయాత్రికవిటులకుఁ గౌరవేంద్ర, నూడిగపుఁగొమ్మలకుఁ బొందులొకటఁ జేయఁ
దమకపడుకంతునకుఁ గార్యదామాభరము, చాల వెక్కసమయ్యె నాసమయమునను

గీ. *ఆసుయోధనపుత్త్రుఁ డింపారలక్ష్మ, ణాఖ్యుఁడు కుమారుఁ డవ్వారయాత్రికులకు
నాంతరప్రాప్తి యెఱిఁగి తా నామతించి, యావటించెను వివిధపాత్రాసనములు.

సీ. నడుములు నులియక ననుఁబ్రాయిచూపక జంటలు పొదువక చాఱలేక
ముక్కులు మురియక కామోదంబులు మెఱయ వదలక చిముడక చెదరిపోక
యడుగంటిపోక యూష్మాసక్తి వదలక నూఁకతో నుడుకక వ్రేఁకఁదనము
నొందక వైశిథ్య మొందక యపచన గాక శ్లిష్టముగాక కాటువోక
దివ్యమై భవ్యమై సుధాదీప్రమౌచు, స్వాదుతరమైన చొక్కపుటోదనమ్ము
ప్రియము నొదవించె వారలనయనములకు, వారయాత్రికపాత్రప్రవర్తియగుచు.

సీ. నివురుచుఁ గలయంగ నెయిచిల్కి తియ్యఁగూరలతోడఁ గొంత తొల్తొలి భుజించి
రమణీయతరమధురవ్యంజనములతో నాసక్తి నొకకొంత యారగించి
సస్నేహమున నమ్లసారశాకములతో నంతనంబున నొకకొంత సిరిమి
రసపరిపాకసంరంభంబుతోఁ గొంత యలపోకబలె నొయ్య నాహరించి
శిఖరిణులు గ్రోలియఁ బళ్లుజివ్వఁ జిలికి, గమయుకలవంటకముఁతోఁ గాంటిదీఱఁ
గతినబప్ప యణీదధిఖండమిళిత, హితమిటాన్నంబు గబళించి రెల్లవారు.

* ఆసుయోధనపుత్త్రుండు లక్ష్మణకుమారుండు వారయాత్రికులకంత, రాంతర
ప్రాప్తి యెఱిఁగి యావటించె.

మ. పెసరుంబప్పున నేతఁ దేనియల గజ్జ్యపైన చాఁపట్లు సా
రసనేత్రీకరగత్తము ల్గొనిరి సాంద్రప్రీతి భోజాన్వయో
ల్లసనాపాదకు లైనయాదవులు ఖేలన్మన్మథాయోధన
వ్యసనక్రీడకు *నుబ్బు గాఢముగ భావమ్మోణిఁ జింతించుచున్. ౨౯౮

గీ. కాంత యొకరూపలావణ్యకంతునకును
మిషము ప్రకటించి మ్రొంచియామిషము నొసఁగ
రిక్త మగు చట్టియే క్రుమ్మరించెఁ గాని
పూర్ణపాత్రంబు నెఱుఁగదు పొదలుతమిని. ౨౯౯

క. అనముచిరిపునకును లే, దాన యిది యటంచు నొస్గె హాలపాణికి బె
ట్టానించెఁ బలలసారము, మానితమధుపానసుశ్రీమానసుఁ డగుటన్.

క. హాలతాళాంకున కొకసతి, కలితాఖిలతేనెతువర కన్నటిపు వొదునన్
మిలమిలదళ్కుం డతఁ డగు, దళిదళితస్ఫూర్తరబ్బతాదాత్మ్యముగన్. ౩౦౦

చ. ల్గులివడ వెల్వెలంజలుగులో హావణించిన వెండిమండెఁగల్
హాలధరు నెయ్యుఁ డైనయొకయాదవవృద్ధున కెత్తి పెట్టుడున్
ములుచ యతండు వానివిధముం బరికింపక వీఁగుఁబందులం
బలిమిఁ గిలించి తివ్వ మునిప ల్లొకటూడిన నవ్వి రందఱున్. ౩౦౧

చ. కలమృదువాణి యొర్తు సహకారఫలంబులు తెచ్చి పట్టుడుం
జెలువుఁడు యాదవుం డొకఁడు చేకొని గోరున నొక్కుచుండెఁ ద
త్ఫలములలోనఁ బండొకటి భావకు లారసి పిఁడు దీనిచ
న్నలఁతియ జంద్రరేఖ లిడఁగా దమకించె నటంచు నెన్నఁగన్. ౩౦౨

క. ఒకఁడు కపోష్ఠము లగుమో, దకములు గొనగొటి సోఁకుతాఁకుల సెలసెం
బ్రకటితయౌవనభారో, ష్మకలితజలజేక్షణాకుచంబులు వోలెన్. ౩౦౩

వ. ఈలక్షణంబున నుభయపక్షంబులందలి (విందులును) బక్ష్యలక్షణాలు గో
రేక్షురసద్రాక్షాపానకమధురాధరయు, ననాధారణారుణాస్వాదన గోధూమ
మోదకపయోధరయు, వింశదుపదంశకవిపేకపాకవిలాసమానసయు నగు
భుజిక్రియాతోయజవదనం బొదివి నిజరసనాంచలశయ్యాసాంగత్యంబునకుం
దార్చినఁ బేర్చినసంతసంబున నుల్లసించుచు నుండి రిట వివాహమహోత్స
వంబు వివిధవిలాసినీలాస్యవిలాసంబులవలనఁ బ్రకటపటహఝల్లరీఝర్ఝరీ

* నుబ్బుగాణముగ-మూ.

సత్కారార్జితంబులవలనను సరససల్లాపాటోపంబులవలనను బరమానందదీపకంబై ప్రవర్తిల్లె నంత దివసచతుష్టయానంతరంబున. ౩౦౮

చ. కురుపతి యిచ్చె నల్లునకుఁ గూఁతునకు న్నరణంబు సైంధవ
ద్విరదశతాంగహేమమణిధేనురథంబుల నవ్యయావనో
ద్ధురతరుణీసహస్రములఁ దోయరుహాకరవృక్షవాటికా
సరసరసాలసాలవనసంవృతముల్ బహుపట్టణంబులన్. ౩౦౯

—: బలరాముఁడు సభార్యుఁడగు సాంబునితో ద్వారకకు వచ్చుట :—

గీ. పరమకల్యాణనిధులదంపతులఁగొడ్కుఁ, గోడలినిదోడుకొనియదుకుంజరంబు
మరలెద్వారకకవనిసమ్మర్దహేతు,వాహినీఘోషపూర్ణదిగ్వలయుఁడగుచు

చ. ఎదురుగ నేగువారలును హేమనగోపమహర్మ్యరేఖలం
దుదనన నెక్కువారలును దోరపుఁబ్రోవులు గట్టి రచ్చలం
గదలక నిల్చువారు నయి కన్నులు వచ్చినయంధు లట్లుగాఁ
బొదలిరి పౌరు లాహలి సపుత్రకుఁడై విజయంబుసేయఁగన్. ౩౦౮

గీ. ఇరుఁగెలంకుల సాత్యకి యుడినతోడు,చూపుపౌఁజులనడుమవచ్చుచుబలుండు
మలసె నీలాభ్రపంజరమధ్యవీథిఁ,జక్కఁ జనుదెంచుపూర్ణిమాచంద్రుఁబోలి.

క. హాలహాలికతోఁ బదాతులు, కలగొన సేవార్థ మెదురుగాఁ జిప్పు పటాం
చలముల తళుకులు వొదివెన్, హాలిఁ బురలక్ష్మీదృగుత్పలావళి వోలెన్.

వ. ఇవ్విధంబున మధుమథనాగ్రజుండు యాదవావసథంబుఁ బ్రవేశించి రథావతరణం బొనర్చి యథోచితంబుగాఁ బరివారంబు వీడ్కొని కోడలిం గొడుకునుం దెచ్చి జాంబవతి కిచ్చుటయు. ౩౧౦

సీ. అనుపమప్రీతి సత్యభిరామచైత్రుండు రోహిణీపరివృతరురుధరుండు
దేవసేనాన్వితత్రినయనపుత్రుండు వాసనావశగంధవాహాభర్త
విష్ణుభక్తిమిళద్వివేకప్రరోహంబు వేలానుకూలకల్లోలమాలి
వల్లీమతల్లికావ్యాప్తామరద్రువు రూఢరత్నద్యుతిరోహణంబు
నన సభార్యుఁడైన యాత్మనందనుఁ గాంచి,పరమహర్షపూర్ణభావ యగుచు
జాంబవతి చెలంగె సంత్యక్తపరితాప,యై పురంధ్రిజనము లాదరింప. ౩౧౧

క. నవచంద్రికాపరిస్రుత, ధవళాంశుసనాథకులిశధరదిశకరణిం
బువుఁబోఁడి యొప్పెఁ గురుభూ,మివరసుతాకలితసాంబమిళితసవిధయై.

ఉ. అంచితభక్తి భల్లుకవరాత్మజ కోడలుఁ గూర్చిపట్టి వ
ర్ధించుటఁ గోరి లౌకికవిధిక్రమవైదికమార్గసూక్తిఁ జే
యించె గృహప్రవేశమున కయ్యెడి యుక్తము దాని నెల్ల ని
ర్వంచితవైభవావయవభాసురభూసురరాట్కులుండు ప్రేమ. ౩౧౩

గీ. భూసురశ్రేష్ఠు లొసఁగిన సేసఁబ్రాలు, కరము శుభకర మగుటను శిరమువంచెఁ
దల్లిపదపద్మములతావి తనివిఁ గ్రోలె, సాంబుఁ డస్పందదాశీరవంబు కలిమి.

సీ. శ్రీభర్త ప్రార్థింప శివుఁడు ప్రసన్నుఁడై జనియించె సీతఁడై జాంబవతికి
వేదధనుర్వేదవిద్యారహస్యంబు లితనియాకృతియందు యిరవుకొనియె
నభివృద్ధిఁ బొందె లోకానందకరలీల నితఁడు [illegible]
లితనికతమ్మున నీయదువంశంబు రత్నకీలితసువర్ణంబు వోలె
నెవ్వనితరంబు దక్కఁగా కితని కౌను, కౌరవానీకపాథోధిగాధశౌర్య
మంథరముల మథించి సమగ్రవిజయలక్ష్మి గ్రక్కొంటయసిజనులాస్యంబునందు.

వ. ఏవంభూతప్రభూతజనవ్రాతస్తోత్రపాత్రీభవచ్చతురుం డగుసాంబుం డంబుజో
దరాతిరిక్తప్రభావిభాసమానుం డయ్యెనంత నొక్కశుభదివసంబునఁ బ్రాఘాం
గన లాగూహపదశయను తనయునకు నవోఢాసంగమాంగీకారంబు గలిగిం
పవిశాలరమణీయం బగునొక్కకేళిభవనంబు గల్పించి రతి యొట్లనిన.

—గృహప్రవేశవిశేషములు—

రగడ. పొదిగొనఁ జుట్టినపువ్వుందోఁటలు, మదకలకీరసమాజమునాటలు
నినుపగు గొజ్జఁగనీటికాలువలు, పెనఁగొన వనరులు పెనుచునీలువలు
వలయు జాళువాబంగరుకోటలు, కలవుంస్కోకిలగణములపాటలు
సాలభంజికలసయ్యాటంబులు, లాలితకేకికులాఘాటంబులు
హారినీలభ్రమరాలంకృతములు, నరసఁ బసిఁడియంచలకేంకృతములు
శారలు మరులుచిల్కెడుశారికలును, బరిమళభరసంపద చేరికలును
రతిమన్మథచిత్రమయపుటిడుపులు, ఖచితరత్నభృతవేదుల నిడుపులు
ముంచినకస్తురి సిగరపుఁ దలుపులు, మించిన వీణియమేళపుఁ గొలుపులు
జిలుగుకావి మంజిష్ఠలతెరలును, మొలచుహిమజలముసురులపెరలును
మగువలు నుసిరుచు మరుప్రైఁబడములు, గగురుపొడుచుశృంగారపువిధములు
పొగయనిసిరి కర్పూరపుదీపములు, చిగురుకొనిన మణిశిల్పరూపములు
కుహానామహిళలకోలాటంబులు, రహిఁగేహీరుధరములకూటములు

ప్రోథలుఁ బదనుపుప్పొడిదుమారములు, నిదురలమలయానిలకుమారములు
సకిపల్లమంచముజమలివల్లములు, మొకరము వైభవముల ... యారపులను(?)
బంగరుఁదళియలుఁ బ్రసవమాలికలు, సంగతి   పాలికలు
చవిగల విడెముల జాలవల్లికలు, కువలయగంధులగొనబుటల్లికలు
కలకేళీగృహి కన్నులకింపులు, కొలిపె సొంబునకుఁ గొనకొనసొంపులు.

ఉ. ఆమణికేళిసౌధమున యాదవసింహకిశోర ముజ్జ్వల
శ్రీ మెఱయంగఁ గ్రొవ్విరులసెజ్జపయి న్నివసించె లోకల
క్ష్మీముదితాంతరంగముగ సింగపుగద్దియమీఁదట న్రతి
స్వామియుఁ బోలె నూడిగపుఁజాములు సేవ లొనర్చుచుండఁగన్. ౩౧౮

క. పాటలయు మాల్యవతియును, బాటవముగ బుజ్జగించి పార్థివతనయన్
హాటకమయకేళీగృహ, వాటమునకు నడిపి రుత్సవము దళుకొత్తన్. ౩౧౯

సీ. తొలుక్రొత్తవినుకలిం దొలకరించినతమి బహ్వాస్య లొత్తిన భావబంధ
మాదర్శమండలాభ్యంతరంబున వ్రుక్కి (రహి) గాంచ హెచ్చిన రణరణకము
వర్ధితాయల్లకజ్వలనార్త నైన చంద్రకందర్పులను దూఱఁగలవిరాళి
యుద్యానలక్ష్మీమహోత్సవం బొనరించి వరము లర్థించుసర్వజ్ఞగరిమ
కులమువంశంబుసడికోర్చి చెలువునకును, దనకుఁ దానయిలోనగుదంటతనము
నాది యగుతొంటిచెయ్వుల నవఘళించి, లక్షణాకన్యమదిఁ బర్వె లజ్జబిగువు.

శా. తాదృక్కంపసముద్గమావృతముఁ దత్తాదృఙ్నవస్వేదముం
దాదృక్సాధ్వసవిహ్వలాశయముఁ దత్తాదృగ్వడత్వస్థల
త్పాదన్యాసము నైనదేహలతతోఁ బద్మాక్షి యేతెంచె న
య్యాదోమధ్యశయానసంభవునిశయ్యాప్రాంగణక్షోణికిన్. ౩౨౧

గీ. కదిసి పుంఖానుపుంఖంబు గాఁగ నేయు, మరునిమ్మాపులగరిమంబు సరకుగొనక
వెనుక ప్రోక్కించె లజ్జాప్రవేలభరము, హస్తిపురనాథనందిని నడ్డగించి. ౩౨౨

సీ. బుజ్జగం బాదవించి పోఁజూచుసకియల విక్లబేక్షణముల వేగఁ ద్రిప్పు
సెజ్జపజ్జకుఁ దార్పఁ జేచాయఁ బతిమోముసుళుగువారఁ గనోరచూపుఁజూచుఁ
గపురంపుదివియల కాంతిప్రవాహంబుమాటున జాఱుఁగుచు మమత వెదకుఁ
బులకలుఁ జెమరు నై నిలువెల్లఁ గరఁగించు నిజపాదనఖమున నేలవ్రాయు
మన్మథోద్దీపకములైన మందిరాగ్ర, చిత్రములు చూచి తానును జిత్రమయగు
నేటి కెదురీఁదుకైవడి నెట్టకేల, కధపుసన్నిధి నిలిచె శీతాంశువదన. ౩౨౩

చ. గొదకొని పద్మినీలతికఁ గొమ్ములయొద్దికిఁ దార్చి యొప్పున
న్మదకరిఁబోలె సాంబుఁడు రమారమణీరమణీయమూర్తి న
న్మదవతి బాహుపంజరసమాశ్రయశాలినిఁ జేసె నున్మథ
ప్రదరపరంపరాపరమబాంధవదత్తసహాయసారుఁ డై. ౩౨౪

సీ. చెమటచిత్తడి వాఱఁ జిమ్ముకైతవమున గగురుపాటుఁగఁ జూచుకములు నివురుఁ
దాంబూలరససిక్తదంతరత్నావళీదర్శనాకాంక్షఁ దత్తఱమునొందు
శిర సోరసేసినం జెక్కులు చుంబించు శిరసెత్తఁ గెమ్మోవిచిగురుఁ దొడుకు
నూరుసంవాహనం బొనరించు దృఢనీవిబంధనం బూడ్చునుపాయ మరయు
దర్పకుని మోహనాస్త్రసంధానముద్ర
తనదుకౌశల్యమునకుఁ గైదండ యొసఁగఁ
నంకపాళిసమాసీన నధిపతనయఁ
బొదివి సాంబుఁడు నవరతాభ్యుదయవేళ. ౩౨౫

ఉ. చిత్తజునైన నైదుపదిసేయఁగఁ జేయుచు డాయుస్త్రీళఁ జే
రెత్తఁగఁ జేసి సాంబుఁడు (నహీన)తరావటుకుంతలంబుగా
నొత్తిలి క్రోలె నవ్వికసితోత్పలపద్మదళాయతాక్షి లే
లత్తుకమోవిఁ దత్పరిగళత్సుధ గప్పినదప్పి దీర్పఁగన్. ౩౨౬

క. భామినిస్త్రీదుర్గముఁ గొను, సామర్థ్యము గలిగెఁ బతికి సతికటిచక్రం
బేమెయి నిఁకఁ జేకుఱు నయ, సామగ్రీచరులకును నసాధ్యము గలదే.

గీ దర్పకానుజుఁ డొకరీతి నేర్పుమెఱసి
నీవి సడలించుటయు జాఱిపోవనీక
కాంత మొలనూలిమొగు పంశుకంబు నాఁగె
సద్గుణుల కొప్పు మిత్రవ్యసనము నుడుప. ౩౨౭

సీ. శ్రవణరసాయనాస్వాద్యంబులై పర్వు పలుకులకొనరులు చిలికి చిలికి
కెలవులు కొంతసోఁకియుసోఁకములుగాఁగఁగుచకుంభములుగొనగోళ్లనొత్తి
శిథిలలజ్జయుఁగాఁగఁజిఱుఁబోఁకముడిజార్చియూరుమూలమునొయ్యనుపచరించి
బిగియారుకౌఁగిట బెడిదంపుధమ్మిల్లపుష్పసౌరభము లాపోవఁ గ్రోలి
జంకెనలకోర్చి బింకంబుసాధుపఱిచి, కినరుఁగనుమూసి ధైర్యంబు క్రేళ్లుమలఁచి
బాలనుపభోగలీలకు నూలుకొలిపె, శంబరారాతికృపకల్మి సాంబుఁ డపుడు.

స్రగ్ధర. సామివ్యామీలితాక్షిం జలదధరదళ న్సాంద్రఘర్మాంబుధారా
సామశ్రీమత్కపోలన్ స్తనయుగళదళచ్చంద్రకాశ్మీరచర్చన్
ఝామాక్రాంతత్రపన్ లక్షణ క్షణదరతాఝామశిఝావరీఝా
సౌముఖ్యాయత్తచిత్తాబ్జను గడుఁ గరఁచం జాలె సాంబుండు లీలన్. 330

ఉ. వ్రీళ నదల్చి సాధ్వసము వెన్నునఁ జే యిడి మానముద్రటి
ల్దాళము లూడ్చి వేడుకలు దార్కొనఁ బొంకము లంకురింపఁ గా
తాళము లుబ్బఁగాఁ దుహినధామశిలామయసాలభంజికం
బోలఁ గరంచెఁ గ్రొమ్మెఱుఁగుఁబోఁడిఁ గళానిధి సాంబుఁ డింబుగన్.

సీ. మణితులాకోటికోమలనిక్వణములకుఁ గూర్పుచుట్టములయి కొనలుసాఁగి
కంకణావిర్భవఝ్ఝంకారములకు నత్యాసన్ననప్తులై యాగవించి
వజ్రకాంచీలతావలయారభటులకుఁ బాణింధమమ్ముత్రై పల్లవించి
సకినలమంచంబు జమిలిచప్పుళ్ళకు నుపదేశకర్తలై యుద్దివడసి
కులుకుమెలుఁగుల కలకలంబులకుఁ బ్రణవ,కల్పనాగౌరవంబులై గజిబిజించి
పడఁతిప్రాణేశుసమరతిఁ బచులుగొనుచు,నున్న వెడవిల్తువిలుమ్రోఁతలుప్పతిల్లె.

చ. ప్రకటితహావభావసముపాంతముల న్మది జీరువాఱి దృ
ఙ్ముకులనిమీలనంబులును ముంచినయూర్పులు వాడుగాత్రవ
ల్లికలును నై ధృతిం దెలిసి లేమయు నవ్విభుఁడుం బునారతి
ప్రకటితవిద్య నేర్పుటకుఁ బాత్రముసేయుదు రాదిసూక్తులన్. 333

చ. వినుకలి యాదిగా మదిఁ జివుర్చుమనోరథకల్పవల్లరుల్
సనిచి ఫలంబు నొందుటకు నాతియు నాథుఁడుఁ బూజసేసి రా
ససవిలుకాని గద్దియఁ గస్సణితల్పముఁ గంఠహారగు
చ్ఛనిగళదచ్ఛమౌక్తికమిషంబునఁ జూపుల నార తిచ్చుచున్. 334

గీ. తనురతినిమీలఁగినిసి మోదర్పకుండు, దంపతిశరీరపుండ్రేక్షుదండయుగము
గాఢరతియంత్రణంబున గానుగాడి, పిప్పిగావించి యల్లటు ద్రిప్పివైచె.

చ. తుదిపద మించు కూటములఁ దోయరుహాక్షియుఁ బ్రాణనాథుఁడు
న్సదమద మై నిజాధరరసంబులు గ్రోలుచు నిద్రవోయి ర
భ్యుదితము లైన యూరుపులపోఁడిమి చూపఁగఁ దావిగ్రోలుతు
మ్మెదలు శరీరరక్షు లగు మీనపతాకునికూర్పుబంట్లుగన్. 336

గీ. అపుడుశరదిందుచంద్రిక లంధతమస, కోరకంబులు బెరయంగఁ గూడిసై రజని
శిరసు తిలతండులాన్వయశ్రీవహించి, వ్రాలె ముదిమిని దీనమై పక్షజవైరి.

గీ. గగనకాంతారచరతమఃకాసరమును
దినముఖవ్యాఘ్రము మ్రింగియుఁ దనివి సనక
యైందవమృగంబుఁ జూచి రోషారుణాస్య
మెత్తెనో యన నెఱసంజ మెసఁగెఁ బ్రాచి. ౩౩౮

క. ఆతఱి వైతాళికు లు,ద్యోతితచాటూక్తినిపుణు లురగధ్వజజా
మాతృమణిసౌధసవిధ,క్ష్మాతలమునను ౦డిగాఢ సంరంభమునన్. ౩౩౯

—। వైతాళికులు సాంబుని లేపుట ।—

సీ. జయజయ యదువంశజలధిచంద్రోదయ జయజయ కంసారిసదృశధైర్య
జయజయ జాంబవత్సుతాప్రియపుత్ర జయజయగిరిశుచాతుర్యశాంతిసార
జయజయ చక్రాంకసంతోషవర్ధన జయజయ యాజవంజవసుఖేచ్ఛ
జయజయ కురురాజసైన్యవిమర్దన జయజయ స్మరప్రతిచ్ఛాయకాయ
జయవిరోధివిరోధీశచయద్విగంబు,భవభిదేళిమ జయమనుగుత్పతిసమాన
రత్నభూషణరుచిభరార్ద్రప్రతీక, సాంబ జైవాతృకప్రభాలంబవదన.

క. మేలుకొను దేవ ప్రాతః,కాలం బరుదెంచెఁ గాల్యకరణీయంబుల్
శీలించు యౌవరాజ్యము, పాలించు మనూపదిష్టపద్ధతిఁ గృతివై.

చ. సవితృతురంగయంత్రణభుజంగమపుంగవభోగరత్నజ
చ్ఛవి యనఁ దూర్పున న్నెఱసె సాంధ్యవిభావిభ
దాస్తసవినూతనకుంకుమపంకసంకర
వ్యవహితకైటభాంతకభుజాంతరవిభ్రమభృత్ప్రకార మై. ౩౪౨

క. సాలముల వృంతబంధము, లోలి సడలఁగ రాలుచున్నవి పువ్వుల్
శీలవదవనిసురాంజలి,కీలితసూర్యార్ఘ్యబిందు కేసరనమతన్. ౩౪౩

క. సారసకారాగృహసం,చారంబు దొలంగి సముదయుంకారముల
బోరుకలఁగెఁ దేఁటులు సం,సారవినిర్ముక్తయోగిజనసదృశము లై. ౩౪౪

శా. వేతన్నిష్ఠుటశాఖిశాఖలపయి న్వేతాసుఖాపాదిత
స్ఫ్లాతాతాంతవచక్రచక్రములఁ బొల్చు న్గంచు లేఁదుంపురుల్
ప్రాతర్లక్ష్ముల నూత్నమౌక్తికకలాపస్యూతమాసూనక
వ్రాతంబుంబలె యాదవాన్వయసుధావారాశిచంద్రోదయా. ౩౪౫

మ. నలినీబాంధవపూర్ణగర్భయగు సంధ్యాదేవి నిట్టూర్పులై
కలయం బర్వెను శీతవాయువులు నక్షత్రంబు లేతద్విభూ
షలచందాన విచేయశం బొరసె జ్యోత్స్నానాథబింబంబు వె
ల్వెలనయ్యె న్నవచాంద్ర పాండురరుచి న్వేవే తదాస్యాకృతిన్. 384

సీ. గగనశమీవినిర్గతకీలికీలంబు లబ్జినీనేత్రదివ్యాంజనములు
కైరవనిద్రాసుఖప్రాప్తిహేతువు లహరాదిభర్గజటాంచలములు
చంద్రనిష్పీడనోత్సవరాహుదంష్ట్రలు త్రిదివసౌధాంత ప్రదీపశిఖలు
జ్యోత్స్నాంబునిధికుంభసుతకరక్రీడలు తారకాప్రసవోగ్రమారుతములు
ప్రాంకెనభమునవభినవప్రభం బ్రభేశ, కిరణడింభంబులొక కొన్ని సరసఘుసృణ
విసృమరచ్ఛాయదాయాదవిలసనములు, దళితమందేహదేహారక్తకణగణన.

చ. శరపరుషాహతిం గుసుమశయ్యలపైం దలిరాకుంబోండులం
బురుషులం జొక్కంజేసి మఱి పొంపిరివోవుజయోదయంబుతో
మరలె నిజాలయంబునకు మారుండు కుక్కుటకంఠకాహళ
స్వరము లిగుర్పం దుష్మదలజంట జయాంకము లుగ్గడింపంగన్. 385

సీ. అలకాధిపతిపుత్రు నక్కుపై నెడలించి హరిహయుకొలువున కరిగె రంభ
త్రిదశేంద్రపురబహిర్దేశనిద్రితమైన యైరావణము నిద్రనలువుసానిపెం
బ్రథమాద్రితటసముద్భవశిలాజతుమహాచ్ఛిష్టంబు రవిరత్నశిఖం గరంగె
సైకతలింగపూజకు నంగవించుచున్నారు సప్తర్షులు నాకతటినిం
గమలపారసతీరప్రఘాణకుంజ, పుంజగర్భకుటీకారం బొనుంగువడిన
జక్కవలతాపమంతయుంజిక్కనయ్యె, నయనములువిప్పు సితపద్మనయనతనయ.

వ. మఱియు నమరతరుణీసరోమరాళం బగుసుధాకరబింబంబు జరఠభావంబు వహించి నిజకళాగరుచ్ఛటలు డుల్లి పుల్లసిల్లి మనమన నగు నిసువుంజీకటి ననలుకొన బిసరుహాసఖోస్రంబుల మిశ్రితంబై బ్రహ్మాండగోళంబు కందుకకాళిమం బగుచుం గాచఘుటికం బ్రతిఘటించెం బరిత్యక్తకైరవపురాణ మందిర యగు నిందిర యరవిందబాంధవప్రథమమయూఖరేఖాప్రవాళతో రణాలంకృతంబు లగు తెల్లందమ్మిపువ్వుంగ్రొత్తయుప్పరిగలకు బనయునరిబుగా వించుచున్నయది, రాజాపరమందురాంతరాపరంబు లగునాజానేయహయ చక్రవర్తులు మణిబంధుశిలాకలశజలంబుల ముఖోష్ఠానిలంబులం గంపించుచు సమలవిముఖితహిమధామాంకచిహ్నంబులు పుట్టించుచున్నయవి, యఘ

మర్షణస్నానపునీతాపఘను లగుమునులు పిడిచివైచినయొల్లియలుమడుపుల
నిద్రదేరియుందేరనిబలాకానికరంబు జోకగైకొనియెంగలకంఠంబులు కులా
యకూలంబులు బ్రాక్కి నిలిచి ఱెక్కలువిదిర్చిపుక్కిళ్లనున్న రేయింటికిసలయ
కబళంబులు నావులింతలతోడ వాంతంబులు చేయుచున్నయవి, తెందేపల
గుమందేహసందోహంబులు తన్నుంబొదివినం గుదిలపడక యుడువిరోధిధరా
మరకరాంజలిబంధతూర్ణీయంత్రితంబులు నతిశైత్యనిత్యంబులున గుశరంబు
లసితద్రక్షోవక్షోరుధిరధారాసారంబులను దసయంగంబునం బల్లవితంబు గా
వించె వాతాయనవివరాయాతంబు లగుశీతలానిలపోతంబు లసమశరసమర
సంక్రీడనవివశహృదయు లగుదంపతుల కింపు పుట్టించుచున్నయవి. ౩౯౦

చ. కరవశచక్రుఁడై కలయఁ గప్పిన రేపటియెండ నిగ్గు వి
స్ఫురణము పచ్చపట్టుగ నభోమణి కాశ్యపిచిహ్నశాలి యా
నరదముమీఁద నిల్చి విజయం బొనరించుచునున్నవాఁడు త్వ
ద్గురుఁ డగుకృష్ణుచందమునఁ గొల్వుము మేల్కని దేవ యావిభున్. ౩౯౧

గీ. అని ప్రబోధించువైతాళికాళిగాథ, లురుసుధాధారలయిపీనులూరయుటయును
వేగ మేల్కాంచెలక్షణావిభుఁడు నేత్ర, కోణములనిద్రకెందళ్కుకుసుమపొదువ.

మహాస్రగ్ధర. బానుజ్ఞ నంచున్ జలజముఖులచే సంపదద్భాగ్యలక్ష్మీ
చతురప్రక్షాళితాబ్జచ్ఛవికినలలనచ్ఛత్రనీలచ్ఛదాళీ
వితతంబు ల్భూషణంబు ల్విడియముఁలు మణుల్ పస్రుతానేకశాటు
ల్చతురంపుస్నేల్లు దయన్ సాంద్రచిత్తం బెలర్పన్. ౩౯౩

గీ. సాంబుఁ డప్పుడుకాలోచితంబులైన, తగుననుష్ఠానవిధులెల్లఁ దానొనర్చి
జాంబవజ్జాతపాదపద్మంబులకును, నెఱఁగి యాసాధ్వి దీవన నెసఁగ నంత.

మ. అలినిష్పీతరసప్రసూనము చకోరాకృష్టసాంద్రేందుమం
*డలి కీరాహతదీర్ణసత్ఫలము శుండాలాత్తగంధాబ్జముం
బలె సంభోగవిభాగనాగరకుఁ (డా ప్రాణేశునా) యాయిచ
ర్యలలోఁగొన్నఁ జలించులక్షణ స్మరవ్యంగోచ్ఛలద్దర్ప యై. ౩౯౯

గీ. *పాటలయు మాల్యవతియు నప్పాటఁ బాట, లాంశునుడ ... సయ్యాటమెసఁగ
నలికలితపద్మకింశుకదళపటీత, కఁదుకంబులు దెచ్చి లక్షణకు నొసఁగి.

*డలికిన్ రాహుత దర్పసత్ఫలము—మూ.

గీ. ఇంతియీతన్నిరయొప్పునోయీ ప్రసూన,కందుకద్వయియొప్పునోనందియంబు
వాయనానతియిన్నన్నఁదోయజాక్షి,వారినదలించెఁగనుచూపువాలుఁగొనల.

క. అత్తఱిఁ బాటల యిట్లను, మత్తద్విపర్తాజగమన మాకిపు డిట. నీ
చిత్తంబుఁ దెలుప వేటికిఁ, జిత్తజునసుజ గదా. 3గి౮

ఉ. నీవును నీమనోధవుఁడు నేఁ డిపు డేగిన రాత్రి వేళలం
బోవువిహారముల్ దెలుపు బొంకిన మున్నఘనాన యే నన
న్నీ వన భేదముం గలదె నెచ్చెలియు న్వలిగాఁగఁ గుప్పెం(?)
గ్రోవుగఁ జేయవచ్చునె నిరోధ మొనర్పకు మైత్రి కియ్యెడ౯. 3గి౯

గీ. అనిన బోటి మాటలాడదు మోవిప,ల్లొత్తు బయలుపడుట కోహటించి
తనువుఁదావిగ్రోలు దంభంబుమైఁ గమ్మఁ,దమ్మి నెమ్మొగంబు దార్చెఁగాని.

వ. తార్చుటయు మాల్యవతి కురుకులశిరోమాణిక్యంబున కి ట్లనియె.

సీ. వినిపించితివిగాదె వినుకలిం బొడమిన వలపుమొంగలిమొల్ల లలిశిరోజ
యానతిచ్చితిగాదె గనుబుట్టుతమకంబు కలువకంటి
కనుపించితివి గాదె కందర్పచంద్రానిలముల దూఱుచు మనోలాఘవంబు
తెలిచిరా జని యరదమెక్కెడు సాహసాతిశయము
నాదిమధ్యాంతములు భవదంతరంగ,ముత్తరంగంబు లెఱిఁగినముద్దుఁజెలుల
కెల్లదు యిగురుఁబోఁడి, నేఁటిరాత్రిటినీరహోనిర్ణయములు.

సీ. మొకరితు మ్మెదతేఁడు మొగివిచ్చు నత్తమ్మి భుగభుగామోదమ్ముఁ బొదివిక్రోలె
సమదకీరము చేరి సారస్యనిధి యైన మోవిపంటిరసమ్ము మూతిఁజేర్చె
మాధవుం డొనరించె మంజకీయుగమునఁ గిసల గ్రకీలనంబు
గంధాంధనాగంబు కరపుష్కరముసాఁచిబంగారునన౯టికంబములుదొడికెఁ
బూర్ణచంద్రుండువిధుకాంతపుత్రిఁగరఁచె,నింతియీమాత్రమేమగునింతకన్నఁ
గలవిశేషంబు(లున్న)నీకడనెడాఁచు,మనుడు నీలాబ్జముననైచె నతివ చెలిని.

వ. ఇవ్విధంబున నవ్వధూరత్నంబు చిరత్నసిద్ధానురాగబద్ధహృదయ లగు లీలా
వయస్యలు చేయునర్మరహస్యరసానుభవంబునం బరమానందంబు ననుభవిం
చుచుం బెంపు మిగిలి మగని కూరిమిమున్నీటికిం దేటవెన్నెల లగు చిన్ని
నవ్వులును బ్రియనయనాంబుజంబులకుం బ్రాతరాతపారుణ్యంబు ... లును
నధిపతి బాహుపంజరమునకుం గీరాయమానం బగు శరీరలక్ష్మియు నను

క్షణప్రవర్ధమానం బై మెఱయ నతివినయవిశదహృదయ యై పాదలు చుండె నయ్యవసరంబున. ౩౬౪

— శ్రీకృష్ణుండు ద్వారకకు వచ్చుట —

స్రగ్ధర. భేరీభాంకారముల్ గప్పె దిశల భ్రమరీబృందఝంకారధారా
పూరాసక్త ప్రసూనంబులు బడిఁగురిసెం బూర్ణిమాచంద్రబింబ
స్ఫారంబై యొక్క తేజఃపటలము దిశిపైఁ బర్వె దుర్వారలీలన్
నీరేజాక్షుండు సేనాన్వితముగ రథియై నెమ్మి నేతెంచు వేళన్. ౩౬౫

వ. ఇవ్విధంబున నమ్మధుమథనుండు ద్వారకాపౌరనయనచకోరచంద్రమండలుం డగుచు నిజాంతఃపురంబు ప్రవేశించి, దేవకీవసుదేవబలభద్రప్రముఖు లగు గురుజనంబులకు నభివందనం బాచరించి, తదాదరమేదుర ప్రమోదప్రసాదభరితహృదయుం డై యభినవకల్యాణ కౌతూహలకమనీయమూర్తు లగులక్షణాసాంబుల కానందంబు గలిగించుచు నుచితవిహారంబులం బ్రవర్తించుచుండె నని. ౩౬౬

క. ఈసాంబోపాఖ్యానము, వ్రాసినఁ జదివినను వినిన వసుదేవసుతుం
డాసాధుజనుల కొసఁగును, వాసవనిభభోగభాగ్యవైభవలక్ష్మిల్. ౩౬౭

శా. ... ...
నక్రగ్రస్తకరీంద్రరక్షణ*టంచత్పింఛతాపింఛశో
భాక్రాంతాంగ విహంగపుంగవతురంగా రంగధామేశ గా
... ...

క. కరశంఖధ్వనివిదళిత, సురరిపుగర్భాంతరాళ సూత్రవతీనా
థరచితసైన్య నతావ, † ౩౬౮

పంచచా. జటీ...ద్రుమాచ్ఛతల్పచారుచంద్రఖేలనా
సటీపటీరహీరవర్ణ శాలిశూలిమీలనా
చరిష్ణుగోకదంబచాలనా
కటీతటీపటీవిలగ్నకాంచికాసుమేలనా. ౩౭౦

గద్యము ఇది శ్రీమత్తిరుమల శ్రీనివాసాచార్య కరుణాపారంపర్య పాత్రాత్రేయగోత్రాపస్తంబసూత్ర పవిత్ర సకలకళాభోజ రామరాజరంగప్పరాజ ప్రణీతం బైన సాంబోపాఖ్యానంబునందుఁ బంచమాశ్వాసము.

సాంబోపాఖ్యానము సంపూర్ణము.

---

*రక్షణవి కచటంచత్పింఛ-మూ. † థరసతిత్రితశజభువనా- అని యిక్కడ నిరర్థకముగా నున్నది.